Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర

సాహిత్య వీధులు

31337

ప్రథమ భాగము

కురుగంటి సీతారామ భట్టాచార్యులు, ఎం. ఏ.
పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు, ఎం. ఏ.

హైదరాబా దాంధ్ర సాహిత్య పరిషత్తు
హైదరాబాదు ::

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ओ३म्
पुस्तक संख्या ६९ प / ६८८
पञ्जिका संख्या 31337 B

पुस्तक पर सर्व प्रकार की निशानियां लगाना वर्जित है। कोई सज्जन पन्द्रह दिन से अधिक देर तक पुस्तक अपने पास नहीं रख सकते। अधिक देर तक रखने के लिये पुनः आज्ञा प्राप्त करनी चाहिये।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

[నవ్య సాహిత్య చరిత్ర]

ऋते ज्ञानान्न मुक्तिः
पुस्तक सं०
आगत सं०
तिथि०
गुरुकुल ग्रन्थालय काँगड़ी
CHECKED 1973
Initial
स्टाक प्रमाणीकरण १९८४-१९८५

గ్రంథకర్తలు

కురుగంటి సీతారామ భట్టాచార్యులు, ఎం. ఏ.

పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు, ఎం. ఏ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి

ద్వితీయముద్రణము 1000
వెల్‌కం ప్రెస్, గుంటూరు

: ప్రతులకు :

కురుగంటి సీతారామభట్టాచార్యులు ఎం. ఏ.
89. బి. నాంపల్లి, హైదరాబాదు, దక్కన్.

లేక

పిల్లలమఱ్ఱి వేంకటహనుమంతరావు ఎం. ఏ.
ఆంధ్రోపన్యాసకులు, హిందూకళాశాల, గుంటూరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్పణము



వ్యాస ప్రసాదాదిత తత్త్వనిశ్చయులై,
పూర్వాశ్రమమున
శ్రీ సుబ్రహ్మణ్య మహాగ్ని చిన్నామమునుధరించి
యస్మత్తాతపాదులై, అస్మద్విజ్ఞానగురువులై,
బ్రహ్మీభూతులైన
== శ్రీ అద్వైతానందతీర్థయతులకు ==
అత్యంత భక్తిపురస్సరముగా
సర్పితము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వితీయ ముద్రణపు పీఠిక

మొదట ఈ గ్రంథము 1942 సంవత్సరములో ప్రచురిత మైనది. అప్పుడు గ్రంథానికి దేశములో ప్రచారముంటుందో ఉండదో అనే భయమువల్ల 500 ప్రతులే ప్రచురించినాను. కాని 6 మాసాలలోనే ప్రతులైపోయినవి. తర్వాత గ్రంథముకోస మనేకులు వ్రాసినారు. ద్వితీయ ముద్రణము చేయవలసిన అవసరము వచ్చినది.

వెనక వ్రాసేటప్పుడు నేనొక్కడనే శ్రమ పడినాను. అనేక లోపా లున్నట్లు ఇతరులు చూపటమే కాకుండా నాకే తట్టినవి. సాహిత్యము విశాలముగా పెరుగుచున్నది. కాబట్టి నాకు సహాయము కావలసి చిరంజీవి పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావును కోరగా, ఆతని సహజ సాహిత్యాభిరుచి ననుసరించి పని ప్రారంభించి కృషి చేసినాడు. ఇద్ద రము గ్రంథాన్ని యథాశక్తిగా పూర్తి చేసినాము. అందుచేత గ్రంథ కర్తృ పదవి అతనికి కూడా పంచి యిచ్చినాను.

ధారావాహికగా ప్రవహించు జీవత్సాహిత్యానికి సమగ్ర చరిత్ర వ్రాయడ మసంభవము. ఈ సంగతి ప్రథమ ముద్రణములోనే మనవిచేసినాను. అందులో ఇప్పటి మన సాహిత్యము అనంత ముఖాల విస్తరిస్తున్నది. చిట్టి, చిన్న, పెద్ద సాహిత్యోపాసకుల సంఖ్య లెక్కకు మిక్కిలిగా పెరుగుతున్నది. పత్రికలు కుప్పతిప్పలుగా వెలుస్తున్నవి. అనేక సాహిత్య ప్రక్రియలు సాధనలో ఉన్నవి. వీటి నన్నిటిని క్రోడీక రించి సమగ్రముగా విమర్శించడము సులభసాధ్యము కాదు. అయినా యథాశక్తిగా యత్నించినాము. ఎంతవరకు కృతకృత్యులమైనది సాహిత్య లోకమే ప్రమాణము. ఒక్క సంవత్సరము తీసుకుని ఆ కాల ములో ప్రచురింపబడిన యావత్సాహిత్యాన్ని, అందరు రచ యితలనూ వదలకుండా పేర్కొంటే, అట్టివానికి పాదాక్రాంతుడ నవు తానని నేను బద్ధపడుతున్నాను. మరి ఒక అంశము. నేనొక నవ్య సాహిత్య చరిత్ర రచించినానని దేశానికి తెలుసును. కొందరివలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్య చరిత్ర రచిస్తానని ప్రకటించి గ్రంథాలు తెప్పించుకుని నేను దాచుకోలేదు. తెలియనివారిని గూర్చి నే నేమి అనను. ద్వితీయ ముద్రణ రానున్నదని తెలిసిన రచయితలు కూడా తమ గ్రంథాలను నాకు పంపలేదు. అన్నిపత్రికలను తెప్పించుకుని, అన్ని గ్రంథాలను నేనే కొని చదివి చరిత్ర వ్రాయవలెనా? ఈ ప్రశ్నకు సమాధానము పైన నాకృషి ఆధారపడి ఉన్నది. సాహిత్య చరిత్ర రచయితలకు సర్వ విధాలా సహాయముచేసే చిత్తవృత్తి మనవారిలో కలగలేదు. రచించిన తర్వాత రంధ్రాన్వేషణము చేసేవా రసంఖ్యాకులు. సానుభూతితో విమర్శిస్తే సంతోషమే! ఒకమా రాంధ్ర పత్రికలో నాగ్రంథాన్ని విమర్శిస్తూ నాకు నవ్య సాహిత్యమంటే అర్థమే కాలేదని వ్రాసినాడు "శ్రీవత్సుడు". నాగ్రంథము "రచయితల గ్రంథాలక్యాటలా" గన్నాడు మరి ఒక విమర్శకుడు. మనగ్రంథ సంచయాన్ని చూచి ఏదో పుస్తకము రచించి భట్టాచార్యుడ నైనానని ఒక కథక చక్రవర్తి గ్రంథ స్థము చేసినాడు. వీటికన్నిటికి నేను సమాధాన మియ్యదలచలేదు. ధ్దేశము వైఖరిని మనవి చేసినాను. కాబట్టి సానుభూతితో విమర్శించమని నామనవి.

సంఘ చరిత్రగాని, రాజకీయ చరిత్రగాని, సాహిత్య చరిత్రగాని సాహిత్య వేత్తలను నియమించి రచియింపించ వలసిన బాధ్యత విశ్వవిద్యాలయము వంటిసంస్థలది. ఆంధ్రులు ఆ నోము నోచుకోలేదు. మనకు అహంకారానికి తగిన కార్య శూరత్వము లేదు. నా యథాశక్తి రచించినాను. నాకు మార్గదర్శకమైన గ్రంథమూ లేదు. తర్వాతనైనా గ్రంథములోని లోపాలను దిద్ది ప్రచురితమైన గ్రంథమూలేదు. తుదకు ద్వితీయ ముద్రణము కూడా నాపాలనే పడినది.

ఈ ప్రతిని సిద్ధముచేసి దాదాపు మూడు సంవత్సరాలైనది. ఇంతకాలము ప్రపంచాన్ని చూచే భాగ్యము దీనికి లభించలేదు. ఇందు కనేక కారణాలున్నవి. మొదటిది నాపేదరికము. రెండవది సహాయము లభింపక పోవడము. మూడవది ముద్రణ సౌకర్యాలు లేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోవడము; ఈ మారు కూడా యివ్వరని తెలిసే యేమో యేలాగుండునో అని కొందరిని సహాయము కోరినాను. అనుకున్నట్లే అయినది; సాహిత్య సామ్రాట్ శ్రీ జయపురం మహారాజులు, శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ, తణుకు తాలూకా వీరభద్రా బ్రదర్సువంటి కొందరు వదాన్యులు కొంత సహాయము చేసినా, అది చాల లేదు. తుదకు హైదరాబాదాంధ్ర సాహిత్య పరిషత్తువారు ముద్రణ వ్యయానికి కావలసిన మొత్తము అప్పుగా యివ్వటానికి అంగీకరించినారు. గ్రంథము ప్రచురింపబడుతున్నది. వారికి నావందనాలు. వారి సహాయానికి కృతజ్ఞతను.

ఇక ముద్రిణాసౌకర్యాలను గూర్చి నేను చెప్పనవసరములేదు. కంట్రోలున్నప్పుడు కాగితము కొంతైనా దొరికినది. కాని కంట్రోలు సడలిస్తే చీకటి బజారు పెరిగినది. అందుచేత ఆలస్యమవుతుందని అచ్చైనంతవరకు ప్రచురించటానికి నిశ్చయించినాము. నాలుగు సంపుటాలుగా ప్రచురించదలచినాము. మొదటి సంపుటాన్ని ఇందుతో సమర్పిస్తున్నాము. త్వరలోనే మిగిలిన మూడు సంపుటాలనుకూడా సమర్పించగలము.

ఈ ముద్రణములో అనేక నూతన విషయాలను చేర్చినాము. వెనకటి విషయాలలో లభించిన కొన్నివివరాలనుకూడా యిచ్చినాము. విషయ విభాగములో అనేకములైన మార్పులు చేసినాము. భాషా విషయము లో కూడ కొంత సంస్కరించినాము. అనేకుల బొమ్మలను ప్రచురించినాము. ఎన్నిమార్లు అడిగినా, ఉత్తరాలు వ్రాసినా, సహాయపడని మహానుభావులకు ఒక్కనమస్కారము.

సంప్రదాయాన్నిగూర్చి ఒకప్రత్యేకాధ్యాయము రచించినాను. వెనకటి ముద్రణము కొందరి విమర్శనము సంప్రదాయ సిద్ధముగాలేదని చెప్పినానేగాని, ఆసంప్రదాయమంటే యేమిటో, అదిఎలా సాహిత్యములోకి వచ్చినదో తెల్పియుండలేదు. ఇప్పుడు దీనిలో అది యత్నించినాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా వెనకటి ముద్రణము వచ్చిన ఎన్నాళ్లకో P. E. N. గ్రంథమాలికలో ప్రకటితమైన "తెనుగు సాహిత్య చరిత్ర"లో నా గ్రంథాన్ని ఉల్లేఖించలేదు. మన రచయితలలో ఇతరుల రచనలను, అభిప్రాయములను, తమ స్వంత వాటినిగానే ప్రకటించట మొక పరిపాటి అయిపోయినది. అడివరకు ప్రచురింపబడని, నేను వ్రాసిన, అనేక విషయాలను ఎత్తి వ్రాసుకుని తమ స్వంతవిగానే అనేకులు ప్రకటించటమూ, ఉపన్యాసాలలో ఉల్లేఖించటమూ, కుప్ప తిప్పలుగా కనపడతవి. నేను సర్వజ్ఞుడనని చెప్పుకోను. కాను కూడాను. కాని ఇతరుల అభిప్రాయాల్ని తీసుకున్నప్పుడు దానికి కృతజ్ఞత చూపటము, రచయిత విధి. కొన్ని రచనలలో నారచనల ప్రతిబింబాలుకూడా కనపడుతున్నవి. అదినాకు గౌరవమే.

నా వెనుకటి గ్రంథానికి ఆంధ్ర దేశము చూపిన ఆదరాభిమానాలకు మిక్కిలి కృతజ్ఞుడను. ఈ ముద్రణానికి కూడా అట్టి అభిమానాన్నే చూపుతారని విశ్వసిస్తున్నాను. తమరిని దీనిలో పేర్కొనలేదని యే రచయిత కూడా కోపించ వద్దు. తాము రచించిన గ్రంథాలును చూచే అవకాశము కల్పించనప్పుడు వారి ఆగ్రహానికి తావులేదు. ఎంత గొప్పవారైనను నిర్మొగమాటముగా వారి రచనలను విమర్శించినాను గాని దూషణ భూషణ తిరస్కారాలకు లెక్కచేయలేదు. చారిత్రికుడలా లెక్కచేయకూడదు.

ఇంతటితో గ్రంథాన్ని సమర్పిస్తున్నాను.

హైదరాబాదు
15-1-1949

కురుగంటి సీతారామ భట్టాచార్యులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణపు పీఠిక

తెనుగు సారస్వతానికి సమగ్ర సాధికార చరిత్రలేదు. ఎప్పుడది రచింపబడుతుందో చెప్పలేము. పూర్వవాఙ్మయ చరిత్ర రచనానికి సామగ్రి సేకరింపబడి ఉంది. కొందరు ఏదో తమకు తోచినట్లు చరిత్రను రాయ సాహసించారు. అట్లా కొన్నిగ్రంథాలు వెలువడ్డవి. నవ్యసాహిత్యాన్ని గూర్చి చారిత్రకంగా అవలోడనంచేసిన స్థలాలు లేవు. ఇప్పటికింకా చాలా మట్టుకు ప్రచారం చేసుకునే స్థితిలోనే వుంది. దాని లక్షణాలేవో, పరిమితి మెంతో, యే క్రమ పరిణామలను పొందిందో, మొదలైన విషయాలను యథాశక్తిగా చర్చించి తచ్చరిత్రను ఒక నిర్దుష్టమైన ఆకారాన్నిచ్చింది, మొదటి మాటు విశ్వనాథ బెజవాడ పరిషదధ్యక్షోపన్యాసం. చాలా కాలం నించీ, యేతచ్చరిత్ర రాయాలని నాకు వుండె. ఈ ఆసక్తిని పురికొల్పి యీ ఉపన్యాసము నాచేత యీ గ్రంథం రాయించింది. తద్వ్యాసానికీ తద్రచయితకూ నాధన్యవాదాలు. నా "తంజాపురాంధ్రనాయకరాజ చరిత్ర" వలెనే యీ నవ్యసాహిత్యచరిత్రకు కూడా నాదే ప్రథమ గ్రంథమైనందుకు గర్వపడుతున్నాను. ఇక పొరపాట్లకా "ప్రమాదోధీమతామపి".

ప్రాచ్యపాశ్చాత్య సంప్రదాయ సమ్మేళనంచేసి విమర్శనం సాగించాలని నా ఆశయం. సంప్రదాయం నాకు చాలా పవిత్రం. నాకే కాదు. సారస్వతోద్ధారకుల కందరికీ అంతే! రచనా, విమర్శనము కూడా దాన్ని నిరసించటం మనపార్థక్యాన్ని కోల్పోవడం. ఈ ఆశయంతో సానుభూతినీ సహృదయత్వాన్నీ, ఊతగా చేసుకొని రాశాననుకుంటున్నా నీగ్రంథం. నాసహృదయత్వానికి బాగుండనప్పుడు వ్యక్తియొక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొప్పతనం తలవకుండా నిర్మొగమాటంగా హృదయంలో సంగతులు చెప్పాను. నాకర్తవ్యమని యెంచి అట్లా చేశానే గాని వ్యక్తులను అగౌరవ పరచాలని నా ఉద్దేశ్య మెప్పటికీ కాదు. ఈ నవ్యసాహిత్య తరంగంతో సాక్షాత్తుగానో పరోక్షంగానో, నాకు కూడా సంబంధముండడం చేతా వ్యక్తులు కూడా నాకు సమకాలికులై అనేకులు నాకు తెలిసిన వాళ్ళ వడం చేత్తా, అనేక స్థలాల్లో నాస్వానుభవాలూ, వ్యక్తులను గూర్చిన వాక్చిత్రాలూ ఉన్నవి. వాటిలో కూడా అసభ్యాలుగానూ, అసత్యాలు గానూ, యేమీ రాయలేదని నా నమ్మకం. ఒక్కొకప్పుడు సత్యకథనం కూడా కోపకారణం కావచ్చు. అట్టి విషయాల్లో క్షంతవ్యుణ్ణి. సార స్వతం ముఖ్యంగా చేసుకొని అందులో ప్రతిబింబించే యీకాలపు యావదాంధ్ర జాతీయ జీవనమూ, స్పృశింప బడ్డదీ గ్రంథములో. ఈ గ్రంథభాగాలు విని నాకు సలహాల నిచ్చిన మిత్రులందరికీ నా వంద నములు. డాక్టరు పిశుపాటి వెంకటరమణయ్యాది మిత్రబృందం యొక్క ప్రోత్సాహ మమూల్యము.

... ...

హైదరాబాదు,
4-5-1942

గ్రంథకర్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ భాగము

(పూర్వరంగము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain: Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

ప్రకరణము	పుట
1. పూర్వరంగము	
ప్రారంభము	1
భాష - సారస్వతము	2
ఇద్దరు విదేశీయులు	5
శబ్దరత్నాకరము	9
అముద్రిత గ్రంథ చింతామణి	12
పరిశోధనము	15
2. సంధ్యాకాలము	
వీరేశలింగం పంతులు	17
భాషా సౌలభ్యకల్పనము	21
వివిధ సారస్వత వీథీ వ్యాప్తి	23
పరభాషా వాఙ్మయానువాదము	27
తిరుపతి వేంకటేశ్వరులు	31
కొక్కొండ వెంకటరత్నంపంతులు	38
దాసు శ్రీరామ పండితుడు	40
కోరాడ రామచంద్ర శాస్త్రి	41
తూము రామదాస కవి	42
కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి	43
వీథి నాటకాలు	44
గ్రంథ ప్రచురణము	44
మరి కొందరు పండితులు	46
రాజ కవులు	48
పరిణామము	51

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. 20 శతాబ్ద ప్రథమ వింశతి వత్సరములు

మత విప్లవము సంఘసంస్కారము 52
చిలకమర్తి లక్ష్మీనరసింహం 54
మంగిపూడి వేంకట శర్మ 57
రాయసం వెంకట శివుడు 58
ఆదిపూడి సోమనాథ రావు 57
కవుతా శ్రీరామ శాస్త్రి 60
కొందరు స్త్రీలు 61
ఉద్గ్రంథ రచయితలు - వాఙ్మయ విస్తృతి :
వావిలికొలను సుబ్బారావు 62
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి 65
వడ్డాది సుబ్బరాయ కవి 67
జనమంచి శేషాద్రిశర్మ 68
వేదము వేంకటరాయ శాస్త్రి 70
పానుగంటి లక్ష్మీనరసింహా రావు 73
మరి కొందరు రచయితలు 78
చివుకుల అప్పయ్య శాస్త్రి 79
పత్రికలు - అనువృత్తి 30

4. కొన్ని నాటకములు 82

నాటక ప్రదర్శనం - కొందరు నటులు 88
నాటక రచన 103

5. ఆంధ్రోద్యమము

వక్తృత్వము - దేశాభిమాన కవిత్వము 107
ఆంధ్ర జాతీయ కళాశాల 109
సారస్వతము 112

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. ప్రజలలో విజ్ఞానవ్యాప్తి

కొమర్రాజు వెంకట లక్ష్మణరావు	122
ఆచంట లక్ష్మీపతి	126
గాడిచర్ల హరిసర్వోత్తమరావు	128
భోగరాజు నారాయణమూర్తి	129
చిలుకూరి వీరభద్రరావు	135
ఆంధ్ర చారిత్రక పరిశోధక మండలి	135
నవల	136
ఇతర గ్రంథమాలలు	141
ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల	142
వెంకట పార్వతీశ్వర కవులు	145
శామవిలాస గ్రంథమాల :	146
చెలికాని లచ్చారావు	146
వంగూరి సుబ్బారావు	147
సరస్వతీ గ్రంథ మండలి	149
ఆంధ్ర గ్రంథమాల	149
ఆంధ్ర పత్రికా స్థాపనము	149
కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు	150

7. సాహిత్య మూలసూత్రములు

సాహిత్యము - సారస్వతము - వాఙ్మయము	157
కవి : సహృదయుడు	160
భావము - వస్తువు - రచన	167
రియలిజము - ఐడియలిజము	174

8. నవ్యాంధ్ర సాహిత్యము

నవ్య సాహిత్య మంటే ఎట్టిది?	176
యువకులు - భావ పరివర్తనము	178

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీథులు

1

పూర్వ రంగము

ప్రారంభము:

నవ్యాంధ్ర సాహిత్యానికి పునాది 19 శతాబ్దపు ఉత్తరార్ధములోనే పడినదనవచ్చును. శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారు ఈ సాహిత్యానికి బీజావాపన చేసినవాడనడంలో తప్పుండదు.* ఆయన సాహిత్య రంగములోకి వచ్చేటప్పటికి తెనుగుభాషా సారస్వతాలు ఎలా వుండెనో చెప్పడం అవసరము. "క్రొత్తగా యీ దేశమువచ్చిన ఆంగ్ల ఉద్యోగులకు దేశభాషలు నేర్పడానికీ, దేశాచార వ్యవహారాలను గురించి బోధించడానికీ, చెన్నపట్టములో ఫోర్టు సెంటుజార్జి కోటలో 1812 లో ఒక కాలేజీని స్థాపించారు. ఈ కాలేజీలో ఉదయగిరి వెంకటనారాయణగారు హెడ్ ఇంగ్లీషు మాష్టరుగాను, పట్టాభిరామశాస్త్రిగారు ప్రధాన సంస్కృతాంధ్ర పండితులుగాను ఉండేవారు. 1919 లో రావిపాటి గురుమూర్తి శాస్త్రిగారు ప్రధానాంధ్ర పండితులైనారు. ఈ కాలేజీకి అంటి ఒక ముద్రాక్షరశాల, ఒక పుస్తకాలషాపు కూడా స్థాపించినారు. అనేకగ్రంథాలు అచ్చువేయించినారు. ఆ కాలములో కావలి వెంకటబొఱ్ఱయ్య, లక్ష్మయ్యగార్ల సహాయముతో మెకంజీ దొరగారు సేకరించిన అమూల్య ప్రాచీన తాళపత్ర గ్రంథాలు, తరువాత

---

* " *Modern* being a word of extremely elastic meaning I may explain that it is used here of poetry written by men and women who were still alive when King George V came to throne (1910) or whose work was published in book form for the first time after that date. This is not meant to be the definition of the word, but is an indication of the limits within which the choice of the poems had been made."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సి. పి. బ్రౌన్‌దొరగారు సేకరించిన గ్రంథాలు, ఈ కాలేజీ గ్రంథాలయములోనే భద్రపరిచినారు. ఈకాలేజీలో ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడుండేవాడు. ఇతన్నే "కాలేజీసిద్ధాంతి" అని ఏనుగుల వీరాస్వామయ్యగారు పేర్కొన్నారు.

"ఈ కాలేజీ స్థాపించేనాటికి తెనుగులో అచ్చుపుస్తకాలు లేవు. అప్పటికి దేశీయులవిద్య అధోగతిలో ఉండేది. అప్పటికి ఉన్న వీథిబడులలో పాఠాలు చెప్పడానికి ఉపయోగించే పుస్తకాలే లేవు. క్రొత్తగా తెనుగు నేర్చుకునే దొరలకు పుస్తకాలు అవసరమైనందువల్ల యీ బోర్డువారు ఉపయుక్తమైన తెనుగుపుస్తకాలుసంపాదించడానికి ప్రారంభించినారు. బందరులో మామిడి వెంకయ్యగారి 'ఆంధ్రదీపిక' వీరు క్రయం పొందిన మొదటిపుస్తకము. దీనికి వీరు 1000 వరహాలిచ్చారు."*

పైదాన్నిబట్టి 1812 వ సంవత్సర ప్రాంతములో తెనుగు అచ్చు ప్రారంభమైనట్లు కనపడుతున్నది. ఏ దక్షిణదేశ భాషా సారస్వతాలైనా పూర్ణ-అభివృద్ధిపొందటం యీ కాలములోనే ప్రారంభమైనది. ప్రథమములో అన్ని దేశభాషలలోనూ శ్రమచేసినది దేశీయుల సహాయముతో పాశ్చాత్య పండితులే! అప్పటినుంచి 19 వ శతాబ్దాంతమువరకు కూడా భాషా సారస్వత సిద్ధాంతాలూ, గ్రంథప్రచురణమూ ఎలాగున్నదో మనవిచేస్తాను.

భాష:

"సంస్కృతంబాద్యప్రకృతి, ప్రాకృతంబు ద్వితీయప్రకృతి, ఆంధ్రభాషవికృతి." ఇది అప్పటికి భాషాసిద్ధాంతము. ఇప్పటికి దీన్నే విశ్వసించేవారున్నప్పటికీ, తర్వాత కొంతచర్చ జరగటం తటస్థించినది. ఈ సిద్ధాంతము నన్నయభట్టు ప్రారంభించినాడు. పండితులంతా విశ్వసించినారు. ఈ కాలమునాటికి 1 చిన్నయసూరి (1806-1869) ప్రసిద్ధు

* 28—11—43 ఆంధ్రపత్రికలో దిగవల్లి వెంకటశివరావుగారు వ్రాసిన వ్యాసము.

1 చిన్నయ సూరి రచనలు :—
చింతామణి వృత్తి (1840), పద్యాంధ్రవ్యాకరణము (1840),
సంస్కృత సూత్రాంధ్రవ్యాఖ్య (1844), ఆదిపర్వవచనము (1847),

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలేజీలో తెనుగు పండిత పదవి నలంకరిస్తున్నాడు. ఈయన మంచి వైయాకరణి. ఈయన "బాలవ్యాకరణ"మని (1855) ఒక వ్యాకరణమూ "నీతిచంద్రిక" అని (1853) ఒక గద్యగ్రంథమూ రచించినాడు. ఈవ్యాకరణమూ యీ గద్యగ్రంథమూ భాష విషయములోనూ శైలివిషయములోనూ వరవస్రగంథాలైపోయినవి. ఇంతకుపూర్వము కొన్ని గద్యగ్రంథాలు వ్యావహారిక భాషారచనతో ఉన్నప్పటికీ 1 చిన్నయ్యసూరి తర్వాత, అది కొంచెము వెనకపడినదనవచ్చును. ఈయన 1862 లో పరలోక గతుడైనాడు. 2 తర్వాత యెవరు రచించినా "నీతిచంద్రిక" భాషే కనుపడుతుంది. భాషయొక్క స్థితియిది.

సారస్వతము:

ఏవైపునుంచి చూచినా వెనకయుగములో లాంటి శైలినీ, భాషనూ, వర్ణనాంశాలనూ అనుకరించటమే కనపడుతున్నది. శ్లేష బంధ కవిత్వాలకే ఆదరణ కలుగుతున్నది. అప్పటి రచయితలు మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు (1833_1897)[3] మొదలైనవారు వెనకటిప్రబంధ వీధుల్లోనే సంచరిస్తున్నారు. క్రమముగా ప్రజలలో కొంచెము జిజ్ఞాస కలిగినట్లు తెలుస్తున్నది. మిషనరీల మతప్రభావముకూడా దీనికి కొంత సహాయము చేసినది. పెద్దలకుకూడా హిందూమతజ్ఞానము ప్రజలలో

శబ్దలక్షణసంగ్రహము (1853), నీతి చంద్రిక (1853), నీతిసంగ్రహము (1855) బాలవ్యాకరణము (1855).

1 ఏనుగుల వీరాస్వామిగారి "యాత్రాచరిత్ర", ముద్దు నరసింహనాయుడు గారి "హితసూచని".

2 ఆంధ్రసర్వస్వము సం. 2. సంచిక 3. 1869. ఆ౦. మధునాపంతుల 'ఆంధ్రరచయితలు' అనే గ్రంథంలో వ్రాశారు.

3 భారతి, జూన్ 1930.

"ఆధునికాంధ్ర కవితా పితామహులగు పార్వతీశ్వర కవిగారి చరిత్రము, ప్రత్యేక గ్రంథముగా వారి పౌత్రులగు పార్వతీశ్వరశాస్త్రిగారు వ్రాసియున్నారు."

(భారతి, డిసెంబరు 1935.)

ఈయన రచించిన ఒక గ్రంథముయొక్క పేరు "ప్రబంధ సంబంధ బంధ నిబంధన గ్రంథము."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెదజల్లుట అవసరమని తోచినది. దానిని అరికట్టడ మవసరమయ్యేసరికి యీ అవసరము కల్గినది. అందుచేత పద్యరూపములో ఉన్న భారత భాగవత రామాయణాది గ్రంథాలూ, కొన్ని తద్గ్రంథాంతర్గత భాగాలూ, అచ్చువేయించి ప్రజలకు సులభముగా అందుబాట్లో ఉంచే యేర్పాట్లు జరిగినవి.

ఎప్పుడైతే గ్రంథాల ఆవశ్యకత కల్గినదో అప్పుడే ప్రచురణానికి అవసరము కల్గినది. ఈ విషయములో మొదట కృషిచేసినవాళ్ళలో యద్దనపూడి సంజీవయ్య, బరూరు త్యాగరాయశాస్త్రి మొదలగు వార్లను ఎన్నవలసిఉన్నది. చాలాగ్రంథాలు ప్రచురింపబడినవి.1 కాని యీకాలపు మనదృష్టితో చూస్తే అవి మనకెంతమాత్రమూ నచ్చవు. కాగితపు పరిశ్రమలోగాని, అచ్చుఅక్షరాల పోంకములోగాని, కూర్పు నేర్పులోగాని, చిత్రముల విషయములోగాని, నూతనపద్ధతులలోటి అభివృద్ధి అప్పట్లోలేదు. అవి మొదటిరోజులు. ఇప్పటికీ ఆపుస్తకాలు అక్కడక్కడా ప్రచారములో ఉన్నవి. ఆదినాలలో అంతమాత్రము శ్రమచేసి తెనుగుగ్రంథాలు ప్రచురించినందుకు మనము కృతజ్ఞులమై ఉండవలసినదే! ఇప్పటికీ కొన్నిగ్రంథాలు ఆ అచ్చులోనే దొరుకుతవి. అప్పటి పండితులను కొందరిని ఈ ముద్రాలయాలు పోషిస్తూ ఉండేవి. భారత సావిత్రి, దాశరథీశతకము, మొదలైనగ్రంథాలు ఆవిధమైనవి బజారులో ప్రచారములో ఉన్నవి. ఏవిషయములోనైనా ప్రథమదినాలలో అంతకంటె అభివృద్ధిచూపటం కష్టము. 2

---

1 1883 నాటికి హిందూదేశీయులు స్థాపించిన అచ్చుకూటాలు 8.
ఆంధ్రపత్రిక (28—11—43.)

2 "తెనుగులిపిలో పుస్తకాలు అచ్చువెయ్యడం 1806 లోనే ప్రారంభమైనా, 1830 వరకూ అది బాగా అభివృద్ధిచెందలేదు." (ఆంధ్రపత్రిక, 28-11-43.)

"1850 ప్రాంతములో 'బ్రహ్మవిద్యావిలాస' మనే పేరుతో వనపర్తిలో శ్రీ రాజా ప్రథమరాజేశ్వరరావు బహిరీ బల్వంత్ బహద్దరుగారు ఒక తెనుగు ముద్రాయంత్రము స్థాపించిరి. "సాహిత్య విద్యా ముకుర" మన్నే పేరుతో ఒకముద్రాలయము గద్వాలలో కాణాదము పెద్దన్నగారనే ఆయన స్థాపించి "అధ్యాత్మ రామాయణము, ముకుందవిలాసము" మున్నగు గ్రంథములను 1875 నాటికి ముద్రించెనట! (గోలకొండపత్రిక, 26-5-43).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇద్దరు విదేశీయులు :

రాజ్యము చెయ్యటమునకు వచ్చిన పాశ్చాత్యులుకొందరు, మత ప్రచారము కోసము వచ్చినవాళ్ళు మరికొందరు. మొదట యెవరు వచ్చారా అనేవిషయము మనకక్కరలేదు. ఈ రెండు తెగలు కలసి పని చేసేవాళ్ళు. ఒకరి ఉద్దేశ్యము రాజ్యపాలనము. రెండవవారిది మతప్రచారము. ఇద్దరి ఉద్దేశ్యము వైజ్ఞానికవిషయము. అందుచేత చేదోడు వాదోడుగా పనిచేయటము వాళ్ళకుఅవసరము. మతప్రచారకులకు బైబిలు గ్రంథపరివర్తనము చాలా అవసరమైనపని. 1 అది జరిగితేనేగాని ప్రజలలో మతవ్యాపనానికి వీలులేదు. పరివర్తనానికి భాష అవసరము. ఇంక ప్రార్థనాలయాలలోనూ, ప్రచారకాలమందూ, పాడడానికి కీర్తనలు కావలసివచ్చినవి. ఇందుకు వాళ్ళు దేశీయులవద్ద భాషా సారస్వతాలు చదువుకోవలసి వచ్చినది. ఈ సందర్భములో ఒక నిఘంటువుయొక్క ఆవశ్యకత కలిగినది. అధికార్లకూ, పాఠశాలోపయోగానికీ కూడా ఒక నిఘంటువు అవసరంగానే కనపడినది. అటువంటిదానిని తయారుచెయ్యటానికి సర్కారువారు కాంబెల్ గారిని నియోగించినారు. ఆయనకు సహాయము చెయ్యటానికి యిద్దరు తెనుగుపండితులను నియమించినారు. కాంబెల్ గారు అందుకోసం ప్రత్యేకముగా బళ్ళారిలో మకాంగా ఉన్నారు.2

"తర్వాత ఆంధ్రభాషా పోషకులని ప్రఖ్యాతిచెందిన సి. పి. బ్రౌన్ దొరగారు3 ఆకాలములోనే చెన్నపట్నానికి ఉద్యోగిగావచ్చి,

---

1 బైబిలు పరివర్తన కాలములో (1853) మొదటి హిందూ క్రైస్తవులైన ధన్వాడ అనంతం, మల్లాది వెంకటరత్నం మొదలైనవాళ్ళు పాల్గొన్నారు. కోస్తా జిల్లాలలో నోబిల్ అనే మిషనరీ చాలామందికి మతదీక్ష యిచ్చినాడు. అనంతంగారు 1887 లో "సత్యదూత", 1905 లో "హితవాది" అనే మాసపత్రికలు స్థాపించి మతప్రచారము చేసినాడు.

2 ఈ నిఘంటువు 1821 లో ప్రచురింపబడినది. కాని దీనికింతగా ప్రచారం కలగలేదు. అక్షరక్రమంలో యిది ప్రథమనిఘంటువని జయంతి రామయ్య గారంటారు. (ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక పరీధావి మార్గశిర.)

3 1798—1885 చూ. ఆంధ్రపత్రిక 21—1—45

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెన్నపట్నము కాలేజిలో తర్ఫీతుపొందగా, అప్పుడు చెన్నపట్నము గవర్నరుగా ఉండిన సర్ థామస్ మన్రోగారు ఆయనను తెనుగుజిల్లాలలో పనిచేయమని నియోగించినారు. అప్పటి లగాయితు 12 సంవత్సరాలు బ్రౌన్‌గారు తెనుగుజిల్లాలలో మేజస్ట్రీటుగానూ, జిల్లా జడ్జిగానూ పనిచేస్తూ, తెనుగుభాషలో పాండిత్యం సంపాదించి, అనేక పుస్తకాలు రచియించి అచ్చువేయించటమే కాకుండా అనేక పురాతన గ్రంథాలను ఉద్ధరించి ప్రకటించారు. 1

నిఘంటువుపుట్టిన ఉద్దేశ్యమెట్లాఉన్నా తెనుగుభాషకు చాలా ఉపకారమైనది. ఆంగ్లములోకూడా జాన్సన్ కాలందాకా నిఘంటువే లేదు. నూతనపద్ధతిమీద ప్రథమాంధ్ర నిఘంటువు రచించిన గౌరవము బ్రౌన్ దొరగారికి దక్కినది. ఆంధ్రభాషకు బ్రౌన్ అమరసింహుడు. ఈయన తెనుగు—ఇంగ్లీషు, ఇంగ్లీషు—తెనుగు (1852) రెండు నిఘంటువులు రచించి ప్రచురించినాడు.2 ఇవిగాక ఈయన 1833 నాటికి తెనుగు సారస్వతముమీద ఒకవ్యాసమును, 1840 నాటికి ఒక తెనుగువ్యాకరణమును, కూడా రచించినారు. వీరేశలింగముగారి "రాజశేఖరచరిత్రకు" ముందే (1829) బ్రౌన్ దొరగారు "వేమనశతకము" ను ఇంగ్లీషులోకి తర్జుమా చేసినారు. 1817 నాటికే ఇంగ్లీషులో ఒక తెనుగు వ్యాకరణాన్ని దొరల ఉపయోగముకొరకు రచించి ముద్రింపించినారు. ఆంగ్లేయులు మొదట తెలుసుకున్న తెనుగు వేదాంతకవి వేమనయోగి. వేమన పద్యాలు చక్కని సులభశైలిలో, జాతీయాలతో, ఉదాహరణాలతో, జ్ఞానబోధకాలుగా ఉంటవికాబట్టి అవి ఆయనను ఆకర్షించినవి. తెనుగు పుస్తకముయొక్క గొప్పతనాన్ని వైదేశికులకు చెప్పిన మొదటివాడు

---

1 ఆంధ్రపత్రిక 28—11—43
తాళపత్రస్థమయిన ప్రాచీన తెనుగు గ్రంథాలను ఉద్ధరించి మొట్టమొదట అచ్చు వేయించినాడు...ఆయన బైబిలు లూకా సువార్త 1830 లో అచ్చు అయినది. ఈనాడు అచ్చుకాపీలోని పట్టులు కొన్ని ఆయన కనిపెట్టినవే!
[ఆంధ్రపత్రిక, 22—1—45]

2 శంకరనారాయణగారి రెండు నిఘంటువులకూ బ్రౌన్ నిఘంటువులే మాతృకలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాను. దీనిచేత ఆయనకు తెనుగంటే ఎంత అభిమానమో, గౌరవమూ తెల్లమవుతున్నది.

బిషప్ కాల్డ్వెల్ మిషనరీ. ఈయన దక్షిణ దేశభాష లన్నిటిలోనూ కృషిచేసినాడు. పాశ్చాత్యు లిక్కడికి వచ్చి సంస్కృతభాషను చదువుకునేటప్పటికి వారికండ్లకీభాష అంజనమైపోయినది. వారు గొప్పవనే "లాటిను, గ్రీకు" భాషలలో రూపాలకు పూర్వరూపాలే సంస్కృతములో కనుపించినవి. పరిశోధనలు ప్రారంభించినారు. భాషాశాస్త్రము పుట్టినది. దీనిని "ఫైలాలజీ" అంటారు. అప్పటినుంచీ అనగా దాదాపు 100 సంవత్సరాలనుంచీ భాషాపరిశోధనము జరుగుతూనేఉన్నది. ప్రస్తుతము యూరపుఖండములో ప్రచారములోఉన్న దాదాపు అన్నిభాషలకూ సంస్కృతానికీ పరస్పరసంబంధ మున్నట్టు నిశ్చయింపబడి, భాషాశాస్త్రము గట్టి పునాదులపై రచించిపబడినది. క్రమముగా ప్రపంచభాషలన్నీ పరిశోధనక్రిందికి తేబడి, సన్నిహిత సంబంధాన్నిబట్టి కొన్నికుటుంబములుగా నిర్ధారణ చేయబడినవి. వీనిలో ద్రావిడభాషా కుటుంబము ఒకటని తత్వజ్ఞులు నిర్ధారణచేసినారు. ఈ కుటుంబములోని భాషలనన్నిటిని మథించి సూత్రాలను ఏర్పాటుచేసి ద్రావిడభాషా శాస్త్రాన్ని వ్రాసినవాడు కాల్డ్వెల్. తర్కమూలముగాను, పదరూప మూలముగాను, వ్యాకరణాది పద్ధతులమూలముగాను, తన సిద్ధాంతాన్ని సాధించినాడు. అరవము, తెనుగు, కన్నడము, మళయాళము, తుళు, యీ కుటుంబములోని ముఖ్యభాషలని తేల్చినాడు. ఆర్యభాషలకూ ఈ కుటుంబభాషలకూ, తత్వములో భిన్నత ఉన్నదని నిరూపించినాడు. ఇది నన్నయభట్టారకునివద్దనుంచి అనూచానముగా వచ్చే వ్యాకరణసిద్ధాంతానికివిరుద్ధము. కాబట్టి పండితలోకములో కొంతఅలజడి జనించింది. ఆంగ్లవిద్యాసంపర్కము కలవాళ్ళందరూ కాల్డ్వెల్ సిద్ధాంతాన్ని దాదాపు అంగీకరించినారు. ఈచర్చ యిప్పటికీ జరుగుతూనే ఉన్నది.[1] కాల్డ్వెల్

---

1 చూ. డాక్టరు చిలుకూరి నారాయణరావు గారి "ఆంధ్రభాషాచరిత్ర". ద్రావిడభాషలలో పల్లీ తమిళం ప్రాచీనతమమనీ తమిళంలో చాలా ప్రాచీనమైన "సంగంవాఙ్మయ" మనేది ఉన్నదనీ ఒకవాదం. దీనినిగూర్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిద్ధాంతమే ప్రబలముగా విశ్వవిద్యాలయాలలోనూ ఇతరత్రాకూడా చెలామణిలో ఉన్నది.2 దక్షిణ భారతదేశములో ఉన్న అన్నిభాషలలోని వ్యాకరణాలు, ప్రకృతి ప్రత్యయ సంబంధాలు, దేశీయపదజాలము, సర్వనామాలు, సంఖ్యావాచక శబ్దాలు, మొదలైనవన్నీ పరీక్షిస్తే ఆయన సిద్ధాంతమే నిజమని కనబడుతూ ఉండటంవల్ల, ఇంతకంటె ప్రబల సామగ్రి దొరకినంతవరకు అదే ప్రచారములో ఉంటుందని చెప్ప వచ్చును. ఈయన సిద్ధాంతాన్ని ఆదరించే కొందరు పెద్దలూ, పిన్నలూ కూడా, తెనుగుభాష సంస్కృత శృంఖలలోపడి, విడిపోవటానికి వీలులే నంత చిక్కులోపడి కొట్టుకుంటున్నదనీ, ఆచిక్కునుంచి యేవిధముగానైనా తప్పించటము భాషాకుమారుల కర్తవ్యమనీ, ఒకభావ మిటీవల అంకురించి నది. అతి నవ్యులచేతుల్లో యీవాదము బలవత్తరమైపోయినది. భాషా మర్యాదలూ, సారస్వతమర్యాదలూ, తెచ్చుకోటముచేత కొంతస్వాతం త్ర్యము తగ్గితే తగ్గవచ్చును. బొత్తుగా నష్టపడిందనీ వ్యక్తిత్వముకోల్పో యినదనీ చెప్పడము విశ్వసించదగిన విషయముకాదు. పరభాషా సంప ర్కముచేత భాషవిస్తృతి పొందుతుందేకాని సంకుచిత మెన్నటికీకాదు. ఆధునిక విజ్ఞానమువల్ల మన పార్థక్యాన్ని కోల్పోవటము తటస్థిస్తుంది. కాబట్టి ఆ విజ్ఞానాన్ని బహిష్కరించాలనే వాదమెట్లా ఉన్నదో, ఇదీ కూడా అట్లాగేఉన్నది. మతద్వేషము బీజముగా కలదీప్రచారము. బ్రాహ్మణద్వేష మనేకులలో సంస్కృతభాషా ద్వేషముగా మారినది. మరికొందరిలో దేశీయత మితిమీరిపోయి ఇట్టిఅభిప్రాయము కల్గినది. తెనుగుభాషకు సంస్కృత సంబంధమువల్ల కల్గిన లాభాలు అనంతాలు. సంస్కృతభాష ప్రపంచమంతటిచేత గొప్పదని యేగుణాలచేత మెప్పువడ వహించుతున్నదో ఆగుణాలన్నీ తత్సంపర్కముచేత తెనుగుకు కలిగినవి. వాటికి తెనుగుయొక్క గుణాలు సాయముచేసి అన్నీకలిసి భాషకుచాలా కీర్తి గడించినది. బ్రౌన్ కాల్డ్వెల్ దొరలకు తెలుగువారెంతయో కృతజ్ఞులు.

డాక్టరు నారాయణరావుగారి "తమిళభాషా ప్రాచీనత" అనేవ్యాసం చదువదగి యున్నది. (ఆం. స. సం. సం. ప్రమాది.)

2 ఇటీవల గంటి జోగిసోమయాజులుగారు "ఆంధ్రభాషా వికాసము"అని ఒక ఉద్గ్రంథాన్ని ప్రచురించినారు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్దరత్నాకరము :

బ్రౌను దొరగారు సంపూర్ణముగా సారస్వతమంతా అవలోకనము చెయ్యలేదు. అందుచేత ఆయనదానికంటె సమగ్రమైన, ప్రయోగయుక్తమైన నిఘంటువుయొక్క ఆవశ్యకత ఉండనేఉన్నది.♦ ఈ అవసరము కూడా దొరలకే కలిగినది. మామిడి వెంకయ్యగారి ఆంధ్రదీపికకూడా యీ అవసరము తీర్చలేకపోయినది. అప్పుడు 'మద్రాసు స్కూలుబుక్కు-వర్నాక్యులరు సొసైటీ'వారుకూడా సంప్రదించి యిట్టినిఘంటువు తయారు చేయడానికి శ్రీబహుజనపల్లి సీతారామాచార్యులుగారిని (1828-1891) నియమించినారు. ఈయన పండితుడు, వైయాకరణి. "ఈయన రాజధానీ కళాశాలయందు ప్రథమపండితపదవి నలంకరించిన పరవస్తు చిన్నయసూరిగారి కడకేగి వారివద్ద విద్యావిచారణచేయ నారంభించిరి. శ్రీపురాణం హయగ్రీవశాస్త్రిగారితోడను, రేకము రామానుజసూరిగారితోడను ఆచార్యులవారికి పరిచయము కలిగెను"* ఆయన అందులకు పూని ఇప్పటికిని అధికారపదవి నలంకరించియున్న శబ్దరత్నాకరాన్ని తయారు చేసినాడు. ఈయనకు పూర్వమున్న నిఘంటువులను చూస్తే దీని విశిష్టత తెలుస్తుంది.‡ ఈయన అదివరకే చిన్నయసూరిగారు వ్రాయ

♦ కొన్ని సంవత్సరాలకింద గాలట్టీ అనే ఒకకలెక్టరు వ్యావహారికాంధ్రానికి ఇంగ్లీషు అక్షరాలతో ఒక నిఘంటువు రచించాడు. దానిని శ్రీ బొబ్బిలి రాజావారి కంకితం యిచ్చినాడు. చాలా శ్రమపడినట్లు ద్యోతకమవుతుంది. ఆయన శ్రమకు ఆంధ్రులు కృతజ్ఞులు. తెనుగుభాషపైన ఆయనకు నిజమైన ప్రేమకలందుకు చాలాసంతోషము. ఈనిఘంటువు అంటే మామిత్రుడు కపిల కాశీపతికి చాలా అభిమానము. అతని తండ్రిగారు గాలట్టిగారికి గురువు.

* 2. ఆంధ్ర సర్వస్వము.

‡ శబ్దరత్నాకరానికిపూర్వమున్న నిఘంటువులు కొన్ని యీ క్రింద ఇస్తున్నాము.

1. ఆంధ్రనామ సంగ్రహము — పైడిపాటి లక్ష్మణకవి.
2. ఆంధ్రనామ శేషము — అడిదము సూరకవి.
3. ఆంధ్రభాషార్ణవము — ముదుగుపాటి వెంకనార్య.
4. వెంకటేశాంధ్రము — గణపవరపు వేంకటకవి.
5. సాంబ నిఘంటువు — కస్తూరి రంగకవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టానికి ప్రారంభించి కొంతవ్రాసిన ఒక నిఘంటువును ఆయనవద్దనుంచి దొంగిలించి తనదిగా అచ్చువేయించుకొన్నాడని ఒక పుక్కిటిపురాణమున్నది. అది యింతదూరాన విశ్వసించదగినదికాదు. ఇటువంటిగాథలు మనకు చాలాఉన్నవి. ఈయన చిన్నయసూరివంటి పండితుడు. ఆయన వదలిన వ్యాకరణ విశేషాలన్నీ కలిపి "ఆంధ్రలక్షణ శేష" మనే (1885) పేరుతో రచించిన వైయాకరణి. ఇంకా అనేక గ్రంథాలను రచించినాడు.♦ నిన్న మొన్నటివరకు శబ్దరత్నాకరమే ఆంధ్రభాషకు శరణ్యమైన నిఘంటువు.

ధారావాహికగా ప్రవహించే జీవద్భాషకు సంస్కృతానికివలె, మారని కట్టుదిట్టాలుగల వ్యాకరణము వ్రాయుట మసంభవము. నన్నయభట్టు ఆంధ్రశబ్ద చింతామణివద్దనుంచీ, సూర్యనారాయణీయముదాకా చూస్తే యీసంగతి వ్యక్తమౌతుంది. అలాగా అట్టిజీవద్భాషకు శాశ్వ

---

6. దేశ్యనామార్థకోశము — రామాయణము కృష్ణయామాత్యుడు.
7. విశిష్టాం (గీ శేషాం) ధ్రము — చాత్రాతి లక్ష్మీనరసు.
8. ఆంధ్రపదాకరము — పూసపాటి వీరపరాజు.
9. సర్వార్థసారసంగ్రహము — అమలాపురపు సన్యాసికవి.
10. ఆంధ్రదీపిక — మామిడి వెంకయ్య.
11. ఆంధ్రదీపిక (వ్యాఖ్యా!) — చుండూరి రంగనాయకులు శ్రేష్ఠి.
12. బ్రౌన్యనిఘంటువు — సి. పి. బ్రౌను
13. అక్షరగుచ్ఛము — పరవస్తు చిన్నయసూరి (అసంపూర్ణము)

తూము రామదాసుకవి అనే అతను డెబ్బది ఏండ్ల క్రిందట ఒక నిఘంటువు వ్రాశాడు. ఇతను హైదరాబాదులో మహబూబునగర్ జిల్లాకు చెందిన కవి.

ఆంధ్రదీపికనుగూర్చి బ్రౌను యిట్లా అన్నాడు:—

"The Depika is a dictionary of Telugu explained in Telugu written by Mamidi Venkiah, at Masulipatam............ It gives a mere selection of words used in Telugu Poetry, the ordinary Telugu of common life is but slightly noticed."

(ఆంధ్ర సర్వస్వము— సం॥ 2. సం॥ 3.—6.)

♦ సుందరరాజ శతకము, వినాయక శత్రకము, వైకృత దీపిక, బాలచంద్రోదయము, అలఘుకౌముది, నీతిమాల, పదార్థనామ కోశము, బాలబోధము, ప్రసన్నపారిజాతము, శబ్దమంజరి (తెనుగు) మొదలైనవి ఆచార్యులుగారు రచించిన కొన్ని గ్రంథములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తముగా పనికివచ్చే నిఘంటువుకూడా ఉండటానికి వీలులేదు. "ప్రయోగ శరణ్యాం వ్యాకరణాం" కాబట్టీ, ప్రయోగము మారడమూ క్రొత్త ప్రయోగాలు రావటమూ ఉంటుందికాబట్టీ, జీవద్భాషలలోఉన్న నిఘంటువులకు ఎప్పటికప్పుడు అనుబంధాలు వస్తూఉంటవి. ఆక్స్‌ఫర్డు యింగ్లీషు నిఘంటువు మొదలైనవిచూస్తే యీ సత్యము మనకు తెల్లమౌతుంది. ప్రతినిఘంటువుకు ఒక అనుబంధము (supplement) కనపడుతుంది. కాబట్టి శబ్దరత్నాకరం పాతపడినదనటము శ్రీ ఆచార్యులవారిలోప మెంతమాత్రముకాదు. ప్రజాహితసంస్థలైన విశ్వవిద్యాలయాలు మొదలైనవి యెప్పటికప్పుడిట్టి నిఘంటువులను వ్రాయించటం, అనుబంధాలు ప్రకటించటం, చేస్తూ ఉండవలసినది. కాని ఆంధ్రులు ఆనోము నోచలేదు. ఆచార్యులవారివంటి ఒక్కవ్యక్తి అంతకంటె చేయలేదనటం యెంతమాత్రమూ భావ్యముకాదు. చేసినమనిషికీ, చేసినపనికీ, కృతజ్ఞతచూపటం ఆంధ్రులింకా నేర్చుకోనవలసిన విషయము. ఇక సంస్థలా స్వార్థపరులైన పెద్దల చేతులలో ఉంటవికాబట్టి వాటినుంచి జాతికి వలసిన సహాయము రాదు. ఒకవ్యక్తి యెంత శ్రమపడినప్పటికి కార్యము సమగ్రముగానూ పూర్ణముగానూ కాదు. శ్రీ కొట్రశ్యాముల కామశాస్త్రిగారు ఒక్కచేతిమీద శ్రమతో, నష్టముతో, వాచస్పత్యము మాత్రము వ్రాసి ప్రచురించినారు. ఇదే యిప్పటికి మనకున్న సమగ్రనిఘంటువు. ఆంధ్రదేశమంతా ఆయనకు కృతజ్ఞము. శ్రీ పిఠాపురంరాజావారి ఆదరణతో "సూర్యరాయాంధ్ర నిఘంటువు" ని ఒకటి ప్రారంభింపబడినది. శబ్దరత్నాకరం వాచస్పత్యం మధ్యవచ్చిన నిఘంటువులన్ని ప్రాచ్య శబ్దరత్నాకరాల ప్రతిబింబాలే♦. శ్రీ ఆచార్యులవారు తన భాషాసేవ

♦ 1. ఆంధ్రపారిజాతము—ఓగిరాల జగన్నాథకవి, గురజాడ శ్రీరామమూర్తి.
2. లక్ష్మీనారాయణీయము—కొట్ర లక్ష్మీనారాయణశాస్త్రి, (శ్యామల కామశాస్త్రిగారి తండ్రి)
3. శబ్దార్థచంద్రిక—మహాకాళి సుబ్బారాయుడు.
4. శంకరనారాయణ నిఘంటుద్వయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇప్పటికీ స్మరణీయముగా చేసుకున్నవ్యక్తి. ఆంధ్రులు మరువరాని భాషాసేవకుడు.*

అముద్రితగ్రంథ చింతామణి :

ఏనాడు తిక్కన మహాభారతాన్ని పదిహేను పర్వాలలో పూర్తిచేసి హరిహరనాథుని కంకిత మిచ్చినాడో, అప్పటినుంచీ నెల్లూరు సారస్వత కేంద్రాలలో ఒకటైపోయినది. ఆపట్టణములో పూండ్ల రామకృష్ణయ్యగారనే (1860_1904) భాషాసేవకుడుండేవాడు. ఈయన "అముద్రిత గ్రంథ చింతామణి" అనేపేరుతో ఒక మాసపత్రిక స్థాపించి (జూన్ 1885) దాదాపు ఇరువదివత్సరములు నడిపినాడు.‡ ఆయన మరణముతో పత్రిక అంతరించినది. ఈ పత్రికకు వెనకా ముందూ అనేకపత్రికలు వెలిసి నడిచినా దీనివిశిష్టత దీనిదే!♦ సారస్వత సేవకొరకే ఉద్దేశింపబడిన

---

* శబ్దరత్నాకరమనే పేరుతో ఎ. వ్యాసశాస్త్రి అనే ఆయన ఒక నిఘంటువు వ్రాసినట్లు కనపడుతుంది, కాని యేకారణంచేతనో ప్రచారంలో లేదు.

‡ కొంత కాలము ఒడయరు వీరనాగయ్యగారి యొక్క, కొంత కాలము సి. వెంకట రామానుజరావు నాయుడుగారి యొక్క సహాయం పొందినారు.

♦ ఆ ప్రాంతంలో వచ్చిన పత్రికలను కొన్నిటిని పేర్కొంటున్నాను.

1 సుజనరంజని	మద్రాసు	1845	చిన్నయసూరి
2 శ్రీయక్షిణి	బళ్లారి	1850	?
3 ఉపాధ్యాయోపకారి	గుంటూరు	1861	శ్లాండర్
4 శారద	అత్తిలి	1865	సూర్యనారాయణరాజు, ఆచంట.
5 విబుధరంజని	ఏలూరు	1864	దామరాజు రామచంద్రరావు
6 గ్రంథప్రదర్శిని	విశాఖపట్నం	1896	శ్రీనివాస జగన్నాథశాస్త్రి
7 జనవినోదిని	చెన్నపట్నము	1880	?
8 మహారాణి (సచిత్రము)	చెన్నపట్నం	1889	వి. కృష్ణమాచార్యులు
9 లోకరంజని	?	1889	కాకర్ల సుబ్బారావు
10 శారద	బుచ్చిరెడ్డిపాలెం	1870	ఎడవల్లి కామశాస్త్రి
11 వర్తమానతరంగిణి	?	1895	బెజవాడ బాలకృష్ణారెడ్డి
12 వాగ్వల్లి	?	1895	కె. సి. రామానుజశర్మ
13 సూర్యాలోకము	చెన్నపట్నం	1895	జి. సి. వి. శ్రీనివాసాచార్యులు
14 సుమనోరంజని	?	1888	కృష్ణమూర్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్రికలుకూడా అనేకం వెలువడినవి. కాని దీనిఉదాత్తత దేనికీలేదు. దానిలో వ్రాసే పండితులూ కవులూ ప్రఖ్యాతులు. కొన్ని మతప్రచారము ఉద్దేశ్యముగా కలిగి క్రైస్తవ పాదరీలచేత నడపబడేవి. అముద్రిత గ్రంథ చింతామణియొక్క విశిష్టత తెలియుటకై పత్రికాధిపతి వ్రాసిన పద్యాల నీక్రింద ననువదిస్తాను :

"జతనము మీఱంగ నము
ద్రిత సద్గ్రంథముల సేకరించి కడుంబరి
ష్కృతములు గావించి యథా
మతిఁ బత్రికఁ గూర్చెదము క్రమంబుగ వానిన్

తోరపు నూలుదారములతోఁ బదిలంబుగఁ గట్టిపెట్టియుం
జేరుపనందు జీర్ణదశఁ జెంది యొగిం గ్రిమికీటకచ్ఛటా
పూరితమై వృథా చెడు నముద్రిత పుస్తకపంక్తి నెంతయున్
గూరిమి మీఱ నచ్చునను గూర్చుట చెల్లదె పత్రికాకృతిన్

---

15 కళాభివృద్ధి	విశాఖపట్నం	1890	ప. వెంకటరంగనాథస్వామి
16 విద్యార్థికల్పభూజము	నెల్లూరు	1882	ఉ. రామచంద్రరావు
17 ఆంధ్రభాషాసంజీవని	రాజమండ్రి	?	కొక్కొండ వెంకటరత్నము
18 వివేకవర్ధని	రాజమండ్రి	?	వీరేశలింగంపంతులు

('వివేకవర్ధని' అనే పత్రిక 1878 లో మొదలిడి వీరేశలింగముగారిచే రాజమండ్రినుండి వెలువరింప బడుచుండేది. తర్వాత మళ్లీ 1891 లో పంతులుగారు న్యాపతి సుబ్బారావుగారూ కలసి "చింతామణి" అనే మాసపత్రిక నడిపినారు.)

19. సుజనమనోల్లాసిని	చెన్నపట్నము.	ఏ. ముత్తయ్య
20. హిందూజన సంస్కారిణి.	?	మన్నవ బుచ్చయ్య
21. యథార్థవాది	విశాఖపట్నము.	గ. కూర్మయ్య
22. తెలుగుహార్పు	విజయనగరము.	వెంకటరామయ్య
23. ఆంధ్రప్రకాశిక	మద్రాసు	ఏ. సి. పార్థసారథినాయుడు

(ఇది 1885-1895 వరకు 40 యేండ్లు అవిచ్ఛిన్నముగా నడచినది.)

24. శశిలేఖ	మద్రాసు	గట్టుపల్లి శేషాచార్యులు
25. జ్ఞానోదయ	ఏలూరు	దాసు కేశవరావు
26. దేశాభిమాని	గుంటూరు	దే. శేషాచలపతిరావు

('ప్రాచీనాంధ్రవార్తాపత్రికలు' భారతి1929 మే)('వార్తాపత్రికలు' భారతి1930 జూన్)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒనర మాపూనికి రసికజనోపయోగ
మగు కర్తంబున నిజకార్యముగఁ దలంచి
గైకొనుడు పోష కాద్యధికారములను
శాశ్వతంబుగఁ బత్త్రిక జరుగుకొఱకు."

పై అనువాదమువలన గ్రంథప్రచురణము పత్త్రికోద్దేశములలో ముఖ్యమైనదని తెలుస్తున్నది. మరియు గ్రంథవిమర్శనముకూడా దీని ముఖ్యోద్దేశము.♦ ఈపత్త్రికోద్దేశాన్నిగూర్చి వ్రాయబడిన యీక్రింది వాక్యాల ననువదిస్తాను.

"ఈ పత్త్రికయందు వార్తలు మొదలగునవి ప్రకటించినఁగాని వ్యాప్తము కాజాలదనియు, పత్త్రిక కొనసాగుట దుర్ఘటమనియుఁ గొంతమంది యీ పత్త్రికాధిపతులకు వ్రాయఁగా, వీరీ విషయమునుగూర్చి కీర్తిశేషులైన విద్యావినోది పనప్పాకం ఆనందాచార్యులవారితో ప్రస్తావించిరనియు, వారీపత్త్రికయందట్టివి ప్రకటింప నవసరములేదనియు, వానికి వేఱుపత్త్రికలు కలవనియు, నిది యింగ్లీషునందు ప్రకటింపబడు "ఎథేనియమ్" (Atheneum) పత్త్రికవలె భాషా వాఙ్మయ విషయములే ప్రధానముగ నెంచి వెలయవలయుననియు వక్కాణించిరట."
(భారతి ప్రమోదూత శ్రావణము.)


పూండ్ల రామకృష్ణయ్య

విమర్శనానికి నిజముగా పునాదివేసినది యీ పత్త్రికేనని చెప్పవచ్చును. కాని యిందులో ప్రకటింపబడే విమర్శనలుకూడా కొంతవరకు భాషాప్రయోగ ప్రాధాన్యముకలిగి రంధ్రాన్వేషణ పరములైయున్నవి. అయినప్పటికి యీపత్త్రికయెన్నదగిన భాషాసేవ చేసినదనిచెప్పుటకేమి యభ్యంతరములేదు. శ్రీ వేదం వెంకట్రాయ

♦ 'నెల్లూరఁ బత్త్రికాప్రచారము' (ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక 10—4—239)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాస్త్రిగారివంటి పండితప్రకాండుల వ్రాతలకిది స్థానముగా ఉండేది. ఈ పత్రిక విమర్శనానికి మిక్కిలి విలువ ఉండేది. శాసనపరీక్షలు మొదలైనవి కూడాయీ పత్రికలో ఉండేవి.‡ ఇలాఉండగా శ్రీ వీరేశలింగంపంతులు గారు సాహిత్య రంగముమీద తమప్రభావాన్ని ప్రారంభించినారు.

పరిశోధనము :

ఈ కాలములోనే చరిత్ర పరిశోధమునకుకూడా తెనుగువారు బీజమునాటినట్లు కనబడుతున్నది. తల్లాప్రగడ సుబ్బారావుగారు అచ్చమైన ఆంధ్రుడు. ఆయన బ్రతికినది కొద్దిసంవత్సరాలైనా (1856–1890) అత్యంతకీర్తి గడించినారు. బరోడాలో గొప్ప ఉద్యోగము చేసినారు. "రాజకీయములందును, సంఘసంస్కారమునందును, మతవిషయములందును, చరిత్రపరిశోధనలందును తరువాతకలిగిన వికాసమునకును, జాతీయ చైతన్యమునకును దారితీసిన ఆంధ్రమహాపురుషు" డనేకీర్తి నీయన గడించినారు. ఈయన భగవద్గీతోపన్యాసములు ఆంగ్లములో ప్రకటింపబడినవి. ఈయనచేసిన చరిత్ర పరిశోధనములలో ముఖ్యమైనవి.

(1) బుద్ధ నిర్వాణకాలము క్రీ. పూ. **477** అని పాశ్చాత్య చారిత్రకు లనగా, అట్లుగాక క్రీ. పూ. **543** అని నిర్ణయించుట

(2) ఖారవేల శాసనముయొక్క కాలనిర్ణయము చేయుట. (ఇదియే అంగీకరింపబడినది)

(3) శంకరాచార్యులకాలము క్రీ. పూ. 200 అని సహేతుకముగా నిర్ణయించుట

---

‡ "సాహిత్య విమర్శనమునందీ పత్రిక ఆంధ్రదేశపత్రికలన్నిటికన్న మిన్నగ సేవచేసినదని చెప్పుట యతిశయోక్తి కానేరదు."— నిడదవోలు వెంకట్రావు.
ఈక్రిందివి యీపత్రికలో ప్రకటింపబడిన కొన్ని విమర్శనములు.

1. బిల్వేశ్వరీయ కృతివిమర్శనము.
2. శ్రీ కుమారాభ్యుదయ కృతివిమర్శనము.
3. విక్రమార్క చరిత్ర ముద్రణ విమర్శనము.
4. మనుచరిత్ర దోషారోపణ ఖండన గ్రంథము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దివ్యజ్ఞానసమాజము స్థాపించిన కల్నల్ ఆల్కాటుగారీయనను గూర్చి యీ క్రిందిమాటలు వ్రాసినారు:

"ప్రాచీన విజ్ఞాన రహస్యములను గ్రహించుటలో తల్లాప్రగడ సుబ్బారావు గారితో సమాన ధీశక్తి కలవాడు మాత్రము నాకు కనబడలేదు. ఆయన మద్రాసులో నుండుటయే మేము మా కార్యస్థానము నా రాజధానిలో స్థాపించుటకుగల మూలకారణములలో నొకటి."* ఈయన "ఆనాడు చెన్నపట్టణమున మహామహులుగా నుండిన సర్. టి. మాధవరావు, దివాన్‌బహద్దరు ఆర్. రఘునాథరావు, కల్నల్ ఆల్కాట్, మదాంబ్లావట్‌స్కీ, మొదలగువారివలన మన్ననల నందినారు."

ఇంత గొప్పవాడైనా ఈయన వ్రాతలన్నీ దాదాపు ఇంగ్లీషులో ఉన్నందుచేత దేశీయులకు తెలియటం తటస్థించలేదు. ఎనదగిన ఆంధ్రుడు.

* భారతి. 1945 మే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీథులు

2

సంధ్యాకాలము – వీరేశలింగం పంతులు

ఏదైనా చాలకాలముంటేగాని, అనుభవించగలిగినదానికంటె ఎక్కువైతేగాని, విసుగువేస్తుంది. 'కడుపునిండితే గారెలుచేదు'. పందొమ్మిదో శతాబ్దాంతానికి ఆంధ్రప్రబంధ కవిత్వస్థితి అట్లా ఉన్నది. మొదటి ప్రబంధకవులు ఒక్కొక్కరు ఏదో ఒక విశేష గుణము కవిత్వానికి అలవడజేసినారు. 'అల్లసానివాని అల్లిక జిగిబిగి, ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకు, పాండురంగవిభుని పదగుంభనంబు...' ఈ ప్రకారముగా పెరిగి ఆహ్లాదము కలిగించిన ప్రబంధకవిత్వము బూజు పట్టినది. చర్వితచర్వణమూ గతానుగతికమూ అయిపోయినది. తరువాతి ప్రబంధాలు ఒకటి చదివితే మరి చదవనక్కర లేదు. అవే సన్నివేశాలు, అవే వర్ణనలు, అదే పరిణామము. అందాకా ఎందుకు? జనబాహుళ్యము రుచి మారినదేగాని, ప్రబంధాలు వ్రాసేవారూ, చదివి ఆనందించేవారూ, ఈకాలంలో మాత్రము లేరూ? అన్నిరుచులు అన్నికాలాలలో ఉంటవి. కాని అటువంటి వాళ్ళ సంఖ్య ఇప్పుడు చాలాతక్కువ.

వీరేశలింగం పంతులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబంధయుగము 19 వ శతాబ్దములోకి అనువృత్తమైనది. ఈపందొమ్మిదవ శతాబ్దపు టుత్తరార్థము మన దేశానికి చాలా ఉపద్రవకరమైన కాలమేకాక అన్నివిధాల మార్పుకు పునాది వేసినకాలము. 1857 వ సంవత్సరానికే ఇంగ్లీషువారి రాజ్యము గట్టిపడినది. ఇంగ్లీషు రాజభాష అయినది. ఆభాషను మనప్రముఖులు కొంతమంది చదువుకున్నారు. పరదేశీయ భాషాసంపర్కము మనవాళ్ళ చిత్తవృత్తులలో మార్పు కలగజేసినది. ఆంధ్రదేశానికి పైనా క్రిందా కూడా యీ పరివర్తనాగ్ని అంటుకున్నది. ఈగాలి బెంగాలుకు, మద్రాసుకు ముందు కొట్టినది. మద్రాసు సులభముగా మారే ప్రకృతి కలదికాదు. ఒకమూల మిషనరీలు క్రైస్తవ మతాన్ని అత్యంతము ప్రచారముచేయటం మొదలుపెట్టినారు.* వర్ణాశ్రమ ధర్మముమీద కొందరికి ఏహ్యతకలిగినది. మానవులందరు ఒకటేననే సూత్రము బయలుదేరినది. తుదకు సనాతన మతము లోపభూయిష్టమనే అభిప్రాయము ప్రబలినది. ఈ అసంతృప్తి కారణముగా కొందరు పరమతాలలో చేరడం తటస్థించినది. ఈ ఆపత్తు కొందరు మహాశయులు కనిపెట్టి, క్రొత్తమతాలు లేవదీసినారు. వాటిలో బ్రహ్మమతము ఒకటి. ఈమతము క్రైస్తవమతానికి ప్రతిబింబము. పంజాబులో సిక్కు ఆర్యసమాజ మతాలెలా ముసల్మానుల మతపరివర్తనాన్ని ఆపడానికి పుట్టినవో, బెంగాలులో ఈ బ్రహ్మసమాజము క్రైస్తవుల మతపరివర్తనాన్ని అడ్డుతగలడానికి పుట్టినది.

ఎప్పుడైతే మతప్రచారాని కడ్డు తగిలినదో, ఇంగ్లీషువా రాలోచించినారు. రాజకీయముగా గెలిచిన దేశము మతపరివర్తనముతో నిలబెట్టుకోవడం కష్టమని గ్రహించినారు. వైజ్ఞానికముగా విజయముగనుక పొందితిమా, మనరాజ్యము చిరస్థాయిగా ఉంటుందని నిశ్చయించినారు.♦ ఇందుకు ఇంగ్లీషు భాషాపఠనము ప్రవేశపెట్టడమే మార్గమని ఊహించినారు. ఈ దూరదర్శిత్వము కొంతవరకు ఫలించినదని అనుకోడానికి

* 1857—60 లో తెలుగులో బైబిల్ అచ్చైనది. 1871 లో కూడా ఒకప్రతి అచ్చైనది. 1830 ప్రాంతములో బ్రౌను 'లూకా సువార్త'ను తెనిగించి ప్రచురించినాడు.

♦ 1857 లో కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలు స్థాపించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిప్పటి పరిస్థితులే తార్కాణము. మెకాలే మహాశయుడు ఇంగ్లీషు విద్యా ప్రణాళికను తయారుచేసినాడు. ఇంగ్లీషు పాఠశాలలు స్థాపింపబడినవి. కొన్ని వీటిలో మిషనరీలు నడిపేవి. ఇంగ్లీషు క్రైస్తవవిజ్ఞానాలు పెరిగిపోయినవి. అవి చదివిన మనవాళ్ళకు మనదంతా అసహ్యముగా కనపడినది. బంగాళీలు కొందరీ అవకాశమును తీసికొని సారస్వతానికి నూతన వికాస మీయడానికి పూనుకున్నారు. బంకించంద్రుడు మొదలైనవారట్టివారే! ఏవంక చూచినా యింగ్లీషు వాతావరణమే! మాట్లాడితే యింగ్లీషే మాట్లాడవలె! వ్రాస్తే యింగ్లీషే వ్రాయవలె! ఇది ఆనాటి స్థితి.

క్రమముగా ఈపరిస్థితు లాంధ్రదేశానికికూడా ప్రాకినవి. ఇద్దరు వ్యక్తులు వీటికి పాలైనారు. కాకినాడలో నాయుడుగారూ, రాజమహేంద్రవరములో వీరేశలింగముగారూ. నాయుడుగారిలో సంస్కృతాంధ్ర భాషాసంస్కారము తక్కువై ఆయన కేవల మాంగ్లపండితుడు కావడం చేత ఆయనప్రతిభ కేవల మతవ్యాపనమే పరిణామముకలదై పోయినది. కాని వీరేశలింగము పంతులుగారు (1848-1919) దేశీయసంస్కారములు కల మనిషి. ఈయన మతవ్యాపనము దేశభాషమూలముగా సాగించినాడు.‡ రాజమహేంద్రవరము పూర్వ మాంధ్రభాషకూ, కవిత్వానికీ కేంద్రము. పూర్వయుగములో నన్నయ ఎలా ఆంధ్రకవిత్వానికి మూలకందమైనాడో, వీరేశలింగము పంతులుగారు నవ్యాంధ్ర సారస్వతానికి మూలపురుషుడైనాడు. మతావేశము ఆయన హృదయములో గాఢముగా నాటుకొనిపోయినది. ఆయన తాను పరమేశ్వరుడిచేత సంఘాన్ని బాగుచేయడానికి పంపబడిన దూత అనుకున్నాడు. అలా అనుకుంటే తప్ప ఆయన యింతపని చేయగలుగుతాడా? ఒక దేశము సాంఘికముగాగాని, మతవిషయముగాగాని, రాజకీయముగాగాని అలజడికి పాలైనప్పుడు మనుష్యుల హృదయాలు ఒకవిధముగా కలత చెందుతవి. ఆ

‡ వీరేశలింగము పంతులుగారిని మార్చినది ఆంగ్లవాఙ్మయము. వారిరచన లన్నింటిలోనూ కళాప్రియత్వముతో బాటు సంస్కరణ యొక్కనవాళ్ళ కలదై కనిపిస్తుంది.

—ఆంధ్రపత్రిక, 22-9-40.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలత చిత్రకారుల చిత్రాలలోనూ, కవుల గ్రంథాలలోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది. అందులో వాదోపవాదాలు బయలుదేరేటప్పటికీ, అసలువిషయ మెలాగున్నా, సాహిత్యానికిమాత్రం ఉపకారం జరుగుతున్నది. అందుచేతనే జాతీయజీవనము సారస్వతములో ప్రతిబింబితమై ఉంటుందని అంటారు. ఎలాగైతే నన్నయకాలములో 'కథా కవితార్థ యుక్తి' కన్నీ 'అక్షర రమ్యత' కున్నూ జరిగిన పోరాటము ఆయన గ్రంథములో కనపడుతున్నదో; ఎలాగైతే తిక్కనకాలములో జరిగిన చిన్న యుద్ధరాయబారాలు ఆయన గ్రంథములో ప్రతిబింబిస్తున్నవో, ఎలాగైతే శ్రీనాథుడి కాలములో కవుల జీవితము వగైరాలు ఆయన చాటుధారలలో వ్యక్తమౌతున్నవో, ఎలాగైతే ప్రబంధకాలములో కడుపులో చల్ల కదలకుండా రాజపోషణవల్ల కలిగిన ఐశ్వర్యము, సౌఖ్యము ప్రబంధాల్లో మూర్తీభవిస్తున్నదో, అల్లాగే వీరేశలింగముగారి వివిధ కృతులలో ఆయన హృదయవేదన, సంస్కరణాభిలాష అచ్చుగుద్దినట్టు కనబడుతున్నవి.

తన భావాలను వ్యక్తంచేసే వాహికగా సారస్వతాన్ని గ్రహించినాడు. హిందూసంఘములో ఉన్న బాల్యవివాహము, విధవావివాహ నిషేధము, రండాముండనము, వృద్ధవివాహము, విగ్రహారాధన మొదలైన ఆచారాలు ఆయనకు ఏహ్యముగా కనబడినవి. బ్రహ్మసమాజ మతవ్యాపనకు మాత్రము నాయుడుగారితో కలిసి పనిచేస్తూ, మిగిలిన కాలాన్ని, ధనాన్ని, ప్రతిభనూకూడా వీటిఖండనములో వినియోగించినాడు. భాషకు మహోపకారమైనది. ఆయన మతసంఘ సంస్కారము మంచిదా చెడ్డదా అనిగాదు ఇక్కడ విచారణ. ఆయనచేసిన పనియొక్క పరిణామమేమిటీ అనేది మనకు కావలసినది. అప్పుడు రాజమహేంద్రవరం పండితులకూ, కవులకూ, నిలయమైఉండేది. వీరిలో చిన్నా పెద్దా ఉండేవారు. వీరిలో వీరేశలింగం పంతులుగారున్నూ, కొక్కొండ వెంకటరత్నం పంతులుగారున్నూ, మతసాహిత్యవిషయాలలో బద్ధశత్రు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వులు. కాశీభట్ల బ్రహ్మయ్యగారుకూడా అటువంటివాడే ! * ఇంగ్లీషు చదువుకున్న, చదువుతున్న విద్యార్థులంతా వీరేశలింగంగారి అనుయాయులు. వీళ్ళ సహాయముతో పంతులుగారు అనేక విధవలకు వివాహాలు చేసినాడు. ఆ దంపతులను ఏనుగులమీద ఊరేగింపజేసినాడు. అనేక బాల్య వివాహాలను ఆపినాడు! దేశములో వైజ్ఞానికముగా యువకుల చిత్తవృత్తుల్లో చాల పరివర్తనము కలుగజేసినాడు. నాయుడుగారికి కూడా యిట్టి శిష్యగణమే ఉండేది కాని, వాళ్ళంతా ఇంగ్లీషుపండితులు. ఇద్దరిశిష్యులలో యిప్పటికీ కొందరున్నారు. బ్రహ్మసమాజమతమీ శిష్యగణములో లీనమైఉన్నది. వీరిప్రచారమూ, దేశకాలసహాయమూ, కలిసి మతాచారాలను కొంచెము సడలించిన దనక తప్పదు. ఏది ఎల్లాఉన్నా వీరేశలింగంగారి కృషి, భాషకూ సారస్వతానికీకూడా అత్యంతోపకారకమైనది.

పంతులవారి సేవవల్ల భాషకుజరిగిన ముఖ్య మహోపకారాలు మూడనవచ్చును.

(1) భాషా సౌలభ్యకల్పనము.
(2) వివిధ సారస్వతవ్యాప్తి.
(3) పరభాషా వాఙ్మయానువాదము.

1. భాషాసౌలభ్యకల్పనము :

వీరేశలింగం పంతులవారి ఉద్దేశము సంఘసంస్కారము, మత బోధ. వీటికి ప్రాప్యులెవరు ? సామాన్యప్రజలు. అందరికీ అర్థమయ్యే భాష వ్రాయటం అవసరమైనది. వీరశైవ మతవ్యాప్తికోసము రచిస్తూ, పాల్కురికి సోమనాథుడు "ద్విపద"లో రచించినాడు. జనబాహుళ్యాన్ని

* "They were inevitably dazzled by the splendour and variety of the treasures laid bare to their view. They compared them with their own much to the disadvantage of the latter. They were impressed almost by the total absence in Telugu of a great prose literature and the singular lack of variety in its literary forms.
—K. R. in Triveni, Jan. 1928

पुस्तकालय
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar
गुरुकुल कांगड़ी

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉద్దేశించే ప్రతిగ్రంథమూ సులభశైలిలో ఉండవలెనుగాని, గిడుగు రామమూర్తి పంతులు చెప్పినట్లు "కృతభాష"లో ఉండరాదు. వీరేశలింగం పంతులుగారి రహస్యాన్ని కనిపెట్టినారు.

17, 18 శతాబ్దాలలో తుపాకుల అనంతభూపాలుడు, సముఖం వెంకటకృష్ణప్పనాయకుడు, కళువె వీరరాజు, వగైరాలు వ్రాసిన తెలుగు వచనము చూస్తే చాలా సహజముగా ఉండి, సర్వజన పఠనయోగ్యముగా ఉంటుంది. శైలికూడా సంభాషణశైలిగా ఉంటుంది. ఇప్పుడు ఓరియంటల్ లైబ్రరీలో ఉన్న గ్రామకైఫీయతులుకూడా ఆభాషలోనే ఉంటవి. ఇవేగాక పైలరు భాషాంతరీకరించిన చారిత్రక గ్రంథాలుకూడా అలాగే ఉంటవి.

1827 సంవత్సరములో, అనగా చిన్నయసూరికి అవ్యవహిత పూర్వముగా ఉన్న యీక్రింది గద్య చూడండి:

"తమరు—అబద్ధములు లేకుండా శోధించుమని మాపద్దయిచ్చిన శబ్దమంజరి యొక్క ప్రథమ ద్వితీయభాగములైన - అక్షర గుచ్ఛము, సంధి వృంతము - ఈ రెంటి నిన్ని - మేము నలుగురమున్న - బాగా శోధించితిమి. ఇందులో మాకు చూడగా అబద్ధములు లేవనిన్ని, యిది బాలులకు చదువ నుపయోగించుననిన్ని తోచుచున్నది." ♦

ఎంత చక్కగ ఉన్నదో, దీనికన్న గ్రంథాలలో వచనాలలో భాషకున్నూ, యెంతభేదమున్నదో చూడండి! పద్యముకంటె గద్యము వైశద్య ప్రధానము. సంహితకంటె బ్రాహ్మణ మెంత విశదముగా ఉంటుందో చదివితే తెలుస్తుంది. చ్యుతసంస్కారము కానట్టి, చిన్నయసూరి ప్రభృతుల "కృతకభాష" కాక సులభగ్రాహ్యమైనట్టి, ఒక

♦ "పఖనికి యిద్దరు కుమారుళ్ళుకలరు. వాండ్లలో చిన్నవాడు తండ్రినిచూచి, వో తండ్రీ! నాకు వచ్చేవంతు యివ్వమని చెప్పినందున వాడు తను పుత్రులకు జీవనోపాధి పంచిపెట్టెను. కొన్నిదినములైన తరువాత చిన్నకుమారుడు సమస్తం కూడజేసుకొని దూరదేశానకు వెళ్ళిపోయి అక్కడ దుర్మార్గులయందు నడచి ఆస్తిక్రియాను చేసుకొనెను. అయితే అంతా సరిపడిన తరువాత ఆదేశమందు మహాక్షామం కలిగివుండెను అయినందున వానికి లేమి వచ్చెను."

—బానిసు బైబిలు పరివర్తనం, ఆంధ్ర పత్రిక 22—1—45.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యేక శైలిని కనిపెట్టారు వీరేశలింగం పంతులుగారు.* చ్యుతసంస్కారము కాకుండా అటువంటి భాషైతే పండితులుకూడా ఆదరిస్తారు. ఈభాష మిక్కిలి సులభమై, అందరికి గ్రాహ్యమై, పంతులవారి అభిప్రాయ ప్రచారానికి మిక్కిలి సాయపడటమేగాక, ఒక నూతన జీవము కల్పించినది.

2. వివిధ సారస్వత వీధీ వ్యాప్తి:

ఆంగ్లసారస్వతములోఉన్న వీథులన్నీ చూచేటప్పటికి, మనభాష బీదతనము పంతులుగారికి తేటపడి వాటిలోకూడా వ్యవసాయము చెయ్యాలని గట్టిగా తట్టినది. అదివరలో ఏవోకథలూ కథానికలూ ఉండేవేగాని, పాత్రలశీలము ముఖ్యముగా కలిగి, కథాభవన నిర్మాణము కలిగి, సంభాషణ పూరితాలైన గాథలులేవు. వాటిని యింగ్లీషులో "నావెల్సు" అంటారు. దానినే యిప్పుడు తెనుగు సారస్వతములో "నవల" అంటున్నారు. ఇప్పుడాపదానికి ఆ అర్థము రూఢమైనది కాబట్టి నామ చర్చ అనవసరము ♦ ఇటువంటి నవలారచనకు వీరేశలింగం పంతులుగారే మార్గదర్శకుడని ఒకప్రతీతి. ఆయన "రాజశేఖర చరిత్ర" అనే సాంఘిక నవలను రచించినాడు (1878).‡ అందులో మన సంఘములోఉన్న దురాచారాలను తూర్పారపట్టినాడు. ఈనవల ఇంగ్లీషులోనికికూడా పరివర్తనమైనదంటే దాని ప్రాశస్త్యానికి వేరే సాక్ష్య మక్కరలేదు. ప్రథమాంధ్ర నవలారచయిత పంతులుగారేననే కీర్తి గడించినారు. ఇది

---

* వచనము సర్వోపభోగ్యమైన వస్తువుగాజేసి కేవలమాధురికమగు వచనమునకు మార్గదర్శియయ్యెను. —పిల్లలమర్రి (హైదరాబాదాంధ్ర సాహిత్యపరిషత్పత్రిక)

♦ నరహరి గోపాలకృష్ణసెట్టిగారు "శ్రీరంగరాజ చరిత్ర" అనే నవలవ్రాసి 1872 లో ప్రచురించునట్లు చేకుమళ్ల వ్రాసినాడు.

(ప్రబుద్ధాంధ్ర జనవరి 1934) (ప్రతిభ సం. 1 సం. 3)

‡ "రాజశేఖరచరిత్ర మనే నవల విపరీతస్థితిలో నడచినందున, లోకములో నట్టి గ్రంథములు పుట్టిన సారస్వత మంతయు పాడగునని విమర్శింప బూనితిని."

— కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోల్డుస్మిత్ "వికార్ ఆఫ్ వేకుఫీల్డు"కు పరివర్తనమని అంటారు. అది అనుసరణముగాని పరివర్తనముకాదు.

తెనుగులో బొత్తిగా నాటకములేదని చెప్పటానికి వీల్లేదు. తంజావూరు లైబ్రరీలోనూ, చెన్నపురి ఓరియంటల్ లైబ్రరీలలోనూ కూడా, నాటకాలు, యక్షగానాలు, సంఖ్యకుమించి ఉన్నవి. అవిఅన్నీచూస్తేనూ, చదివితేనూ, తోలుబొమ్మలాటలవలె పామర జనోపయోగముగా కనిపిస్తవి. వాటిని ఇప్పుడు అందరూకూడా చాలా గొప్పవని అనుకోడం ఒకఅలవాటైపోయినది. మరీ నవ్యసాహిత్య వేత్తలకవి వేదభాగాలవలె కనబడుతున్నవి! వాటిలో భాష సులభమైనట్లు కనబడినా మాండలికాలతో నిండి, సహృదయుడికి కావలసిన పాత్రపోషణము, రసము, కథాసంవిధానము మొదలైన వేమీ ఉండవు. వాటినిమాత్రము తోసి రాజనటానికి వీలులేదు. అవి మన సహజవిజ్ఞాన చిహ్నాలు కాబట్టి మిక్కిలిగా మనకాదరణీయాలే! 'మన్నారుదాస విలాస' మనే నాటకాన్ని ఒక దానిని ఆంధ్రసాహిత్య పరిషత్తువారు ప్రకటించినారు. ఇవన్నీగనక ప్రచురిస్తే ఆంధ్రభాషావాఙ్మయ చరిత్ర రచనానికి చాలా ఉపకారమౌతుంది.

అప్పటికాలానికి సమీపాన్నే బళ్ళారిలో ఇద్దరు వ్యక్తులు, తెనుగులో సంస్కృత ఫక్కీ నాటకము లేకపోవటముచూచి, ఆలోటు భర్తీ చెయ్యాలని సమకట్టినారు. వీరు ధర్మవరం రామకృష్ణమాచార్యులు (1843-1911) కోలాచలం శ్రీనివాసరావు గార్లు(1854-1919). ఇద్దరూ వకీళ్ళే! మంచి ప్రాక్టీసుకలవారే. కాని వృత్తితోపాటు సారస్వతసేవకూడా మరవలేదు. వీరిలో రావుగారికి ఆచార్లవారివలె పౌరాణిక నాటకాలంటేనే కాకుండా చారిత్రకాలంటేనూ చాలాయిష్టము! వీరిద్దరూకూడాస్వతంత్ర వ్యక్తులే! వీరిలో ఆచార్లవారి నాటకాలుఎక్కువ ప్రచారముకావటము చేత ఆంధ్రదేశము వారికి "ఆంధ్రనాటక పితామహ" బిరుదిచ్చి గౌరవించినది. ఇద్దరూ గ్రంథకర్తలేకాకుండా స్వయంనటులై, రంగప్రసాధనము యవనికావిక్షేపము, నేపథ్యవిధానము మొదలయిన వాటిలో దిట్టలు. వీరు స్వంత నాటక కంపెనీలను స్థాపించినారు. కళోపాసనే వీరి ఆదర్శము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

*వీరితోబాటు బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు కూడా కొంత కాలము తరువాత 1905 ప్రాంతములో 'హరిశ్చంద్ర' బహురసవంతముగా రచించినాడు. ఇప్పటికిది ఉత్తమాంధ్రనాటకాలలో ఒకటని చెప్పటంలో ఏమీ అతిశయోక్తిలేదు. ♦శంకరకవి గ్రంథానికి మెరుగు పెట్టాడనవచ్చును. ఈయనకూడా నటుడే! ఈయన పై బళ్ళారివారి కొంతమాత్రము తీసిపోనివారు. వేదం వేంకటరాయశాస్త్రిగారు తమ అభిజ్ఞానశాకుంతలాన్నికూడా అప్పటికే రచించినాడు. వీరేశలింగం పంతులుగారుకూడా ఆంధ్రనాటక వాఙ్మయానికి తమవంతు సమర్పిస్తూ అభిజ్ఞానశాకుంతలాన్ని సంస్కృతములోనించి తెనుగులోనికి పరివర్తనముచేసినాడు. †ఎందరెన్ని పరివర్తనాలుచేసినా ఇదే ఉత్తమమైనదై,

---

* In June 1891 this society (Sarasa Vinodini Sabha) of amatures gave, if I am not mistaken, 4 performances in the V. P Hall. (P. Sambandam in the Hindu 9—11—41)

♦ ఈయన చీనాచరిత్రకూడా వ్రాసినాడు.

† ఈ పరివర్తనచేసిన కొందరిని ఉదాహరిస్తున్నాను.

1 పరవస్తు వెంకటరంగాచార్య
2 దాసు శ్రీరాములు
3 కందుకూరి వీరేశలింగం
4 రాయదుర్గం నరసయ్యశాస్త్రి
5 వడ్డాది సుబ్బారాయుడు
6 వేదం వేంకటరాయశాస్త్రి
7 రాజా వత్సవాయి వెంకటనీలాద్రిరాజు
8 కాంచనపల్లి కనకమ్మ
9 త్రిపురాన సూర్యప్రసాదరావు
10 పంగనామములు రామచంద్రరావు

"సుప్రసిద్ధ కావ్యకర్త నాటకకర్తయైన కాళిదాసు విక్రమార్కుని కాలమువాడని నిర్ణయము చేయబడియున్నది. వారు వ్రాసిన నాటకములలో అభిజ్ఞాన శాకుంతలం చాలా ప్రఖ్యాతిగాంచినది. దానికి పెక్కు అనువాదములు తెలుగులో బయలుదేరినవి గాని అందు శ్రీ వీరేశలింగంగారి అనువాదమే ఉత్తమమైనదనవచ్చును! ఈ సందర్భమున 'అనాఘ్రాతం పుష్పం' అనే శ్లోకమునకు ఉపన్యాసకులు శ్రీ వీరేశలింగం పంతులుగారి అనువాదమును తమ (త్రి. సూ. ప్ర. దొరవారు) అనువాదమును సభ్యులకు ప్రసంగవశమున చదివి వినిపించిరి." (ఆంధ్రపత్రిక)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రదర్శనాల కుపయుక్తమై, తుదకు సినిమారంగానికికూడా పనికివచ్చినది. ఇదిగాక మాళవికాగ్ని మిత్రాదులనుకూడా తెనిగించినాడు. ఈవిధముగా సంస్కృతనాటక ఫక్కీ-ప్రకారముపరివర్తనాలూ *స్వతంత్రాలూ కూడా యీకాలములోనే బయలు దేరినవి అనవచ్చును. వీటికీ వెనకటి నాటక యక్షగానాలకూ చాలా భేదమున్నది.



వావిలాల వాసుదేవశాస్త్రి

ప్రహసనము పంతులు గారి చేతిలో మంచి ఉన్నతికి వచ్చినది. వారిసాంప్రదాయ దూషణాదులకు దోహద మిచ్చినది. పూర్వ సాంప్రదాయాలమీద నైరాశ్యము కలిగించడానికి ప్రహసనము చాలా ఉపకరించినది. బాల్య వివాహాదులు మొదలైన ఆచారాలను ప్రహసనాల ద్వారా విమర్శించినాడీయన.

---

*భవభూతియొక్క ఉత్తర రామ చరితమును ఈ క్రిందివారు తెనిగించినారు.

1	వావిలాల వాసుదేవశాస్త్రి	1883
2	దాసు శ్రీరామ పండితుడు	1909
3	మల్లాది సూర్యనారాయణశాస్త్రి	?
4	వెంకటరామకృష్ణ కవులు	1913
5	వేదుల బ్రహ్మానందశాస్త్రి	1914
6	మంత్రిప్రగడ భుజంగరావు	1918
7	నిడమర్తి జలదుర్గాప్రసాదరాయుడు	1919
8	వేదము వేంకటరాయశాస్త్రి	1920
9	బలిజేపల్లి లక్ష్మీకాంతము	1924
10	జమంతి రామయ్య	?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విద్యార్థుల ఉపయోగార్థమీయన అనేక గ్రంథాలు రచించినాడు. ఇంగ్లీషు భాషలో "స్విఫ్ట్" అనే మహాకవి, తన కాలమునాటి పరిస్థితులను విమర్శిస్తూ వ్రాసిన "గల్లివరుయాత్రల"ను గ్రంథము పంతుల వారి నాకర్షించి, ఆ నమూనా ప్రకారం "సత్యరాజాపూర్వయాత్రలు" అనే గ్రంథము తయారైనది. ఇంకా చిన్నకథలు, వ్యాసాలు, మొదలైన అనేక వాఙ్మయ వీధులందు సంచరించి వన్నె తెచ్చినాడు. తెనుగులో మొదటి స్వీయచరిత్ర వ్రాసి, ఆదర్శప్రాయమైన తన జీవిత చరిత్రను మిక్కిలి సులభశైలిలో అందరికి అందజేసినాడు. తుదకు పాఠశాలా తరగతులలో పఠనీయ గ్రంథాలనుకూడా-సంగ్రహ వ్యాకరణముసహా-వ్రాసినాడు. వ్రాసి దాదాపు 40 సంవత్సరాలైనా, యిప్పటికికూడా ఉపయోగార్హాలుగానే ఉన్నవి.

3. పరభాషావాఙ్మయానువాదము :

ఒకజాతి వాఙ్మయము వృద్ధిపొందాలంటేనూ, లోకవిస్తృతి చెందాలంటేనూ, సృష్టిగాక రెండుమార్గాలున్నవి. వాఙ్మయములో ఉన్న ఉత్తమ గ్రంథాలను, ఇతర వాఙ్మయములోకి పరివర్తనముచేసి పరభాషా కుమారులకు అర్పించడము; ♦ పరభాషా వాఙ్మయములో ఉన్న సాహిత్యాన్ని పరివర్తనముచేసి తెచ్చుకోవడము. ఈ రెండు పద్ధతులలో సాహిత్యము విస్తరించడమేగాక యితరులను ఆకర్షిస్తుంది.* ఈరెంటిలో విరివిగా రెండోపద్ధతి జరుగుతున్నదిగాని మొదటిదంతగా ఎవరూ పాటించినట్టుగాని, అసలుగమనించినట్టుగానితోచదు. రెండవదైనా జరుగుతున్నందుకు సంతోషము! ఈ పద్ధతి యిదివరలో సంస్కృతముతో పుట్టి దానితోనే వెళ్ళిపోతున్నది. ఇప్పటికీ సంస్కృతములో ఉన్న ఉద్గ్రంథాలన్నీ తెనుగులోకి రానేలేదు. దగ్గిరున్నవికాబట్టిమనతంటాలు మనము

♦ వేదమళ్ళ అచ్యుతరావు గారు పింగళి సూరనను గూర్చి ఆంగ్లములో ఉద్గ్రంథ మొకటి రచించి ప్రచురించినారు. ఇటువంటి గ్రంథాలెన్నైనా రావలసి ఉన్నవి

* "ఇతర భాషలలోని సాహిత్యశాస్త్రగ్రంథాలను ఆంధ్రములోనికి అనువదించిన గాని ఆంధ్రభాష సమగ్రము గాదు." [శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవ వర్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడవచ్చును. ఎప్పుడో ఒకప్పుడు వస్తవి! కాని పంతులవారిని ఇంగ్లీషు సారస్వతము ఆకర్షించినది. ఇంగ్లీషులో ఉన్న "లాంబు" షేక్స్పియర్ నాటక కథలు కొన్ని తెనుగులోకి తెచ్చినాడు. ఈ విధముగా అనేక ఇంగ్లీషు గ్రంథాలు తెనిగించినాడు. ‡ తుదకు వృక్షశాస్త్రము, జంతుశాస్త్రము, మొదలైన శాస్త్రాలు సంస్కృతములో అందరికీ అందుబాటులో లేవని తెలుగులోకి ఇంగ్లీషుభాషలోనుంచీ తెచ్చి నాటినాడు.

ఈవిధముగా నవ్యవాఙ్మయవ్యాప్తికి మూలపురుషుడైన పంతులుగారు చేసిన పనిలో శతాంశము చెప్పినాను. ఆయన త్రొక్కనిదోవ లేదు. కొన్ని వేలపేజీల గ్రంథాలు వ్రాసి భాషకమూల్యమైన సేవచేసినాడు. వీటి అన్నిటికంటె ఒక్క పనిమాత్రము ఆయనను ఎవ్వరూ చేరవీలులేని స్థానములో పెట్టినది. అది "ఆంధ్రకవుల చరిత్ర" రచన. ఆంధ్రవాఙ్మయానికి—అప్పటికి—యిప్పటికీకూడా—సమగ్రమైన చరిత్ర లేదు. గురజాడ శ్రీరామమూర్తి పంతులవారి కృతి పుక్కిటిపురాణాలతో నింపినదే గాని, చారిత్రకదృష్టి తక్కువ. మనకు పౌర్వాపర్యప్రశంస అనవసరము. ఏవో చిల్లరపుస్తకాలు ఇటీవల వచ్చినవిగాని, చారిత్రక దృష్టితో, నిష్పక్షపాతముగా, వ్రాసినవి లేవు. ఆంధ్ర విశ్వవిద్యాలయస్థాపన అయిన తర్వాత అది వ్రాయడము జరుగుతుందని చాలా ఉవ్విళ్ళూరినాము. ఇదివరకు జరుగలేదుగదా? ఇప్పట్లో జరిగే సూచనలుకూడా యెక్కడా కనపడటములేదు! వ్యక్తులకు వార్ధక్యములో సుఖజీవనానికో, ఇతరోన్నత పదవులకు మెట్లుగానో, ఉపయోగపడుతూవుంటవి ప్రజాహిత సంస్థలు! సమగ్రాంధ్రులచరిత్ర, సమగ్రాంధ్రసాహిత్యచరిత్ర, ఉత్తమాంధ్ర నిఘంటువు, ఆంధ్రదేశములోఉన్న తాళపత్ర గ్రంథాలను

---

‡ కొన్ని యీ క్రింద ఇస్తున్నాను.

Comedy of Errors	—	చమత్కార రత్నావళి.
Sheridan's Duena	—	రాగమంజరి (1883)
Do Rivals	—	కళ్యాణకల్పవల్లి (1885)
Cowpers' John Gilpin	—	దుర్మార్గచరిత్రము
Vicar of Wakefield	—	రాజశేఖరచరిత్రె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సేకరించటము, ఈపనులుచేస్తే, ఆంధ్ర విశ్వవిద్యాలయము తన కనీస కర్తవ్యము నిర్వర్తించినట్లౌతుంది. భవన నిర్మాణముమీదా శాస్త్ర పరిశ్రమలమీదా యెంతద్రవ్యము వెచ్చించినా, సంస్కృతీ, విశిష్టతా, నిలిచి ఉంటేనే వ్యక్తిత్వము నిలుస్తుంది. పంతులవారా లోటును తీర్చాలని "ఆంధ్రకవుల చరిత్ర" వ్రాసినాడు. దీనిలో పొరబాట్లున్న వని అనడము పరిపాటిగా ఉన్నదేగాని, విషయము వచ్చినప్పుడు అదే శరణ్యమైన పుస్తకము! ప్రత్యేక కవులమీద దీనికంటే ఎక్కువ సామగ్రిగల గ్రంథాలుండవచ్చును గాని, ఇంత విశాలమైనది మరొకటి లేదు. పంతులుగారి కీర్తినీ, సేవనూ, చిరస్థాయిగా చెయ్యడానికిది ఒక్కటి చాలు. ఈవిధముగా వారు వ్యవసాయము చెయ్యని సాహిత్య క్షేత్రములేదు.*

పంతులుగారి పనినిగూర్చి చెప్పవలసినప్పుడు, ఒక్కటిమాత్రము చెప్పవలె. సాహిత్యక్షేత్రములో వారికృషికి విలువే లేదు. కాని మత విషయములో వారివ్రాతలు యువకుల హృదయాల్లో అసంతృప్తిబీజాలు నాటినవి. అనేక సనాతన సాంప్రదాయాలమీద వాళ్ళకు నైరస్యము కల్గించినవి. ఒకవైపు ఇంగ్లీషు విద్యాపఠనము, మరొకవైపు క్రైస్తవ మతబోధ, ఇంకొకవైపు సంప్రదాయ విమర్శచేసే పంతులవారి వ్రాతలూ ఆంధ్రదేశము నాలుగుమూలలా, పెద్దలకూ పిన్నలకూమధ్య, ఒక అంతరము కలుగజేసినవి. కొక్కొండ వెంకటరత్నం, కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి మొదలైన మహామహులు ఎంత వ్యతిరేక ప్రచారముచేసినా ధ్వంసం జరిగినంత త్వరగా నిర్మాణము జరుగదుకదా! వాటివల్ల ప్రయోజనమాట్టే లేకపోయినది.‡ ఈఅసంతృప్తిబీజా లిప్పటికీ ఉన్నవి. వెన

---

* ఈయన బ్రహ్మసమాజ విధవావివాహోద్యమ చరిత్రలు కూడా వ్రాసినాడు.

‡ 1862 లో ముద్దు నరసింహనాయుడుగారు "హితసూచని" అని వ్యాసగ్రంథము ప్రకటించినారు. అప్పటికి వ్యాసమనే పేరు లేకుండవచ్చును. ఏలన ఆయన వ్యాసమనే పదానికి "ప్రమేయ" మని నామకరణము చేసినాడు. ఈపదం శాస్త్రపరిభాషా పదము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కటి దానిలోనూ నైరస్యము కలిగినది. దానిచోటు తీసుకోగల క్రొత్త భావాలూ కనపడలేదు. పోనీ! బ్రహ్మమతములోనైనా సమగ్రముగా ప్రచారముకలిగి, అది దేశములో పాతుకునిపోయినదా అంటే-అదీ నామావశిష్టముగానే ఉన్నది అనవచ్చును.* పూర్వసంప్రదాయ నైరస్యము మాత్రము మిగిలినది. కాని భగవంతుడు ప్రతిదానిని మంచికే చేస్తాడనే నమ్మకముతో మనము పనిచెయ్యవలె.♦ ఈ విధముగాచూస్తే వచ్చేయుగధర్మానికి పరిస్థితులు పునాదులను కల్పించినవి అనవలె. చావు పునర్జన్మకు పూర్వరంగము! ఈ అసంతృప్తి నైరాస్యమూ, కొందరిలో మిన్నుముట్టినది. కొందరిలో తత్వాన్వేషణానికి మార్గము వేసినది. కొందరిలో యత్నమే స్తంభించినది. కాని భాషాసారస్వతాల కుపకరించినది. ఈ విధముగా పంతులుగారీ నవ్యయుగప్రారంభానికి సంధ్యాదేవత అయినాడు. ఈయనలేఖిని చాలా నిశితమైనది. ఈయన వ్రాతలో మెత్తని హాస్యము గోచరిస్తూ ఉంటుంది. సమయమువస్తే గుచ్చుకునేటట్టుకూడా చేయగలశక్తి ఉన్నది. ఈయన మతసాంప్రదాయాలను నిరసించి యువకమండలిలో నైరాస్యము ఉత్పత్తిచేసినా, భాషాసౌలభ్యానికి

సంఘసంస్కార బీజాలు ఈగ్రంథములో కనపడతవి. ఇది పంతులవారి రచనలకు పూర్వమే అయినా ప్రచారంలోకి రాకపోవటము ఆశ్చర్యము.

"తనకంటేముందు అద్భుతమైన సాంఘికవ్యాసాలను వ్రాసిన నాయుడుసంగతి యెక్కడా యెత్తుకోకపోవడం చాలా ఆశ్చర్యకరమైన సంగతి."

—ప్రతిభ, సం 1. సం. 3

* ఎక్కడైనా ఒకవ్యక్తి దాన్నిపట్టుకుని వేళ్ళాడేఆయన కనబడుతూఉంటాడు. ఆటువంటివాళ్ళలో పాలపర్తి నరసింహంగారొకరు. ఇటీవల "భక్తాంజలి" అనే పేరుతో బ్రహ్మసమాజ ప్రసంగాలను అనువదించినాడు. ఇపుడు "ధర్మసాధని" అనే మాసపత్రిక సంపాదిస్తున్నాడు. మన్నవ బుచ్చయ్యపంతులు కొన్ని ఉపనిషత్తులకు టీకలు వ్రాసినాడు.

♦ "వీట్టిని (గుణదోషాలను) మనలో నాటుకునేటట్లు చేయడానికై మన కులపతులున్నా, బలాత్కారంగా మనలను ఆంగ్లభాషా పఠనానికి పురికొల్పి దాన్ని మనలోకి యెక్కించడానికి తలిదండ్రులున్నా చాలా యత్నించేశారు. ఎవరెంతచేసినా దానిఫలితం యేలావున్నా, అది మనమంచికోసరమే అని మనము యిప్పుడనుకోవాలి."

—పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రమపడినాడేగాని, భాషాసంప్రదాయాలను నిరసించలేదు. కాని ఈయనచేసిన మతసంప్రదాయ నిరసనము, వాళ్ళల్లో భాషాసంప్రదాయ నిరసనానికికూడా బీజాలను నాటినది. ఈయన భాషాసంప్రదాయానికి ఒక్క ఉదాహరణమిస్తాను. "శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచననైషధ" మనేగ్రంథ మొకటివ్రాసినాడు. ఎన్నినిర్బంధాలతో వ్రాసినాడో చూడండి! ఇంతకంటె భాషాసంప్రదాయ పోషణానికి తార్కాణమెందుకు? ఇక్కడకూడా ఈయన భాషాసౌలభ్యం కోసమే పాటుపడినాడు. కూచిమంచి తిమ్మకవి అచ్చతెనుగుకూ, ఈయన వ్రాసినదానికీ చాలాఅంతరమున్నది. కూచిమంచి తిమ్మకవి వ్రాసిన అచ్చాంధ్రమంతా, కృతకభాషామయము. ఇది అల్లాగకాక జనబాహుళ్యము ప్రతిదినము వాడుకునే భాషలోనే వ్యాకరణ సాంప్రదాయాలను పాటిస్తూ వ్రాసినది. ఈయన పరిశోధనచేసి అచ్చొత్తించిన ముద్రితగ్రంథాలు అసంఖ్యాకాలు. అనేక గ్రంథాలకీయన తర్వాత ద్వితీయముద్రణాలుకూడా జరుగలేదు. ఈయన ధన్యజీవి! యశఃకాయుడు! ♦

తిరుపతి వెంకటేశ్వరులు :*

ఒకవంక భాషావిషయములో సౌలభ్యముకోసము వీరేశలింగము పంతులుగారు పాటుపడుతూఉంటే, మరోప్రక్కనించీ అటువంటిసేవే

♦ "తెనుగులో వచనప్రబంధమును నేనేచేసితిని. మొదట్టినాటకమును నేనే తెలిగించితిని. మొదటి ప్రకృతిశాస్త్రమును నేనే రచించితిని. మొదటి ప్రహసనమును నేనే వ్రాసితిని. మొదట్టి చరిత్రమును నేనే రచించితిని. స్త్రీలకై మొదటి వచన పుస్తకమును నేనే కావించితిని". —స్వీయచరిత్ర.

సామ్యవాదుల కిటీవల పంతులుగారిపైన గౌరవమూ ప్రీత్యయమూ కుదిరినది. "ప్రజాసాహిత్యం" అనేపేరుతో వ్రాయబడే దానికంతకూ ఈయనను మూలపురుషుడుగా భావిస్తున్నారు. విదేశీయుడై సంప్రదాయమారుడైన మార్క్సుతో పాటీయననుకూడా గౌరవించటము కొంతవరకు సంతృప్తికరమే! ఆయన ఆ స్తిక్యంలో శతాంశము వీళ్లకు పట్టుబడితే దేశానికి ఉపకారమౌతుంది. లేకపోతే క్షేమములేదు.
చూ. "కామ్రేడు వీరేశలింగం" (ఆంధ్రపత్రిక, మే, జూన్).

* యుగ సాంప్రదాయాలను మల్లించినవారు వీరేశలింగం పంతులుగారు. పక్కపక్కలనే తిరుపతికవులుకూడ కొత్త కొత్త మార్గాలను వెతుకుతూ పట్టించల్లా బాగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేయటము ప్రారంభించినారు తిరుపతి వెంకటేశ్వరులు. వీరిద్దరు జంట కవులు. ఇద్దరూకూడా సంస్కృతాంధ్రాలు రెంటిలోనూ మంచి ప్రజ్ఞ

తిరుపతిశాస్త్రిగారు,



వేంకటశాస్త్రి గారు,

కలవారు. రెండుభాషల్లోనూ మంచి కవితాధార కలవారు. "దోసమటంచెరింగియును దుందుడుకొప్పగ బెంచినారమీ, మీసము రెండు బాసలకు మేమె కవీంద్రులమంచు" హాస్యప్రధానముగా చెప్పుకున్నారు. పెద్దనాదులకెట్లా కృష్ణరాయడు దొరికాడో, అట్లాగే పోలవరము భూపతికృష్ణారావు దొరికినాడు వీరికి ప్రాపు. ఈయన పరిపోషణ ఛత్రము క్రిందా, తర్వాతా, ఈ జంటకవులు చేసినపని దాదాపు వీరేశలింగము గారు చేసినంతా ఉన్నది. వీరు స్థావరమేర్పరచుకోవడానికి పూర్వము

రం చేసే పరుసవేదిని సిద్ధింపచేసుకున్నారు. (ఆంధ్రపత్రిక 22-9-40)

వెంకటశాస్త్రిగారు (1870 జననము)
తిరుపతిశాస్త్రిగారు (1871--1919)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతావధాన♦ సంచారముతో ఆంధ్రదేశములో అన్నిసంస్థానాలూ పరిచయము చేసుకొని బహుమతులను పొందినారు.* ఏనుగులమీద ఊరేగినారు. రాజులమీద పద్యాలుచెప్పినారు! అడ్డువచ్చిన పండితులనూ, కవులనూ, ఢీకొన్నారు! చర్చల్లో పాల్గొన్నారు. ఆదరించని రాజులను తిట్టి సుముఖులనుచేసుకున్నారు! కవితా దిగ్విజయము పొందినారు! ఎదిరించిన శిష్యులపైన గ్రంథాలువ్రాసి శిక్షించినారు.‡ మృచ్ఛకటికా ముద్రారాక్షసాలను పరివర్తనము చేసినారు! శ్రవణానందాది స్వతంత్ర ప్రబంధాల రచించినారు! "లైట్ ఆఫ్ ఏషియా" ననుసరించి బుద్ధచరిత్రాన్ని వ్రాసినారు. దేవీభాగవతాన్ని పురాణశైలిలో చాలా హృదయంగమముగా రచించినారు! "మీరు తెనిగించిన దేవీభాగవతము ప్రాచీన మహాకవి విరచితములైన కావ్యపురాణముల కెంతమాత్రమును తీసిపోక, ఆంధ్రసరస్వతికి సాటిలేని నవీనాలంకారమై విరాజిల్లుచున్నది" అని రాజమహేంద్రవరప్రజలు సప్తతి సంవత్సరాభివందన పత్రములో అభినందించినారు. వీరేశలింగము పంతులు స్వీయచరిత్రను వ్రాసినట్టే జాతకచర్య కామేశ్వరీశతకాలను రచించినారు. భారతానికి దీటుగా గీరతము వ్రాసినారు. ఇప్పటికీ ప్రబంధాలను రచిస్తూనేఉన్నారు. నానారాజ

♦ "తిరుపతి వేంకటకవులు ఎక్కడేని యవధానము చేసిరనగా నా మట్టుపట్టుల వారనేకులు ప్రతిభా సౌధమునపడి మెట్టులెక్కిరన్నమాటే......... ఆసమయము లందు వేంకటశాస్త్రిగారు విశ్వమూర్తులు. సభ్యులు వెంటాడుభక్తులు."

—శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి.

* చెరిగొండ ధర్మన్నట యీపద్ధతికి మొదటివాడు. హైదరాబాదులో జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి అనే పేరుగల ఒక విద్వత్కవి ఉన్నాడు. ఆయనస్వగ్రామము కృష్ణాజిల్లా కలవపాముల. ఆయన "సహస్రావధానమనే" ఒక శక్తిని కనిపెట్టినాడు. ఇది ఒక అద్భుత కార్యము! ఈయన "ఆంధ్రులచరిత్ర"ను పద్యకావ్యముగా రచించడానికి ప్రారంభించినాడు. చాలా హృదయంగమముగా ఉన్నది! ఈయన గద్వాల సంస్థానములో ఒక ఆస్థానకవి.

‡ శ్రీ వేంకటరామకృష్ణకవులు (1883—1939) (1889—1918) పిఠాపురము నుంచి 1910 లో మొదలిడి "కవిత" అనే పత్రికను సంపాదిస్తూ ఉండేవారు. ఇది తిరుపతి వేంకటేశ్వర, వేంకట రామకృష్ణకవుల వాగ్వివాదమునకు నిలిచినది.

5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సందర్శనంలో "స్వానుభవభాష్యాలను విప్పి" చెప్పినారు. వీరేశలింగము పంతులు వచనానికిచేసిన సేవ వీరు పద్యానికి చేసినారు. పద్యాన్ని "కృతక" భాషనించి సాధ్యమైనంతవరకు తప్పించడానికి ప్రయత్నించినారు. భాషా సంప్రదాయాలు, వ్యాకరణ సంప్రదాయాలు, నిరసించకుండా కవితను వ్యావహారికభాష కెంతదగ్గరికి తీసుకురావటానికి వీలున్నదో అంతదగ్గరికి తెచ్చినారు. సామాన్యసంభాషణలో ఉన్న అనేక పదాలను పద్యాలలో కెక్కించి వాటికి గౌరవమిచ్చినారు. భాషాసౌలభ్యానికీ, అర్థసౌలభ్యానికీ, రసవత్తకూ దగ్గరసంబంధము కల్పించి, భాషకూ సారస్వతానికీ అమూల్యమైన సేవచేసినారు. "సరస్వతి" అనే మాసపత్రికపెట్టి తమవేగాక అనేకాముద్రితగ్రంథాలను ప్రచురించినారు.

వీరిశిష్యకోటి చాలావిపులముగా వ్యాపించిఉన్నది. ♦ఆంధ్రదేశము అన్నిమూలలా శిష్యగణముద్వారా స్థావరమేర్పరచుకున్నారు. దానితో పాటు ఆంధ్రసాహిత్య చరిత్రలో శాశ్వతస్థాన మమిరినది. ఒకకా ములో వీరి శ్రవణానందాదులలో పద్యాలు విద్యార్థిగణము కంఠస్థాలు చేసుకునేవారు. వీరు పద్యము చదివేశక్కీ అనుసరించని యువకు లేడనవచ్చును. వీరి శిష్యగణములో ఇప్పుడు పేరుపడ్డ అనేకమం కవులూ, పండితులూ ఉన్నారు. పింగళివారు, కాటూరువారు, వేటూరువారు, వేలూరివారు, విశ్వనాథవారు, త్రిపురనేనివారు మొ లైనవారు చాలామంది వీరిశిష్యులే! వీరిద్దరిలో *తిరుపతి శాస్త్రిగా స్వర్గస్థులైనారు. వెంకటశాస్త్రిగారు‡ కుటుంబవంతులై, ద్రవ్యముగ కిం

♦ విశ్వనాథ వారన్నవిధం చూడండి:—

"తన యెద యెల్ల మెత్తన కృతిప్రతిపద్యము పంతకంబె మె
త్తన తన శిష్యులన్న నెడదం గల ప్రేముడి చెప్పలేని మె
త్తన యయి శత్రుపర్వతశతారము సక్కని చెల్లపిళ్ల వేం
కన గురుపంచు చెప్పికొనఁగా నది గొప్ప తెలుంగు నాఁడునన్"

* తిరుపతిశాస్త్రిగారి కుమారుడు దివాకర్ల వెంకటావధానిగారూ కవియై కొ కావ్యాలను వ్రాసి తండ్రిపేరు నిలబెట్టుతున్నాడు.

‡ 'ఈనాడు, తెనుగుగడ్డమీద యింత సాహిత్య పిపాసకుండంటే- దానికి కార వెంకటశాస్త్రిగారి చేలిచలవ.' —ఆంధ్రప్రభ పత్రిక 18.2.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన్నలకువిజ్ఞానమిస్తూ, తమసారస్వత భాషానుభవాలను వెదజల్లుతునే ఉన్నారు. వ్యావహారికభాష ఎలాఉండాలో వీరి వ్యాసరచనలనుచూస్తే తెలుస్తుంది. మాండలికపదాలు వాడకూడదనేవారు వీరు రచించే వ్యావహారికభాష చదివితే వద్దనరు. వీరివ్రాతలలో సర్వప్రాంతీయ వ్యావహారికమూ ఉన్నట్లు కనపడుతుంది. మళ్ళా సులభముగా అర్థమౌతూఉంటాయి.♦

వీరి రచనలలో "గిరతము" ఒక విశిష్టతగల కావ్యము. "అధిక్షేప కావ్యము" (Satire) తెనుగులో చాలాఅరుదు. ఎక్కడైనా చాటుధారలో కనపడుతుంది! ఇటీవల వెలువడిన యిటువంటి చిల్లరకావ్యాలకే గిరతమే మాతృక. వెంకటకవిగారి శిష్యుడొకడు తాను శిష్యుణ్ణికాదనగా వెలువడ్డదీగ్రంథము.* భారతపర్వాలల్లే దీనిలోకూడా "మేకుబిగింపు పర్వం" "చప్పట్లపర్వం" మొదలైన యితివృత్తానికి తగిన పర్వవిభాగము చాలా రసవంతముగా ఉన్నది. గ్రంథనామ నిర్వచనముచేస్తూ యిట్లాగన్నారు.

గిష్టు యే తు రతా స్తేనై గిరతాః పరికీర్తితాః
తానుద్దిశ్య కృతం కావ్యం గిరతం పరిచక్షతే.

♦ ఈకాలములో జంటకవులుగా ఉండిఅవధానాలు చేయడమూ, గ్రంథరచన చేయడమూ ఒక ఫాషనైపోయింది. రామకృష్ణకవులు, వెంకటపార్వతీశ్వరకవులు, శేషాద్రిరమణకవులు మొదలైనజంటలు ఉదాహరణాలు. ఈపద్ధతిని వీరిశిష్యులైన పింగళికాటూర్లుకూడా గ్రహించినారు. ఇంతేగాక ఈకాలములో శతావధానాలు చేయడము ఒక జాడ్యముగాపాకిపోయినది. ఏమూలచూచినా శతావధానులే. ఇప్పటికీ అక్కడక్కడా యీవిధమైనరంగాలు కనపడుతూనేఉంటవి. వేలూరి శివరామశాస్త్రియేమి, త్రిపురనేని రామస్వామి చౌదరియేమి, కాశీ కృష్ణాచార్యులేమి, పళ్ళెపూర్ణప్రజ్ఞాచార్యులేమి, పిసుపాటి చిదంబరశాస్త్రియేమి, రామకృష్ణ సీతారామసోదరకవులేమి, యీవిధమైన తత్వానికి ఉదాహరణభూతులు. వీరందరు పండితులు, కవులు.

* రామకృష్ణకవులలో కృష్ణకవి. వీరుకూడా ప్రతిభావంతులైన కవిద్వయమే! "వెంకట రామకృష్ణ గ్రంథమాల" అనే పేరుతో కొన్ని సంపుటాలు ప్రచురించినారు. "కథాసరిత్సాగరం" పిఠాపురములో ఉండే తమ ముద్రాక్షరశాలలో ప్రచురించినారు. అయిదు సంపుటాలైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీరతంలో కవిత్వము మిక్కిలి సులళమై, రసవంతమై, సంభాషణ భాషకు చాలా దగ్గరగా ఉన్నది. మొత్తముమీద వీరుకూడా భాషకు సౌలభ్యము కలుగజేసినారు. ప్రసాదగుణము వీరిసొమ్ము! ఒక్కొక్కచోట తాము ప్రౌఢముగా వ్రాయగలమని చూపినారు. కాని బహుళముగా సారళ్యము వీరి కవిత్వానికి విశిష్టగుణము. సంధియుగములో వీరు కూడా ముఖ్యులే!

మరొకవిషయము. ప్రథమయుగములో శ్రీనాథుడు చాటుపద్య చక్రవర్తి. ద్వితీయయుగములో కృష్ణరాయల కాలానికి సమీపములో మళ్ళీ యీ చాటుధారాకవిత్వము తలయెత్తినది. రామరాజభూషణుడు శతలేఖినీ పద్యసంధాన నిపుణుడనని చెప్పుకొనినాడు. ఈ రెండుపనులలో ఈ జంటకవులు మళ్ళీ వెనకటియుగాన్ని తలపింపజెయ్యడమే కాకుండా మించారని చెప్పవచ్చు. "కలముతో కాగితముమీద పద్యాలు రచిస్తూఉంటే చెయ్యిగనక ఆగితే దాన్ని తెగవెయ్యవచ్చు" నని శపథముచేసినారు. చాటువులూ, శతావధానపద్యాలూ, కేవల పూరణమాత్ర ప్రయోజనము కలవేగాక రసవంతముగాకూడా ఉంటాయని చెప్పడములో యెట్టిఆక్షేపణా లేదు. కొందరు వీరిని యుగకవులుగ భావిస్తున్నారు. ఒకకాలములో యెక్కువమంది యేకవి నెక్కువగా అను కరిస్తారో వారినే యుగకవి అనవచ్చు. పెద్దనను చాలామంది అప్పటి కవు లనుకరించినారు. కాబట్టి ఆయుగాన్ని పెద్దనయుగము అంటున్నాము. ఈ పరీక్షతో చూస్తే 15 సంవత్సరాల క్రిందటివరకూ వీరి నను కరించిన కవులసంఖ్య చాలాతక్కువే! ఇప్పటి నవ్యకవికుమారుల్లో కొం దరు వీరిశిష్యులని వెనక చెప్పినాను. వాళ్ళ గురువులను యుగకవులన ములో యేమి తప్పు కనుపించటములేదు. పింగళి కాటూర్లు తమ "సౌందరనంద" కావ్యాన్ని వెంకటకవిగారికి సమర్పించి 'అద్వైత సాంద్ర కవి ప్రపంచ నిరాత్మ' అని వారిని సంభావించినారు. వీరిని యుగక లనడములో కొందరి కభిప్రాయభేదము ఉన్నది.*

---

* 30-7-40 ఆంధ్రపత్రిక సంచికలో యీవిషయములో వాదోపవాదాలు జ నవి. "పద్యకవిత్వములో ఆధునికులలో, ప్రబంధకవుల పోకడలూ, ఆధునికకవులశక్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెంకటకవిగారికి "కళాప్రపూర్ణ" బిరుదును ఇచ్చినారు ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు. ఆయన షష్టిపూర్తి మహోత్సవము జరిపిన దాంధ్రదేశము! తిరుపతి వెంకటేశ్వరులు రచించిన గ్రంథాలన్నీ 8 సంపుటాలుగా ప్రకటింపబడినవి! వీరు ధన్యజీవులు! షష్టిపూర్తి సందర్భములో 'భారతి' పత్రిక యీ క్రిందివిధముగా వ్రాసినది.

"వీరి సరసశిల్ప నైపుణిచే, కవితాలతాంగి, నవ్యాలంకారభూషితయు, నూతనోత్సవ భరితయునై, క్రొత్తపోకడలతో సహృదయ హృదయరంగముల కెక్కి, నర్తనము చేయదొడగినది. ఆంధ్రదేశమున పలువురీమహామహులకు పరిచర్య సల్పి, తదనుగ్రహమున కవులు, పండితులునై, పేరు నెక్కిరి. నేడీసాటి శతావధానుల శిష్యులు, ప్రశిష్యులు, నసంఖ్యాకులు కలరు. ఇట్లాంధ్రవాణికి పుష్టినిగూర్చి, ఆంధ్రులకు సాహిత్య కవిత్వ సంపదల ననుగ్రహించి, శకపురుషులను మించిన శ్రీ తిరుపతి వేంకటకవుల పవిత్రనామము లాంధ్రుల కెల్లరకును నిరంతర స్మరణ మననయోగ్యములు."

వెంకటశాస్త్రిగారు గొప్పవక్త* ఆయన వేలకువేలున్న సభలలో ఉపన్యాసవేదికనెక్కి మాట్లాడుతూ, పద్యాలను విసిరివేస్తూఉంటే ముగ్ధులైపోయేవారు సభ్యులు! 1907 సంవత్సరప్రాంతాలలో అలాంటి సభలకు వెళ్ళేభాగ్యం నాకులభించింది. ఆదినాలెన్నటికీ మరువను. నవ్యసైన, జ. రు. శాస్త్రి వీరినిగూర్చి వ్రాసినదాన్ని చూడండి :—

శాస్త్రిగారు ప్రసంగం చేస్తూఉంటే జనం విరగబడతారు... సరస్వతీదేవి మాట్లాడుతున్నట్లు వుంటుంది.... 'తెనుగుకున్న వ్యాకరణదీపం చిన్నది.' ఏనాటిదో శాస్త్రిలవారిమాట. నాటికీ నేటికీకూడా తెనుగులో వ్యాకరణదీపం చిన్నదిగానే వుంది. శాస్త్రిలవారే ఆలోటును పూర్తిచెయ్యాలికూడాను. ఇటీవల శాస్త్రిలవారి రచనల్లో కావలసినన్ని వ్యాకరణప్రశేషాలు దొర్లుతూవున్నవి. సూత్రించడమే తరువాయి, శాస్త్రిల

అనుసరించిన తిరుపతి వెంకటకవులు ఈ యుగపురుషు లనదగు' అని రామానుజరావు నాయుడుగారన్నారు. "తిరుపతి వెంకటకవులు శతావధానముల మూలమున విద్యాభిలాష కలిగించిన దులకు వారు వంద్యులేగాని వారు యుగకవులనుటకు నే నామోదించ" నని తల్లావఝులవారన్నారు. "వారిలో తిరుపతి వెంకటేశ్వరులు పూర్వాంధ్ర కవిశిఖామణులలో చివరవారనీ, నవ్యాంధ్రకవులలో మొదటివారనీ నా ఉద్దేశం" అన్నారు నోరి నరసింహశాస్త్రిగారొకమాటు.

"ప్రాచీన మార్గమునకు భరతవాక్యము, నవ్యమార్గమునకు నాందీవాక్యము వీరిలో శ్రుతిగొన్నవని తెలియుడుము." —పిల్లలమర్రి (సాహిత్య సమాలోచనము)

చూ. ప్రయాగ వ్రాసిన వ్యాసం - 'అభ్యుదయ' నవంబరు 1946.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాడు, యేమరక, నోకకొంత శ్రద్ధపడితే సమగ్రవ్యాకరణం తెనుగులో ఆయన చేతి మీదుగనే రావీలౌతుంది.''

18–1–1948 తేదీనాడు బెజవాడ ఆంధ్ర నాట్యకళా పరిషత్సమావేశ సందర్భాన శ్రీ వెంకటశాస్త్రిగారికి మహావైభవముగా 'పాదపూజ' జరిగినది.♦ ఇది నాట్యకళా పరిషత్తుకు గౌరవము.

ఈ కాలములో స్వతంత్రరచనలు సాగించిన కొందరినిగూర్చి వ్రాస్తాను:

కొక్కొండ వెంకటరత్నం పంతులు :

ఈకాలములో ప్రౌఢరచనలు సాగించినవాళ్ళలో కొక్కొండ వెంకటరత్నము (1842–1915) గారినిగూర్చి వెనక కొంచెముముచ్చటించినాను. ఈయన చాలా పొట్టిమనిషి. ఎంత పూర్వాచార పరాయణుడో, అంత స్వతంత్రుడు కూడాను. అద్వైతిగాపుట్టి ద్వైతము స్వీకరించినాడు. 'సీసమ'ని లోహముపేరు ఛందస్సుకున్నప్పుడు మరొక లోహము పేరెం

♦ ఆసందర్భాన శ్రీ విశ్వనాథ చదివిన పద్యాల్ని క్రింద ఉదహరిస్తున్నాను :

తొలికవులెల్ల గష్టపడి తూచిన యెల్ల పదార్థముల్ కడున్
సులభముగాఁగఁ జూరగొను శుద్ధమహామతయే నమోనమః

* * *

తలఁచిన యెల్ల శబ్దమును దానును మెత్తన రూపమూని సుం
జాలమయి సేప సేసెడు విశుద్ధ మహావచసే నమోనమః

* * *

పరివిమలమైన చెళ్లపిళ్లపంగస మున్నును పాలవెల్లి కా
లువ కను చందమూను! కవిలోక మహాగురవే నమోనమః

* * *

తొనతుదిశేక మెత్తనలు దూసినసోగ తెలుంగులో పటా
లు వెలలు తేనెవాక! కవిలోక మహాగురవే నమోనమః

* * *

కోనలలోన మిన్నొరయు కొండలలోన హిమాంబువాలిలోఁ
గానలలో విసృంఖలముగాఁ బ్రవహించెడు నాంధ్రశారదా
నూన సురాపగన్ పృథుల నూతనసాధు సముప్రసార ధా
రానత శేఖ తీర్చిన ధురాప్రతిభానిధయే నమోనమః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుకుండకూడదూ అని "వెంకి" "బంగారం" అని ఛందస్సులను సృష్టించి, వాటిని తన గ్రంథాల్లో వ్రాసినాడు. ఈయన స్వాతంత్ర్యము దీనివల్లనే వ్యక్తమౌతున్నది. ఈ పండితులతో మాట్లాడడమే విజ్ఞానదాయకము. ఈయన తాను వ్రాసిన ప్రహసనములో "వీరిగాడని" ఒకపాత్రను సృష్టిస్తే, వీరేశలింగముగారు ఒక ప్రహసనములో ఒక నత్తివాడిని సృష్టించి, వాడిపేరు, కొ-క్కొ-క్కొ-క్కొండ వెంకడనిపించినారు. ఇద్దరూ చల్లని హాస్యమును వ్రాయగలవాళ్ళే!

ఈయన భాషకు చేసిన ఒక గొప్పసేవ యెవ్వరూ ఆకాలములో చేయలేదు. అది యింగ్లీషుకాలము. ఇంగ్లీషుతప్ప ఉపన్యాసాలకు యితర దేశభాషలు పనికిరావనీ, అందులో తెనుగులో గ్రాంథికశైలిలో ఉపన్యాసమియ్యడము కష్టసాధ్యమనీ, అభిప్రాయ ముండేది. ఇంగ్లీషు భాషా పండితులలో ఈ అభిప్రాయము ఘనీభవించి ఉన్నది ఆకాలములో. అప్పుడు సలక్షణమైన గ్రాంథికాంధ్రములో ఒకప్పుడు ప్రాసతోకూడ గంటలు గంటలు అనర్గళముగా ఉపన్యాసాలిచ్చి ఆ దురభిప్రాయాన్ని ఈయన తొలగించినాడు. "తండులంబులు నిండుకొనియె, నేడు పొండు, రేపురండు" అని బిచ్చగాడితో అనేమాటలూ, "కొమ్మా! పానీయంబులదెమ్మా" అనేవీ, యిప్పటికీ కథలుగా చెప్పుకుంటూ ఉంటారు. సలక్షణమైనా, వ్యాకరణయుక్తమైనా, యింగ్లీషు భాషలో మనవాళ్ళు కొందరు అనర్గళముగా ఉపన్యాసాలియ్యటము లేదూ? కాబట్టి ఆతర్కము చొప్పదంటుతర్కమే. కొక్కొండవారికి రెండు పనికిరావు: సంఘసంస్కారమూ, వ్యావహారికాంధ్రమూ. ఈ రెండంటే వాడికి తలనొప్పి. పండితుడికి అందులో సంస్కృతాంధ్రభాషలలో పూర్వసంప్రదాయప్రకారము చదువుకున్నవాడికి గిట్టకపోవడములో యేమీ ఆశ్చర్యము లేదు. ఈయన చాలా ప్రౌఢముగా వ్రాసేవాడు. నారికేళపాక మీయనసొమ్ము. పెచ్చులియ్యడములోనే బేజారైపొయ్యేవాడు పాఠకుడు. "పానకం" "బిల్వేశ్వరీయం" "నరకాసుర విజయవ్యాయోగం" మొదలైనవి సులభముగా కొరుకుడుపడేవికావు. ఈయనకు భాషాసేవకులలో ఒక అగ్రస్థాన మియ్యవలసినదే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాసు శ్రీరామపండితుడు :

ఈయన (1846–1908) గొప్పపండితుడు. ఏకసంథగ్రాహి. బహుగ్రంథకర్త. తన 12 వ ఏట 'సోమలింగేశ్వర శతకము' ను, 14 వ ఏట 'స్వాతాజితీ విలాసము' ను యక్షగానాన్ని వ్రాసినారు. పంచనృసింహ క్షేత్రము, శుకరంభా సంవాదము, కృష్ణార్జున సంగరము, సారసంగ్రహ గణితము మొదలైనవి వీరి గ్రంథాలు. తర్క-శాస్త్రములో పనిచేసి 'న్యాయబోధ' అనీ, ధర్మశాస్త్రాల్ని అవలోడనచేసి 'వైశ్యధర్మ దీపిక' అనీ గ్రంథాల్ని వ్రాసినారు. జ్యోతిషములో, సంగీతములో, అభినయములో, శాస్త్రజ్ఞాన మార్జించిన విద్వన్మణి. వీరు 1880 సంవత్సరములో "కల్పవల్లి" అనే పత్రిక ప్రకటిస్తూ, సంఘసంస్కరణ విషయాలలో కృషి చేసినారు. ఇంతేకాక రత్నావళి, ఉత్తరరామచరిత్ర, మాలతీ మాధవము, అభిజ్ఞాన శాకుంతలము మొదలైన సంస్కృతనాటకాలను తెలుగులోకి అనువదించి, చక్కని భాషాసేవ చేసినారు. 1908 లో దేవీభాగవతాన్ని తెనిగించి సాహిత్యచరిత్రలో శాశ్వతస్థానాన్ని పొందినారు.*

---

* ఈ గ్రంథకర్తకు ప్రపితామహులైన కురుగంటి వెంకటరామశాస్త్రులను గూర్చి వారి వంశాన్ని గురించి వారి పాండితీగరిమను గూర్చి యీ క్రిందిపద్యాలను వ్రాసినాడు:

> శాలివాహనశక సంవత్సరంబులు పదియేడువందల పైననొక్క
> వర్షంబునను గోనవారి పాలెమున జిల్లూరుసీమను సదాచారవృత్తి
> చెలగు రామస్వామి శాస్త్రి యజుర్వేది సుమహితాపస్తంబ సూత్రియుతుడు
> కలడు శాయమసాధ్వీలలితాంగి తనుగొల్వ నన్నదానపుగర్వ మమర నతని
> కొమరుడై పుట్టె, దొంటి గౌతముడు తర్కశాస్త్ర కుత్సితహేతు పక్షపరివాద
> రాజి ద్రోంగింప వేంకటరామశాస్త్రి వినుత దుర్హేతువాద విభేదశస్త్రి.
>
> అతడు హారీతకులజాతుడనుగ మాఢ్య మైన కోర్కిడంబు రచియించి యధికకీర్తి
> బడసె దిగ్విజయము గాంచె బరులు సాటి రాదు కురుగంటి వేంకట రామశాస్త్రి.
>
> కాశిగద్వాల పునహానగర జయపుర నాగపుర కాళిహట్ట తంజాపుర మిథి
> లాపురానంతశయన కొల్లాపుర మహిశూరపురముల గురుగంటి సూరి గెలిచె.
>
> అనుగను భట్టాచార్యుం డని కొందరు తర్కసింహమని కొందఱును
> గని యపరగౌతముండని యును గొందరు పిల్చిరతని నుర్వీస్థలిపై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గ్రంథముయొక్క ఉపోద్ఘాతములోనుంచి వెంకటశాస్త్రిగారి వాక్యాల్ని అనువదిస్తాను.

"ఇటీవల ననగా నాంగ్లపరిభూష్య మారంభమైన పిమ్మట నుత్పవించిన కవులలో నందు నించుమించుగ మా సమకాలికులగు కవులలోఁ బ్రాచీన సంప్రదాయముగఁ గని సామగ్రిని సేకరించి రచనకుం గడంగువారు వీరుదక్క లేరు."

ఈయనది చక్కని శైలి. "తెనుగునాడు" అనే పేరుతో ఆంధ్ర దేశములో ఉండే అన్ని బ్రాహ్మణశాఖలు మాట్లాడే వ్యావహారికాన్ని అనుకరిస్తూ చక్కని కావ్యము రచించినారు. మచ్చుకు—

'అష్షే సూ స్సివషే. బలే చౌడషే కాదషే, విస్సావఝ్ఝులవారి బుర్రినష యూ విస్సాయ కిస్సార షే'— ఇది శుద్ధవైదికుల ధోరణి.

వీరు కొన్నికృతులను, జావళీలను, పదములను కూడా రచించినారు. వీరి పుస్తకాలన్నీ ముద్రితాలు కాకపోవడము చాలా విచారము. వీరికుమార్తె శారదాంబ సంగీతసాహిత్యాలలో విదుషీమణియై 'నాగ్నజితీ పరిణయ' మనే గ్రంథాన్ని రచించి చిన్నతనములోనే మృత్యువాత పడినది. వీరు తమవంశములో పుట్టిన పురుషులకు కేశవాదినామాలను పేరులుగా పెట్టినారు. ఇప్పటికీ ఆప్రకారముగా సాగుతూనే ఉన్నది.

కోరాడ రామచంద్రశాస్త్రి:

ఈయనది (1815–1900) అమలాపురము, బందరు నోబుల్ కళాశాలలో బహుకాలము పనిచేసినాడు. ఈయన సుప్రసిద్ధ భాషాసేవకుడని

పడుచుదనమున నె తనయున్ విడచెను దా బ్రొద్దువాక పీటను బాలున్
విడిదిగను గైకలూరుం బడసెను దానందయుండె బహువర్షంబుల్.

కొల్లేటి యొద్దనుంగల ఝల్లీలోఁ గైకలూరు చక్కనియూర్నా
యల్లూరికి గ్రోశత్రయి నల్లశిలుం బ్రొద్దువాక యొక క్రోసు సుమీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కోరాడ రామచంద్రశాస్త్రి

పేరు వహిస్తున్న కోరాడ రామకృష్ణయ్యగారికి తాత.♦ వీరు తాతగారి "రథాంగదూత" "మంజరీమధుకరీ ఘనవృత్తాది"‡ గ్రంథాలను చాలా ప్రచారములోనికి తెచ్చినాడు. శాస్త్రిగారిది కూడా కొక్కొండవారి శైలివలె నికిలిప్రౌఢము. ఒక్కొకస్థలములో టీకతో కూడా అచ్చు వెయ్యవలసి వచ్చినది. ఇటీవల ఆంధ్ర మద్రాసు విశ్వ విద్యాలయాలలో ఈయన గ్రంథాలు కొన్ని పఠనీయాలుగా నియమించి యీ ప్రౌఢ కవిని గౌరవించినారు. ఈయనకూడా సంస్కృతాంధ్రాలలో రెంటిలోనూ అనేక గ్రంథాలు వ్రాసినాడు. ఎన్నతగినవాడు!

తూము రామదాసకవి:

ఈయన (1856_1904) కాపువంశస్థుడు. వైష్ణవుడు, వరంగల్లు నివాసి, ప్రతాపరము రంగాచార్యులనే పేరుపొందిన విద్వాంసునివద్ద సంస్కృతాంధ్రాలను నేర్చుకొన్నాడు. చిన్నతనంనుంచే కవిత్వం వ్రాయడము ప్రారంభించి, రుక్మిణీకల్యాణకథను గేయాలలోనూ, గోపికావిలాసము, మిత్రవిందోద్వాహముఅనే ప్రబంధాలనూ, రచించినాడు. కాళీదాసు

♦ "శ్రీరామచంద్ర కృతినం, ద్వంద్వాతీతం గురోర్గురుం,
యోగీశ్వరం జ్ఞానధనం, వందేనాగేశ్వరం గురుః"

—ఆంధ్రభారతీ కవితా విమర్శనము

‡వీరి ఘనవృత్తం కాళిదాస మేఘదూతలాంటి కావ్యము. మందాక్రాంతా వృత్తములోనే ఉన్నది. దీనికి మల్లాది అచ్యుతరామశాస్త్రిగారు తెనుగులో పద్యవృత్తము రచించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకము అని ఒక నాటకాన్నికూడా వ్రాసినాడు. అన్నిటికన్నా ఎన్నదగినది ఈయన వ్రాసిన 'ఆంధ్రపదనిధానము'నే పద్య నిఘంటువు. ఈ నిఘంటువును కవి తన 40 వ యేట ప్రారంభించి అంత్యకాలానికి పూర్తిచేసినాడు. తరువాత చాల కాలానికిగాని ఇది ప్రకటితము కాలేదు. ఈ నిఘంటువు శబ్దరత్నాకరాన్ని ఆధారం చేసుకొని వ్రాసినట్లు కన్పిస్తుంది. ఇందులో 1565 పద్యా లున్నవి; నిజాం రాష్ట్రంలో వ్యవహారంలో ఉన్న దేశ్యపదాలనుకూడా చేర్చడము ఈ నిఘంటువుయొక్క ప్రత్యేక విశిష్టత అని చెప్పవలె! కొన్ని పనిముట్ల పేర్లు, జాతీయ వాచకములు, వస్తునామములు స్వయముగా కల్పించినాడు. కొన్నిటికి సంస్కృతపదాలను సృజించినాడు. ప్రశంసింపదగిన సాహిత్య సేవ జేసిన ధన్యజీవి!

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి:

ఈయన (1863-1940) కాకినాడ వాస్తవ్యులు. ఈయన వీరేశలింగం పంతులుగారికి బలవత్ప్రతిద్వంద్వి. గొప్ప పండితుడు. వ్యాసరచనములో మార్గదర్శి అనతగినవాడు. ఈయన పరిశోధనలలో కూడా దిట్ట. పరిశోధనానికీ, వ్యాసానికికూడా బీజావాపము చేసినవాడనవచ్చు. బ్రహ్మమతాన్ని అందులో వీరేశలింగముగారి వాక్యాలనూ నిర్దాగమాటముగా ఖండించేవాడు. ఈ పనిలో కొక్కొండ వెంకటరత్నము పంతులుగారిని కూడ ఈయనతో పాటు చేర్చవచ్చు.



కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీధి నాటకాలు:

ధేనువకొండ, తమ్మవరం, అని ఒంగోలుతాలూకాలో రెండు గ్రామాలున్నవి. ధేనువకొండలో ఆ ఇంటపేరాయినే వెంకయ్యగారని ఉండేవాడు. ఆయనది మంచి విద్వత్కుటుంబము. ఆయన భారతకథలో ఉత్తరగోగ్రహణము మొదలైనవి కొన్ని ఘట్టాలూ, భాగవతములో "వామనచరిత్ర" మొదలైనవికొన్నీ, తీసుకుని గేయాలుకలిపి చక్కని రసవచ్ఛైలిలో, హరికథారూపముగా చెప్పటానికీ, నాటకరూపముగా ప్రదర్శించడానికీ కొన్ని గ్రంథాలు రచించినాడు. ఇవి ఆకాలములో చాలా ఆకర్షించినవి. తమ్మవరం కాపురస్థుడు వెంకటస్వామి అనే ఆయన కొందరు స్త్రీలను కూడా తయారుచేసి, వారితో కలిసి నాటకాలాడేవాడు. ప్రజలు సహస్రాలుగా వెళ్ళిఆహ్లాదించేవారు. స్త్రీలు స్త్రీపాత్రలుధరించడము ఈ వెంకటస్వామీ, సురభికంపెనీవారూ ప్రచారములోకి తెచ్చినారు. ఈ వాదము రాఘవచార్లుగారితోనే పుట్టినదని భ్రమపడవద్దు.

ధేనువకొండ వెంకయ్యగారి తమ్ముడు చిన్నయ్యగారు గొప్ప సంగీతవిద్వాంసుడు. ఆయన కొడుకు ధేనువుకొండ సుబ్బారావు ఇదివరలో నాటకాలలో అర్జునాది పాత్రలు ధరించడములో ప్రవీణుడై కొంతకాలము సినిమారంగ మెక్కినాడు. చక్కగాపాడి శ్రోతల నానందింప జేయగల సమర్థుడు. శాస్త్రీయనాటకాలువచ్చి పై వాటిని ముంచివేసినవి! సినిమావచ్చి నాటకాలను ముంచివేసినవి! నరసింహాశాస్త్రిగారుల్లేఖించిన దొడ్డవరపు వెంకటస్వామి ఇలాగా జానపదుల నాకర్షించిన "బుర్ర కథకుడు."

గ్రంథ ప్రచురణము:

వెనకటికంటె మంచిపద్ధతులమీద ముద్రాలయాలు స్థాపింపబడినవి. వాటిలో ఒకటి* స్థాపించినాడు (1812) వావిళ్ళ రామస్వామిశాస్త్రి

---

* 1908, 1909 ప్రాంతాలలో ఇట్టి కథలూ, నాటకాలూ నేను చాలా ఆదరణలో చూచినాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వావిళ్ళ రామస్వామిశాస్త్రి

గారు. దానిపేరు "ఆది సరస్వతీ నిలయముద్రాక్షరశాల" అని నాకు జ్ఞాపకము*. వెనకటి కాగితాలు అచ్చు వగైరాలు మార్చి, అంతకంటె అభివృద్ధి కనపరిచినారు శాస్త్రిలుగారు. వీరు స్వయముగా సంస్కృతాంధ్రాలలో పరిశ్రమ చేసినవారు కాబట్టి, తప్పులు తక్కువగా అచ్చుపడటము తటస్థించినది. వీరు వ్రాసిన మనుచరిత్ర టీక యిప్పటికీ ప్రచారములో ఉన్నది. చక్కని శైలిలో బాగుగా ప్రచురింపబడి పాఠకులకు మిక్కిలి ఉపయోగముగానే ఉన్నది. వారి తర్వాత వారి కుమాళ్ళు వేంకటేశ్వరశాస్త్రిగారి సేవకు పరిమితిలేదు. వారి తండ్రిగారు చేసినపనిని సహస్రముఖాలుగా అభివృద్ధిచేసినారు. అచ్చేమి, బైండేమి, ప్రశస్తముగా ఉండటమే కాకుండా, తప్పులు చాలా తక్కువగానూ, గ్రంథాలు భిన్నభిన్న విషయాలమీదనూ ఉండి, సర్వాంధ్రదేశాదరణాన్ని పొందినారు. వీరు చెన్నపట్నములో యే ఆంధ్రుల ఉద్యమమైనా ప్రథమస్థానములో ఉండి, దానికి చేయూత ఇస్తూ ఉంటారు.♦ ఈ విధముగానే మద్రాసులో ఉన్న తెనుగు ప్రకాశకులలో వేమూరు వెంకటకృష్ణమ్మ శెట్టిగారొకరు. వీరి ఆనంద ముద్రాక్షరశాల

---

* ఇంతకు పూర్వము కన్న డాంధ్రాలలో చిన్న చిన్న ముద్రాలయ స్థాపనము జరిగించారట.
[వావిళ్ళ సంచిక : ఉపోద్ఘాతము]

♦ నెల్లూరులో ఒకమారు పౌరులు వీరి సారస్వత సేవకు వీరి కభివందన పత్రము సమర్పించి కొనియాడినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా ప్రసిద్ధమైనదే! భాషా సేవకు కవియెంత అవసరమో ప్రకాశకుడు కూడా అంతఅవసరమైన వాడే! కాబట్టి వీరిసేవ మరవ తగ్గదికాదు. ఏలూరులో మంజువాణీ ముద్రాక్షరశాల, కాకినాడలో సుజనరంజనీ సరస్వతీ ముద్రాక్షరశాల మొదలైనవి ఇట్టివే.

మరికొందరు పండితులు:

ఈ ముద్రాలయముల పోషణలో కొందరు పండితులుండేవారు. వారు పుస్తకాలకు పీఠికలు మొదలైనవి వ్రాస్తూ యథాశక్తిగా భాషా సేవ చేసేవారు. వీరందరు సామాన్యముగా గద్యరచయితలు. వీరి చేతిలో గద్యము మరీ ప్రౌఢముగాక, అతిసులభముగాక, మధ్యరకముగా ఉండేది. శతఘంటం వెంకటరంగశాస్త్రిలు, దండిగుంట సూర్యనారాయణ శాస్త్రులు, చదలవాడ సుందరరామ శాస్త్రిలు, పురాణం హయగ్రీవశాస్త్రి నోరి గుర్లింగశాస్త్రిలు* (1858-1912) తంజనగరం తేవప్పెరుమాళ్ళయ్య♦ మొదలైనవారు పండితులూ, వ్యాకరణ వేత్తలూనూ, వీరు రచించినవానిలో ఉపోద్ఘాతాలూ, పీఠికలూ గాక భారత భాగవత రామాయణ వచనాలు చాలా ప్రశస్తముగా

చదలవాడ సుందరరామశాస్త్రి

---

* ఈయన భగవద్గీతకు వ్యాఖ్య వ్రాసినారు. భారతము వచనముగా వ్రాసినారు. ఈయన అన్నకొడుకే కవి సమ్రాట్ నోరి నరసింహశాస్త్రి.

♦ జననము 1872. వ్యవహార నామము తేవప్పెరుమాళ్ళయ్య
దాస్య ,, దేవరాజసుధీమణి.
"కవి జీవితము వ్రాసిరి. రామాయణ భాగవతము వచనశైలిని వ్రాసి ముగించిరి. భారతమున గొన్ని పర్వముల వచన కావ్యముగ రచించిరి......"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంటవి.వీరందరూ కూడా మనకు వంద్యులే! వారి టీకలు వారి పాండిత్యాన్ని తెలుపుతూనే ఉంటవి. అప్పటి విమర్శనా సాంప్రదాయాలు వేరు. అందుచేత ఆంగ్లవిమర్శనా పద్ధతులు వారిలో కనపడవు. అందుకా కాలమే ఉత్తరవాదిగాని వారి లోపముగాదు.

వీరేకాక కాలేజీలలోను, ఉన్నత పాఠశాలలలోను పండితు లనేకులు తమకు తీరిక ఉన్న కాలములో యథాశక్తిగా భాషాసేవ చేసేవారు. వేదము వేంకటరాయశాస్త్రిగారు (1853–1929)* క్రిస్టియన్ కాలేజీలోఉండి తమ రచనలను సాగిస్తూవచ్చినారు. జానపాటి కామశాస్త్రిగారు బెజవాడ హైస్కూలులో పండితులుగా ఉండి కాదంబరి పద్యకావ్యముగా రచించినారు. ఆకొండి వ్యాసమూర్తి శాస్త్రిగారు (1860–1916) బహు గ్రంథకర్త.♦ సర్కారు నౌకరీచేస్తూ వావిలాల వాసుదేవశాస్త్రిగారు‡ ఉత్తరరామచరిత్ర,మృచ్ఛకటికలు రచించిభాషాసేవచేసి

తేవప్పెరుమాళ్లయ్యగారి గ్రంథములు:—

1. భగవద్గీత అర్థసహితము.	5. వచన భాగవతము.
2. వచన రామాయణము.	6. వచన భారతము.
3. మనువసుచరిత్రలకు మఱియు ననేకములకు ఉపోద్ఘాతములు.	7. నన్నయచోడుడు (జీవితము)
	8. కర్ణ చరిత్రము (అముద్రితము)
4. సర్వధర్మ సంగ్రహము.	9. చాటుపద్యములు, శ్లోకములు.

—చూ. ఆంధ్రసర్వస్వము సం. 1. సం. 7

* ఈయన మనుమడు వెంకట్రాయశాస్త్రి, వీరి జీవితచరిత్రమును రచియించినాడు.

♦ వీరి గ్రంథాలు: మయూర సూర్యశతకము, భామినీవిలాసము; గంగాలహరి అనర్ఘ రాఘవము,ప్రబోధచంద్రోదయములు (నాటకములు), పరాశరస్మృతి, ఋతుసంహారము (శుద్ధాంధ్రము, భారతఫక్కి, భారతము (13 పర్వాలు), నైషధాంధ్రీకరణము (అసంపూర్ణము.)

—భారతి, డిశంబరు 1930

వీరి శైలినిర్దుష్టమై కఠినముగనుండి నారికేళపాకమే యనిపించు కొనినది.

‡ వీరి మాతామహులు వఝ్యం అద్వైత బ్రహ్మశాస్త్రిగారు బ్రౌన్ దొరకు విద్యాగురువులు. వీరు ఉత్తరరామచరితాంధ్రీకరణమేగాక 'ముముక్షుతారకము' 'జూలియస్ సీజరు' ఆంధ్రీకరణము. పితారాధనము (తండ్రిగారినిగూర్చి), మాతృస్వరూపస్మృతి (కౌపర్ కవి అనుకరణము), నందకరాజ్యము (నాటకము), రుక్మిణీస్మరణము (భార్యనుగూర్చి), రఘువంశాంధ్రీకరణము, మొదలగునవి రచించిరి. వీరిశిష్యులలో సుప్రసిద్ధ అనంతరావు పచ్చయ్యప్ప కళాశాలయం దాంధ్రోపాధ్యాయులుగానుండి చేకను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారు.§ కల్లూరి వేంకటరామశాస్త్రిగారు (1857-1928) వైయాకరణి అయి 'బాలవ్యాకరణ గుప్తార్థప్రకాశిక' వ్రాసి తన విజ్ఞానము వెదజల్లి కీర్తిశేషుడైనాడు. పాడి వెంకటస్వామిగారు 'ఆంధ్రాక్షరతత్త్వా'న్ని రచించి పరిశోధనాన్ని మనకిచ్చిపోయినాడు. వ.సు. రాయకవి తమభక్త చింతామణి మొదలైనవాటిని వ్రాయటము సాగించినారు. పనప్పాకము అనంతాచార్యులుగారూ ‡ వారికుమాళ్ళు శ్రీనివాసాచారిగారూ మద్రాసునుంచి (1897) 'వైజయంతి' అనే మాసపత్రికద్వారా మంజువాణీ విజయాదుల రచించి యథాశక్తిగా భాషాసేవ చేసినవారే! పట్నములో ఓ. వై. దొరస్వామయ్యగారనే ♦ ఆయన అనేక కథాపుస్తకాలు వ్రాసినాడు. విశేషించి బంకించంద్రుని 'ఆనందమఠం' భాషాంతీకరించినాడు. ఇప్పుడు తెలుగులో ప్రచారములో ఉన్నదిదే!

రాజకవులు :

శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవ వర్మగారూ (జననము 1869), రాజా మంత్రిప్రగడ భుజంగరావుగారూ, బొబ్బిలి రాజాగారు ఎన్నదగినవారు. శ్రీ విక్రమదేవవర్మగారు మానవతీ చరిత్రాది గ్రంథాలు, శ్రీకృష్ణార్జునీయాది ద్వ్యర్థికావ్యములు, శ్రీనివాసకళ్యాణాది నాటకములు రచించి మహాకవి యనిపించుకున్నారు. శ్రీజగన్మిత్రి నాటకశాల నిర్మించి నాటకకళా పోషకుడైనాడు. సాహిత్యసమ్రాట్, కళాప్రపూర్ణ, డి. లిట్ అనే బిరుదనామాలతో విరాజిల్లుతూ ఉన్న మహాపండితులు వీరు. ఆంధ్ర, ఉత్కళ, విశ్వవిద్యాలయాలకు భూరివిరాళా లిచ్చిన వదాన్యుడు! లక్ష్మీకటాక్షము కలిగి జయపురము మహారాజులు కావడమే కాక, కవిపండిత పోషకులై ఉన్నారు. చాల నిరాడంబరులు.

ఉపన్యాసములు (ఆంధ్రీకరణము) ముద్రారాక్షసాంధ్రీకరణము గావించినాడు. దుగ్గిరాల సూర్యప్రకాశరావు, సర్. బి. ఎన్. శర్మగార్లుగాక సుప్రసిద్ధులగు చిలకమర్తి లక్ష్మీనృసింహముగారు వీరిశిష్యులు ! — భారతి, ఆంగీరస

§ 1920 లో ఆంధ్ర సారస్వతసభ వీరికి మహోపాధ్యాయబిరుదము నిచ్చినది

‡ ఆంధ్రులలో కాంగ్రెసు అధ్యక్షపదవి నలంకరించినది వీరొక్కరే !

♦ "విద్యావతి" అనే విద్యావిషయక మాసపత్రికను చెన్నపురినుండి నడిపిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శ్రీ విక్రమదేవవర్మగారు

కీ. శే. రాజా మంత్రిప్రగడ భుజంగరావుగారు బహుగ్రంథ నిర్మాతలు, 1903 లో 'గృహలక్ష్మి' అనే మాసపత్రికను, 1914 లో 'ఇంకస్త్రీ' అనే మాసపత్రికను, 'మంజువాణి' అనే మాసపత్రికను నడిపినారు. అనర్ఘరాఘవాద్యనేక నాటకాలను, క్రీస్తుచరిత్రాది పద్యప్రబంధాలను రచించినారు. ఈయనకు క్రైస్తవ మతమంటే చాల అభిమానము. పి. చెంచయ్యగారితో ఈయన కలిసి 'Heritage of India' గ్రంథమాలలో ఆంధ్ర వాఙ్మయ చరిత్రను ఆంగ్లేయములో రచించినారు. సంపన్నుడయ్యీ నిరాడంబరజీవి!*

బొబ్బిలి మహారాజుగారు అనగా ఇప్పటివారితాత, తన దేశయాత్రానుభవాలను "యాత్రాచరిత్ర" అని ఒకదాన్ని, ఇంకా ఇతర చిన్న గ్రంథాలనూ రచించినారు. ఇంతకు కొంచెము దగ్గరగా జటప్రోలు సంస్థానాధీశులగు శ్రీ రాజా సురభి మాధవరాయలు చంద్రికాపరిణయమనే ప్రౌఢ ప్రబంధానికి విపులటీకను వ్రాయించి ప్రచురించి తెనుగు కవుల కుచితముగా పంచిపెట్టినారు. ఈయన సోదరులే వెంకటగిరి బొబ్బిలిరాజాగార్లు! వెంకటగిరి మహారాజాగారగు వెలుగోటి గోపాలకృష్ణ యాచేంద్రులవారు పండితులూ రసజ్ఞులూనూ. గోపీనాథరామా

* ఈయనకు నందిరాజు చలపతిరావుగారికిని మిక్కిలి మైత్రి. నందిరాజువారు 'మంజువాణీ' ముద్రణాలయముద్వారా భాషాసేవ చేసినారు. వీరు వ్రాసిన 'ఉపన్యాస దర్పణము' విద్యార్థుల కత్యంతోపకారిగా ఉన్నది. 'రాజకళింగగంగు' మొదలైననాటకాలను రచించిన ప్రతిభాశాలి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యణం వ్రాసిన వెంకటకవి యీ వెంకటగిరి ఆస్థానంలోనివాడే! ఈ యాచేంద్రులవారు వెలుగోటివారి చరిత్రను వ్రాయించి భాషాచరిత్రలకు మిక్కిలి సేవజేసినారు. దీనిని డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారు విలువైన పీఠికతో ప్రచురించినారు. పీఠికాపురముకూడా పండితులకూ కవులకూ పోషణ యిస్తూవచ్చినది. ఇంతకు కొంచెముపూర్వము ఆనందగజపతి హయాములో విజయనగరము పండితులకూ కవులకూ రంగస్థలముగా ఉండేది. ముడుంబ నరసింహాచార్యులుగారి (1840–1927) రంగము లో ఉన్ననటుడే!

ఈకాలానికి దగ్గరగా బందరులో కృష్ణాజిల్లా సంఘమొకటి కొందరు పెద్దలుకలిసి స్థాపించినారు. వారు 'కృష్ణాపత్రిక' అనే ఒక వారపత్రికను నడపటము ప్రారంభించినారు. అది శ్రీముట్నూరి కృష్ణారావుగారి చేతిలోనికి వచ్చి సాంఘిక, రాజకీయ, భాషాసేవ అమోఘముగా చెయ్యటము మొదలుపెట్టినది. ఆంధ్ర సంస్కృతికి పనిచేసిన పత్రికలలో కృష్ణాపత్రిక♦ అగ్రస్థానము వహిస్తున్నది. జాతితో కూడా ప్రక్కన నడుస్తూ జాతిని కూడా నడిపిస్తూ అన్యోన్యముగా ఉండి జాతీయ జీవనములో పాల్గొన్నదీ పత్రిక. ఈపత్రికచేసిన సేవనుగూర్చి మళ్ళీ ముచ్చటించుకొనే అవకాశము వస్తుంది. ఈశతాబ్దానికే వావిలికొలను సుబ్బారావుగారు "ఆంధ్రవాల్మీకి రామాయణము", జనమంచి శేషాద్రిశర్మగారు "బ్రహ్మాండపురాణము", శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు "శ్రీకృష్ణ భారతము" వ్రాయడము సాగించినారు. పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు తమ హాస్యపూరితాలైన విమర్శనలూ, నాటకాలూ ప్రారంభించినారు. చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు తమ నవలా రచన కూడా మొదలుపెట్టి కొన్ని వ్రాసి బహుమతులు కూడా పొందినారు.

♦ 1902 లో కొండా వెంకటప్పయ్య పంతులుగారిచేత పక్షపత్రికగా స్థాపింపబడి తర్వాత వారపత్రిక అయి ముట్నూరి కృష్ణారావుగారితో ఐక్యం పొందింది. ఇప్పటికీ అవిచ్ఛిన్నముగా సాగుతూ జాతిజీవనానికి తోడ్పడుతున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిణామము : *

ఈవిధముగా 20 శతాబ్దము ప్రథమ సంవత్సరాల వరకు భాషా సారస్వతాలలో పరివర్తనము కలుగుతూ వచ్చినది. వెనుకటి శతాబ్దము చూస్తే ఉన్న నిరుద్యోగానికీ, యీఅభివృద్ధికీ తారతమ్యము చెప్పనలవి కాకుండా ఉన్నది. భాషాసేవకులు బయలుదేరినారు. ప్రచురణము బాగా సాగుతున్నది. పత్రికలు స్థాపింప బడినవి.

నవ్య, నాటకాలు తలెత్తినవి. తెలుగు శైలికి సౌలభ్య మలవడి నది. స్త్రీయచరిత్ర బయలుదేరినది. వచనరచన వికవి అయినది. అభివృద్ధితో పాటు అసంతృప్తిబీజాలు కూడా దేశీయుల హృదయ క్షేత్రాలలో పడినవి. ఇవి యెట్టి పరిణామాన్ని పొందినవో చూదాము!

---

* The period from 1840 to 1900 was marked by the increasing activity of a band of scholars who in addition to original productions of great value helped to conserve all tbat was best in Telugu literature, and brought it within the reach of an ever-growing circle of readers."

(K. R. in Triveni, Jan.—1929).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

3

20 శతాబ్ద ప్రథమవింశతి వత్సరములు :

వెనుకటి సంధికాలపు పరిస్థితులీ శతాబ్దములోనికి అనువృత్తాలయినవి. ఈ కాలములో మొదటి సంవత్సరాలలో జరిగిన కొన్ని విషయాలు వెనుకటి అధ్యాయములో వచ్చి ఉండవచ్చును. సారస్వత వీధులను నిష్కర్ష చేయడము నాపని. ఒక్కొక్కప్పుడొక కావ్యరచనా కాలము 5, 10 సంవత్సరాలు వెనక ముందుఅయినా, నా ఆశయానికి భంగ మెంత మాత్రము కాదు.

20 శతాబ్ద ప్రవేశము నాటికి భాషావిషయములో, సారస్వత విషయములో, అనేక నూతన సన్నివేశాలు కలిగినవి. వాటిని మనవి చేసినాను. వాటి పరిణామాలను ఆనుపూర్విగా మనవి చెయ్యాలని సంకల్పము. ఈ ప్రథమ సంవత్సరాలు భాషకూ, సారస్వతానికీ, గొప్ప కాలము. చలనము అభివృద్ధిసూచకము. భాషాసారస్వతాలలో తర్వాతయెన్ని త్రోవలు కనుబడుతున్నవో, వాటికన్నిటికీ బీజాలు యీ కాలములోనే పడిన వనవచ్చును.

సంఘ, భాషా, సారస్వత సంస్కరణముతో పాటు అనేక ఉద్గ్రంథాలను రచించడము కూడా ఈవత్సరాలలోనే జరిగినది.

మతవిప్లవము : సంఘసంస్కారము :

కందుకూరివారి బ్రహ్మమతప్రచారము, పూర్వాచార విమర్శనము, ప్రజల హృదయాలలో కల్లోలము కలుగజేసినప్పటికీ, మతమనేది వదలటము సులభముగా జరిగేది కాకపోవడముచేత, బ్రహ్మమత ప్రచారముకంటె, సంఘసంస్కారము ప్రజలను ఆకర్షించినది. మతము మార్చుకోకుండా సంఘము అభివృద్ధిపొందే మార్గాలాలోచించినారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దలు. వీరేశలింగముగారు చూపించే లోపాలలో ముఖ్యమైన వాటిని సవరించుకొంటే సరిపోతుందని తోచినది. విగ్రహారాధన నిరసనం మాత్రము అందరికీ నచ్చలేదు. పురుషుల కెలాఉన్నా, స్త్రీలకుమాత్రము అది పెద్ద విప్లవముగా కనిపించినది. పురుషులు సంస్కార చికీర్షువులైనా స్త్రీలు కూడా ఆచిత్తవృత్తులు కలవాళ్ళయితేనేగాని ఆసంస్కారము అమలుకాదు. జనసంఖ్యలో సగమువంతు స్త్రీలే! ప్రకృతి కన్ను తెరిస్తే పురుషు డేమీ చేయలేడు! ప్రకృతి స్వరూపిణి స్త్రీ! ఆమె యింటింటా అవతరించినప్పుడు ఆమె వీలులేదంటే యేపరివర్తనము సాగుతుంది? స్త్రీలు పూర్వాచారాన్ని ఇంకా పురుషులంత ఉల్లంఘించటము లేదు. కాబట్టే మన సంస్కృతి నిలిచి ఉండటమైనది. స్త్రీలుకూడా ఇంగ్లీషు విద్యాపఠనముచేత తమ సమ్మకాలను మరచినట్లయితే, యిప్పటికప్పుడే భారతదేశము యూరపుయొక్క ప్రతిబింబమయ్యేదే?* వీరేశలింగము గారి మత పరివర్తనము సంఘ సంస్కారముగా మారడము స్త్రీలవల్లనే! వాళ్ళు చూచీ చూడనట్టున్నారు కాబట్టి మగవాళ్ళు చేసే పని సాగినది! బాల్యవివాహ నిరసనము, స్త్రీవిద్య, తప్పక ఆందోళన చెయ్యవలసిన అంశాలే అని పెద్దలు చాలామంది నిశ్చయించినారు. వీటికి విధవా వివాహముకూడా— మనస్ఫూర్తిగా కాకపోయినా— కలిపినారు. కాబట్టి యీమూడు కార్యాలనూ సాధించటానికీ సంఘ సంస్కరణ సభను స్థాపించినారు. ఆ కాలములో ప్రతిసంవత్సరము ఒక ఊళ్ళో రాజకీయసభ జరిగేది. దానికి అనుబంధముగా ఒక సంఘసంస్కరణసభా, చెదరి అక్కడక్కడా ఉన్నవాళ్ళంతా కలిసి ఒక ఆస్తికసభా,

---

* ఈ సందర్భములో కృష్ణాపత్రికద్వారా ముట్నూరి కృష్ణారావుగారు చేసిన పని చాలాగొప్పది. బ్రహ్మసమాజముద్వారా జాగేసనవాళ్ళ సాంప్రదాయ నిరసనాన్ని సత్సాంప్రదాయ ప్రదర్శనముద్వారా వాళ్ళకళ్ళ యెదుటచూపి, దాన్ని అరికట్టడానికి మిక్కిలి పరిశ్రమ చేసినాడు. బాహ్యతంత్రాల మీదినుంచి దృష్టిని మళ్ళించి స్వచ్ఛభారతీయ సంప్రదాయాలమీదికి యువకులదృష్టిని నిగిడించేటట్టు చెయ్యడములో సనాతనుల మనుకునే వాళ్ళకంటె యీయన కృషి చాలా కార్యకారి అయినది. ఈయన 23-6-45 తేదీని పరమపదించి ఆంధ్రదేశమునకు అత్యంతదుఃఖము కలిగించినాడు. ఈ కొరంత ఆంధ్రదేశానికి తీరనిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీలసభా, జరుగుతూఉండేవి. ఈనూనాసభలు ఏకకాలములో జరుగుతూండడముచేత జనము కనబడేవాళ్ళేగాని ఆచరణ దగ్గిరకివచ్చేటప్పటికి చాలామంది జారిపోయేవాళ్లు! మళ్ళీ సంవత్సర సభనాటికే ఉత్సాహము! ఇట్లా ఉండీ ఉండకుండా జరిగినది శ్రీ పంతులవారి చికీర్షిత పరివర్తనము.

చిలకమర్తి లక్ష్మీనరసింహం :*

ఈ సంస్కర్తలు ఇంగ్లీషు పండితులుగాన మహామహులలో కొందరాంధ్రభాషాభిమాను లున్నారు. వీరిలో చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు (1867–1946) ముఖ్యులు.♦ చిలకమర్తివారు సుప్రసిద్ధ పండితులు. పురాణ పండ మల్లయ్యశాస్త్రిగారి మేనల్లుడు. వీరి కలము చాలా చలాకీకలది. లెక్కించిచూస్తే ఈయన వ్రాసిన పేజీలు దాదాపు వీరేశలింగంగారు వ్రాసినన్ని ఉన్నవి. వీటిలో నవలలూ, నాటకాలూ, వ్యాసాలూ, కథలూ, ప్రహసనాలూ, లెక్కకు మిక్కిలిగా ఉన్నవి. ఈయన ప్రథమాంధ్ర నవలారచయితల్లో ఒకరు. 'అహల్యాబాయి' "సౌందర్యతిలక', 'రామచంద్రవిజయము', 'హేమలత', 'కర్పూరమంజరి' 'గణపతి' మొదలైనచక్కని నవలలనురచించినారు. నవలారచనములో

---

* 1906 లో 'మనోరమ' అనే మాసపత్రిక 1907 లో 'దేశమాత' అనే వారపత్రిక, 'సరస్వతీ' పత్రిక నడిపినాడు, రాజమండ్రి నుంచి ప్రహ్లాదనాటకం, కర్పూరమంజరి (2 భా) ఈయనచేత పూర్తిచేయించి తర్వాత 1928 లో షష్టిపూర్త్యుత్సవము చేసినారు వేమూరి విశ్వనాథశర్మ, పాలకోడేటి గురుమూర్తిగారలు.

చూ: విస్సా అప్పారావుగారి వ్యాసము. భారతి, జులై, 1946.

♦ వీరి జీవితములో చేసిన మహత్కార్యాల నీవిధంగా విభజింపవచ్చు:—

పాఠశాల నిర్మాణము - పత్రికా నిర్వహణము - హరిజన సేవ - [1909-22] రామమోహన పాఠశాల స్థాపన - సంస్కరణోద్యమము - స్త్రీవిద్య ప్రోత్సాహము - దేశీయోద్యమము - సారస్వతీ - నాటకసమాజ స్థాపనము.

చిలకమర్తివారి గ్రంథములలో: కీచకవధ [వచనము] - మొదటినాటకము.

ద్రౌపదీ పరిణయము, శ్రీరామజననము, గయోపాఖ్యానము, పారిజాతాపహరణము, ప్రసన్నయాదవము - ఇత్యాది వీరి నాటకములు ఆంధ్రుల మన్నన లందినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యీయనకు "స్కాటు" ఆదర్శకుడు. ఆయననవలవలె వీరివి చారిత్రక పునాదులుగలిగి, హాస్యాత్సన్నివేశాలతో కూడి, మొదటిచిక్కు తుదకు విడడము మొదలైన లక్షణాలు కలిగి ఉంటవి. ఈయనను "ఆంధ్రస్కాటు" అని పిలిచేవారు! ఇదిగాక యీయన ప్రథమాంధ్రనాటక రచయితల్లోకూడా ఒకరు. "ప్రసన్న యాదవ, ప్రచండయాదవ, పారిజాతాపహరణాలూ" స్వతంత్రనాటకాలు, మొదట మొదట బాగా ప్రజలను ఆకర్షించినవి.*

పానుగంటి - చిలకమర్తి

వీటన్నిటికంటె "రాజస్థాన కథావళి"♦ వ్రాసి యువకులలో దేశభక్తిని ఆకాలములో పురికొల్పినవాడీయన. ఇదిఒక గొప్పకార్యము. వీరిశైలి చక్కని నైదర్భీరీతికలది. అప్రయత్నలబ్ధమై రసవంతముగా

---

* నాటక సంఘాలుకూడా చాలా విరివిగా ఆడేవాళ్ళు. బందరులో "రామమోహన థియేట్రికల్ కంపెనీ" వారు తప్పక నరకాసురవధను నరకచతుర్దశినాడు ఆడేవారు. ఇదియొక ఆచారముగా పెట్టుకొనినారు. కొందరు ఈయనవ్రాసిన నాటకాలాడడములో చాలా పేరుమోసినారు. బెల్లంకొండ సుబ్బారావుగారు శ్రీకృష్ణపాత్రధారిగా చాలా కీర్తిపొందినాడు. సామాన్యముగా ప్రతివిద్యార్థి యితరుడూకూడా ఈ నాటకాల్లోనించీ కొన్ని పద్యాలైనా కంఠతా పెట్టేవాడూ. "అల్లుడారమ్మని" సామాన్యముగా అందరి నోళ్ళలోనూ ఉండేవి! ఈవిధముగా ఆ కాలంలోవేవో "హరిశ్చంద్ర" మొదలైనవి కొన్నితప్ప వీటివలె ప్రజలనాకర్షించలేదు. ఇప్పటికి "గయోపాఖ్యానము" ఎక్కడక్కడా ప్రదర్శింపబడతూనే ఉంటుంది.

♦ ఇంగ్లీషులోని టాడ్ అనే దొర వ్రాసిన గ్రంథానికిది అనువాదము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంటుంది. ఈయన నాటకాలలో సందర్భోచితముగా తన విగ్రహారాధన నైరస్యము ప్రకటిస్తూ వచ్చినాడు. సన్నివేశానికి తగ్గట్టే వుంటుందీయనదూషణము. శ్రీకృష్ణుడిని నరకాసురాదులచేత దూషింపిస్తాడు. పారిజాతాపహరణములో సవతులపోట్లాట చాలమనోహరముగా ఉంటుంది. ఈయన సీసపద్యాలు శ్రీనాథునివాటివలె చాలవరకూ సమతకలిగి రసవంతముగా ఉంటవి. ఒక్కొక్కచోట చక్కని ప్రబంధకవిత్వ పోకడలూ కనబడుతూ ఉంటవి! వీరేశలింగముగారి శైలివలె ఈయనిది కూడా సౌలభ్యముతో కూడి ఉంటుంది. ప్రసాదగుణము కలిగి ఉంటుంది. "లులాయశతక" పరివర్తనము చక్కనిపాకములో ఉన్నది. ఉద్గ్రంథ రచయితల్లో చేర్చ తగినవారు.

ఈయన నెఱిగినవారు ఈయనను ప్రేమించ కుండా ఉండ లేరు. రాజమహేంద్రవరము హిందూసమాజములో ♦ గంగరావి చెట్టుక్రింద కూర్చున్నప్పు డీయన సంభాషణ చాలా ఆనందకరము. ఈయనను జాన్సన్‌తో పోల్చవలె ననిపిస్తుంది అప్పుడు. ఈయన కంఠస్వరము విని మనుష్యులన్ను గుర్తిస్తాడు. ఈయన ఒకవ్యక్తి కాడు. ఒకసంస్థ అనవచ్చును. ఈయనతో కూడా ఎప్పుడూ పదిమందికి తక్కువ ఉండరు. పరమేశ్వరుడు నేత్రాన్నే ప్రసాదించినట్లయితే ప్రపంచానికి అత్యుపకారముగా ఉండేది. ఈయన బ్రహ్మసమాజము అవ్యక్తముగా ఉన్నా, సంస్కారప్రియత్వము, సహృదయత్వము, విశ్వప్రేమ, ప్రతి వాక్యములోనూ వ్యక్తమౌతూ ఉంటవి. ఈయన హృదయము ప్రపంచమంత విశాలము. వీరిసహజప్రకృతిప్రేమ. 'గోష్పదయాశాలి' ఆపద్బాంధవుడు' చిన్నపిల్లవాడుకూడా ఆయనవల్ల ఆనందము పొందుతాడు. ఈయన గొప్పవక్త. పట్టుకుని తీసుకుని వెళ్ళి వేదిక ఎక్కిస్తే అనర్గళధారలో

♦ స్థాపనము, 1889. ఆసంవత్సరమే "కీచకవధ" అనే వచననాటకముకూడా వెలసినది.

§ ఒకమారు నా కంఠస్వరంవిని "ఓహో! సీతారామయ్యగారా! మీ తంజావూరు చరిత్రమంతా చదివినానండోయి; బాగానుంది" అన్నారు, నేను ధన్యుడనని నమస్కరించినాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గంగాలహరివలె యీయనవాణి విజృంభించి శ్రోతలకు కర్ణపేయము చేసేది. ఈయన గద్యపద్యశైలికూడా గంగాలహరి వలె అసర్గళము. వీరేశలింగముగారి నడకలో నడుస్తూ ఆయనపనిని సాగించటానికి ప్రయత్నించిన వారిలో ముఖ్యుడు! *

మంగిపూడి వేంకటశర్మ:

మంగిపూడి వెంకటశర్మగారి (1882 జననం) వాణీ, లేఖినీకూడా, అనాథులకొరకూ, అనాథలకొరకూ, పొంగిపొర్లిపోయినవి. ఈయన "బాల వితంతువిలాపము" చదివితే ప్రతివాడికంటా నీరుగారవలసినదే! ఈయన ముందు రాబొయ్యే భావకవిత్వాన్ని తాడుకట్టిలాగి నూతన యుగాన్ని దగ్గరకు తెచ్చినాడు. ఈయన వ్రాసిన ప్రబోధగీతాలచేత దేశం ఉత్తేజితమైంది.

"మధ్దుకత" చదువుతూఉంటే ఒళ్ళు జల్దరిస్తూ సానుభూతితంత్రి చదువరులలో మ్రోగుతూఉంటుంది. అగ్నిపరీక్ష, పశ్చాత్తాపమూ, యెంతటి కఠినహృదయాన్ని అయినా కరిగిస్తవి. ఆంధ్రదేశంలో యెవ్వరూ కళ్ళు తెరవకపూర్వకము హరిజన సమస్యను లేవదీసి, అస్పృశ్యతకోసము, నిమ్నజాత్యుద్ధరణము కోసము, కష్టించిన వ్యక్తి ఈయన. ఈయన "నిరుద్ధభారతం" అనే గ్రంథాన్ని వ్రాసినాడు. ♦ అది చదువుతూంటే గాంధీగారి హరిజనపత్రిక చదువుతున్నట్టు ఉంటుంది. ఈయన బంధువు లీయన సంస్కరణాన్ని చూచి సహించచేక వెలి వేసినారు. ఈయన అత్యంత త్యాగి. ఈయన "సానుభూతి" అనే కావ్యంలో—

---

* 1914 సంవత్సరము డిసెంబరు నెలలో ఆంధ్రదేశ అభ్యుదయ రచయితల సంఘమువారు ఈయన స్వీయచరిత్రను ప్రకటించి వెయ్యారులతో సన్మానించినారు. ఆంధ్ర కవిలోకాన్ని దుఃఖములో ముంచి 1946 లో దేహాన్ని వదలినారు.

♦ 'వీరమతి' 'పుష్పవేణి', 'కర్మదేవి', 'మార్కండేయ' మొదలైన అనేక నాటకాలను, 'గాంధీశతకము' 'భరతమాతృశతకము' 'ఆంధ్రమాతృశతకము' 'హరనాథశతకము' మొదలుగా అనేక శతకాలను రచించినాడు. ఈవిధముగా శతాధిక గ్రంథకర్త అనిపించుకొనినాడు.

पुस्तकालय गुरुकुल कांगड़ी

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వస్తువులన్నియు పోనీ
వస్తుండగ వచ్చుగాని, ప్రాణపదముగా
పుస్తకములు చెడిపోగ గని
వాస్తవ వాస్త్వ్యుడగు నెవండు సహించున్"

అని చెప్పి స్వీయచరిత్రను వ్రాసుకున్నట్లు కనపడుతుంది. వందే మాతరం, చమత్కారచంద్రిక, గోకలాపము, దుర్గావతి మొదలైన పద్యకావ్యాలు రచించినాడు. దారిద్ర్యాన్ని ఒడిగట్టుకుని సాహిత్యానందములో తేలుతున్న వ్యక్తి! మనుష్యుడు ఆహారమువల్లనే జీవించడు(విజ్ఞానము వల్ల కూడా జీవిస్తాడనే గట్టి నమ్మకము కలవాడు. ఈయనకు స్త్రీవిద్య అంటె అమిత అభినివేశము. "నీతికథామంజరి" "స్త్రీ ధర్మబోధిని" అందుకని వ్రాసినవి. సరసమైన శైలిలో పరిణత ప్రజ్ఞుడు.

రాయసం వెంకట శివుడు:

ఈయన (జననం 1870) వార్ధక్యంలో తన అనుభవాలను ప్రపంచానికి గ్రంథాల మూలముగానూ, వ్యాసాల మూలముగానూ, అందజేస్తూ ఉన్నాడు. తమ గురువుగారైన వీరేశలింగముగారి చరిత్ర వ్రాసి గురు ఋణం తీర్చుకొనినాడు. చదువుతూ ఉంటే ఉదాత్తముగా హృదయంగమముగా ఉంటుంది. స్త్రీ విద్య యీాయనకు అభిమాన విషయము.

రాయసం వెంకట శివుడు

ఈయన స్త్రీ విద్యాభివృద్ధికై 1895 నుండి 12 సంవత్సరములు 'జనానా పత్రిక'ను నడిపినాడు. 'సత్యసంవర్ధని' అనేమాస పత్రికను నడిపినట్లు కూడా కనపడుతుంది. స్వీయచరిత్ర కూడా వ్రాసుకొనినాడు. గ్రాంథిక భాషలో అనేక కథలనువ్రాసి భారతీత్యాది పత్రికల్లో ప్రకటించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆదిపూడి సోమనాథరావు:

వీరేశలింగము పంతులువారి సాక్షాచ్ఛిష్యులలో శ్రీ సోమనాథరావుగారొకరు. ఈయన విధవా వివాహోద్యమములో స్వయం ప్రవర్తనచేత పాల్గొనినాడు. ఈయన బహుగ్రంథాలు రచించినాడు. మత విషయాలపైనా, రాజకీయాలపైనా, హరికథలు చెప్పి ప్రచారము చేసినాడు. ఈయన ఉపన్యాస ధోరణి మిక్కిలి పండిత పామరజన హృదయంగమముగా ఉండేది. ఈయన కాళిదాసుని కావ్యత్రయానికీ పరివర్తనాలు చేసినాడు. ఇవి చాలా సరసముగా ఉంటవి. మొదట బ్రహ్మ సమాజకుడై తరువాత ఆర్యసమాజములో చేరినట్లు తెలుస్తున్నది. కాదని కొందఱన్నారు కాని ఇది నానమ్మకము. దయానందుల వారి సత్యార్థప్రకాశిక కీయన తెనుగు వ్రాసినాడు! చాలా గొప్ప గ్రంథము. మరిన్ని రవీంద్రుని గీతాంజలినికూడా తెనుగులో రసవంతముగా వ్రాసిన దీయనఒక్కడే.♦ అనేక శతకాలను రచించినాడు. సంస్కృత బాలరామాయణ మాంధ్రీకరించినాడు. దయానంద సరస్వతుల చరిత్రనూ, హిందీలోఉన్న ఆర్యసమాజ గ్రంథాలనూ, చక్కని తెలుగులోకి తెచ్చినాడు.* కాళిదాస కుమార సంభవ కావ్యాన్ని ముద్దుగా తేటగీతలలోకి అనువదించినాడు. ఈయన మిక్కిలి సంస్కార ప్రియుడు. నిరాడంబరజీవి. బహుకుటుంబి. ఈయన సంతానములో వసుంధరాదేవిగారు విదుషి. ఒక కుమారుడు మంచి నైణికుడు. ఆంధ్రపత్రిక వీరినిగూర్చి యిట్లువ్రాసినది.

"సోమనాథరావుగారు ఆర్యసమాజికులు. భక్తులు. హరికథాలాపము వారికి ప్రీతి. వారనేకగీతములను స్వయముగ రచించిరి. గొప్పసంస్కర్తలు."

ఈ విధముగా ఎందరినిగూర్చి ప్రశాసంఘుము అనుకొనటానికి వీలున్నదో చెప్ప లేము!

---

* "భారతీభాను" అనే మాసపత్రిక 1917 లో మొదలిడి నడిపినాడు.

♦ కోట చంచురామయ్యగారు కూడా తెనిగించినట్లు తెలుస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవుతా శ్రీరామశాస్త్రి:



కవుతా శ్రీరామశాస్త్రి

ఈయన కూడా పైవారి వంటివాడే. సంస్కార ప్రియుడు. స్వయముగా సంస్కరణా న్నాచరించినాడు. ఈయనను సుప్రసిద్ధ దేశభక్తులలో చేర్చవలె. ఈయన గొప్పవక్త. బంగళా విభజనాందోళనములో ఈయనచేసిన సేవ అప్రతిమానము. బంకించంద్రుని "వందేమాతరం" గీతము పాడడములో ఈయన మిక్కిలి సమర్థుడు. ఏసభలోనైనా ఈయనే ప్రథమములో గీతము పాడేవాడు. ఈయన మంచిభక్తుడు. సుప్రసిద్ధ భక్తుడైన అశ్వినీ కుమారదత్తుగారి గ్రంథాలనీయన అనువదించి బందరులో "సరస్వతీ నికేతన" మనే పేరుగలస్థలాన్నించి ప్రచురించినాడు. ఇంతేకాక 'భారతీ' స్థాపనానికి పూర్వం ఈయన తన సర్వస్వమంతా ఖర్చుపెట్టి బందరులో "శారద" అనే మాసపత్రికను 1923లో స్థాపించి నడిపినాడు. పత్రిక మిక్కిలి ఉత్తమ శ్రేణిలో చేర్చతగినది. వ్యాసాలేమి, చిత్రాలేమి, మిక్కిలి ఆదరణీయాలుగా ఉండేవి. పాపము లక్ష్మీపుత్రుడు చెయ్యవలసినపని బీదవాడుచేస్తే ఆదరము వస్తుందా? చెప్పకూడదు గాని విశ్వదాతవంటి ధనికుడు ఈయనకు యేమాత్రము చేయూత యిచ్చినా మనిషి తట్టుకునేవాడే! విశ్వదాత యీయన విషయములో వైముఖ్యము వహించటము విషాదకరము. పత్రిక అంతరించినది. భక్తిప్రధానాలుగా అనేక గ్రంథాలు రచించినాడు. స్త్రీలకు పనికివచ్చే గ్రంథాలుకూడా వ్రాసినాడు. ఇటీవలే 1947 లో స్వర్గస్థుడైనాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొందరు స్త్రీలు :

కొందరుస్త్రీలు వీరేశలింగముగారు స్త్రీవిద్యకు చేసినపనిని అందుకొని నిర్వర్తించినారు. వీరిలో పులుగుర్తి లక్ష్మీనరసమాంబ, ♦ కొటికలపూడి సీతమ్మ, § బాలాంత్రపు శేషమ్మ, మాడభూషి చూడమ్మ, కళ్ళేపల్లి వెంకటరమణమ్మ, మొసలిగంటి రామాబాయమ్మ * గారు మొన్నదగినవారు. వీరు రచనలద్వారా, పత్రికలద్వారా, స్త్రీవిజ్ఞానం చాలా ప్రచారం చేసినారు. వీరేగాక శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారి సోదరి శ్రీమతి బండారు అచ్చమాంబగారు స్త్రీల ఉద్యమముకోసము చాలా పాటుపడినారు. ఆదర్శస్త్రీల కథలను "అబలా సచ్చరిత్ర రత్నమాల" అనే పేరుతో ఆమె రచించినది. ≀ అనురూపులైన సోదరున కనురూపమైన సోదరి! గుండు అచ్చమాంబ ‡ అనేఆమె పాటలు పద్యాలు వ్రాసిస్త్రీవిద్యకు తోడ్పడినది.♦ ఈవిధముగా వీరేశలింగముగారి పనిని వీరంతా కొనసాగించినారు. వీరియొక్కా, ఇతరులయొక్కా, కృషి కొంతవరకు ఫలించినదిగాని, అనాదిసిద్ధముగా సంఘములో ఉన్న బాల్యవివాహ దురాచారాదులను రూపుమాపటము సామాన్యకార్యము

♦ 1. మహిళాకళాబోధిని, 2. పాతివ్రత్యము, 3. మంగళహారతులు రచించినది. "సావిత్రి" పత్రిక నడిపినది. 1925 లో స్థాపితమైనది.

§ "సాధురక్షణ శతకము రచించెను. అంతేకాక లేడీ జేన్‌గ్రే అను ఆంగ్లకావ్యము ననుసరించి 1915 లో ఆంధ్రకావ్యమున్ను, అహల్యాబాయి, ఉపన్యాసమాలిక, ఉన్నత స్త్రీవిద్య, కందుకూరి వీరేశలింగము చరిత్ర మొ॥ నవీనగ్రంథములను రచించెను."

— ఆంధ్రసర్వస్వము.

* హిందూసుందరి 1902 లో స్థాపితము. ఇప్పటికి నడుస్తూనే ఉంది.

≀ "బీదకుటుంబము" అనే వచనమునుకూడా రచించినది.

‡ అచ్చమాంబగారు రచించిన యితరములు: శమంతకమణి, రామేశ్వరయాత్ర చరిత్ర, సత్కథామంజరి.

♦ వీరేకాక కాకాణి వెంకటనరసమ్మ, కళ్లేపల్లివెంకటనరసమ్మ, జూలూరు తులశమ్మ, మామిడన్న సుభద్రమ్మ, బుర్రా సూర్యమాంబ మున్నగు కవయిత్రులున్నారు. కె. లక్ష్మమ్మ "వీరమాతలు" అనే గ్రంథాన్ని రచించినది. దొడ్డాబాయి హనుమాయమ్మ అనేఆమె 'మన్వంతరము' అనే గ్రంథము రచించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాదు! శారదాచట్టము ప్యాసైన తర్వాత కూడా యిప్పటికీ ఆగకుండా ఉన్నది యీ ఆచారము. కట్నపిశాచము కూడా ఆడపిల్లల తండ్రులను పీక్కుతింటూనే ఉన్నది. చదువుకున్న తండ్రి కుమాళ్ళలోనే యిది ఎక్కువగా ఉన్న దనటానికి సిగ్గు వేస్తున్నది! ప్రజలమనస్సులలో పరివర్తనము అన్నిటికంటె అవసరము. అది కలగడము అతికష్టము. స్త్రీవిద్యను గూర్చి మాత్రము కందుకూరివారికృషి సఫలమైనది. మిగిలిన ఆశయాలు ప్రజలలో అంతగా ఫలవంతాలు కాలేదు. కాని ఒక్కటి మాత్రము కలిగినది. అటువంటి పనులు చేసినవాళ్ళను చూస్తే అసహ్యించుకోవడము, బహిష్కరించటము, మొదలైనపనులు మాత్రము ఆగినవి. సముద్రయానము వలెనే, శిష్టుల యిండ్లలోనే ఇటువంటి పనులు జరగట మంటేనూ, వాటి కంతగా ప్రాముఖ్య మియ్యటము లేదంటేనూ, పంతులవారికే జయమన్నమాటే! వెనుక చెప్పినట్లు పూర్వసంప్రదాయాలమీద, ఆచారాలమీద, ప్రత్యయము చాలా సడ్లినది. అభిప్రాయస్వాతంత్ర్యము ఎక్కువైనది. అపనమ్మకము ప్రబలిపోయినది. ఇంగ్లీషుగ్రంథాలూ, వ్రాతగాండ్లూ అంటే ప్రీతి క్రమముగా హెచ్చినది. ఆంగ్లేయులు చేదా మనుకున్న వైజ్ఞానిక విజయ చిహ్నాలివి!

ఉద్గ్రంథరచనము - వాఙ్మయ విస్తృతి :*

ఒకవైపున సంఘసంస్కార ప్రచారము, పూర్వాచార నైరస్యము, జరుగుతూ ఉండగానే ఉద్గ్రంథ రచనం కూడా జరుగుతూ వచ్చినది. వెనుకటిశతాబ్దములోనే వ్రాయటము ప్రారంభించిన కొందరు మహామహుల వ్రాతలు సాగుతూనే ఉన్నవి.

వావిలకొలను సుబ్బారావు :

వావిలకొలను సుబ్బారావు (1863-1936) గారిది నెల్లూరు. ఈయన తన ఆంధ్ర వాల్మీకి రామాయణాన్ని పూర్తి చేసి "ఆంధ్రవాల్మీకి" అనే బిరుదును పొందినాడు! ఈయన రామాయణాన్ని వాల్మీకిమల్లేనే దత్త మండలాల్లో పారాయణ చేస్తూ ఉంటారు. మనకి పనికి వచ్చేట

* "కొందరు తెలుగు కవులు" (జో. స) భారతి 1939 సెప్టెంబరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ట్టుగా భగవద్గీతల వలె కిత్తాని బైండుచేసిన గ్రంథాలున్నవి. ఈయన శరీర చ్ఛాయలో, నేత్రవిన్యాసములో, యెంతవికృతముగా కనపడే వాడో, అంత ప్రతిభాశాలి. ఎల్లప్పుడు పుస్తకవ్యాసంగం తప్ప వేరే పనిలేదు. అంతర్ముఖుడు. అఖండ రామభక్తుడు.*

వావిలకొలను సుబ్బారావు

ఈయన పూర్వ్యాషష్టికీ-ని కుమారాభ్యుదయము మొదలైన ప్రబంధాలు వ్రాసినాడు. సుభద్రా పరిణయమనే నాటకము చాలా ప్రదర్శనానుకూలముగానూ, రసవంతముగానూ, రచించినాడు. ఈయన తన రామాయణాన్ని ఒంటిమిట్ట కోదండరామస్వామికి అంకితమిచ్చినాడు. పోతన్నగారి గ్రామము ఒంటిమిట్టని యీాయన గట్టినమ్మకము. అది కాదనే వాళ్ళను సహించేవాడుకాడు. ఆ కోదండరామస్వామికి అంకితమిచ్చిన, పోతన అయ్యలరాజు రామభద్రులు ఈయనకు ఆదర్శ పురుషులు. పోతన కవిత్వంలో భక్తి ప్రధానరస మౌటచేతా, తాను మహాభక్తు డగుటచేతా, ఆయన్నే తనకు ఆదర్శంగా పెట్టుకొని వ్రాసినాడు. పోతన్నను లాక్షణిక కవిగా అంగీకరించని అప్పకవిని 'తుచ్ఛ' డన్నాడీయన. ఈయన రామాయణము, ఈయన పేరును (వాసుదాసు) ఆంధ్ర సారస్వతములో చిరస్థాయి చేసినది. ఈయన భాషాంతరీకరించిన మార్గము యథామాతృకం. మాతృకలో శ్లేష ఉంటే పద్యంలో శ్లేష

* "శ్రీ భారతి", (1900) 'భక్త సంజీవని' (1919) అనే మాసపత్రికలను స్థాపించి నడిపినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టాడు. మాతృక యెంత రసవంతంగా ఉన్నదో అంత రసవంతంగానూ ఉన్నది భాషాంతరీకరణం. అందులో ఉపోద్ఘాతములో తాను గ్రంథకర్తృత్వానికి పూనిన కారణాదులు చెప్పడములో మిక్కిలి రసవంతముగా వ్రాసినాడు. తాను రామాయణాన్ని రచించ బూనటం 'కవిననే గాథగర్వం' వల్ల కాదనిన్నీ, 'పాండితి' వల్ల కాదనిన్నీ, 'మాధవ చరణారవింద సేవ చేయాలననే ఆశ' వల్ల మాత్రమే అనిన్నీ, అట్టి పనిని 'దంతంబు లూడక మునుపు', 'కనుదోయి మసకలు గనక మునుపు' అనగా వార్ధక్యము వచ్చే లోపుననే చేయటము తగుననిన్నీ, చెప్పిన భాగం చాలా హృదయంగమముగా ఉంటుంది. సుందరకాండ మిక్కిలి సుందరంగానే వ్రాసినాడు. * ఇవన్నీ గాక ఈయనకు ఆర్యసంస్కృతి అంటే అత్యంత ఆదరం. ఈసంస్కృతిని చిన్నప్పటినుంచీ బోధచేస్తే గాని పిల్లలకు పట్టుపడదని 'ఆర్య కథానిధి' అనే పేరుతో బాలుల ఉపయోగార్థం ఒక గ్రంథమాల స్థాపించినాడు. దీనిలో ఆర్యసంస్కృతికి సంబంధించిన గొప్పరాజులు, ఋషులు, పతివ్రతలు మొదలైన వాళ్ళ చరిత్రలు, జీవితాలు, కథలు; సత్యము, అహింస, రాజగురుభక్తులు మొదలైన గుణగణాలకు సంబంధించిన కథలు మొదలైనవి తరగతి వారీగా అత్యంత సులభముగానూ, వ్యాకరణయుక్తమైన శైలిలోనూ, వ్రాసినాడు. అట్లే భావికవుల కుపయుక్తమయ్యేటట్లుగా కూడా సులభ వ్యాకరణాన్ని వ్రాసినాడు.

ఈయన సర్కారుద్యోగము చేసినాడు.♦ తుది దినాలలో సన్న్యసించి 'వాసుదాసు' అనే పేరు గ్రహించి ఒంటిమిట్ట దేవాలయాన్ని

---

* 'మందరము' నే పేరుతో తాను రామాయణవ్యాఖ్యను కూడా రచించి దాని అంతరార్థము నిర్వచించినాడు. ఈవ్యాఖ్య చాలా విశేష విషయాలతో నిండి ఉంటుంది.

♦ మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగుపండితుడుగా ఉన్నపుడు ఈయన దగ్గర శిష్యుడుగా ఉండే భాగ్యం నాకు లభించినది. నాకించిదాంధ్రభాషాజ్ఞానం వారి ప్రసాదమే!

భక్తసంజీవని అని ఒక పత్రిక స్థాపించి భక్తిని ప్రచారము చేసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జీర్ణోద్ధరణముచేసి, అక్కడ నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవాలు జరగడానికేర్పాట్లు చేసి, దానిని మంచి స్థితిలో పెట్టినాడు. అంతే గాకుండా దేశమంతా సంచరించి 'శ్రీరామ భక్తమండలి' ఏర్పరచి శ్రీరామ భక్తిని దేశంలో అన్నిమూలలా నాటినాడు. రాయలసీమలో ఈయన నెరిగినట్లు ఏకవినీఎరుగరు. సారస్వత సేవతోను, రామభక్తి తోను, ధన్యతచెందిన పవిత్ర చరిత్రుడు.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి:

ఈయనది రాజమహేంద్రవరం. ఈయన సంస్కృతాంధ్రాలలో నిష్ణాతుడు. తిరుపతి వేంకటేశ్వరకవులలో వేంకటశాస్త్రిగారియొద్ద కొన్నాళ్ళు శిష్యత్వంకూడా చేసినాడు. ఈయనను అపర 'తిక్కన' అనవచ్చు. తిక్కన పదిహేను పర్వాల భారతం మాత్రమే రచిస్తే, ఈయన భారతం* యావత్తూ రచించి, కవిత్రయం వారు ముగ్గురు చేసిన పనిని ఒక్కచేతిమీద చేసినాడు. ఈ కృష్ణ భారతం మంచి రసవంతమైన పాకములో పడ్డది. ఎక్కడైనా కొన్నిచోట్ల తిక్కనకుండే కళాసృష్టి తరుగైనా, చక్కని నిర్దుష్టమైన భాషలో సాధ్యమైనంతవరకు యథా మాతృకముగా వ్రాసినాడు. తిక్కన అనేక స్థలాలలో కుదిస్తూ పెంచుతూ తన రచన సాగించినాడు. శ్రీపాదవారట్లా గాక మాతృకననుసరించి నడిచినాడు. దాదాపు అంతా పూర్తికావడానికి 20 సంవత్సరాల కాలం పట్టినట్టున్నది. ఇంత పెద్దగ్రంథము ఇతర పనులలో ఆ మాత్రం పట్టినదంటే ఆశ్చర్యమేలేదు. అక్కడక్కడా తిక్కనకంటె బాగా వ్రాసినాడని కూడా అననచ్చును. శ్రీకృష్ణభారతమని వ్యంగ్య ప్రధానముగా కవిగారి పేరుకూడా వచ్చేటట్టునామకరణము చేసినాడు.

---

* తాడూరు లక్ష్మీనరసింహారావనే ఆయనకూడా భారత భాగాలు కొన్ని ఆంధ్రీకరించినాడట! ఈయన కొన్ని నాటకాలుకూడా వ్రాసినాడు. ఈతని కృతులలో 'ఆంధ్ర చంద్రాలోకం' ఎన్నతగినది.

చూ. వావిలికొలను పై వ్యాసము.

— ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక సం. 25 సం. 5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కాలపు కవులలో మహాగ్రంథ నిర్మాతలలో, ఈయన నొక అగ్రస్థానములో ఉంచదగినవాడు. ఇదేగాక యీయనవి చాలా యితర గ్రంథాలున్నవి. బొబ్బిలి యుద్ధనాటక మీయన వ్రాసినది ఒకటి చాలా ప్రసిద్ధి కెక్కినది. రంగస్థలముమీద యిప్పుడాడేది అదే! వీరిది చక్కని కవిత్వమూ శైలీని! నాతి కఠినమైన కదళీపాకములో ఉంటుంది. ఈయన కూడా కొన్ని అధిక్షేప (Satirical) ఖండ కావ్యాలు రచించినాడు.

చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారికీ ఈయనకూ పోరాటము కలిగి భాషకు సహాయము చేసినది. మంచి సరసమైన హాస్యరసము చిలుకగల సమర్థుడు. సామాన్యముగా కవికి ప్రేరణ ఉంటేనేగాని కవిత బహిర్గతముకాదు. అటువంటి ప్రేరణానికి పోట్లాట మూలమైనప్పుడు భావోద్రేకము చేత మంచి పాకానపడుతుంది కవిత. ఈయనకు ప్రజలు 'కవిరాజ'ను బిరుదిచ్చినారు. ఈయనకు ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు 'కళాప్రపూర్ణ' బిరుదిచ్చి తమకు గౌరవము తెచ్చుకున్నారు. బొబ్బిలి యుద్ధనాటకమేగాక అనేక ఇతర నాటకాలను రచించినాడు. ఈయన కూడా వేణీసంహారము పరివర్తనము చేసినాడు. మంచివక్త. వీరియిల్లు ఒకపాఠశాల. అనేకులు ఉదయంనుంచి సాయంకాలము వరకూ వస్తూ పోతూ తమ సందేహాలను తీర్చుకుంటూ జ్ఞానాన్ని పొందుతూ వెళ్ళుతూఉంటారు. ఈయనకూడా బహు శిష్యగణము * కలవాడు. భారతము విషయమైన యేసంగతికైనా యీయన ప్రమాణమనవచ్చు. కురుపాండవదాయ భాగాన్నిగూర్చి చాలా చర్చించినాడు. వార్ధక్యంలో విశ్రాంతి ననుభవిస్తున్నాడు. ♦ ప్రభుత్వమువారీయనకు 'మహామహోపాధ్యాయ' బిరుదాన్నిచ్చారు. అనేక స్థలాలలో సమ్మానాలు పొందినారు. ఇటీవల వాల్మీకి రామాయణాన్ని తెలుగులో నిర్మించినారు. ఈదర వెంకట్రావుగారు దీనినిఅంకితముగా గ్రహించిధన్యత పొందినారు.

---

* శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి యీయన శిష్యుడే!

♦ చూ. ఆంధ్ర సర్వస్వము అనే పత్రిక. ఈపత్రికలో శ్రీ పాదవారే తమ చరిత్రము వ్రాసుకొన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణమూర్తిశాస్త్రిగారు భాగవతాన్ని ఆంధ్రీకరిస్తున్నట్లు కూడా వింటాము. ఈయన శక్తికి అవధి నిర్ణయించలేము!

వడ్డాది సుబ్బరాయకవి :

రాజమహేంద్రవరము అదృష్ట మేమనవచ్చు! ఇంతమంది కవులు, సంస్కర్తలు, పండితులు, ఏకకాలావచ్ఛేదకముగా అక్కడ ఉండడము నిజముగా అదృష్టమే అనవలె. ఒకరికొకరు తీసిపోరు. ఏది చూచినా దిగ్గజమే! వడ్డాది సుబ్బరాయకవిగారు వెనుకటివారి కెందునా తీసిపోరు. ఈయన రాజమహేంద్రవర కళాశాలలో చాల సంవత్సరాలు సంస్కృతాంధ్రాధ్యాపకుడుగా పని చేసినాడు. వీరికలముకూడా సరసమైన సారస్వతవీథులలో ప్రవర్తించినది. వీరి యిల్లొక విశ్వవిద్యాలయ మనవచ్చు. యువకు లనేకులలోవిజ్ఞానము వెదజల్లి, తెనుగు సహృదయత్వము వాళ్ళకలవడ జేసినాడు.

మేఘసందేశము, ప్రబోధ చంద్రోదయ నాటకము, అభిజ్ఞాన శాకుంతలము, విక్రమోర్వశీయము, సూర్యశతకము, భామినీవిలాసము, మొదలైన సంస్కృతగ్రంథాలకు సరసమైన ఆంధ్రానువాదాన్ని చేసి సహృదయ లోకానికి అందించినాడు. ఇవిగాక మల్లికామారుత ప్రకరణము, చండకౌశిక నాటకము, అనే నాటకాలను రచించి విశ్వవిద్యాలయాల మన్ననలను బడసినారు. భక్తచింతామణి, భగవత్కీర్తనలు, నందనందన శతకము మొదలైనవి రచించి భక్తబృందానికి పరిచితుడైనాడు.

ప్రక్కనున్న ట్రైనింగు కాలేజీకి ఉజ్జీగా ఉండేది వీరి యిల్లు! ఈయన జీవితములో ఆపత్తు వచ్చినప్పుడల్లా ఒక కావ్యనిర్మాణము జరిగింది. కుమారుడు చనిపోయినపుడు 'సుతస్మృతి', భార్యపోయినపుడు 'సతీస్మృతి' మిక్కిలి కరుణాపూరితములుగా వెలువడినవి. ఈయన, పాఠశాలా బాలురకు మిక్కిలి ఉపయోగపడేటట్టు కొన్ని గ్రంథాలు వ్రాసినాడు. 'సుమనోమనోజ్ఞం' 'సుగుణ ప్రదర్శనము', 'శ్రీసూక్తవసు ప్రకాశిక' మొదలైన వట్టివే. ఈయన వ్రాసిన 'భక్తచింతామణి' చాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తమకావ్యము. దాశరథీ శతకము మొదలైన గ్రంథాలవలె ఎక్కువ ప్రచారములో ఉన్నది. దీనిలో ఒకపద్యమైనా తప్పక ప్రతి ఆంధ్ర బాలునికీవచ్చి ఉంటుంది.

ఈయన చాల నాటకాలు వ్రాసినాడు. 'వేణీసంహారము' ఈ యన కత్యంత కీర్తిని తెచ్చిపెట్టిన నాటకము! తెనుగులో ఉత్తమ నాటకాలలో సంఖ్యేయమైనది.*

బళ్లారివారి 'చిత్రనళీయము', వీరేశలింగముగారి 'శకుంతల', లక్ష్మీకాంతముగారి 'హరిశ్చంద్ర', శ్రీపాదవారి 'బొబ్బిలి', తిరుపతి వెంకట కవుల 'పాండవోద్యోగములు', వేదమువారి 'ప్రతాపరుద్రీయము', పానుగంటివారి 'రాధాకృష్ణ'– వీటితో పాటు స్థానాన్ని 'వేణీసంహార' మాక్రమించుకుంటుంది. భట్టనారాయణుడి గౌడీపాంచాలీ రీతులీయన పరివర్తనములో కూడా అచ్చముగా అట్లే ఉండిపోయినవి. అనురూప కావ్యానికి అనురూప పరివర్తకుడు దొరకడము భాషయొక్క అదృష్టము. మూలము మాదిరే యీయన 'వేణీసంహారము' అష్టరసభరితము! వీరమా, రౌద్రమా ముఖ్యరసం? అని ఆలోచించేటంత చక్కగా వ్రాసినాడు; 'వసురాయ చాటూక్తి ముక్తావళి' లోని యీయన పద్యాలు రమ్యమైనది. 'శ్రీ సూక్తి వసుప్రకాశిక' లో ప్రతి పద్య సూక్తులు హృదయంగములు. ఈయన ప్రకృతి పరిశీలనము, మనస్తత్వ రహస్య జ్ఞానము, వ్యక్తమాతూ ఉంటవి. వ. సు. రాయలు అని వ్యవహారములో నలిగినది ఈయన పేరు. లబ్ధప్రతిష్ఠుడు.♦

జనమంచి శేషాద్రిశర్మ:

ఈయన రాయలసీమకు చెందినవాడు; వావిలికొలనువారివలె పండితుడు, కవి, భక్తుడు. ఆయనవలె ఒంటిమిట్ట ప్రియుడు. ఈయన

---

* "మీరు రచించిన గ్రంథములిరువదింటికి మీదగలవు. గాని వానిలో వేణీసంహారమునకును, భక్తచింతామణికిని గల్గిన కీర్తి తక్కిన పెక్కింటికి లేదు."

— ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక. 26 సం. 6 సంచిక.

♦ ఈయన 1938 మార్చి 2 వ తేదీనాడు మరణించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బ్రహ్మాండపురాణాన్ని, భారత రామాయణ శైలిలో బ్రహ్మాండముగా తెల్గించి కీర్తి పొందినాడు.* సమస్త పురాణేతిహాసాల్లోనుంచి క్రోడీకరించి శ్రీ కృష్ణావతార తత్త్వాన్ని దాదాపు 12 సంపుటాలుగా రచించినాడు. సర్వమంగళా పరిణయము, లలితోపాఖ్యానము, హాలాస్య మహాత్మ్యము మొదలైన ప్రబంధాలను వ్రాసినాడు. శంకర విజయధ్వజం తెనుగులో రచించినాడు. ఈయన రచించిన పుస్తకాలన్ని ఒక బీరువాకు సరిపోతవి! ఈయనకు గద్యపద్యాలు చాల సహజముగా వస్తవి. చక్కని వైదర్భీరీతి. ఈయనకూడా యీ కాలపు బహుగ్రంథ నిర్మాతలలో పేరెన్నిక వహించినవాడు. నిరాడంబర జీవి. కళాప్రపూర్ణ బిరుదాంచితుడు!

జనమంచి శేషాద్రిశర్మ

ఈయనకు నెల్లూరులో విద్యార్థులిచ్చిన సన్మాన పత్రంలో ఈవాక్యాలను గ్రహించండి:

“సంస్కృతాంధ్రములయం దసమాన పాండిత్యము గడించి శ్రుతినయస్త్రిభాగ గోచరులై, మంత్రఖండ సర్వస్వవేత్తలై, యోగ

* నిర్వచనములో ఆంధ్ర శ్రీమద్రామాయణము, తాండవకృష్ణ భాగవతము, ధర్మసార రామాయణము, మొదలైన ఉద్గ్రంథాలను రచించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాస్త్ర మర్మజ్ఞులై, కావ్యస్మృతి తీర్థులైన ... ... మీ యద్భుత జ్యోతిశ్శాస్త్ర విజ్ఞానమునకు పంచాంగ నిర్మాతలగు మీశిష్య కోటియు, అన్యజన దుర్లభ మంత్రశాస్త్ర వైదుష్య ప్రచురణమునకు మిమ్మనవరత మాశ్రయించియుండు భక్తబృందమును, ప్రబల నిదర్శనములు".

వేదము వేంకటరాయ శాస్త్రి:

ఈయన (1853–1929) ఉత్తమాంధ్ర పండితులలో ఒకడు*. మద్రాసులోని క్రైస్తవ కళాశాలలో ఆంధ్రపండితులుగా ఉండేవాడు. సంస్కృతాంధ్ర పాండిత్యముతో పాటీయన ఆంగ్లములో కూడా ప్రవీణుడు. అందుచేత ఆంగ్ల సంప్రదాయాదులు కూడా యీయనకు తెలుసు. ఈయన గ్రంథాలలో పరివర్తనాలు, వ్యాఖ్యానాలు ఎక్కువ. వ్యాఖ్యానాలవల్ల గ్రంథపఠనము మీద అభిరుచి కలిగి సహృదయత్వము కలుగుతుందని యీయన ఆశయము.♦ అందుచేత తెనుగులో ఉన్న ఉత్తమ గ్రంథాలకు కొన్నిటికి వ్యాఖ్యానాలు వ్రాయడానికి సమకట్టినాడు. విజయవిలాసం, శృంగారనైషధం, ఆముక్తమాల్యద, వీటికి ఉత్తమ వ్యాఖ్యానాలు



వేదము వేంకటరాయ శాస్త్రి

*చూ: 'Triveni' May-June 1929లో గుత్తిం సుబ్బరామయ్య గారి వ్యాసము. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక. సం. 18. సంచిక 2

♦ సాహిత్యాభివృద్ధిని చేయునవి, విమర్శనములు, భాషాంతరీకరణములు, వ్యాఖ్యానములు, ననునీ మూడును నై యున్నవి.
— కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచించినాడు.* వేదంవారి వ్యాఖ్యానాల్లోకి ఆయన పాండిత్యంయొక్క సర్వతోముఖత్వం వెల్లడిఅవుతుంది. వృక్షశాస్త్రం, వాస్తుశాస్త్రం, దగ్గరినుంచికూడా ఆయనకు తెలిసినట్లు వ్యక్తమౌతుంది. ఈయన కూడా వావిలికొలను సుబ్బారావుగారివలె ఆంధ్ర వైయాకరణి. వ్యాఖ్యానాలు పాండితీపూరితాలూగానూ విజ్ఞానం యెక్కువచేసే విశేషాలతో నిండిన్ని ఉంటాయిగాని, కవియొక్క ఉదాత్త భావాల్ని, విశదీకరించి, వైశిష్ట్యాన్ని చెప్పి, పాఠకుడికి కవియందు ఆదరం కలిగించేటంతగా ఉండవు. ఒక్కొక్కప్పుడు విసుగు కూడా కలిగిస్తవి. ఎల్లాఉన్నా యీయన చాలా గొప్పభాషాసేవకుడు. ఈయన పరివర్తనాలు కొన్ని చదవడమేకాకుండా పాఠంచెప్పే భాగ్యం కూడా నాకు లభించినది. మాతృకకంటె జటిలంగా ఉంటవి. కాళిదాసువీ, శ్రీహర్షునివీకూడా నాటకాలు పరివర్తనం చేసినాడు. మాతృక కదళీపాకంలో ఉంటే ఈయన పరివర్తనం నారికేళపాకంలో ఉంటుంది. ఈయనది సంక్షిప్తశైలి.♦ తక్కువ పదాలతో ఎక్కువ అర్థం తెప్పించ డానికి ప్రయత్నిస్తాడీయన. కొక్కొండ వెంకటరత్నంగారి శైలికంటె నారికేళత్వం కొంచం తక్కువ. ఒక్కొక్కప్పుడీ సంక్షిప్తశైలి భావ వైశద్యాని కడ్డంవస్తుంది. ధారకూడా ధారాళంగా ఉండదు. అప్రయత్నంగా వచ్చినట్లుండదు. ప్రతాపరుద్రీయ నాటకంలో నాంది పద్యంలో "దొంగిలి" అంటే కృష్ణావతారమన్నమాట. "లేదటంచు" అంటే దేవుడు లేడనే బుద్ధావతారమన్నమాట. ప్రక్రమంనించీ పద్యం దశావతార ద్యోతకమని తెలిస్తేకాని యీమాటల కీయర్థమని మనం చెప్పలేము. విజయవిలాసవ్యాఖ్యబాగానే ఉన్నది.‡

---

* నాగపూడి కుప్పుస్వామయ్యగారుకూడా వేదంవారి ననుకరిస్తూ పారిజాతాపహరణానికి పరిమళమనే వ్యాఖ్య వ్రాసినాడు.

♦ "Succinctness, precision, transparent lucidity, avoidance of superfluous ornament, and the consequent strength and beauty are the chief merits of his style".

—G. V. Subbaramayya.

‡ తాపీ ధర్మారావుగారు తామొక్క విజయ విలాసవ్యాఖ్య వ్రాసినట్లూ, వెంకటాద్రియ శాస్త్రిగారుకూడా కొన్ని స్థలాలువిని తమదానికంటె బాగున్నదన్నట్లూ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేంకటరాయశాస్త్రిగారి కృతులలోకెల్లా ఉత్తమమై, సర్వజనాదరణీయమై, సారస్వతంలో ఆయనకు శాశ్వతస్థాన మిప్పించేది. "ప్రతాపరుద్రీయ నాటకం"* ఆంధ్రభాషలో ఉన్న ఉత్తమనాటకాలలో అగ్రశ్రేణిలోనిది. ఇందులో పిచ్చివాడిపాత్రను చిత్రించటం అసమానమనవచ్చు. దానిని అభినయించటానికే ప్రతిభ కావాలె. పిచ్చిమాటల్లో అంతరార్థం! "తెలిసినవాళ్ళకు సార్థకం; తెలియనివాళ్ళకు నిరర్థకం" అయినట్టుగా సంభాషణను కల్పించి, పాత్రను "పరాకోటి" కెక్కించినాడు. నిజంగా యుగంధరుడి రాజ్యతంత్రంలో రహస్యం గ్రహిస్తేనే గాని అట్లా చెయ్యలేడు. మిగిలిన నాటకమంతాకూడా తగినట్టే రచించినాడు పాత్రోచితభాష. మొదలైనవానిలో అందెవేసిన చెయ్యనిపించుకున్నాడు. ఆంధ్రతురుష్కపద సమ్మేళనం, ఆంధ్ర ముసల్మానుల తెనుగు సంభాషణ అచ్చుగుద్దినట్టు వ్యక్తం చేస్తున్నది. "హౌవు యెక్వా వీకీ మనిసీ తక్వా" "ఆయన బాత్వొంటు వుంటె అదె సాల్నాకీ" "క్షవుం సిద్ధం" మొదలైన వాక్యాలు యెన్నటికీ మరపురానివి. ఈయనతో పాటీపనిలో సమర్థుడు పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు. ప్రతాపరుద్రీయంలో పాత్రపోషణం, కథాసంవిధానం, మిక్కిలి రమణీయాలుగా ఉంటవి. ప్రేక్షకుల్లో, నటుల్లోకూడా పునఃపునర్దర్శన ప్రయోగప్రేరకమని చెప్పడంవల్లనే దానియొక్క ప్రాశస్త్యము గ్రహించవచ్చు.♦

శాస్త్రిగారి తదనంతరం వ్రాసుకున్నారు. ప్రచురించిన యేకొంచెంతప్ప యీధర్మారాయ వ్యాఖ్యానాన్ని సమగ్రంగా ఆంధ్రప్రపంచ మెరుగదు. ప్రచురించి పుణ్యం కట్టుకుంటే బాగుండును. ఈధర్మారావుగారికి సారస్వతప్రీతి తగ్గి పత్రికారచనప్రీతి సంప్రదాయనిరసనప్రీతీ, ఉపన్యాసదానప్రీతీ యెక్కువైనట్టు కనబడుతుంది.

* "1909 నాటికే వ్రాసినాడు."

♦ ఒకప్పుడు తెనాలి "రామవిలాస సభ" వారే ఈనాటకం ఆడాలని పేరు పొందినారు. నెల్లూరిలో కవిగారే ఒక నటమండలి నాటక ప్రదర్శనానికి తయారుచేసినారు. పిచ్చివాడి పాత్రధారణంలో తెనాలి డాక్టరు గోవిందరాజుల వెంకటసుబ్బారావుగారు, యేలూరు ముంజులూరి కృష్ణరావుగారు చూపిన ప్రతిభ మరెవ్వరూ చూపలేదనటంలో పొరబాటు లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముఖ్య స్త్రీపాత్ర లేకుండా, శృంగార వీరాల్లో ఒకటి ముఖ్య రసం కాకుండా, ఇంత రసవంతంగా నాటకం రచించడంలో మాత్రం కన్యాశుల్కంకంటె విశేషమనవచ్చు. కేవలం సంఘంలో ఉండే లోపాలను చూపి, పాఠకులకు ప్రతిబింబాలను తయారుచేసి, మనస్సుకానందం కొల్పింది, కన్యాశుల్కం.* ప్రతాపరుద్రీయంయొక్క కథాపరిణామం దీనికంటె మిక్కిలి ఉదాత్తమైనది. హాస్యరసంలో కూడా కన్యాశుల్కంలో పేలవత్వం దీనిలో లేదు. అందుచేత ఈనాటక మొక ఉత్తమ కక్ష్యలో దనక తప్పదు. ఈ ఒక్కటే చాలు శాస్త్రిగారికి సారస్వతంలో శాశ్వతస్థాన మివ్వడానికి. ఈయన గ్రాంథిక వ్యావహారిక భాషా చర్చలో చాలా జోక్యం కలుగజేసుకున్నాడు. కథాసరిత్సాగరం తెనిగించినాడు. ఈయన వద్దకూడా చల్లనిహాస్యరసం ఉన్నది. ఉద్గ్రంథ రచయితలలో ఈయన ఉన్నతస్థానమేర్పరచుకున్నాడు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వారీయనకు "కళాప్రపూర్ణ" బిరుదునివ్వడం తమ్ము తాము గౌరవించుకోవడమే! నెల్లూరులో వీరివిద్వత్తుకు మెచ్చి ఒక పీఠాధిపతి 'మహోపాధ్యాయ' బిరుదిచ్చినారు.♦

పానుగంటి లక్ష్మీనరసింహారావు:

వీరేశలింగంగారు యువకులలో కలగజేసిన సంప్రదాయనైరస్యాన్ని ఆపటం కొందరికి అవసరమని తోచినది. దానితోబాటు సంఘంలో ఉన్న కొన్ని దురాచారాలు కూడా విమర్శిస్తేగాని పూర్వసంప్రదాయాలమీద సరియైన ప్రత్యయం కలగడానికి వీలులేదు. అంతేగాక

---

* 1897 నాటికే ఇది వ్రాసినాడు, గురజాడ.

♦ 'నీవిమర్శన మహానిపుణతకుఁ బరిసన్న రాఘవ కృతివిమర్శనము సాక్షి
నీనాటకరచన నిపుణతకుఁ బ్రతాపరుద్రి సత్కావ్యచిమ్మద్రిసాక్షి
నీదుగీర్వాణ వాఙ్నిపుణత కలమేఘమాతబోధనసువైదుషియె సాక్షి
నీయాంధ్రవాఙ్మయ నిపుణతకు నైషధాదికృతివ్యాఖ్యలలు సాక్షి
నీయుపన్యాస నిర్నిద్రనిపుణతకును వీనులను శేటికిన్నిన్న వినుచునున్న
నీదు శిష్యాళికాయమే నెగడుసాక్షి! రమ్యసత్కీర్తి! వేంకటరాయశాస్త్రి!'

—దోమా వెంకటస్వామిగుప్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వసంప్రదాయాలను మూఢవిశ్వాసంతో కాకుండా, తర్కమూలంగా, నమ్మజెయ్యడంతో, వాటిమీద అభినివేశం సకారణమై, చిరస్థాయి అవుతుంది. మన పూర్వాచారాలకు అంతరార్థంచెప్పి ప్రత్యయం కలగజేయడం సామాన్యమైన పనికాదు. దానికి సమస్తశాస్త్రజ్ఞానమేకాకుండా ప్రతిభకూడా కావాలె. చెప్పేపద్ధతి రసవంతంగా ఉండవలెకూడా. ఇంతపని సామాన్యవ్యక్తి చేయలేదు.

ఈపని పానుగంటివారు (1865-1940) పూనుకున్నారు. ఈయన ఆంధ్రాంగ్ల సంస్కృతభాషలలో మంచి నిశితమైన జ్ఞానంకలవాడు. సరస్వతి యీయనకు వశ్యఅయినది. సహజంగా హాస్యరసప్రధానమైన చిత్తవృత్తి కలవాడు. ఈయనతో కొన్ని దినాలు ఉండేభాగ్యం నాకుకలిగినది. ఈయన మాట్లాడినంతసేపు మనంనవ్వుతూ ఉండవలసినదే! హాస్యరసానికి హద్దూ ఆజ్ఞా లేదు. అకారాది క్షకారాంతం ప్రసరించవలసిందే! కొందరికీ హాస్యరసమొక్కొక్కచోట పచ్చిగా ఉన్నట్టు తోస్తుంది. కాని ఆయన సమకట్టిన పని యెటువంటిది? జాడ్యానికొద్దీమందు. అసామాన్యజాడ్యానికి మంచి ఘాటుగల మందుకాని పనిచెయ్యదు. ప్రతిపాఠకుడూ ఈయన వ్రాతల్లో యెక్కడో ఒకక్కడ తనప్రతిబింబాన్ని చూచుకొని నవ్వుకోటమో, యేడ్చుకోటమో చెయ్యవలసినదే! అయినా కలిగేది ఆనందమే!

ఈయన పీఠికాపురాధీశ్వరుడికి ఆస్థానకవి. ఈయన వ్రాసిన సమస్త గ్రంథాలూ ఆయనే అచ్చువేసినాడు. అటువంటివాడుండబట్టే ఈయన వ్రాసిన గ్రంథాలన్నీ ప్రచురణఅయినవి. ఈయన వ్రాయటంలో "త్వర" చాలామంది వ్రాయసగాళ్లకులేదు. దినైకగ్రంథం రచించగల సామర్థ్యమున్నది. ఈయన అనేక నాటకాలు రచించినాడు. వానిలో అధిక సంఖ్యాకాలు హాస్యరస ప్రధానాలు. హాస్యప్రకృతికాబట్టి మిగిలిన రసాలు చిత్రించటంలో శక్తిలేదని యెంతమాత్రం అనుకోటానికి వీలు లేదు. ఈయన యెంతహాస్యగాడో అంత భక్తుడు. ఈయన రాధాకృష్ణ నాటకం భక్తిసిద్ధాంతంలోఉండే శేషశేషిభావానికి పరమావధిఅన వచ్చు. "పాదుక"కూడ సర్వజనాదరణాన్ని పొందినది. హాస్యరస ప్రధానమైనవాటిలో వృద్ధవివాహం, కంఠాభరణం మొదలైనవి ప్రశ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రాలు. కరుడుగట్టిన ఛాందసం, మూఢవిశ్వాసాలు, ఆధునికుల సర్వజ్ఞత్వంమన్యాలూ, మతానికీ ప్రవర్తనకూ సంబంధం లేదనుకోడాలూ, మతంచాటున జరిగే నీతిబాహ్యచేష్టలూ, పాశ్చాత్యులదంతా బాగుందనే తెలివితక్కువతనాలు, మొదలైనవి యీయన విమర్శనానికి గురిఅయినవి. వాటిని పండితపామరజనులకు హృద్యమైన విధంగా విమర్శించినాడు.

ఆంగ్ల సారస్వతంలో 'ఎడిసన్' అనే ఒకకవి సంఘంలో ఉన్న విషయాలన్నిటిని "స్పెక్టేటర్"అనే పేరుతో పత్రికలో విమర్శించేవాడు. అది పానుగంటి వారి నాకర్షించినది. ఆవిధంగా మనసంఘానికీ, సారస్వతానికీ, సేవ చెయ్యాలనుకున్నాడు. "సాక్షి" అనే పేరుతో ఉపన్యాసాలు రచించటం మొదలుపెట్టినాడు. అవి ఆంధ్ర పత్రికలో పడేవి. కొన్నిదినాలీ ఉపన్యాసాలాంధ్రపత్రికకు ప్రచారం కలుగజేసినవి అనడంలో తప్పేమీలేదు. పాఠకులు నోళ్ళు తెరచుకొని చదివేవాళ్లు ! ఈసాక్షిఉపన్యాసాలు చివరకు కొన్ని సంపుటలుగా ముద్రించినారు. ఈగ్రంథం ఉత్తమాంధ్రగ్రంథాలలో ఒకటని గట్టిగా చెప్పవచ్చు. ఈఉపన్యాసాలకు సర్వకాలంపనికివచ్చే విలువ ఉన్నది. మనస్సుకు ఎంతమాత్రం నొప్పికలుగజెయ్యకుండా విషయబోధనం చెయ్యడంలో వీనికి సరిఅయినవి ఆంధ్రసారస్వతంలో లేవు. వీనిలో ఆయన స్పృశించని విషయంలేదు. వేదాంతందగ్గిరనించీ "సోషాలజీ" దాకా సర్వవిషయాలూ చర్చించినాడు. ప్రతిఆంధ్రునివద్ద ఉండవలసిన గ్రంథమిది. ఒక్కమాటు పుస్తకంపట్టుకుంటే వదలబుద్ధిపుట్టకపోవడమే కాకుండా, మళ్ళీమళ్ళీ చదవాలనికూడా బుద్ధిపుడుతుంది. ఇంక పుస్తకం ప్రశస్తమని వేరేచెప్పవలెనా ? జంఘాలశాస్త్రి అనేపాత్ర కవిగారి ప్రతిబింబమే! ఏదిచెప్పినా శాస్త్రినోట చెప్పించినాడు. స్త్రీస్వాతంత్ర్యవాదం, గ్రంథవిమర్శనా పద్ధతి, గ్రామ్యగ్రాంథిక భాషావాదం మొదలైన సాంఘిక సారస్వతవిషయాలన్నీ కూడా యీయన విమర్శకు గురైనవి! తోలుబొమ్మలు మొదలైనవాట్లో హాస్యం కొంచెం ముదుపాకమని అంటారు. కాని విషయాలు సత్యదూరాలుకావు. ఒక్కొక్క-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ష్పడు కవిచిత్రం కంటె సాక్షాత్తు జరిగిన సంగతి నమ్మడానికి వీలు లేకుండా ఉంటుంది! అంతేగాక అసత్యం మొదలైనవి, సంఘంలో అతిగా పాకిపోయినవి. వానినిగూర్చి ఎంత చెప్పినా, ఎలా చెప్పినా తక్కువే అనవలె! మొండివాడికి మొండిమాటలతోనే సమాధానం చెప్పవలె!* ఈయన సప్తతిమహోత్సవం జరిపిందాంధ్రదేశం. తుది వరకు ఈయనను పిఠాపురాధీశ్వరుడు పోషించి చిరకీర్తిని పొంది నాడు. ఈయన యీశతాబ్దంలోఉన్న గొప్పవ్యక్తులలో ఒకడు.‡

♦ ఈయన వ్రాతలవల్ల సారస్వతానికి రెండు ఉపకారాలు జరి నవి. (1) నాటకరచనాపద్ధతిలో మార్పు మొదటిది. పాత్రోచిత భాష వ్రాయటమేగాక సందర్భంలో గద్యపద్యావశ్యకతను నిర్ణయించడం యీయన త్రొక్కిన కొత్తత్రోవ. ఇంతకు పూర్వం నాటకంలో గద్యానికంటె పద్యాని కెక్కువ స్థానముండేది. ఈకాలంలోవ్రాసే ఆంగ్లనాటకాలు చూస్తే వానిలో పద్యానికంటె గద్యాని కెక్కువ స్థాన మిచ్చినట్టు కనబడుతుంది. కొన్ని కేవల గద్యనాటకాలే? పద్య మనగానే మననాటకాలలో సంగీతానికి తావుకలుగుతుంది. నటులకు సంగీతంమీద బుద్ధి యెక్కువగా పోతుంది. నాటకానికి ఎంత సంగీతం కావాలా అనేది ఇప్పటికీ నిర్ధారణ కాలేదు. సినిమాలువచ్చి ఈసమ స్యను చాలా క్లిష్టం చేసినవి. సంగీతం ప్రధానంకాక, కేవలపఠనమే పరమావధిగాగల శ్రవ్యప్రబంధాలే రసోత్పత్తికి తోడ్పడి పాఠకుల కానందం కలుగజేస్తూఉంటే, సంగీతం ఉంటేగాని నాటకం రక్తికట్ట

---

* మలయాళంలోకూడా యీపద్ధతిలో సంఘవిమర్శనాన్ని చేశాడు కుంజన్ నంబియారనేకవి.

"He has woven very cleverly into the fabric of his poems some excellent didacticism, splendid spiteful stuff, satirically humourous. while applies the lash to the evils of contemporary society, effectively, without leaving however any lascerating wound behind. —Hindu 5-1-40

‡ చూ: వీరి కృతులపట్టికకు ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక సం. 28. సం. 5

♦ 'పానుగంటివారి నాటక రచనాపాటవము' నండూరు బంగారయ్య

—భారతి 1935 అక్టోబరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దనేవాదం యెంతమాత్రం విశ్వాసార్హంకాదు. కాబట్టి తగుమాత్రమైన సంగీతముంటే చాలును అని తేలుతుంది. కీర్తనలు నాటకానికావశ్యకములా అనేదికూడా క్లిష్టప్రశ్నే. పద్యం అవసరమైతే కీర్తనా అవసరమే! "పద్యభావ గ్రహణాని కవసరమైన సంగీతమే నాటకానికి చాలుననీ, అలాగే కీర్తనకూడాఅనీ" పానుగంటవారి వాదం. అందుచేత ఈయన వ్రాసిన తర్వాత నాటకాల్లో పద్యంకంటె గద్యానికెక్కువచోటిచ్చినాడు. ఈయన వానిలో గీతపద్యం చాలాయెక్కువగా వాడినాడు. "గీతకవి" అని యీాయనకు కొందరు పేరుపెట్టినారు.

(2) రెండవది ఆంధ్రగద్యశైలీపరిణామం. గద్యవలన రసోత్పత్తి కలుగచెయ్యవచ్చునని యీాయన ధృవపరిచినాడు. ఈయన చేతిలో గద్య ఒక కొరడావంటిదైనది; ఒక్కొక్కప్పుడు ఈయన గద్యశైలి గంగాప్రవాహంవలె నిరంతరపదధారాసంకలితం. పదాలు ప్రవహిస్తవి. సమాసాలు ఉప్పొంగుతవి. ఒక్కొక్కప్పుడొక్కవాక్యంలో సమాసాలు కుప్పలుగా పడిపోతవి! పెద్దసమాసంకూడా సులభంగా అర్థం స్ఫురిస్తూఉంటుంది. చదువుతూఉంటే యెంతమాత్రం విసుగు కలిగించదు. ఈయన గద్యశైలి ఇట్టి విశిష్టగుణాలు కలిగిఉన్నది. ఇంగ్లీషుభాషలో ఉండే భావాన్ని మిక్కిలి హృదయంగమంగాపెట్టి అంతకంటె వన్నె తెప్పించటంలో ఈయన కపరితమైన శక్తి ఉన్నది. పదచిత్రాలు, వాక్యచిత్రాలు కల్పించి, పాఠకుని హృదయంలో భావచిత్రం కల్పించడంలో, ఈయన ప్రజ్ఞ అసమానం. మశకమహాసభలో వివిధమశకస్కంధావారాలు వర్ణించడం చదువుతూఉంటే వాటిని చూస్తూఉన్నట్లే ఉంటుంది. ఈయనకున్న భావనాశక్తి చాలా తక్కువమందికి ఉన్నది. బహుగ్రంథ రచయిత అయి, యెన్నింటినైనా, ఒకదానిని మించేటట్లు ఇంకొకదానిని రచియించటములో ఈయనతో సమానులెవ్వరూ లేరనవచ్చు.

ఈవిధంగా ఇంకా కొందరు పండితులై, కవులై, అనేక గ్రంథాలను రచించినారు. మధిర సుబ్బన్న దీక్షితులనే ఆయన ప్రచారంలో ఉన్న కథల నన్నిటని సేకరించి గుదిగూర్చి కాశీమజలీలనే పేరుతో కొన్నిసంపుటాలుగా ప్రకటించినాడు. రాయజగపతివర్మగారు పెద్దాపుర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్థానచరిత్ర వ్రాసినాడు. దానికి విమర్శనముగా కూడా ఒక గొప్ప గ్రంథము వెలువడినది. ఈవిధముగా ఈకాలంలో ఉద్గ్రంథరచన జరిగినది.

మరి కొందరు రచయితలు:

పైవారుగాక యీ కాలంలోకూడా అక్కడక్కడ వెనుకటి ఫక్కిని ప్రబంధములు, ఆంధ్రీకరణములు, శతకములు, వేదాంతగ్రంథములు వ్రాసినవారున్నారు. కొందరిని క్రింద తెలుపుతాను:—

పేరు	నివాసము	గ్రంథములు కొన్ని:
కైప శేషశాస్త్రి, (1882)	కడప జిల్లా, కమలాపురం	ధనలక్ష్మీస్తవము. వేంకటేశ్వర శతకము. దృగ్దృశ్య వివేకము.
పాల్కి చిదంబర కవి.		వాసవీ విలాసము (ద్వ్యర్థి కావ్యము).
అబ్బరాజు హనుమంతరాయ కవి.	చావలి.	సుగ్రీవ పట్టాభిషేకము.
అన్నప్ప కవి.	అనంతపురం	సౌగంధక పుష్పాప హరణము. శశిరేఖాపరిణయము.
రొద్దము హనుమంతరావు.	హిందూపురము.	స్వప్నవాసవదత్త. (పద్యకావ్యము)
పసుమర్తి సుబ్బరాజు	రాతన, ప్రత్తికొండ తాలూకా	మాఘపురాణము (పద్యకావ్యము)
గంగనపల్లె శంకరరావు		మోక్షమార్గ ప్రదీపిక. (గద్యము) (భారతసారము) (గద్యము)
కమలపురి సీతారామ కవి.	బద్వేలు	హనుమద్విజయము (పద్యము)
గాడేపల్లి వీరరాఘవశాస్త్రి.	కర్నూలు	అహోబిలమాహాత్మ్యము. (పద్యకావ్యము)
మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి.	నంద్యాల	సత్యనారాయణవ్రత మాహాత్మ్యము (పద్యకావ్యము).

పైన చెప్పినవారుగాక యింకా శతకకర్తలు లెక్కకు మిక్కిలిగా ఉన్నారు.

పాల్కురికి సోమనాథుడు, బమ్మెరపోతన మొదలగు మహాకవులకు ఆటపట్టు అయిన తెలంగాణంలోకూడా యీకాలంలో గొప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవులుండేవారనటములో అభ్యంతరంలేదు. కాని, యిక్కడి కవులు, పండితులు, ప్రకటన సౌకర్యాలు లేకపోవటముచేతనో, సహజ నమ్రతవలననో, తమనుతాము ప్రకటించుకోలేదు.* యామవరపు రామశాస్త్రి♦ ఒద్దిరాజు సోదరులు‡, వరకవి రామదాసు§, శేషభట్టర్ వెంకట రామానుజాచార్యులు≀, బి. వి. శ్యామరాజు, రామరాజు సోదరులు† ఉదయరాజు శేషగిరిరావు‖ లటువంటివారు.

చిపుకుల అప్పయ్యశాస్త్రి:

చిపుకుల అప్పయ్యశాస్త్రిగారు ఒకయెన్నదగిన వ్యక్తి. ఈయనకు సనాతనధర్మమన్న ప్రాణము. దానికి తన ధనప్రాణాలు ధారపోస్తున్నాడు. "దివ్యవాణి" అనేపేరుతో ఒకధార్మిక వారపత్రికను నడుపుతున్నాడు. పండితుడు. కవి. గర్గభాగవతమును సంస్కృతంనుంచి తెనుగులోకి చక్కని ఉదాత్త రసవచ్ఛైలిలో భాషాంతరీకరించినాడు. చాలా శ్రమచేసి శ్రాద్ధతత్వమును సప్రమాణముగా నిరూపించి వాటిపై ప్రత్యయమును నెలకొల్పినాడు. ఈకాలపు దురాచారములన్నిటిని ఉగ్గడిస్తూ పరమేశ్వరుని పేర 'వెంకటేశ విన్నపము'లని శతకశైలిలో రచించినాడు. ఇంకా బాలబాలికలకు ఉపయుక్తమయ్యే పద్యములను సేకరించి ప్రచు

---

* "మా నిజామాంధ్రులందరికీవలెనే మా కవి పండితులందరికీ ఒక లోపమున్నది.- వారు 'కవి గండభేరుండాలైనా', 'కవి శరభాలైనా, అష్టభాషాకవులైనా', తమ శక్తిని ప్రశంసించుకోనరు..... వారిని తడవు కొనేవరకు పలుకరు. వారికి స్వయం ప్రకటన సరిపోదు. వారికి ప్రకటించే వారున్నూ లేరు. ఈ కారణాలచేత ఇది అజ్ఞాత దేశమై పోయింది."

(29—10—42 గోలకొండ పత్రిక.)

♦ "శేష యమక చక్రవర్తి, అభినవ తిక్కన్న" తిక్క వదిలించే కవిప్రకాండులు

‡ "శైలిలో మంచి ఖదంతొక్క జోడు గుర్రాలు. (వీరిలో ఒకరు) శ్రీనాథుని కవితను ఢీకొనే సాహసుడు".

§ "రామదాసును మించిన కవిత నల్లినాడు."

≀ "చక్కని హాస్య కవిత్వము వ్రాసినాడు".

† "హరికథలలో ప్రవీణులు".

‖ "అపర వేమకూర".

(Ibid).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రించినాడు. 'పురాణము' లనే గ్రంథము వ్రాసినాడు. గద్యరచనలో కూడా మంచిదిట్ట.

పత్రికలు – అనువృత్తి:

వెనకటికాలపు పత్రికలు చాలా యీకాలంలోకి అనువృత్తా లయినవి. అవిగాక కొన్ని నూతనంగాకూడా బయలుదేరినవి. ఈపత్రికా సంచలనం ఆంధ్రదేశంయొక్క అన్ని భాగాలనుంచీ కలిగినట్లు కనపడు తున్నది. రాయలసీమలో, తెలంగాణంలో కూడా యీ పత్రికా ప్రచారము వెలువడినది. వీనిలో మాసపత్రికలు, పక్షపత్రికలు మొదలైన అన్నిరకాలు ఉన్నవి. కొందరు దూరదర్శులు తెనుగువారికి ఒక దినపత్రిక ఉంటే బాగుండునని హృదయాలలో ఉవ్విళ్ళూరుతున్నారు. అటువంటి పనికి దేశకాల పాత్రాలుకూడ కావలెనుకదా? అందులకు గొప్ప మనోబలముకల వ్యక్తికూడా కావలసి ఉన్నాడు. అట్టి దినపత్రిక దాని స్థాపనోదంతము, తరువాత ముచ్చటిస్తాను. ఈకాలంలో వరలిన *కొన్ని పత్రికలను క్రింద పేర్కొంటాను:—

ప్రాచి	1909	యస్. వి. రామచంద్రయ్య అయ్యర్, మద్రాసు.
అభినవభారతి	1911	అబ్బరాజు హనుమంతరావు, వేజెండ్ల.
అనసూయ	1917	వింజమూరి వెంకటరత్నమ్మ, కాకినాడ.
అభినవసరస్వతి	1908	జానపాటి పట్టాభిరామశాస్త్రి, జానపాడు.
ఆంధ్రభారతి	(1910-12)	అయ్యంకి వెంకటరమణయ్య, బందరు.
ఆంధ్రకేసరి	1913	చిలుకూరి వీరభద్రరావు.
ఆంధ్రచంద్రిక	1914	బి. యస్. స్వామి, ప్రొద్దుటూరు.
ఆంధ్రజనని	1919	బి. వి. కృష్ణరావు.
ఆంధ్రదేశోపకారి	1918	నేలటూరు రాఘవయ్యంగారు.
ఆంధ్రవారపత్రిక	1911	కాశీనాధుని నాగేశ్వరరావు, బొంబాయి.
సుదర్శిని	(1906-28)	కస్తూరి శివశంకరరావు, నరసాపురము.
ఆంధ్రసంరక్షిణి	1913	గోవిందరాజు హరిశ్చంద్రరావు.
ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక	1912	జయంతి రామయ్య

* భారతి, మే, 1929 - జూన్, 1930

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రసేవ	1913	అద్దంకి బిందుమాధవరావు
ఆంధ్రసేవ	1917	ఏ. మాధవశాస్త్రి
రామకథాసుధ	1918	పి. సుబ్రహ్మణ్యఅయ్యా, చిత్తూరు
విజ్ఞానవల్లరి	1915	శంకరరావు
విద్యానిధి	1915	అప్పయ్యశర్మ
సాహిత్యప్రకాశిని	1912	జి. సోమయాజివర్మ
హితబోధిని	1913	చి. శ్రీనివాసశర్మ
ఆంధ్రమాత	1917	స్వామివెంకటరావు♦

ఈవింశతి సంవత్సరాల తర్వాత పుట్టినట్టి, అంతమొందినట్టి పత్రికలకు లెక్కేలేదు. అవన్నీ వ్రాయవలెనంటే గ్రంథ విస్తరమౌతుంది. నవ్యసాహిత్యం కొరకు మాత్రమే పుట్టినవానిని అచ్చటచ్చట పేర్కొంటాను. ఇంకా యేవిశిష్టతకలవైనా అయితేకూడా అవసరంకొద్దీ ఉల్లేఖిస్తాను. తర్వాత పుట్టినవాటిలో ఎన్నదగినవాటిని కొన్నిటిని ఇక్కడ స్పృశిస్తాను:—

పినాకిని	1922	పప్పూరి రామాచార్యులు
సాధన	1255	డిటో
బాలభారతి	1922	అనంతగిరి పేరనార్య
గోలకొండపత్రిక	1926	కవి
దేశబంధు	1926	బెల్లంకొండ నరసింహాచార్యులు
నీలగిరి	(1922-29)	నరసింహాచార్యులు
ఆంధ్రాభ్యుదయము	(1929-28)	కోకిల సితారామశర్మ, నెల్లూరు*
జమీన్ రైతు	...	...

ఈవిధంగా పత్రికలు వెలసినవి. ఇందులో కొన్నిప్రత్యేక విషయముల కొరకు పుట్టినా వాఙ్మయానికి స్థానమియ్యని పత్రిక లేదు. కాబట్టే ఇవిఅన్నీ సారస్వతసేవ చేసినట్లే భావించవలె.

♦ భారతి, మే 1929; జూన్ 1930.

* Ibid

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

4

కొన్ని నాటకములు:*

వెనుక కొన్ని ఉత్తమ నాటకాలను పేర్కొని యున్నాను. వానిని గూర్చి కొంచెము విపులముగా ముచ్చటిస్తాను. బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారి 'హరిశ్చంద్ర', బళ్ళారి కృష్ణమాచార్యుల (1853_1913) వారి 'చిత్రనళీయం', వీరేశలింగంగారి 'శాకుంతలం' పౌరాణికనాటికాలు. వీనిలో 'శాకుంతలం' భాషాంతరీకరణం. అందుచేత కథగాని మరేమిగాని కర్తగారి స్వంతాలు కావు. వైశిష్ట్య మంతా కాళిదాస మహాకవిదే! కాని భాషాంతరీకరణము కూడా ఒకగొప్ప కార్యమే! ఈపనిని పంతులుగారు చక్కగా నిర్వర్తించినాడు. కాబట్టే అన్ని భాషాంతరీకరణాలలోకి దీనికే పేరు వచ్చినది. 'హరిశ్చంద్ర' చిత్రనళీయాలు పౌరాణిక కథలు. వానిని గ్రహించి నాటకానికి కావలసిన సన్నివేశాలను కల్పించి వీరిద్దరూ సరసమైన నాటకాలను రచించినారు. హరిశ్చంద్ర కథలో కవి ఎక్కువగా మార్పులు చేయలేదు. సంభాషణలోనూ, కథావస్తువును నడపటములోనూ, సరసమైన పద్ధతినిఅవలంబించినాడు. పాత్రపోషణములో కూడా ప్రతిభ చూపినాడు. నక్షత్రకపాత్రి కవిగారికి చాలా అభినివేశము కలది. దాన్ని చాలా సరసంగానూ, హాస్య ప్రధానముగానూ, ప్రతిభావంతముగానూ, చిత్రించినాడు. నుడికారము మిక్కిలి రసవంతం. 'చిత్రనళీయం' శైలి ప్రబంధ ధోరణిలో పడినది. వర్ణనలూ, అలంకారాలూ, ప్రబంధానీతాలు. ఈ విష

---

* ఇక్కడ ఉల్లేఖించిన నాటకాలేగాక, నాటకకర్తలేగాక అనేక నాటకాలునూ, నాటకకర్తలునూ ఉన్నారు. వారి గ్రంథాలన్నీ పేర్కొని తారతమ్య చర్చకు చోటుచాలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యము కవిగారి చిత్తపరిపాకాన్నీ, అభినివేశాన్నీ, తెలుపుతుంది. అప్పటికి నాటకాల ప్రథమదినాలు కాబట్టి నాటకీయత దీనియందు కొంత కొరవడినది. పాత్రపోషణములో స్వాతంత్ర్యము చూపలేదు. కాని ప్రథమదినాలు కావటముచేత చేసినపనినే మనము గ్రహించవలెను గాని లోపాలను పరిగణించ నవసరములేదు.

ఇప్పుడు చిత్రనళీయ ప్రదర్శనము మోటు అయిపోయినది. దాన్ని ఆడి రక్తికట్టించగల నటకులూ మృగ్యమైపోయినారు. ఒకకాలంలో చిత్రనళీయానికి చాలా గౌరవముండేది. బాహుకపాత్రధారణం నాట్యశక్తికి పరమావధిగా ఉండేది.* బాహుక విలాపఘట్టముచాలా గంభీరము. కాని హరిశ్చంద్రలోఉండే కరుణరసముతో పోల్చటానికి వీలు లేదు. కథావస్తువులో పూర్వాపరాలకు ఒకవిధమైన వైధర్మ్యం ఉండటమూ, తత్పోషణమూ నాటకానికి ఉదాత్తత నిచ్చి రసవంతం చేసి సామాజికులలో ఉండే సానుభూతితంత్రులను మ్రోగించి వారిని తన్మయులను చేస్తుంది. ఉత్తమనాటకాలన్నీ అంతే! మన భాషలోనే కాదు. ఇతర భాషలలో కూడా అంతే!

పై నాటకాలుగాక తిరుపతి వేంకటేశ్వరుల 'పాండవవిజయాది' భారతనాటకాలు, వసురాయల 'వేణీసంహారం' భారతకథ ననుసరించి రచింపబడినవి. కాని వీటిలో వేణీసంహారం భాషాంతరీకరణం. దీనిని కూడా వీరేశలింగంగారి అభిజ్ఞాన శాకుంతలంతో చేర్చవచ్చు. ఉత్తమమైన భాషాంతరీకరణము. వీటి రెంటిలో తారతమ్య చర్చచేస్తే వేణీసంహారమే కొంచెమెమించినదని చెప్పవలె! కాళిదాసుకంటె భట్టనారాయణకవి సామాన్యకవ్యేయకు దగ్గిరవాడు! అందుచేత అతడు వ్రాసినది సులభముగా పరివర్తనము చెయ్యటానికి వీలుఅయినది. కాని కాళిదాస వాక్యాలక్రిరద ఉండే విశేషాలు పరివర్తనకు అందేవికావు! వానిని మాతృకలో చదివి ఆనందించవలసినదే!

---

* ధర్మవరము వారే బాహుకపాత్రధారణము చేసేవారట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాషను పరివర్తనము చెయ్యడానికి వీలున్నదిగాని, తద్విశిష్ట చమత్కారము పరివర్తనంలో ఎలా వస్తుంది? ప్రతి భాషాంతరీకరణానికీ ఉన్నలోపమిదే! కాని మాతృకను వ్రాసినకవి ఉత్తమకవ్యైకు చెందక, మనకు సమీపముగాఉంటే కొంచెం సులభము! షేక్సిపియరు నాటకాన్ని ఒకదానిని దానిలోఉండే సమస్తరసము వచ్చేటట్లు భాషాంతరీకరించమనండి! అది మరీకష్టం! మన తెనుగులోనికివచ్చిన సంస్కృత గ్రంథభాషాంతరీకరణాలకు ఒక ప్రత్యేక సౌకర్యం ఉన్నది. అదేమిటంటే పదజాలం మాతృకదే అనుసరించవచ్చు! ఇతర భాషలసంగతి అలా కాదు. అనువాదాలలోఉన్న వైశిష్ట్య మదే. అందుచేతనే తిక్కన పోతనాదులు చేసిన భాషాంతరీకరణాలు యథామాతృకాలు కాకుండా స్వేచ్ఛానువాదాలు! అక్కడనే వాళ్ళ ప్రతిభ చూడవలె!

పాండవవిజయం ఇతివృత్తంమాత్రం భారతంలోనిదే! కాని నాటకానికి వలసిన స్వల్పమార్పులను చేసి తిక్కన భారతరచనలో ఎంత ప్రతిభా, కళాకౌశలమూ చూపించినాడో అంతప్రతిభా చమత్కారాలనుపయోగించి రచించారు, ఈ కవులీ నాటకం. పాండవవిజయ నాటకం ఆంధ్రభాషకు ఒక అమూల్యాలంకారము. వారిసారస్వత సంచారానికి మకుటాయమానమైన గ్రంథం! దీనిలో రసవంతం కాని ఘట్టములేదు! ఎట్టి మార్పు చెయ్యకుండా, యేమాత్రము వదలకుండా రంగంమీద నాట్యమాడడాని కనువైనది! ఇదే చాలు కవులు చూపిన కౌశలానికి ఉదాహరణము!

ఇక శ్రీపాదవారి బొబ్బిలి, వేదంవారి ప్రతాపరుద్రీయం, రెండూకూడా చారిత్రిక నాటకాలు. దేశంలో ప్రచారంలో ఉన్న చారిత్రక విషయాలను సంగ్రహించి, వానికి నాటకవాతావరణ మిచ్చి చక్కనినాటకాలుగా ప్రదర్శనయోగ్యాలుగా, రచించడము సామాన్య కార్యము కాదు. వీనిలో బొబ్బిలి వీరగాథ ననుసరించినది. ఆంధ్రులకు, పల్నాటి వీరగాథ, బొబ్బిలిగాథ, ఇంకా ఇటువంటి స్థానికగాథలు చాలా ప్రియమైనవి. ఇవి హృదయోత్సాహ జనకాలు. తత్రాపి జానపదులకు చాలా ఆకర్షకాలు. అట్టి వాటిని నాటకాలుగా రచించడము ఈవీరగాథ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లను సారస్వతంలోకి తేవడమన్నమాట! పట్టణవాసులు ఈ వీరగాథల నెక్కువగా ఎరుగరు. వానిని వీరు చదవడానికీ, ప్రదర్శించడానికి యోగ్యమైన సారస్వతవీధిలోకి తేవడం వీరు చేసిన విశేషము. నవలలు, నాటకాలు, జాతిచరిత్ర ప్రతిబింబకాలైనప్పుడు వానికీ విలువ చాలా హెచ్చు. బొబ్బిలిపాటను నాటకంగా రచించి సారస్వతశోభ కలగ జేసినందుకు శ్రీపాదవారికి యావదాంధ్రదేశమూ కృతజ్ఞం. ఇట్టి నాటకా లింకా వెలువడవలె! వేదంవారి ప్రతాపరుద్రీయం కాకతీయ సామ్రాజ్యానికి సంబంధించి, చాణక్యుడి తర్వాత రాజనీతికి గురు వీరమైనట్టీ, ఆంధ్రుడైనట్టీ యుగంధరుడి ప్రతిభనూ, రాజనీతినీ, ప్రతిబింబింపజేసిన నాటకం. దీనిలోఉన్న కొన్ని విశేషాలు వెనక మనవిచేసి నాను.

పైవిగాక ఇక యీతరంలో ఆంగ్లాంధ్రులకు చాలా ప్రియమైనది ఒకటి ఉన్నది. కన్యాశుల్కం* చాలా గొప్పసాంఘిక నాటకం. ఇందులో కవి ఉద్దేశ్యం, పరిస్థితులను ఉన్నవాని నున్నట్టు చిత్రించటం! ఈపని చాలా గొప్పగా నిర్వర్తించినాడు. అప్పట్లో తనవంటి ఆంగ్లాంధ్రులకు సంతోషదాయకంగా "గిరీశం" పాత్రను సృష్టించినాడు! ఆంగ్లం చదువుకున్న-అందులో గోదావరిదాటిన-ఆంధ్రులకు గిరీశం ఉపలక్షకుడు. వారు పూర్వాచారపరాయణులను హేళన చెయ్యటం, అకార్యకరణాలకు వెనుదీయకపోవటం, వ్యభిచారం, ధనార్జనలో మోసంచెయ్యటం, సంఘసంస్కార మనేపేరుతో పాపకార్యాచరణం, స్వార్థపరత్వం, అంతరాత్మను జేబులో దాచుకోనటం, తుదకు దేవుడిని హేళన చెయ్యటం, మొదలైన అనేకగుణాలను చాలా హృదయంగమంగానూ, అభిమానవంతునికి మనస్సు గుచ్చుకునేటట్టూ, సహజముగానూ వర్ణించినాడు. ♦ఇది గొప్పహాస్యప్రధానమైన సాంఘిక

---

* ఈనాటకము కన్నడభాషలోకి పరివర్తితమైనది.

♦ "ఆంధ్రుల హృదయముల నాకర్షించిన నాటకములలో కన్యాశుల్కము అగ్రగణ్యము... 'గిరీశము' పేరు ఆంధ్రదేశములో జనరూఢమైనది. ఏయే గుణములు కన్యాశుల్కములోని గిరీశమునకు కలవో, అందులో డంబములు పల్కుతూ నలుగురిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకం. కాని ప్రతాపరుద్రీయాన్ని, దీన్ని తారతమ్యచర్చ చెయ్య వలసివస్తే కొన్ని విషయాలు చెప్పవలె. కన్యాశుల్కం మొదటి భాగ మంత ఉత్తేజకరంగానూ, రసవంతంగానూ లేదు తుదిభాగం. పరిణామంలో కొంత అల్లరి ఉన్నది. ప్రతాపరుద్రీయ (1897) మల్లాకాదు. ఆమూలాగ్రంగా ఉత్తేజకరమూ రసవంతమూనూ! తుది వరకు కథలో యెక్కడా తీవ్రతగాని, రుచిగాని, తగ్గదు! నీతిదాయకత్వ విషయంలో ఒకటి సంఘ నీతికీ, రెండోది రాజనీతికీ ప్రాముఖ్య మిచ్చినవి. కాని కన్యాశుల్కము నిర్వహించిన సంఘనీతికంటె, ప్రతాపరుద్రీయము నిర్వహించిన రాజనీతి సమంజసమూ, సమగ్ర పరిణామవంత మూను! ప్రదర్శనమంతా చూచిన వారి హృదయాలలో ప్రతాప రుద్రీయము కలుగచేసే ప్రాభవము కన్యాశుల్కము కలగచెయ్యదు. పైఅన్నిటికంటె విశేషమింకొకటి ఉన్నది. కన్యాశుల్కాన్ని సకలాంధ్ర జనమూ చూచిగాని చదివిగాని ఆనందించలేరు. అది ఆంధ్రాంగ్లమిశ్రం! అందుచేత ఆంగ్లంరాని ఆంధ్రులు రసాస్వాదనం చెయ్యలేరు. ఇది ఒక గొప్పలోపం. ఈ కాలములో కావ్యాలనూ, నాటకాలనూ, వ్రాసేవారు దృష్టిలో లేరు. మళ్ళీచెప్పుకోటం సామాన్య ప్రజాజీవనం వెనకటి సార స్వతంలో ప్రతిబింబించటం లేదని! ఆంగ్లవిద్య తెలిసినవారు చాలా తక్కువ. ఇంతకంటె సంస్కృతమాటలు అర్థం చేసుకోగలవారి సంఖ్య చాలా యెక్కువ. ఈ విషయం వెనక ఒక సందర్భములో మనవి చేసినాను. నాటక మంతా ఇలా లేదే అనవచ్చు! ముఖ్య పాత్రి ఐన గిరీశపాత్రినే అర్థం చేసుకుని రసాస్వాదనం చెయ్యలేకపోతే ఇక నేమున్నది? పానుగంటివారి హాస్యప్రధాననాటకాలు ఇంతకంటె అధిక సంఖ్యాకులను తృప్తిపరచగలవు. కంఠాభరణం చూడండి. అందులో ఉన్న హాస్యాన్ని, నవ్యులూ, పురాతనులూ అందరూ ఆస్వాదించ గలరు. కాబట్టి యీసంకుచితత్వం, ఏకదేశిత్వం దానికి

సొంపుచ్చి వేషమును వేస్తూ ఉండేలక్షణములు గలవానిని గిరీశమనడం వాడుకలోనికి వచ్చినది. కన్యాశుల్క- నాటకము మూలబడినా గిరీశం పేరు మాత్రం శాశ్వతంగా నిలిచి ఉంటుందని చెప్పవచ్చును.”
—భారతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా విలువ తగ్గించినదని గట్టిగా చెప్పవచ్చు*

పానుగంటివారి "రాధాకృష్ణ" భక్తిరసప్రధానమైన నాటకం. ఇందులో గ్రంథకర్త భక్తిరసాన్ని శేషశేషిభావాన్ని పరాకోటి కెక్కించినాడు. "రాధాకృష్ణ" లో కొన్ని పద్యాలు చదువుతూ ఉంటే గ్రంథకర్తగారికే ఆనందబాష్పాలు వచ్చేవి. ఆయన తాను రసాన్ని అనుభవిస్తూ వ్రాసినాడు. ధన్యుడైనాడు. కృష్ణునకు ఇతర నాయికా సంగమంతో కలిగిన శృంగారచిహ్నాలు చూచినప్పుడు రాధ కండ్లు మూసుకుని చూడలేకపోవటం దగ్గిర ఆధునిక కవి కుమారుని ప్రేమ పావిత్ర్యమూ, అమలినశృంగారమూ తలపునకు వస్తుంది. రాధకు శృంగారార్చనమే పరమావధి అయినట్టుకనపడుతుంది. ఇక 'చింతామణి' నాటకంలో వస్తువు చాలా రసవంతమూ, హృదయంగమమూను. భావచిత్రణంతో ఎక్కువ కౌశలం చూడకపోయినా కథావస్తువులో ఆద్యంతాలకు ఉండే వైధర్మ్యమూ, తత్సహకారవిషయాలూ, నాటకరసపోషణంలో చాలా ఉపకరించినవి. ప్రథమశృంగారమూ తర్వాతభక్తీ ప్రజాజీవితానికి చాలా సన్నిహితాలు. మనజాతి చిత్తవృత్తికి స్వాభావసిద్ధమైన మతాభిమానమూ, ఆస్తిక్యమూ, చిన్నతనంలో కొరవడినా భగవత్కటాక్షంచేత వెనుకకు తిరిగి సంపూర్ణభక్తి కలగటమూ,

* విక్రమభాద్రపదం భారతిలో ఒక విమర్శకుడు కన్యాశుల్కాన్ని సమీక్షిస్తూ యిలా అన్నాడు:—

"నిస్సందేహంగా, ప్రాపంచిక వ్యాపారాలను, మానవచిత్తవృత్తులను చూపరకు సరియైన దృక్పథంలో నిలిపి నిరూపించడమే సారస్వతానికి ముఖ్యఆదర్శం కదా?"

కన్యాశుల్కం దృక్పథం సరియైన దేనా? ఈ విమర్శక వాక్యాలు "రియలిజం"కూ మనస్తత్వానికీ సంబంధించినవి. ఇంకా యిలా అన్నాడు:—

"అందరిని రంజింపజేయడమే సారస్వతంయొక్క ముఖ్యధర్మమని మనం వప్పుకుంటే, కన్యాశుల్కం—పండితులను, పామరులను, స్త్రీలను, పురుషులను, ఆబాలగోపాలాన్ని ఆనందపరిచింది. పరుస్తున్నది, యికముందు పరుస్తుంది." ఇది తప్పక అతిశయోక్తి. "ఇంగ్లీషు తెలిసిన" అనే విశేషాన్ని వెనకటి దానికి కలిపితే ఈ విమర్శకుని సంఖ్య సగంకంటె తగ్గిపోతున్నది! ఈ విమర్శకునకు ఇంగ్లీషు రానివారు బుద్ధిలో లేరు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదలైనవి నాటకానికి ఆహ్లాదకరత్వ మిస్తున్నవి. వాని ద్వారా ప్రజలాకర్షింపబడుతున్నారు. ఈవిషయంలో "సక్కుబాయిని" కూడా యెన్నవచ్చు. ప్రహసనాలను ఎక్కువగా ఉల్లేఖించ నవసరం లేదు. అవి ఫలహారాలవంటివే గాని కడుపునింపి శరీరాన్ని పోషించే భోజనం వంటివికావు. ఈకాలం తర్వాత నాటకాలపోకడ చాలా మారింది. ఆమార్పును తర్వాత కనుగొందాము.

నాటకప్రదర్శనం: కొందరునటులు:

నాటకవీథి సాహిత్యక్షేత్రంలో ఉత్తమవీథి. "కావ్యేషు నాటకం రమ్యం" అనినాడు లాక్షిణికుడు. ఆంగ్ల సారస్వతంలో కూడా పురాణేతిహాసిక కావ్యాలకు ఎట్టి స్థానమున్నదో అట్టిస్థానమే నాటకానికి కూడా ఉన్నది. నాటకమనగానే అది నటించవలసినది కాబట్టే వెంబడే ప్రదర్శనం కూడా వస్తుంది. ఉత్తమనాటకాలు ఉత్తమనటులచేత ప్రదర్శింపబడితే, నాటకపఠనమేగాక తద్దర్శనము కూడా సామాజికులను రసనిమగ్నులను చేసి చిత్తవృత్తిని మార్చివేయ శక్తికలిగిఉంటవి. దృశ్యకావ్యాల ఉద్దేశమే ఇది. "నాట్యం భిన్నరుచేర్జనస్య బహుధాప్యేకం సమారాధనం" అనినాడు కాళిదాసు. ఈవిధమైన దృశ్యకావ్యగ్రంథ రచన యెప్పుడు విరివిగా సాగుతుందో అప్పుడే యీ ప్రదర్శనాలు కూడా విరివిఅవుతవి. ఈ కాలంలో అలాగే అయింది.♦ వెనుకటి

♦ "తాళ్లూరి నరసింగరావు పంతులుగారు ఆంధ్రదేశంలో నాటకం తలచూపినప్పటినుంచీ వాటికి తన సేవ నిచ్చినాడు. ఈయనకు 'ఆంధ్రనట ప్రపితామహులని' బిరుదును కూడా మనవారు ప్రసాదించినారు. వీరిని 'దాదాజీ' అని పిలుస్తారు. ఈయన వేదం వేంకటరాయశాస్త్రిగారి మన్నన పొందినాడు. వీరిది కూడా మొదట బళ్లారిపురమే! తరువాత రాజమహేంద్రవరమైంది. దాదాపు 60 సంవత్సరాలకు పూర్వం నించీ యీయన అభినయించాడు. మొదట కర్ణాటకనాటకంలో పాత్రధారణం చేశాడు. మొదట వీధినాటకాల్లో వేషంకూడా వేసేవాడు. తర్వాత తర్వాత ధార్వాడ కంపెనీ ఫక్కిన హిందీనాటకాల్లోనూ, తర్వాత తెనుగు నాటకాల్లోనూ పాల్గొన్నాడు. ఈయన ఈమని లక్ష్మణస్వామిగారికి సమకాలికుడు. ఆయనంత ప్రజ్ఞ 'హిందీనాటక ప్రదర్శనం'లో కలవాడు. ఆయనతో కూడా 'శివాజీ', 'రసపుత్రవిజయం', 'విజయనగర వినాశం', 'పీష్వా నారాయణరావు', 'విశ్వామిత్ర తపోభంగం' మొదలైనవాట్లో పాల్గొ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరంలో కూడా కంపెనీలు ఉండేవి. 1902 సంవత్సరంలో నేను చదువుకునే కొల్లూరనే గ్రామంలో విజయనగరమునించో రాజమండ్రినించో ఒక కంపెనీ వచ్చినది. అది నా చిన్నతనం అవటంచేత అంత జ్ఞాపకం లేదు. దానిలో అంబడిపూడి కోటయ్య, కీ॥ శే॥ ముప్పిడి జగ్గరాజుగారు ముఖ్యపాత్రధారణం చేసినారు. జగ్గరాజుగారి స్త్రీపాత్రధారణం అత్యద్భుతం. పాతివ్రత్యం చూపవలసిన పాత్రలను అభినయించటంలో ఆయనకు సాటి ఆంధ్రదేశంలో లేరు. ఆయన నడక, మాట, హస్తం, ముఖవిన్యాసం, శిరఃకంపనం మొదలైనవి నా హృదయంలో ఇప్పటికీ అచ్చు గ్రుద్దినట్లున్నవి! చంద్రకాంత, హరిశ్చంద్ర, చిత్రనళీయం మొదలైన నాటకాలలో ఆయన స్త్రీపాత్రధారణం అప్రతిమానం. రాజమహేంద్రవరంలో గున్నేశ్వరరావుగారి కంపెనీ, గుంటూరులో ఘట్టుకంపెనీ, బందరులో బుట్టాయపేట గొడుగుపేట కంపెనీలు, బెజవాడలో కొన్ని యిలా ఉండేవి. ఒక్కొక్క దానిలో కొంతమంది సుప్రసిద్ధ నటులుండేవారు.* అప్పట్లో నే నెరిగినంతవరకు నటులలో ఈమని లక్ష్మణస్వామి, హరి ప్రసాదరావుగార్ల పేర్లు చెప్పి మరో పేరు చెప్పవలసినదే! లక్ష్మణస్వామిగారు నటుడేగాక దేశభక్తుడు. హిందీభాషలో గొప్ప విద్వాంసుడు. హిందీ సర్వభారతభాషగా ఉండవలెనని మొదట

న్నాడు. ఈయన దాదాపు ఆంధ్రదేశంలో అన్నిప్రాంతాలు తిరిగి నాటకకంపెనీలను స్థాపించుటలో శ్రద్ధ తీసుకున్నాడు. బళ్ళారి కృష్ణమాచార్యులుగారినికూడా నాటకరచనకుప్రోత్సహించిందీయనేనని చెబుతారు. ఇమ్మానేని హనుమంతరావునాయుడు (1854-1913) గారు, టంగుటూరి ప్రకాశంగారు, హరి ప్రసాదరావుగారు మొదలైనవారు వీరివద్ద నేర్చుకొనిరి. వీర రౌద్రరసప్రదర్శనంలో ఈయన అసమానుడు. దేవులపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారుకూడా గొప్పనటుడు. —భారతి, ప్రమోదూతాషాఢం.

* బళ్ళారి సరసవినోదినీసభ ఉంటునే ఉన్నది. ఇది కృష్ణమాచార్యులగారిచే స్థాపింపబడినది. ఈ పట్టణాల్లో అంతకుపూర్వం 20 సంవత్సరాలనించే నాటకకంపెనీలుండేవని వినికిడి. బందరులో రామన్నపేటలో ఒక కంపెనీ ఉండేదిట! అందులో మా మామ [విష్ణుభొట్ల చిరంజీవిరావు] గారు కూడా నటించేవాడని ఆయన చెబుతూ ఉండేవాడు. రాజమండ్రిలో టంగుటూరి ప్రకాశంగారూ, బందరులో కాశీనాథుని నాగేశ్వరరావుగారుకూడా శైలూషులైనట్లు దృష్టాంతాలున్నవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కనుక్కొన్నవాళ్ళలో ఈయన ప్రథము డనవచ్చు! దీనితోనే ఆయన దేశభక్తి తెలుస్తుంది. అప్పటికి హిందీ ఉద్యమం లేదు. ఈయన చారిత్రక నాటకాలలోనే పాల్గొనేవాడు. సంగీతం బొత్తిగా రాదు. అందుచేత హిందీనాటకాలు తాను రచించి అవి అభ్యాసం చేయించి వానిని ఆడేవాళ్లు. "పీష్వా నారాయణరావు వధ" "శివాజీ" మొదలైన నాటకాలు ఆడితే జనం అసంఖ్యాకంగా వచ్చి చూచేవాళ్ళు. "పీష్వా నారాయణరావు వధ" లో "సుమీర్ సింగు" వేషంవేసి ఆయన నటిస్తే ప్రపంచం మరిచేవాళ్ళు. రౌద్ర వీరరసాలు చూపించటం, నాటకం చూచినతర్వాత కొన్ని దినాలదాకా మరవటానికి వీలుండేదికాదు! ఒక్క కంటిత్రిప్పులో శృంగారంనించి వీరం, వీరంనించి శృంగారం మారేది! ఒకమారు అనగా 1907 సంవత్సరంలో బందరు బిపిన్‌చంద్ర పాలుగారు వచ్చినప్పుడు "శివాజీ" నాటకమాడినారు. దానికి పాల్ గారుకూడా వచ్చారు. దేశభక్తినిగూర్చి లక్ష్మణస్వామిగారు హిందీలో ఉపన్యాస మిచ్చేటప్పటికి, అది విని ఆయన ఆశ్చర్యపడినాడు. మళ్లీ అయన తర్వాత యెంతమంది ప్రయత్నించినా నటించినా, ఆయన ప్రతిభా, నిర్వహణమూ, రాలేదు. ధన్యజీవి!

హరి ప్రసాదరావుగారు 1936 వరకు జీవించినాడు.* హరిశ్చంద్ర పాత్ర ఈయన ధరించి నటిస్తూఉంటే "అపి గ్రావారోదిత్యపిదళతివజ్రస్య హృదయం" అనవలసిన దే. ఎంతగుండె ధైర్యమున్నవాళ్ళుకూడా ఏడువవలసిన దే! నలుడు, సారంగధరుడు, హరిశ్చంద్రుడు, ఈయన అభిమాన పాత్రలు. బహుస్వల్పాంశములు అనగా, నిలువటం, చేతిని కదల్పటం. అడుగువెయ్యటం మొదలైన వానినించీకూడా యేసన్నివేశంలో యెలాచెయ్యవలెనో అక్కడి సందర్భాన్నిబట్టి సమంజసమైన పద్ధతి ననుసరించి నటించే వాడు. వీనిలో ప్రతిదఫా భేదముండేది. కళాభిజ్ఞుడికి వీనిలో మార్పు తట్టుతూ ఉంటుంది. ఇక్కడ ఒక రహస్యమున్నది. కొందరు తమ పాత్రను బాగా చదివి ఆలోచించి ఎప్పుడెలా అభినయించవలెనో యేర్పాటు చేసి పెట్టుకుని వాని ప్రకారం అభిన

* హరిప్రసాదరావుగారి జీవితాన్ని ప్రజామిత్రలో శ్రీనివాస శిరోమణి వ్రాసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిస్తూ ఉంటారు. ఎప్పుడు చూచినా ఆసన్నివేశంలో అదే అభినయం సినిమా చిత్రం క్రిందికి దిగుతుంది! "వన్సుమోర్" అని ప్రేక్షకులు కేక వేస్తే తెలుస్తుంది వీరి తెలివి! అట్టి దానిలో జీవం ఉండదు! గ్రామఫోను ప్లేటుపాటా, సినిమా చిత్రమూ, ఎటువంటివో అదీ అటువంటిదే! కాని ఉపజ్ఞ, ప్రతిభ, గల నిజమైన నటుడికి అలాఉండదు. ప్రతిప్రదర్శనము లోనూ, కొన్ని స్థలాలలో మార్పు కనుపడుతుంది. ప్రతి లలితకళా సాధకుడికి ఉండేదే ఇది! హరినాగభూషణంగారి పాటవిన్నవాళ్ళ నడిగితే ఒకప్పుడున్నట్లు మరి ఒకప్పు డుండదని చెబుతారు. ఎప్పుడూ ఆనందమే కలుగుతుంది. కాని దానిలో తారతమ్యమున్నది! "రక్తికట్టింది" అనే మాటలో అర్థమిదే! ఇట్టికళ సజీవం! కాబట్టి నటకులలోకూడా యిలా "రక్తికట్టించే" వాళ్ళు చాలా తక్కువ సంఖ్య. సినిమాకళకూ సాత్వాదభినయానికీ భేదమెట్టిదంటే ఒకటి నిర్జీవమూ, రెండవది సజీవమూను! లక్ష్మణస్వామి, హరిప్రసాదరావుగార్ల‡ అభినయం అట్టిది! ఉపజ్ఞసహితమైనది! కొందరు మన

కోపల్లె హనుమంతరావు - హరిప్రసాదరావు

‡ "...కోర్టులో ఉద్యోగిగా ఉంటూ ఉండేవారు. ఎప్పుడూ బీదతనమనుభవిస్తూ ఉండేవారు, డబ్బు సంపాదిస్తూ కూడా......
...పద్యాన్ని ఏవిధంగా యెక్కడ విరవాల్నో, యేరాగాన్ని యెంతగా దానికి ప్రయోగించాల్నో ఆమహానుభావుడికి ఒక్కడికే తెలుసును. ఔచిత్యమంటే ఏమిటో ఆయనే రుచి చూపించివున్నారు ఆంధ్రనాటకలోకానికి. నామనోవీథిని, లక్ష్మణస్వామిగారి తర్వాత, ఉత్తమ నటులలో ప్రసాదరావుగారే గోచరమౌతూ ఉంటారు."

—గోవిందరాజుల, నవోదయ, 3-4-1946.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాళ్ళు నాటకములో పాత్రధారి, పాత్రియొక్క సుఖదుఃఖాల్లో ఐక్యమైతే తప్ప, సరిగా నటించడని అంటారు. ఈ విషయం మన పూర్వాలాక్షణికులు చర్చించి రసం సామాజిక నిష్ఠమే కాని నటనిష్ఠమెంతమాత్రం కాదని సిద్ధాంతీకరించినారు. నటుడు రసాన్ని అనుభవించే టట్టుఅయితే నృసింహస్వామి హిరణ్యకశిపుడిపొట్ట చీల్చవలసినదే! హరిశ్చంద్రుడు చంద్రమతిని చంపవలసినదే! నటుడు తాను నటిస్తున్నానని యెన్నటికీ మరవకూడదు! ఆయా సన్నివేశాలలో తాదాత్మ్యం పొందినట్లు నటించవలసినదే! కాని పాత్రియొక్క అంతస్సును మాత్రం ప్రవేశించి తన అభినయాన్ని సంస్కరించుకోనవలె*.

కంపెనీలు ప్రథమదశకంలోనివి రెండోదశకంలోనికి కొన్ని అనువృత్తి వచ్చినవి. కొన్ని నూతనంగా బయలుదేరినవి. క్రొత్తవానిలో రాజమండ్రిలో నాగేశ్వరరావుగారి కంపెనీ, బెజవాడ మైలవరంరాజా

---

* ఈసంగతినిగూర్చి హరిప్రసాదరావుగారి అభినయంనుంచీ ఒకఉదాహరణమిస్తాను. ఒకమారు బెజవాడలో నాటకపోటీ జరిగినది. అనేకకంపెనీలు పోటీచేసినవి. ఎవ్వరి అభినివేశంగల నాటకం వాళ్ళు ఆడినారు. హరిప్రసాదరావుగారుకూడా తమ కంపెనీతో పోటీచేసినారు. నాటకప్రదర్శనం మొదలుపెట్టినారు. హరిశ్చంద్ర నాటకం కాటి'సీను'వచ్చింది. చంద్రమతి తనతొడమీద లోహితాస్యుని తలబెట్టుకొని ఏడుస్తున్నది. సందర్భమిది! చంద్రమతి పాత్రధారికి కన్నీళ్ళు రావటం ప్రారంభించినవి. మాట గద్గదిక కలిగినది. ఎంతసేపు ప్రయత్నించినా మాటపెగిలిరాదు. అంటే హరిప్రసాదరావుగారు పాడేపద్యాల్లో రసంఅనుభవించి రసాస్వాదనపరులైన సామాజికులలో ఒక్కడైపోయినాడు. స్త్రీపాత్రధారి. ఎప్పుడైతే సామాజికత్వ మాయనలో కలిగినదో నటత్వం భ్రష్టమైనది! అందుచేత ఆట స్తంభించినది! కాబట్టి మాచేవాళ్ళుగాక నటించే వాళ్ళు రంగస్థలంమీద శృంగారాదిరసాలను అనుభవించటం మొదలుపెడితే కొంప మునిగిపోతుంది!* హరిప్రసాదరావుగారి అభినయసామర్థ్యం ఆరోజు పరాకోటికెక్కినది. తనతోకూడా అనేకమార్లు పాత్రధరించి నటించిన వ్యక్తికి ఆదినమభినయం, రసానుభవం కలగజేసినది! ఇట్టి నటుడు హరిప్రసాదరావు!

"కళలకు కళాత్వము లోపించునంత తన్మయత్వము జెందినయెడల నొక్కొక్కప్పు డాభాసమునకు కారణమగునని మాత్రము మరవరాదు."

— లక్ష్మణరాయ వ్యాసావళి, 296 పుట

మద్దాలి శేషగిరిరావు, కోపల్లె లక్ష్మీకాంతం ముఖ్యులైనవారియన్ జట్టులో వారే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారి కంపెనీ, తెనాలి రామవిలాససభా; ఏలూరు మోతేవారి కంపెనీ కొన్ని ముఖ్యమైనవి. ఇవి ప్రత్యేకంగా నటులకు వేతనాలిచ్చి పోషించిన సంస్థలు. నాటకకళకు చాలా దోహదమిచ్చారీ సంస్థాపకులు. మోతేవారికేమి, మైలవరంవారికేమి, జమీందార్లు! పాపం! భాగవతుల రాజగోపాలంగారు* తమ నిజమైన కళోపాసనతో గరీబైపోయినాడు. సరస్వత్యుపాసన చేసేటప్పటికి లక్ష్మి తొలగిపోయింది. ఆస్తి అంతా పోగొట్టుకొని దారిద్ర్యంలో తుదిదినాలు గడిపిన కళాప్రియుడు. కీర్తికాయుడు.

†ఈకంపెనీలప్రాపున కొందరు సుప్రసిద్ధాంధ్రనటులు తలలెత్తినారు. ♦బెజవాడలో మైలవరం రాజాగారి ప్రాపున వరలినవారిలో యడవల్లి సూర్యనారాయణ, సంజీవరావు, గురజ నాయుడుగార్లు ముఖ్యులు. సావిత్రి, ద్రౌపదీవస్త్రాపహరణాలలో వీరు అభినయిస్తూ నాటకం వేసినప్పుడు దూరాలనించీ అనగా దక్షిణం నెల్లూరు, పడమర హైదరాబాదు, తూర్పు విజయనగరంనించీ, ముందు టిక్కెట్లకు పైకం పంపి సీట్లు రిజర్వు చేసుకునేవారు ప్రేక్షకులు. ఆరోజున యేవో చిన్న క్లాసుతప్ప పైక్లాసుటిక్కెట్లు దొరకేవి కావు. సంజీవరావుగారి కీచు స్త్రీకంఠం ప్రేక్షకులను చాలా ఆనందపరిచేది. కాని జగ్గరాజుగారితో ఈయనను పోల్చడానికి వీలులేదు. అంతతో ఈయనను నిరసించటం

---

* ఆయన ద్రవ్యం తిని తుదిదినాల్లో ఆయనను కళ్ళచూడని మిత్రులిప్పటికీ తల యెత్తుకుని తిరుగుతున్నారు. పాపము శాంతించుగాక! తలుచుకొని ఎప్పుడైనా ఒక్క అశ్రుబిందువు వదలి పాపవిముక్తులు కమ్మని నావిన్నపం!

† ఈ కాలంలో బందరులోకూడా యీ కంపెనీల అభినివేశం చాలా ఉండేది. ముత్తరాజు సుబ్బారావుగారు కాలేజీలో అధ్యాపకుడిగా ఉండి తులాభారేత్యాది నాటకాలను వ్రాసి కొందరు నటకులను తయారుచేసి, నాటకకళకు దోహదం చేసినాడు. కోట ఆంజనేయులు మొదలైనవాళ్ళు ఈయనక్రింద తర్ఫీతైనారు.

♦ అప్పట్లో రాజమండ్రి కంపెనీలు గయోపాఖ్యాన, ప్రసన్నయాదవాలు చాలా హృదయంగమంగా అభినయించేవారు. వీరిలో అంకరాజు రామారావుగారు శ్రీకృష్ణుడి పాత్ర చాలా చక్కగా అభినయించి కంపెనీకీ, నాటకానికీ ప్రశస్తి తెచ్చినాడు. ఈ రెండు నాటకాలూ కొన్నేళ్లు ఆంధ్రదేశం అన్నిమూలలలోనూ అభినయిస్తూ ఉండేవారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాదు సుమా! జగ్గరాజుగారు సహజమైన స్త్రీపాత్రకు కావలసిన లక్షణాలు యెక్కువగా కలవాడు. అభినయంకూడా చాలా సహజంగా ఉండేది. పాతివ్రత్య ప్రదర్శనంలో జగ్గరాజుగారికి చాలాదూరంలో ఉంటాడు సంజీవరావుగారు.

యడవల్లి నిజమైన, సహజమైన రాజఠీవిగలవాడు ఆయనకు శిరఃకంపం మంచికీ చెడుకుకూడా వచ్చేది. అది వదిలి పెడితే మంచి నటుడనే చెప్పవలె. హిరణ్యావేత్రం బహుమతి పొందినాడు. దుష్యంతుడు పాత్రధరించి ఏనుగుతోపాటు "అనాఘ్రాతం పుష్పం" మొదలైన శ్లోకా లభినయిస్తూ ఉంటే హృదయంగమంగానే ఉండేది. తర్వాత ఈయన సినిమాలో కూడా అభినయించాడు. ద్రౌపదీవస్త్రాపహరణంలో దుర్యోధనుడుపాత్ర ధరించి నటించినాడు. బాగానే ఉన్నదనవచ్చు.

ఇక గురజనాయుడుగా♦ రనటమేగాని ఈయన అసలు పేరు చాలా మంది ఎరుగరు. ఈయన యముడు, భీముడు పాత్రలలో ఆరితేరినవాడు. నాయుడుగారి పాత్రధారణం చూచినవారది యెన్నటికీ మరవరు. ఏలూరులో ఆరితేరినవారిలో ఎన్నదగినవారు ముంజులూరు కృష్ణారావు కొచ్చర్లకోట రంగారావుగార్లు. *కృష్ణారావుగారు (మరణము 1944) సహజంగా ప్రతిభగల నటుడు. ఆయన ప్రతాపరుద్రీయంలో పిచ్చివాడుగాచేసే అభినయం ప్రతిభావంతం. ఈయనకు రాయలసీమలో సన్మానం చేసినారు. నిజంగా దానికి దగినవ్యక్తి. రంగారావుగారు హాస్యపాత్రలకు తప్ప భావపూర్ణమైనవాని కంతగా ఒప్పడు. రంగూన్‌రౌడీ, మధుసేవ మొదలైనవానిలో త్రాగుబోతువాడుగా బాగా అభినయించినాడు. ఈయనకూడా "సినిమాయాక్టరు" అనిపించుకున్నాడు. తెనాలి

♦ ఇప్పుడు అందరిచేతా మెప్పుపొందుతున్న వేమూరి గగ్గయ్య అభినయం చాలా వరకు ఈయన అనుకరణమే.

* ఈయనది స్వగ్రామం బందరు. అక్కడి రాయల్ థియేటరులో మొదటి సభ్యుడు. వివిధ పాత్రధారణం సమర్థతతో నిర్వహించగల సమర్థుడు.

(ఆంధ్రపత్రిక 16-7-44)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామవిలాససభవారి నటబృందం పండిత నటులూ, సహజనటులూ కలిసినది. దీనిలో ఉన్న పేర్లు కొన్ని చెబితే పాఠకులకు తెలుస్తుంది. *"స్థానం" ముఖ్య స్త్రీపాత్రధారి. ఆంధ్రదేశంలో నిజంగా స్త్రీపాత్రాన్ని ప్రతిభతో, వివేచనతో, పాత్రానుకూలాభినయంతో చేయగల సమర్థులు ఈయనతో ముగ్గురు మాత్రమే అని చెప్పవలె. నేను చెప్పే కాలాని కింకా ఒక్క సురభికంపెనీలో తప్ప స్త్రీలు స్త్రీపాత్రలను ధరించే కాలం రాలేదు. స్త్రీలు స్త్రీపాత్రలను ధరించి బాగా అభినయించా రనిపించుకోటంలో గొప్పేమీ లేదని కొందరనుకుంటారు. కాని అది నిజంకాదు. తన్మయత్వంపొంది పాత్రను పాడుచేయటానికి వీలున్నది. తాను స్త్రీనని జ్ఞానం ఒకప్పుడు నటనాని కభ్యంతరం కలగజేస్తుంది. "నటి" అనేమాట అనుకరణంగా వారికీ కొంత వర్తించదు.

స్త్రీ వేషంలో స్థానం

స్త్రీపాత్రధారులలో స్త్రీలను వదిలితే, స్థానం, జగ్గరాజు, సంజీవరావుగార్లు వినుతికెక్కిన ప్రతిభాశాలురు. స్థానం నరసింహారావు (1901లో జననం) ఆంధ్రనటులలో విశిష్ట స్థానాన్ని ఆక్రమించుకున్నాడు. పై

* శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తమ నాటకోపన్యాసాలలో ఈవిషయం కూలంకషంగా విమర్శించినాడు. వారుకూడా రెండుపక్షాలూ చర్చించి స్థానంవారికే సర్టిఫికేటు నిచ్చినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామవిలాస సభాద్వారాన అనేకస్థలాలలో అనేకప్రదర్శనాలలో పాల్గొని 26 సంవత్సరాలు తమఅపూర్వ అభినయకౌశల్యాన్ని చూపినారు. ఆంధ్ర రసికుల మన్ననల్ని పొంది అనేక స్థలాల్లో సమ్మానాలను* గ్రహించి నారు. నరసాపురంలో వచ్చిన, 'నటకావతంస' అనే బిరుదు ఆయన యందు అన్వర్థనామమైనది. హరీంద్రనాథ చట్టోపాధ్యాయుడు సత్య వేషాన్నెలా మెచ్చినాడో చూడండి.

"I cought in your voice, the movements of your feet and the little tricks of your head-jerks the fire of genevne genius, I loved most of all the reticence in your acting the quiet control, how few actors understand the value of pause."

తన రంగస్థల అనుభవాల్ని గుచ్చిఎత్తుతూ పలుచోట్ల అనేక ఉపన్యాసాలుకూడా ఇచ్చి ఆంధ్ర రంగస్థలాభ్యుదయానికి తోడ్పడి నాడు స్థానం!

స్థానంవారు చిత్రాంగి, దేవదేవి, పాత్రలను ధరించి చేసేఅభి నయము అతిప్రమానం. కాని ఆయన పాతివ్రత్యం కావలసిన పాత్రి లకు పనికిరాడని చెప్పవచ్చు. కులుకుబెళుకులు కావలసిన పాత్రల కప్రతిమానుడు.♦

పాపం! స్త్రీలమీదే మోజుకలిగి, పురుషులను స్త్రీపాత్రలకు పిల వని సినిమాదినాలలోనూ, నాటకాలకన్న సినిమా ప్రదర్శనాల కెక్కువ ప్రాముఖ్యమిచ్చే కాలంలోనూ, నిజమైన ప్రతిభాశాలులైన నటులగతి, సినిమా కంపెనీలో చేరితే తప్ప మోక్షం లేకుండా ఉన్నది!

---

* ఏలూరు పౌరులు సమ్మానించి వీరికి 'బంగారుషీల్డునిస్తే' తిరిగి దానిని ఆంధ్ర నాటకకళాపరిషత్తుకు బహూకరించి ఏటేటా ఉత్తమనాటక ప్రదర్శనానికి 'రోలింగ్ షీల్డుగా' ఇయ్యడం ప్రశంసింప దగిన విషయం.

♦ "ముదుసలి రాజుయొక్క ముద్దుల చిత్రాంగి, మానవ జగత్తును మురిపించిన మోహిని, వీరరసాధి దేవతయగు చండిక, అభిమాన స్వరూపిణి సత్యాభామిని, ముఖ్యముగ ప్రణయాంబురాశి రోషనారి, మధురవాణి— ఈ పాత్రలన్నియు నీకై పుట్టినవి..... వలపు బులుపులతో నడక ఒదుపులలో నగవు సొగసులలో, చూపుకోపులలో గణికజాతికే నీవొరవడివికద !"

—విజ్ఞాన పరిషత్తు, బందరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థానం నరసింహారావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫొటోగ్రాఫు, గ్రామొఫోను, సినిమా ఈమూడూవచ్చి, చిత్రకళలకు దెబ్బతగిలినది! దీనికికాలమే ఉత్తరవాది.* ప్రకృతిశాస్త్రప్రోద్బలంకల దినాలలో జీవాలకన్న నిర్జీవాల ప్రభ వెలిగిపోవటంలో ఆశ్చర్య మేమున్నది? యుద్ధమంటే శౌర్యంకావాలా? పరాక్రమం కావాలా? మోటారు టాంకులు, విమానాలు, పెట్రోలు, ఎవరికి ఎక్కువగాఉంటే వారు గెలవటం! అంతే! మనిషిని మనిషి ఎదుర్కొని శౌర్యంచూపి, యుద్ధకౌశలంతో జయించే రోజులుకావివి. ఈ పరిస్థితులే సర్వ మానవ కార్యాలలోనూ అనువృత్తాలైనవి! తుదకు రాఘవాచారివంటి వాడు సినీమాకంపెనీల నాశ్రయించవలసి వచ్చినది!

స్థానాన్ని వదిలితే, గోవిందరాజుల వెంకట సుబ్బారావు, మాధవపెద్ది వెంకట్రామయ్య, పిల్లలమర్రి సుందరరామయ్య, ఏలేశ్వరపు కుటుంబశాస్త్రి, డెందుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, పెద్దిభొట్ల వెంకట చలపతిరావు, నండూరు శేషాచార్యులు, అంజి♦గార్ల పేర్లు జగద్విఖ్యాతాలు. వీళ్ళందరూకూడా సహజంగా నటనశక్తిగల్గి, విద్యార్థిదశల్లో నుంచీ కూడాకళను సాధించిన నటతపస్వులు! వీరందరూ కలిసి నటిస్తూ ఉంటే "దేవానాం కాంతం చాక్షుషం క్రతు"వుగా ఉండేది! అప్పట్లోపౌరాణిక చారిత్రక నాటకాలమీద అభిరుచి యెక్కువగా ఉండేది. సాంఘిక నాటకం అంటే క్వాచిత్కంగానూ ప్రహసనరూపంగా అప్పుడప్పుడూ!

గోవిందరాజుల వెంకటసుబ్బారావుగారిని‡ (1896 జననం)గూర్చి ఎంతచెప్పినాతక్కువే. ఆయన యుగంధర (పిచ్చి) బుస్సీ, గిరీశంపాత్రలు

---

* టాకీకళయందు రసోద్దీపనశక్తి యేవిధంగా లోపిస్తున్నదో, టాకీకంటె నాటకరంగ మెందుచేత రసవత్ప్రధానమైనదో, నేటిటాకీలలో వ్యాపారవాంఛ వలన ఆత్మోద్దీపనంకంటె ఇంద్రియతోషణమే యెలా లక్ష్యంగా ఉన్నదో, కళకు ఉండదగిన ప్రామాణ్యం యేమిటో విపులంగా సోదహరణంగా కజిన్సుపండితుడు వివరించినాడు.

——ఆంధ్రపత్రిక 2-10-40

♦ "అందరూ ఒకెత్తు మాస్టర్ అంజి ఒకెత్తు."

1934 భారతిలో ఈయన స్వీయచరిత్ర కొంత వ్రాసుకొనినాడు.

‡ "చిత్రకారుడై ఆహార్యనిర్మాణం చేయడంలో వెనకకు తిరిగి చూస్తాడు. విమర్శకుడై ఔచిత్యాన్ని, రసాన్ని, విమర్శకులు ఆహా అనేటట్టు, పాటిస్తాడు. పండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చారిత్రకాలై పోయినవి. ఆయన సినిమారంగానికెక్కి, ఎడారిలో పచ్చికబయలువలె ప్రకాశించినాడు. తెనుగువాళ్ళలోకూడా 'హాలీవుడ్డు' నటులవంటివారుఅల్పసంఖ్యాకులు ఉన్నారని ప్రపంచానికి చాటినాడు. దేశానికి కీర్తి తెచ్చినాడు. నటనం అతనిలో ఒక పిచ్చిఅయిపోయినది. అది చూపాలని బుద్ధిపుట్టినప్పుడు వృత్తిగిత్తి జ్ఞాపకమురాదు! తుదకు తన ఆరోగ్యాన్నికూడా మరుస్తాడు. ఇతనికి నటనం రెండో ప్రకృతి! ఇతని నటనంలో రమణీయత ఉన్నది! "క్షణాక్షణనవ్యత" ఉన్నది.



గోవిందరాజుల వేంకట సుబ్బారావు

పిల్లలమఱ్ఱి సుందరరామయ్య రసపిపాసి. అతని రౌద్రరసప్రదర్శనం అద్భుతం! పిల్లలు తల్లులను కౌగలించుకునేవారు. అంత భయంకరం! గొప్ప ప్రతిభ కలవాడు. అతనిది విజ్ఞానంతో కూడిన అభినయం. చాలా చిన్నతనంలో పరమేశ్వర సాన్నిధ్యాన్ని పొందినాడు. అతనికి నాట్యమంటే ఊపిరి పీల్చుకోటం వంటిది. అతని కంఠస్వరాన్ని పరమేశ్వరుడు రౌద్రరసంకోసమే ప్రసాదించినాడు! "వందే

శుద్ధై కవి హృదయాన్ని సమీపించి భావంలోని లాలిత్యాన్ని, గాంభీర్యాన్ని అందుకుని భావుకు జీవము పోస్తాడు. ...... తెలుగు నాగాణీలో సుబ్బారావు కళాజీవితం, యోగ్యతాముద్రను పొంది ఒకవిశిష్ట సాంప్రదాయాన్ని నిర్మించింది."

— తుమ్మలపల్లి సీతారామారావు, 'ఆంధ్రరాష్ట్రం' 28-2-1948

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాతరం గీతం" పాడుతూంటే యుద్ధంకోసం పిలిచినట్టే ఉండేది! కీర్తి కాయుడు! బొబ్బిలి, ప్రతాపరుద్రీయాభినయాలలో ఈయన ప్రతిభ స్థిరప్రజ్ఞ గలది. మాధవపెద్ది వెంకట్రామయ్య వల్లీఖాను, విజయరామ రాజు పాత్రలనూ, ఏలేశ్వరపు కుటుంబశాస్త్రి విద్యానాథుడిపాత్రా, వెందుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి చెకుముకిశాస్త్రిపాత్రను, పెద్దిభొట్ల చలపతిరావు హైదరుజంగు, పేరిగాడిపాత్రలూ ధరించి నటిస్తూ ఉంటే ఇప్పుడు సినిమాలో నటించే పాత్రలను తలుచుకోము. అట్టి కాలం మరల రాదు!

ఈ పేర్కొన్నవారుగాక చెదురువాటుగా వెనుకటితరంలోనూ, తర్వాతా అక్కడక్కడా కొందరున్నారు. నెల్లూరులో దొరస్వామయ్యంగారని ఉండేవాడు. ఈయన ఆకాలంలో చాలా సుప్రసిద్ధుడు. వేదం వెంకట్రాయశాస్త్రిగారి చేతిక్రింద తయారైన మనిషి. నెల్లూరికీ, ఆంధ్ర దేశానికీ కీర్తి తెచ్చిన నటుడు. శాకుంతలలో దుష్యంతు డీయన నటించినట్టు 'నభూతో నభవిష్యతి' అంటారు. నెల్లూరు నగరాజారావుగారు కూడా గొప్పనటులలో చేర్చవలసినవాడే! నరసరావుపేటలో వంగల ఆంజనేయులు, దాశరథి, బెల్లంకొండలు పేరుమ్రోగినారు. బెల్లంకొండ వంటి స్వతంత్రవృత్తి ఉన్నవాడైతే, దాశరథిగారు చాలా వృద్ధికివచ్చే వాడు. బెల్లంకొండవారి శ్రీకృష్ణుడు జగద్విదితుడే! ఈయన పద్యంచదవడంలో "పడుగుపేక" పద్ధతి చాలామందికి అంటువ్యాధి అయినది.

బలిజేపల్లి లక్ష్మీకాంతంగారు కవి, పండితుడు. ఈయన వ్రాసిన హరిశ్చంద్ర, ఉత్తమాంధ్రనాటకాలలోనిదని పాఠకులకు తెలుసు. మంచినిర్దుష్టమై, హృదయోత్సాహకరమైన రచన అలవడినదీయనకు. చిన్నప్పటి నించీ కూడా నాటకాలలో అభినయించినవ్యక్తి. ఇతను హరిశ్చంద్రలో నక్షత్రకపాత్రవేస్తే హరిప్రసాదరావుతోపాటు అభినయంలో "నీవా నేనా" అన్నట్టు ఉండేది. ఇతను బహునాటకాలను రచించినాడు. ఇప్పుడు సినిమారంగాల కెక్కే సినిమానాటకాలు వ్రాసినాడు! వానిలో అభినయించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దొరస్వామయ్యంగారినిగూర్చి అనేకమంది చాలా అద్భుతమైన నటనమంటూ ప్రశంసించినారు. పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారు అభినవ రామదాసు. ఈయన ఈపాత్రాభినయానికి మాత్రం ఆంధ్రదేశమంతా చాలా పేరుమ్రోగాడు. రాఘవాచార్యులుగారుకూడా రామదాసపాత్ర ధరిస్తాడు గాని ప్రేక్షకులు రెడ్డిగారికే యెక్కువ ఓట్లిస్తారు. ఈ ప్రకారంగా నెల్లూరు, నటకుల విషయములో చాలాపేరు మ్రోగినది. సింహపురీనాటక సమాజ మని చాలా ప్రసిద్ధిగా ఉండేది! ఘంటసాల రాధాకృష్ణయ్యగారీ నెల్లూరివారిలో నొకడే. పింగళి లక్ష్మీకాంతంగారు కూడ యీ విద్యలో సాధకుడే!

పారుపల్లి సుబ్బారావు, ద్వైత గోపాలం, సి. యస్. కృష్ణమాచార్యులు (సూళూరుపేట), మంగిపూడి కామేశ్వరరావు (విశాఖపట్నం), యరగుడిపాటి రామయోగి (నెల్లూరు), యస్. యం. కామాక్షిసుందరశాస్త్రి (మద్రాసు), యం. రామలింగశాస్త్రి మొదలగువారనేకు లున్నారు.* నెల్లూరులో చెంగారెడ్డి అనే మహానీయుడు షేక్స్పియరు నాటకాలను తానొక్కడేకంఠం మార్చి అన్నిపాత్రలను చదివి సభ్యులను మెప్పించేవాడు.



బళ్లారి రాఘవాచార్యులు

బళ్లారి రాఘవాచార్యులుగారిని గూర్చి, ఈయన విజ్ఞానాన్నిగూర్చి, ఖండాంతర విజ్ఞాన గ్రహణాన్నిగూర్చి, అభినయ సామర్థ్యాన్నిగూర్చి,

* ఈవిషయమై సమగ్రంగా తెలియగోరేవారు శ్రీ పురాణం సూరిశాస్త్రిగారి "నాట్యాంబుజం" చదవమని మనవి చేస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిభనుగూర్చీ, స్త్రీలే స్త్రీపాత్ర ధరించాలనే మొదలైన అభినివేశాలనుగూర్చీ, నాటక సినీమారంగాలమీద ఈయన చూపిన నటనా కౌశలాన్నిగూర్చీ, నాట్యంకొరకు ఈయనచేసిన సేవనుగూర్చీ, ఆంధ్ర దేశం బాగా తెలుసుకాబట్టి నేను ఎక్కువగాచెప్పను. ఈయనకూడా నిండుహాళ్ళను ఆకర్షించినాడు! ప్రతిభ చూపినాడు! కీర్తి నిపొందినాడు! విద్యాధికులు నాటకరంగంమీదికి రావటంలేదనే అపకీర్తిని పోగొట్టినాడు. వస్తే రంగం నైతికంగా అభివృద్ధి పొందుతుందనే ఆశ మొత్తం మీద పది సంవత్సరాల అనుభవంతో అడుగంటిందనుకుంటాను!

డి. వి. సుబ్బారావు

ఈయన రంగంమీద దాదాపు వింశతి వర్షాలు తమ ప్రోద్బలాన్ని చూపిన వ్యక్తి.*

డి. వి. సుబ్బారావుగారు♦ లక్ష్మణస్వామిగారి శిష్యకోటిలోని వాడు. ఈయన వెనుకటి తరం వారిలో ఉపజ్ఞగల నటులలో మిగిలిన చెయ్యి. పెద్దవాడైనా ఇప్పటికీ వెనుకటి చిత్రసళీయాదులను రక్తికట్టేటట్టు నటించగల సమర్థుడు. హరిశ్చంద్ర వేషాన్ని నిర్వహించడములో హరిప్రసాదరావుతో సమానమైన చేయి అనిపించుకున్నాడు. చాలాదినాలు సినిమా రంగములోకి దిగకుండా ఉన్నాడు.

---

* ఆంగ్లనాటక నటనంలోకూడా చాలాప్రఖ్యాతి పొందినాడు. ధర్మవరం కృష్ణమాచార్యులుగారి మేనల్లుడని ప్రతీతి. ఈయన "సరిపడని సంగతులు" మొదలైనసాంఘిక నాటకాలనుకూడా రచించి నటించినాడు. ఆంధ్రుల్ని దుఃఖంలోముంచి నిర్గమించినాడు.

♦ ఈమధ్య "వింధ్యరాణి" అనే నాటకంలో పాత్రధారణం చేసి కొంత దేశసంచారం చేసినాడు. బందరు పౌరులు ఈయనను సమ్మానించి బిరుదునిచ్చారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని ఇటీవలే "వింధ్యరాణి" లోనటించి పొరపాటున అక్కడ అడుగు పెట్టినా డనిపించుకున్నాడు. అదే నాటకం స్టేజిమీదఆడి మెప్పు వహించినాడుమరి! నాటకరంగానికీ సినిమారంగానికీ తేడా అక్కడే ఉన్నది! ‡

నాటక రచన:

ఈ సందర్భంలో ఒక్క విషయం చెప్పి యీ భాగాన్ని విరమిస్తాను. ఇప్పుడు సారసత్వంలో వ్రాయబడిన నాటకాలన్నీ ప్రదర్శనార్హాలా అంటే అన్నీ కావని చెప్పవలసివస్తుంది. ఇప్పు డందులో వెనకటి చిత్రనళీయాదులమీద అభిరుచి పోయినది. ప్రసన్నయాదవాదులు దాదాపు అదృశ్యాలైనవి. పాండవవిజయాదులు ఇంకా అక్కడక్కడా కొంచెం ఉన్నామంటున్నవి. ముఖ్యకారణం వీనిని భావగుంఫితాలుగా నటించటం చాలా కష్టం. అందుచేత నటులూ, ప్రేక్షకులుకూడా చిల్లరనాటకాలమీద పడినారు. ఉన్నత నైతికాదర్శం తగ్గి, ప్రతిదిన ప్రజాజీవనంమీదికి ప్రజలబుద్ధి పోతున్నందున కవులకూ, నటులకూ అదే ఉపాదేయమై పోయినది. ఇంకా పౌరాణికాలకు బొత్తుగా ఆదరం తగ్గలేదు. ఇది కాలాన్నిబట్టి సమంజసమే! పూర్వాచారపరాయణులు దుఃఖింప పనిలేదు! వెనుకటి దినాలలో ఈ కంపెనీలను ఆశ్రయించుకుని నాటకకర్త లుండేవాళ్ళు. అట్టి వారిలో బెజవాడలో మల్లాది అచ్యుతరామశాస్త్రి, శ్రీరాముల సచ్చిదానందశాస్త్రి, కాశీనాథుని వీరమల్లయ్య, సోమరాజు రామానుజరావు, మొదలైనవారు ఎన్నదగినవారు. కంపెనీలో నటించేవారి అభిరుచినిబట్టి వారు ఎట్టి నాటకం కావాలంటే పాటల

---

‡ "రాయలసీమఅంటే నటకులకు ప్రసిద్ధి. బళ్ళారిలో మాత్రమే కాక కర్నూలు కడప అనంతపురములలో బహుప్రసిద్ధ నటకులుండిరి. ఉన్నారు. ...... నిజాం రాష్ట్రములో చాలా నాటకకంపెనీలు ఉండేవి. కాని అవి అంతప్రసిద్ధి పొందినవి కావు....... సికిందరాబాదులో జగదీశ నాట్యమండలి కలదు... ఈ నాట్యమండలికి ముఖ్యుడు శ్రీ బుచ్చయ్యగారు... అభినయశక్తి వీరిలో మూర్తీభవించినది."

—గోలకొండ పత్రిక 5-11-42.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోనూ, పద్యాలతోనూ వ్రాసియిచ్చేవారు వీరు. వీరంతా కూడా నాటకరచనలో గట్టివారే! కాని వీరి నాటకాలు ఉత్తమకక్ష్యకు చెందినవి అనడానికి వీలులేదు. నాటకాన్ని అనేక దృక్పథాలనుంచి చూడవచ్చు. సారస్వతంగా, ప్రదర్శనార్థంగా, భావపూర్ణంగా, పాత్రపోషకంగా, ఈవిధంగా ఒక్కొక్కటి ఒక్కొక్కగుణం గలిగి ఉంటుంది. ఇటీవల *సచ్చిదానందశాస్త్రిగారు "లలిత" అనే పేరుతో సనాతనాచార పోషకమైన నాటకాన్ని ఒకదానిని రచించినాడు. చాలా బాగున్నది.♦ వీరేగాక మహాకవి ‡కాళ్ళకూరి నారాయణరావు గారు 'వరవిక్రయచింతామణ్యాదులనూ,' కాళ్ళకూరి సాంబశివరావుగారు "రంగరాయ కదన సమవాకారము" అనే పేరుతో బొబ్బిలినీ, యీవిధంగా కొందరు రచించినారు. ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారి 'రసపుత్రవిజయం' చాలా పేరుమ్రోగినది. ద్రోణంరాజు సీతారామా రావుగారనే ఆయన రాత్రైక ప్రబంధరచనా ధురీణుడు; సాయం కాలం యేదైనా చిత్తైకాగ్ర్యానికి సదుపాయం చేసి ఫలానా నాటకం కావాలె నని చెప్తే తెల్లవారేటప్పటి కొక నాటకం తయారయ్యేది. పట్టిక చూస్తే 1921 సంవత్సరానికి పూర్వం 32 నాటకాలు దాదాపు వ్రాసినట్టు కనపడుతున్నది. ఇన్నినాటకాలు వ్రాసిన వారు చాలాతక్కువ. వీనిలో ఒక్కదాన్నికూడా ఇప్పుడెవ్వరూ ప్రదర్శించటంలేదు! చూచేవారుకూడా లేరు! చేతపూడి భగవంతరావు గారు 'మనుసంభవం' 'రుక్మాంగద' మొదలైన అనేక నాటకాలు రచించినాడు.† ఈవిధంగా ఒకటిరెండు చొప్పున నాటకాలు రచించిన

* 'బృంద' అనే ఒక భక్తిప్రధానమైన నాటకాన్నికూడా వ్రాసినాడు.

♦ ఈయన సినిమాకు సంభాషణలు వ్రాసిపెట్టున్నా డిటీవల.

‡ ఈయన కాకినాడనుంచి మనోరంజని అనే మాసపత్రిక 1910లో స్థాపించి సారస్వతసేవ చేసినాడు.

† ఈయన సంగీతగ్రంథాలుకూడా వ్రాసినాడు. "కవిమిత్రము" ని అర్థానుస్వార శకటరేఫలుగల మాటలపట్టిక ఒకటి తయారు చేసినాడు.

శృంగారకవి సర్వారాయుడుగారు ఇంటిపేరును సార్థకం చేసుకున్న మంచి వ్రాయసగాడు. ఈయన యెంతకవో అంత వైయాకరణి. శ్రీరాం వీరబ్రహ్మంగారనే బందరువాస్తవ్యుడు చాలా నాటకాలూ, కొన్ని ప్రబంధాలుకూడా రచించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారు లెక్కకుమిక్కిలిగా ఉన్నారు. శైల్యే వాఙ్మయాన్ని పరిశీలిస్తే, బద్దిరెడ్డి కోటేశ్వరరావుగారనే ఆయనకూడా సీతారామరావు గారిని మించిపోయినట్టు కనపడుతున్నది. పూర్వం "నాటకాంతంహి సాహిత్య" మనేవారు. ఇప్పుడో "నాటకాది సాహిత్యం" అనవచ్చు.♦ కొంచెం గణాలు తెలిసి పద్యం వ్రాయగలవారంతా నాటకరచయితలే. ఈ విధముగా నాటక నవలారచనలు మిక్కిలి విరివిగా సాగినవి.

ఇప్పు డీసందర్భంలో ఒక నూతనవిషయం వచ్చినది. ఇవి మత కుల కషుదినాలు. అందుచేత మతాలకూ, కులాలకూ అంతఃకల హాలు. "ప్రతాపరుద్రీయ" ప్రదర్శనం, "శివాజీ" ప్రదర్శనం కొన్ని ప్రాంతాలలో పనికిరావు. సారస్వతానికీ, చరిత్రకూ మతకులకషులకూ లంకెవెయ్యటం చాలా విచారకరం. సారస్వతాన్ని కులకషుల దృష్టితో పరిశీలించి, కథలో యిలా ఉండకూడదనటంకంటె విచారకర మైన విషయం ఉంటుందా? నాటకకర్త వెనక చరిత్రను ఊతగా పెట్టు కొని చిల్లర విషయాలలో అనేక మార్పులు చేస్తాడు. పురాణ కథలను ప్రబంధ కర్తలు కావ్యానికి అనుగుణంగా మార్చలేదూ? "రోషనార" నాటకం మొదట యెంత విరివిగా ప్రదర్శింపబడేదో తర్వాత యీకార ణాలచేత ప్రదర్శన బాహ్యమైనది. ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారి "రసపుత్ర విజయం" కూడా ఇంతే! ఇది ఒక విచిత్ర సన్నివేశం. ఈనిషే ధం హిందూకథలకు లేదు. ఏల? హిందువులే హిందువులనే తిట్టుకుంటు న్నారు కాబట్టి. "మొగుడు ముండా అంటే ముష్టికి వచ్చినవారంతా ముండా అన్నారట." ఏనాడు వీరేశలింగముగారు హిందూమత నిరస నం ప్రారంభించినారో, అప్పటినుంచీ ప్రతిఅప్రయోజకునికీ, నీచాచార

♦ "ఇప్పుడు చాలామంది దృష్టి 'నాటక రచనాంతం పాండిత్యం' అనే దారిలో పడింది...ఇప్పటి లోకంలో చాలామందికి దేవుళ్లమీదా పురాణాలమీద నమ్మకం తగ్గడంవల్ల, అలాంటి నాటకాలెంతటి మంచివైనా వెకటిస్తున్నాయి.

—సువ్వారి సూర్యనారాయణమూర్తి, ప్రబుద్ధాంధ్ర-డిసెంబరు, 1934.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

వర్తికీ, ఉచ్ఛృంఖల వృత్తికీ, వ్యభిచారికీ, నిరసన కేంద్రమై పోయినది. ఏసినిమా అయినా చూడండి! హింసాధర్మ నిరసనం కొంచెమో గొప్పో తప్పకుండా ఉంటుంది. సినిమాలువచ్చి ధర్మప్రత్యయానికి చాలా దెబ్బకొట్టినవి అనవలె.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీథులు

5

ఆంధ్రోద్యమం

వక్తృత్వము : దేశాభిమాన కవిత్వము :

వెనుక కొండ వెంకటరత్నంగారి వక్తృత్వాన్ని గూర్చి ముచ్చటించినాను. అది ప్రతివాడూ చెయ్యలేని అద్భుతకార్యం. కాని వ్రాతమూలంగా గాని ఉపన్యాసమూలంగాగాని ప్రజల్లో ప్రచారం చెయ్యవలెనంటేనూ, విషయాలనుగూర్చి వారికి తెలుపవలెనంటేనూ సంభాషణకు దగ్గరగా ఉన్న శైలి వ్రాయవలెను; మాట్లాడవలెను.

ఈశతాబ్ద ప్రథమ దశవర్షాలలో అట్టి అవసరం కలిగినది. వెనుక బంగాళా విభజనాందోళనాన్ని గూర్చి, అది జాతీయోద్యమంగా ఎలా పరిణమించినదీ మనవిచేసినాను. ఆజాతీయోద్యమకాలంలో బందరునుంచి ఒక వ్యక్తి బంగాళాదేశం వెళ్ళి అక్కడి పరిస్థితులను చూచేటప్పటికి, ఆఉద్రేకం సరియైనదనీ, దానిని ఆంధ్రదేశంలో కూడా వ్యాపింప జేస్తే బాగుంటుందనీ, ఆయనకు తోచినది. ముట్నూరు కృష్ణారావుగారు ఎప్పుడైతే వారు ఆంధ్రదేశం రమ్మని ఆహ్వానం చేసినాడో, వెంటనే దానిని గ్రహించినారువారు. ఆయనతో బిపిన్ చంద్రపాల్ గారు తదాందోళనా ప్రచారంకోసం దక్షిణదేశం * వచ్చినారు. అది 1907 సంవత్సరం.

---

* నేను బందరులో చదువుకుంటూ ఉండేవాడను. పాల్ గారు బందరు వచ్చినప్పటి దృశ్యం ఎన్నడూ మరవను. పట్టణమంతా పని స్తంభించిపోయినది. యావత్పట్టణం పాల్ గారి ఊరేగింపుతో ఉన్నది. విద్యార్థులు పాఠశాలలకు పోలేదు. సభలకు హాజరు కావటం! నేను వందేమాతర గీతమూ, కేకా, కూడా మొదటిమారు అప్పుడే విన్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అదివరకే కృష్ణాజిల్లా సంఘం అక్కడ స్థాపింపబడి ఉండటంచేతా, ఉద్యమాన్ని నడిపింపగల సమర్థులగు పెద్దలంతా అక్కడ ఉండటంచేతా, ఉద్యమానికి బందరు కేంద్రమైన పాల్‌గారు ఆంధ్రదేశంలో ఇతరత్రాకూడా పోయి ప్రచారం చేసినా, అది బందరులో జరిగినంత తీవ్రంగా ఇతరత్రా జరగలేదు. కొన్నాళ్ళు బందరు ఆంధ్రదేశానికి ప్రచారకేంద్ర మైనది. ఆయన రగిలించిపోయిన అగ్ని ఆంధ్రయువకులు అందుకుని ప్రచారానికి వైశాల్యం కల్పించినారు. దీనికి తెనుగు వక్తృత్వం అవసరమైనది. 'డిమాండు సప్లైలు' అన్యోన్యాశ్రయాలు కాబట్టి డిమాండు వచ్చేటప్పటికి యువకులు సప్లయి అయినారు.

ఒక్కమారు వారిపేర్లు చెప్పితే పాఠకులు "వీరు చిరపరిచితులైన పెద్దలేనే" అని ఆశ్చర్యపడతారు. "మానముద్రాలంకారుడై"న ముట్నూరి కృష్ణరావుగారు అంతశ్శక్తి సప్లయిచేసేవాడు. ఆయనతోడు చిట్టా సుందరరామయ్యగారు నివురుకప్పిన నిప్పుగా ఊహలిచ్చేవాడు. కోపల్లె హనుమంతరావుగారూ, పట్టాభిగారూ, ఆఊహల మీద హర్మ్యాలు నిర్మించేవారు. కొండా వెంకటప్పయ్యగారు సలహాదారుగా ఉండేవారు. చిల్లరిగె శ్రీనివాసరావు, * అవటపల్లి నారాయణరావు వగైరాలు పత్రికలలో వ్రాసేవారు. ♦ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, బోడి నారాయణరావు, చెరుకువాడ నరసింహం, కవుతా శ్రీరామశాస్త్రిగార్లు ప్రచారం చేసేవారు. కోన సీతారామరావు, ఉన్నవ లక్ష్మీనారాయణగార్లు ప్రచ్ఛన్నంగాఉండి మంచి ఊతయిచ్చేవారు. చెన్నాప్రగడ భానుమూర్తిగారు మొదలైనవారు దేశభక్తి కవిత్వం వ్రాసి హృదయాలలో ఉద్రేకం జనింప చేసేవారు.§

---

* 'కార్మిక పత్రిక' అనే వారపత్రిక 1925లో స్థాపించి రంగూన్‌లో కృషిసల్పాడు.

♦ శ్రీనివాసరావుగారు పులిందాసుశీలము, ఆంధ్రదేశపుచరిత్ర మొదలైన గ్రంథాలు కూడా రచించినాడు.

§ వీరిలో పట్టాభిగారూ, భానుమూర్తిగారూ మాకు నోబిల్ కాలేజిలో గురువులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్ర జాతీయ కళాశాల:

అప్పటి ఉత్సాహముయొక్క ఫలమే బందరులోఉన్న ఆంధ్ర జాతీయకళాశాల. ఆంధ్రదేశములో అప్పటనుంచీ అవిచ్ఛిన్నముగా జరుగుతూ కాలానుసారంగా నడుస్తున్నదీ ఒక్కసంస్థ! కృష్ణాపత్రికా,* జాతీయకళాశాలా అన్నాచెల్లెళ్లనవచ్చు! రెంటికీ పునాది పురుషులొక్కరే! ఈకళాశాల చేసినపనిఅంతా మనకక్కరలేదుగాని దీనితో ఆంధ్రదేశంలో కొందరు వ్యక్తులకు సంబంధం ఉన్నదనటం మనకు కావలసినది. ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కోలవెన్ను రామకోటేశ్వరరావు, విశ్వనాథ సత్యనారాయణ, అడివి బాపిరాజు, కాటూరు వెంకటేశ్వరరావు మొదలైనవారు ఎప్పుడో ఒకప్పుడాసంస్థతో సంబంధం కలిగిఉన్నారు.

ఈ సంస్థ అనేకులకు, డ్రైవర్లుగా, వడ్రంగులుగా, వాచిరిపేరర్లుగా ఇంకా ఇతరవిధాలుగా స్వతంత్రజీవనం చేసుకోగలశక్తి కలిగించినది. జాతీయభావాన్ని ఆంధ్రదేశంలో పెంపొందించటంలో ఈసంస్థ చేసినంత పని యేదీ చెయ్యలేదు. గోపాలరెడ్డిగారివంటి దేశభక్తుడినీ, రాజ్యతంత్రవేత్తనూ, పాలనాకుశలుడినీ, విజ్ఞానవంతుడినీ, తయారుచేసినది. శంభుప్రసాదుగారివంటి పత్రికాసంపాదకుడిని తయారుచేసినది. వీటన్నిటికంటె ఒక్కవిశేషమున్నది. ఈసంస్థలోనికి బెంగాలునుంచి ప్రమోద ఛటర్జీ అనే చిత్రకారుడిని పిలపించినారు. ఆయన గొప్ప చిత్రకళాకుశలుడు. ఇప్పుడాంధ్రదేశంలోఉన్న చిత్రకారులు, అనగా అడివిబాపిరాజువంటి◆ వారంతా ఆయనకు సాక్షాత్తుగాగాని, పరంపరగాగాని శిష్య

---

* 1902 లో శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులు, దాసు నారాయణరావుల సంపాదకత్వాన పక్షపత్రికగా బయలుదేరినది. తర్వాత వారపత్రిక అయినది, ముట్నూరి వారి చేతులలో పడినది.

◆ బాపిరాజుయెంకిపాటలకేమి, కిన్నెరసానిపాటలకేమి, మధుకలశానికేమి, తన గోధూళికేమి, వ్రాసినచిత్రాలుకూడా, నవ్యసాహిత్యాలంకారాలే! ఇందులో ఈయన అప్రతిమానుడు. రెండు లలితకళల్లోకూడా సమానపరిజ్ఞగల ప్రతిభాశాలి. గుంటూరులో ఉండి కొందరు యువకుల్ని చిత్రకళలో తరఫీదు చేసినాడు, కళాపీఠమనే పేరు పెట్టుకొని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోటలో వారనిఅనవచ్చు. ఈచిత్రకళకూడా సాహిత్యానికి అను బంధమే!*

జాతీయ భావంతో, జాతీయ విద్యోద్యమం రేకెత్తినతర్వాతా అంతకుముందూ ప్రచ్ఛన్నంగాఉన్న ఆంధ్ర వ్యక్తిత్వం బయటికివచ్చి ఆంధ్రోద్యమంగా పరిణమించినది. కాని ఒక్కమార్పు జరిగినది. బందరులో పుట్టిన జాతీయోద్యమబీజం గుంటూరుదాకా వేళ్ళుపాకి ఆంధ్రోద్యమంగా పరిణమించినది. ఈ సందర్భంలో ♦జొన్నవిత్తుల గురునాథంగారు చిరస్మరణీయులు. దీనికి కారణం ఒకటుంది. కొండా వెంకటప్పయ్యగారు బందరునుంచి గుంటూరుకు బసమార్చినాడు. ఈ ఆంధ్రోద్యమ మనేఅంటుకు దోహదం చేసినాడు. ఈఉద్యమానికికూడా వెనకటివారే మూలస్తంభాలు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆందోళన మొదలైనది. ప్రథమాంధ్ర మహాసభ బాపట్లలో జరిగినది.‡

న్యాపతి సుబ్బారావు, ముట్నూరి ఆదినారాయణయ్య, కొండా వెంకటప్పయ్య, శెడింబి హనుమంతరావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, మోచర్ల రామచంద్రారావు, డాక్టరు లక్ష్మీపతి మొదలైన మహామహులున్నారా సభలో.

---

* ఇంతేగాక రాజమండ్రిలో దామెర్ల (1897-1925) రామారావనే ఒకప్రతిభాశాలి ప్రత్యేకచిత్ర కళాకౌశలాన్ని సృష్టించి తదనుసారంగా తాను చిత్రించి కొందర్ని తరబీను చేసినాడు. ఈయన కొంతకాలంక్రింద రాజమండ్రికళాశాలకు ప్రిన్సిపాలుగా ఉండి గొప్ప చిత్రకారుడైన, ఓ. జే. కూల్డ్రేగారి శిష్యుడు. ఆంధ్రభారతీయ కళాపరిషత్తు అక్టోబరు 1923 లో స్థాపితమైనది.

♦ చాలా చిన్నవయస్సులో పరమపదించినాడు. భాషాప్రయుక్తరాష్ట్ర విభజన బీజం ఆయన బుర్రలో పుట్టినది.

‡ 1913 మే. బయ్యా నరసింహేశ్వరశర్మ ఇంగ్లీషులో అధ్యక్షోపన్యాస మిచ్చినాడు. ఆ సభాకాలంలో రైల్వేసమ్మెవచ్చి ప్రతినిధులకు చాలాకష్టంకలిగించినా, ఉత్సాహం యెంతమాత్రం తగ్గలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రోద్యమానికి సంబంధించిన అంకెలలో పట్టాభిగారు దిట్ట. జాతీయవిద్యా తర్కంలో కోపల్లె హనుమంతరావుగారు సమర్థుడు. వారిద్దరుకలిసి ఒక గ్రంథం వ్రాశారు. "Andhra Province—for and against" దానిపేరు. ఇది ఆంధ్రోద్యమానికే "భాషాభేషజం" వంటిది. అది చదివితే ప్రత్యేకాంధ్రరాష్ట్రావశ్యకత ఒప్పుకోవలసినదే! అప్పటి నుంచి ఏటేటా ఒకచోట ఆంధ్రమహాసభ జరిగి ఉద్యమప్రచారం చేసినది. అప్పుడు 2, 3 ఏండ్లలోనే రాష్ట్రంవస్తుందనే నమ్మకం ఉండేది. పెద్దది హిందూదేశ స్వరాజ్యోద్యమం! దానిలో అంతర్భూతం ఆంధ్రోద్యమం! రెండూ ఏకకాలవచ్ఛేదకంగా జరుగుతూ ఉండేవి.

తర్వాత ఆంధ్రులు విశ్వభారత సమస్యలో మునిగిపోయినారు. స్వార్థం వదిలివేసి గాంధిగారికి ప్రియశిష్యులైనారు. ఆంధ్రమహాసభ ప్రాభవ మడుగంటినది. తమిళుల బలం యెక్కువైనది. స్వరాజ్యంతో పాటు ఆంధ్రరాష్ట్రంకూడా వస్తుందని మన పెద్దలు ప్రజలకు నచ్చచెప్పినారు. కాంగ్రెసువారు తమవ్యవహారాలలో "ఆంధ్రరాష్ట్ర"న్నచ్చి పాలపీకను నోట్లోపెట్టి పిల్లవాడిని నిద్రబుచ్చినట్టు నిద్రబుచ్చినారు. స్వరాజ్యంకోసం ఒక్క యింగ్లాండును తృప్తిపరిస్తేచాలు! ఆంధ్రరాష్ట్రానికోసం యింగ్లాండును, కాంగ్రెసును, తమిళులను, గుజరాతీలనుకూడా తృప్తిపరచవలసివచ్చినది. స్వరాజ్యము వచ్చినదిగాని ఆంధ్రరాష్ట్రం మాత్రం వెనకపడింది! 1941 వ సంవత్సరం నవంబరులో, విశాఖపట్నములో జరిగిన ఆంధ్రమహాసభా, డిసెంబరులో చెన్నపట్నంలో జరిగిన ఆంధ్రవిజయోత్సవాలూ చాలా ప్రచారం చేసినవి. 1908 స్థితికి మళ్ళీ వచ్చినాము. దేశంలో కాంగ్రెసునాయకులంతా స్వరాజ్యసంపాదన మహాకార్యనిమగ్నులై కాంగ్రెసువారికి అనవసరంగా మనస్తాపం కలిగించకూడదనే ఉదారులైపోయినారు. రాష్ట్రంపట్ల ఉదాసీనులైపోయినారు. గుమ్మిడిదల సుబ్బారావు, పంద్రంగి కేశవరావు,* శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగార్ల గొంతెత్తి అరవడం యెవ్వరికీ వినపడలేదు.

* ఇతని సోదరుడు రామారావు "పుష్పకేళి" అనే మాసపత్రికపెట్టి 1925 లో సారస్వతసేవ చేసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారస్వతము :

ఇంతటితో యీ ఉపకంఠం చాలించి ఈ సంబంధమైన సారస్వతానికి వస్తాను. ఈ సందర్భంలో కృష్ణాపత్రిక చేసిన సేవకు విలువ లేదు. 'యంగుయిండియా' పత్రికను సహాయనిరాకరణోద్యమం రోజులలో ఎలా వేదం చదివేవారో, కృష్ణాపత్రిక నలా చదివేవారు. దుగ్గిరాల రామమూర్తి, చెన్నాప్రగడ భానుమూర్తి, క. భాస్కరరావు నాయుడు మొదలైనవారు కొన్ని గ్రంథాలు వ్రాసినారు. ఉద్యమం బెంగాల్‌నుంచి వచ్చినదికాబట్టి కొంత ఆ విజ్ఞానమే మనభాషలోనికి కూడా రావటం తటస్థించినది. దేశభక్తిని పురికొల్పటం అప్పటి వాఙ్మయంయొక్క పని.

అట్టి వ్రాతలన్నిటిలో పీష్వా నారాయణరావు, భానుమూర్తిగారి "భారతప్రదర్శనం" భాస్కరరావు నాయుడుగారి "ప్రఫుల్లముఖి" దుగ్గిరాల రామమూర్తిగారి "స్వాతంత్ర్యపరిదర్శనము" (Mills' Liberty) కొండిపర్తి వీరభద్రాచార్యులుగారి "భారతదర్పణము" మొదలైనవి ముఖ్యమైనవి. "ప్రఫుల్లముఖి" మంచిఉదాత్తంగా ప్రారంభమై దేశభక్తిస్ఫోరకమై వరలినది. దీనికే "దేవీచౌధురాణి" అని మరొక పేరు. రామమూర్తిగారి శైలి సజీవమైనది. చెప్పదలచిన విషయమును సమ్మెటదెబ్బలవలె చెప్పగల సమర్థుడు ఆయన. వీరభద్రాచార్యులు ఆధ్యాత్మచింతగలవాడు. తుదకు సన్యసించి సంఘసేవచేసినాడు.

ఇక భానుమూర్తిగారు§ (1868–1945) విద్యార్థుల చిత్తాలలో కలగజేసిన దేశభక్త్యుద్రేకము చాలాగొప్పది. "భారతధర్మదర్శనం" మిక్కిలి ఉత్తేజకరమైన గ్రంథము. సాంఘిక, ఆర్థిక, రాజకీయసమస్యలు దానిలో చక్కగా రసవంతంగా ఉగ్గడించబడినవి. "ఒక నూటర్క పది

---

§ చూ: ఉపేంద్రశర్మగారి వ్యాసము — భారతి, సెప్టెంబరు 1945.

భానుమూర్తిగారి కృతులు :- జయదేవ పద్మావతుల చరిత్రము, ఒకమహాపురుషుని చరిత్రము, బాలచంద్రచరిత్రము, పరమార్థతత్త్వసారము, సత్యహరిశ్చంద్ర చరిత్రము, దేవయానికథ, ప్రియదర్శిక (తెనుగుసేత), వదాన్యుని చరిత్రము మొదలైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెన్నాప్రగడ భానుమూర్తి

కైన లేమ వినవయ్యాతల్లి ముహోన్నద్దుల్గా", "ఆపద్ధర్మములుండవే శ్రుతులందద్వాపర ప్రారంభ కాలంబు దేశాపత్కాలముకంటె నెంతు గలదే" "ఇది యార్యావర్త ధర్మంబా కో!" అనే భాగాలు తార్కాణాలు. "భరత ఖండంబు చక్కని పాడియావు" అనే చిలకమర్తి వారి పద్యభావానికి సమాధానముగా ఈ క్రింది పద్యము చెప్పినాడు.

"దుగ్ధమదనమున దీనదీ గడుసుదనము
గాన తాపులు పోటులు కార్యమనక
తెగలన్నిటి నేకమౌలా గొనర్చి
నేర్పుతో తల్లి మొగజేప నేరవలయు"

1907_8 సంవత్సరములోనే ♦సహాయ నిరాకరణాన్ని ఈపద్యమూలముగా నిరూపించిన మహామహుడు భానుమూర్తి గారు. ఈయన భరతమాతను గూర్చి వ్రాసిన మాలికాస్తవము* సారస్వతములో "ప్రాత మెరుంగులుగా" వలె శాశ్వతముగా ఉండవలసినంత గొప్పది.

♦ ఓ. వై. శ్రీనారసామయ్యరుగారి ఆనందమఠమీ కాలానికే! అందులోదే వందేమాతరగీతం.

* "శరదభిరామచంద్రికలు చారువసంత సుమోత్కరంబులున్
సరసిజసౌరభంబు వెదజల్లెడు నేరువ కమ్మ తెమ్మెరల్
పరిమళముల్ దిగంతముల బర్వగ వీచెడు సంజపయ్యెరల్
సరఫలపుష్పసంతతుల భాసిలు రమ్యలతాద్రుమావళుల్
సరసరసాలపల్లవఫలంబులు మేసి యెలుంగులిచ్చెడున్
బరభృత కీరశారికలు పాడెను మత్త మధువ్రతంబులున్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధీగారికి పూర్వమే రాజకీయానికీ నైతికానికీ వంతెనగట్టిన వారు ముట్నూరి కృష్ణారావుగారు! గాంధీగారు నిర్మాణకార్యక్రమము ప్రారంభించనపుడు వీరందరూ* హరిజన సమస్యను తీర్మానించిన మహనీయులు! డాక్టరై సమస్త విషయాలలో అంకెలు జిహ్వాగ్రమందున్న సర్వతోముఖ ప్రతిభాశాలి పట్టాభిగారు!

శ్రీ గాంధీగారు న్యాయవాద వృత్తిని వదలమనకపూర్వం ఆంధ్రరాష్ట్రనిర్మాణం కోసం వృత్తిని వదలిన న్యాయవాదిధీరుడు కొండా వెంకటప్పయ్యగారు!

ఈయన కొంతకాలం 'ఆంధ్రోద్యమం'లోను కొంతకాలం 'భారత స్వరాజ్యోద్యమం' లోనూ దేశసేవ చేసినారు. ఒకమారు అఖిల భారత

ఖరకిరణుండదిని౯ బొదవి కాల్పకనుమబ్బులు గ్రొమ్మెఱుంగులన్
సురుచిరరత్నకాంతులును చూడ్కులకింపగు నింద్రచాపముల్
తరణికరంబులం ధరణి దాకగనీక తనర్చు సల్లకీ
సరళతమాలసాలపనసక్రముకామ్రపటీరకేతకీ
కురవకకింశుకాదికుజకుంజసమంచితకాననంబులున్
హరితతృణాగ్రముల్ మెసవి యంబరవీథిని గెంతి దాటుమేల్
హరిణచయంబు నృత్తసమయస్ఫుటపింఛములౌ మయూరముల్
సరసిజలక్ష్మి జెన్నెసగు సారసభృంగమరాళచక్రబం
ధురనినదంబులం బొదలు తోయరుహాకరముల్లసచ్ఛవి
స్ఫురదురువిద్రుమంబులును శుభ్రవినిర్మలమౌక్తికంబులున్
తరళతరంగమాలికల దద్దయు నొప్పెడు సాగరంబులున్
స్ఫుగదమలాంశుజాలములబొంపిరివోయెడు రత్నసానువుల్
పరగు గిరివ్రజం బమలవార్లహరీరమణీయవాహినుల్
ధరపై స్వర్గసౌఖ్యమిదు తల్లిగా! నీప్రజకెల్లకాలమున్"

"మతములసొచ్చినిల్లు జనమాన్యచరిత్రుల పుట్టినిల్లు న
ప్రతిమదయాశమాదిగుణరత్నసమృద్ధికి రోహణాద్రి శా
శ్వతనిరపాయ సౌఖ్యఫలభాసురవల్లికి నాలవాలమై
యతులవిభూతి బొల్తు విల సంబరా! నీసుతధన్యులుందురే!"

* వీరిలో భానుమూర్తి, భాస్కరరావునాయుడుగార్లు సర్కారు నౌకరిలో చేరి 'గవర్నమెంటు టాన్సులేటర్లు' అయినారు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొండా వెంకటప్పయ్య

కాంగ్రెసుసభ కధ్యక్షుడు అయినాడు. సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని అనేకమార్లు శ్రీకృష్ణ జన్మస్థానం అలంకరించినాడు. అఖిలభారత నాయకులలో ఒకడు ఇప్పటికిని వృద్ధులైనను శరీరదార్ఢ్యము లేకపోయినను దేశసేవకై జీవితమును వ్యయిస్తున్నాడు. 1943 వ సంవత్సరములో తటస్థించిన రాయలసీమ క్షామ సందర్భాన దూరదేశమునకు ధనార్జనమునకై పోయి ధనము సంపాదించి దానికి బీదజనుల కందజేయడంలోను, ఇతర విధాల సహాయపడుటలోను, స్వయంగా కష్టించినాడు; అందుకోసం కృతజ్ఞతను తెల్పుతూ, జూన్ 44 లో అనంతపురంలోఅఖండ సన్మానం చేసినారు ప్రజలు.

ఈవిధంగా జాతీయ సారస్వతం వచ్చిన తర్వాత సంఘ సంస్కారోద్యమం వెనుకకు పట్టినది. క్రొత్తనీరు పాతనీటిని కొట్టివేసినది. కాని సంస్కారమున్న చిత్తవృత్తులు కాబట్టి ఈజాతీయ బీజాలు ప్రజాహృదయాలలో నాటుకొనిపోయినవి. త్వరలోనే కందళించినవి. యువకులనేకులు గొప్ప వక్తలైపోయినారు. హరిసర్వోత్తమరావుగారూ, బోడి నారాయణరావుగారూ, కవుతా శ్రీరామశాస్త్రిగారూ చరిత్రాత్మకంగా జాతీయోపన్యాసాలిస్తూఉంటె వేలకువేలు ప్రజలు చీమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముట్నూరు కృష్ణరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిటుక్కుమనే శబ్దం కాకుండా వింటుండేవారు.♦

ఈవిధంగా మంచి రసవంతమైన శైలిలో ఉపన్యాసాలిచ్చే పద్ధతి యీకాలపు విశేషాలలో ఒకటి. సంఘసంస్కరణ దినాలలోకంటె యీకాలములో ఉపన్యాసకుల సంఖ్య యెక్కువై పోయినది. జాతీయకవిత్వం, వక్తృత్వం ఈకాలము సారస్వతానికిచ్చిన ప్రయోజనాలు.*

అప్పటికాలపు మహాపురుషు లిప్పటికీ ఉండి ఈ వక్తృత్వాన్నప్పుడప్పుడూ అవసరంవచ్చినప్పుడు ప్రసాదిస్తూనే ఉన్నారు. ముట్నూరు కృష్ణరావు వేదికపైన మూకుడల్లా వాచాలుడౌతాడు! అనర్గళధార! ఉదాత్త భావాలు! వేదాంతం సంసారానికి అన్వయింపచేసే ప్రతిభ! కృష్ణాపత్రికసంపాదకీయాలు చదివితే ఆయన ఉపన్యాసధోరణికూడా బోధపడుతుంది. నోరూ కలమూకూడా ఒక్కబిగిన బుద్ధివైభవంతో ఆడే ప్రజ్ఞావంతుడీయన.‡ ప్రవర్తనలో ప్రహ్లాదుడు! వంచినతలను ఆఫీసుకువెళ్ళేదాకా ఎత్తడు. వంకతేరి పొడుగాటి తోకగల తలగుడ్డ, గోచీ కుచ్చిళ్ళు కలిపి పట్టుకునే ఎడమచెయ్యి, గొడుగుపిడి చేతిలో పట్టుకొని కొస భుజానికి తాకేటట్టుగా పెట్టుకునే విన్యాసం, శిరఃకుంచనం. ఆలోచనామగ్నమైన ముఖం, చూస్తే ఆయన ప్రపంచంతో సంబంధంలేని ఒక, ఆధ్యాత్మిక వ్యక్తిగా తోస్తూ ఉండేది. ఈయన దృష్టులు అతి తీక్ష్ణాలు.†

♦ హరిసర్వోత్తమరావు నారాయణరావుగార్లపైన కేసు పెట్టినారు. సర్వోత్తమరావుగారి ఎం. ఏ. పట్టంపోయినది. అప్పటినించీ "ముద్రివేశన" దేశభక్తుడై జీవితమంతా దేశం కోసమే వినియోగించినాడు. 'స్వరాజ్' అనే వారపత్రికను 1912లో పెట్టినడిపినాడు.

* ఈ ఆంధ్రవక్తృత్వశక్తి సహాయనిరాకరణోద్యమంలో గొప్ప ఉన్నతికి వచ్చింది. ఆంధ్రరత్నంలో అది సంపూర్ణ పరిణామం పొందినది.

‡ సర్వవిషయాలలోనూ, సర్వశాస్త్రాలలోనూ సామాన్యజ్ఞానంతో కాక, కూలంకష పరిజ్ఞానంతో విమర్శించేవారు. గిరీశం చెప్పినట్లు కృష్ణారావుగారితో మాట్లాడటమే వారి సాహచర్యమే ఒక ఎడ్యుకేషన్. —భారతి జులై 45.

† రసాస్వాదనకు రెక్కలువిప్పి వెలార్చే విహంగమవ్యక్తి కృష్ణారావుగారు. రససిద్ధిని బడయడానికి విసువు లేకుండా అంచనాలు వేసే నవీకమూర్తి ...... భారతి 1936 ఏప్రిల్.

వీరికి సంతాననష్టం గలిగినందుకు ఆంధ్రదేశమంతా దుఃఖించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈయనకు సరిగా వ్యతిరేకం పట్టాభిగారు, (జననం 1880) ఆయన ఎంతమూకుడో యీయన అంత వాచాలుడు. ఎల్లప్పుడూ వాక్కు-జీవనదిగా ప్రవహిస్తూ ఉంటుంది. ఈయనకూడా ఆంధ్రాంగ్లాలలో అనర్గళంగా ఉపన్యాసం ఇయ్యగల సమర్థుడు. ఈయనబుఱ్ఱ ఎట్టిదో గాని దానిలో ప్రపంచమంతా ఉన్నది. ఈయన కుచుంబితవిషయ మంటూ లేదు. తర్కం సహజంగా వస్తుందీయనకు! వాదనలో యీయనను మించటం సులభసాధ్యం కాదు. గాంధిగారి తత్త్వానికీయన వ్యాఖ్యాత అయినాడు. మంచి వ్యావహారికాంధ్రం మాట్లాడు తాడు. హిందీలోకూడా ఉపన్యాస ధోరణి అలవాటుచేసి సిద్ధప్రజ్ఞుడై నాడు. అత్యంతమైన ప్రపంచ



పట్టాభి సీతారామయ్య

జ్ఞానంకలవాడు. ఈయన మాట్లాడుతూఉంటే క్లుప్తలేఖకులుకూడా వ్రాయటం కష్టమే! ఆంధ్రదేశ దురదృష్టంచేత అనేక సంవత్సరాలీయన కాంగ్రెసునాయకుడై ఆంధ్రదేశానికి ముఖ్యంగా కావలసిన రాష్ట్రోద్యమానికి దూరుడైనాడు. కాంగ్రెసు ప్రెసిడెంటైనా కాలేదు. కాని గొప్ప ఆంధ్రవక్తల్లో చేర్చదగినవాడు. ఒక్క గ్రాంధికత్వం వది లితే కొక్కొండ వారితో సమానుడనవచ్చు వక్తృత్వంలో.

చెరుకువాడ నరసింహం, అవటపల్లి నారాయణరావుగార్లు న్నారు. వీరిలో నరసింహంగారు ఎంతవక్తో అంతవ్రాతగాడు.♦ కృష్ణా

♦ ఈయనకు „ఉపన్యాసకేసరి" అని బిరుదునిచ్చిన దాంధ్రదేశం. దానికి నిష్ఠే తగినవాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

పత్రికలో హాస్యప్రధానాలైన విమర్శలూ అవీ చదివేవారికి ఆయన సంగతి బాగా తెలుస్తుంది. ఆంధ్రదేశంలో ఉన్న గొప్పవక్తల్లో ఒకడు. ‡ఇక స్కూ్యారెన్నుమీద ఉపన్యాసాలిచ్చినా అవికూడా వివృతవక్త్రాలతో వినవలసినదే! గొప్పవ్యక్తి.

ఇక నారాయణరావుగారో (1878-1945) దేశసేవకై అవివాహితుడై పోయినవ్యక్తి. ఈయన కలమూ, నాలుకా కూడా బెత్తాలవంటివి. ఈయనను రంగూనుకు పంపిచ్చినాము.* అక్కడ ఆంధ్రులకోసం చాలా పాటుపడ్డాడు. ఆంధ్రమహాపురుషులనుగూర్చి "విశాలాంధ్రము" అనే పేరుతో ఒక గ్రంథం వ్రాసినాడు. కొందరు ఆంధ్రమహాపురుషుల జీవితాలందులో ఉన్నవి. యీయన్నిగూర్చి భారతి ఇలా వ్రాసింది :—

"వీరు తొలిజీవితమంతయు దేశోపకారి, కృష్ణాపత్రికలకు సంపాదకులుగాను, ఆంధ్రపత్రికకు సహాయసంపాదకులుగాను, ఆంధ్రజాతీయ కళాశాలలో ఆచార్యులుగాను కొన్నాళ్ళపాటు మాతృదేశములోనే గడపి, పిదప బర్మా ఆంధ్రుల సేవకై అక్కడికి పని కట్టుకొనివెళ్ళి, అక్కడి కార్మికుల కష్టనిష్ఠురములలో ఇనుమిక్కిలిగా ఆదుకొని, వారికి ఆప్తబంధువులై పోయినారు..............బ్రతుకంతయు బ్రహ్మచర్యముతో గడిపిన నైష్ఠికుడు!"

ఈకాలంలో బందరులో ఉన్న ఒక మహామహుడిని ప్రశంసించవలసివస్తున్నది. ఇదివరకు పరిచితుడైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు. ఈకాలంలో ఆయన బందరు హిందూహైస్కూలులో తెనుగు పండితుడుగా ఉండి సంస్థకు గౌరవం తెచ్చినాడు. ఆయనకు కోపంవస్తే స్కూలులోనించీ వెళ్ళిపోతాడేమోనని భయపడుతూ ఉండేవారు స్కూలు అధికారులు! పింగళివారికీ, కాటూరువారికి కూడా అప్పుడే వారి శిష్యత్వం అబ్బినది. ఆయన ఉపన్యాసధోరణి చెబితే తేలేదికాదు. సభలోవాళ్ళందరూ ఒక్కమాటు అల్లరిచేస్తున్నారనుకోండి. శాస్త్రిగార్ని వేదికమీదికి ఎక్కిస్తే ఒక్కపద్యం విసిరివేసినాడా

‡ 'కలియుగ' అనే పక్షపత్రిక 1929 లో మొదలిడి బందరునుంచి ప్రచురించేవాడు.

* 'కార్మికపత్రిక' (1925) స్థాపించి రంగూన్‌లో కృషిచేసినాడు. తిరిగివచ్చి యిక్కడనే కొంతకాలం పనిచేసి గతించినాడు.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటే అంతా నిశ్శబ్దమే! అక్కడినుంచీ ఘంటలు ఘంటలు! కిక్కురుమంటే ఒట్టు! మాట్లాడితే ఎక్కడ మాటపోతుందేమో అని భయపడేవారు సభాసదులు. ముక్కుతో పద్యాలు చదువుతూఉంటే ముద్దులు మూట కట్టేనట్టుండేవి.

అందరూ అన్ని ముత్యాలు– గుంటూరులో శనగపల్లి రామస్వామిగుప్త♦ అని ఒక వైశ్యశిఖామణి ఉండేవాడు. బొంగురుపోయిన గొంతు. అనర్గళంగా మాట్లాడేవాడు. కాని ఆయనను నవ్వులాటగా హేళనచేస్తూండేవారు అంతా. వద్దన్నా సమయం చూచుకుని వేదిక మీద గభిక్కిన ఎక్కి ఉపన్యాసము ప్రారంభించేవాడు. *

ఈవిధముగా ఆంధ్రోద్యమము ప్రారంభము కావటము, తత్ఫలితముగా వక్తలు పలువురు తయారవడము జరిగినది. దేశాభిమానము ప్రోత్సహించగా కవిత్వము తెలుగునాట వృద్ధిచెందినదికూడ! ఇట్లా ఆంధ్రోద్యమము–వక్తృత్వము – ఒండొంటితో పెనవేసుకుని కవిత్వానికి మంచి దోహదముగా పరిణమించినవి.

♦ ఈయన 'ఆర్యవైశ్య' అనే వారపత్రిక 1911 లో స్థాపించి వైశ్యోద్ధరణకై పూనినాడు. ఇతని తర్వాత యీపత్రికను కొప్పరపు సుబ్బారావు సంపాదకత్వాన కొన్నాళ్లు నడిచింది.

* ఒకమారు గుంటూరుకు గవర్నరుగారు వస్తున్నారు. ఈగుప్తగారిని ప్లాటుఫారం మీదికి రానియ్యవద్దని కలెక్టరుగా రుత్తరువిచ్చినాడు. గుప్తగారు ముందు రైలులో బెజవాడవెళ్ళి అక్కడినుంచి గవర్నరుగారి స్పెషలుబండిలోనే గుంటూరువచ్చి, ఆయనతోపాటుదిగి, "ఈయనే కలెక్టరు" అని కలెక్టరుగారిని గవర్నరుగారికి పరిచయం చేశాడట! అందరూ ఆశ్చర్య నిమగ్నులైనారట!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

౧

ప్రజల్లో విజ్ఞాన వ్యాప్తి – నవల – పరిశోధనము :

ఒక వంక కృష్ణారావు పట్టాభిత్యాదులు రాజకీయవాతావరణంలో పనిచేస్తూఉంటే మరోవంక ఇతరులు విజ్ఞాన వాతావరణానికి ప్రాముఖ్యమియ్యటము మొదలుపెట్టినారు. 'జాతిసర్వతో'ముఖముగా అభివృద్ధి కావలెనంటే అన్ని విధాల విజ్ఞానమలవడ చేసుకొనవలె. బంగాళా దేశానికి మొట్టమొదట ఆంగ్లవిజ్ఞానసంపర్కము కలిగినది. అందుచేత వాళ్ళు సమస్తశాస్త్రాలు, కళలు, మొదలైనవాటిలో విజ్ఞానము పెంచుకున్నారు. ప్రక్కనున్న మహారాష్ట్రులకుకూడా యీ గాలి తగిలినది. వారుకూడా తమవిజ్ఞానము అభివృద్ధి చేసుకోటానికి పూని పనిచేస్తున్నారు. అసలు మహారాష్ట్రులకూ ఆంధ్రులకూ సంబంధమెక్కువ. ఇద్దరూ పంచద్రావిడులలోవారే! లోకమాన్య బాలగంగాధరతిలకు మహాశయుడు వెనకకాలములో, ఇటీవల సవర్కరుగారూకూడా, మహారాష్ట్రులు రాజ్యాంగమంతా ఆంధ్రుల దగ్గిరనుంచి గ్రహించినారని చెప్పినారు. ప్రాచీనాంధ్రులు పైఠను పట్టణము రాజధానిగా ఏలినారు. ఆంధ్రులయొక్క కళాకౌశలాన్ని తెలియచేసే ఎల్లోరా అజాంతాచిత్రాలు మరాఠ్వాడాలో ఉన్నవి. మరాఠ్వాడా మీదుగానే తూర్పుకు వలస వచ్చినారు ఆంధ్రచాళుక్యులు. రెండుజాతులు హంసాయీలు. మహారాష్ట్రులు ఈ శతాబ్దాదికే ఒక విజ్ఞానకోశము తయారుచేసుకుంటూ, ఇతర శాస్త్రాలలో గ్రంథాలు విరివిగా రచించుకుంటున్నారు. బంగాళావారు అంతకు పూర్వము పాఠశాలలో చెప్పే హిందూదేశచరిత్ర తప్పులతో నిండి ఉన్నదని గ్రహించి నిజమైన చరిత్రను వ్రాసుకొన్నారు. ఇంకా వ్రాస్తు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్నారూను! రమేశచంద్రదత్తు; బి. డి. బాసూ; జదూనాథ్ సర్కారు గార్లు చరిత్రపరిశోధన చేసినారు. ఇప్పుడుకూడా మరికొందరు చేస్తూ ఉన్నారు. మహారాష్ట్రిలలోకూడా లోకమాన్యుడు, డాక్టరు భండార్కరు, సర్ దేశాయి, మొదలైనవారు చరిత్రను పునర్నిర్మాణము చేయటానికి గట్టి ప్రయత్నాలు చేస్తూ చాలామట్టుకు వ్రాసినారు.

ఈ కాలానికి పూర్వమే చాలా ఆంధ్ర కుటుంబాలు మధ్యరాష్ట్రిలకు వలసపోయి అక్కడ స్థావరా లేర్పరచుకున్నవి. అట్టి కుటుంబాలకు కొన్నింటికి మహారాష్ట్రిలయొక్క సంపర్కముచేత తమ స్వంత విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఇచ్ఛ జనించినది. అట్టి కుటుంబాలలో కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావుగారి మేనమామగారి కుటుంబం ఒకటి.

కొమఱ్ఱాజు వెంకట లక్ష్మణరావు :*

వీరిది నిజాంరాష్ట్రి సరిహద్దులలో పెనుకంచిప్రోలు అనే గ్రామం. వీరి కుటుంబం వారిప్పటికీ ఆ ఊరిలో చాలా ప్రాభవంతో ఉన్నారు.♦ ఈయన‡ ఆంగ్లములో యెం. ఏ. పరీక్ష ప్యాసైనాడు. ఈయన చిన్నప్పటినుండి నాగపూరు ప్రాంతాల్లో ఉండేవాడు. క్రమంగా మళ్లీ ఆంధ్రదేశానికి వలస వచ్చినాడు. మధ్యరాష్ట్రినించీ రావటంచేత అక్కడి సంస్కారంతో వచ్చినాడు. దానినంతా స్వదేశభాషాభివృద్ధుల కుపయోగించవలెనని సమకట్టినాడు. మునగాల రాజాగారు కూడా విజ్ఞానవంతుడు కాబట్టి, విజ్ఞానంగల ఈయన, ఆయన కంటపడినాడు. ఆయన ఈయనను దివానుగా పెట్టుకున్నాడు. దివానుపదవి ఎప్పుడైనా సలహా

---

* చూ: సేవావ్రతి శ్రీ కొమఱ్ఱాజు — మల్లంపల్లివారి వ్యాసము.
భారతి - ఆగష్టు, 1944.

♦ బెజవాడలో వైద్యవృత్తిలో ఉన్న కొమఱ్ఱాజు అచ్చమాంబగారీయన కుమార్తె.

‡ ఈయనకు ఆంధ్రాంగ్ల, సంస్కృత, మహారాష్ట్రి, బంగాళీ, తమిళ కన్నడ భాషలలో ప్రజ్ఞ ఉండినది. 1944 జూన్ 13 తేదీన యావదాంధ్ర దేశంలో ఈయన జయంత్యుత్సవములు జరుపబడినవి. బెజవాడలోని అభ్యుదయ రచయితల సంఘం వారు వారిపేర స్మారకసంచిక ఉదాత్త వ్యాసములతో ప్రకటించినారు.
చూ: 'తెలంగాణ' ప్రత్యేక సంచిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొరకేతప్ప మిగిలిన యావత్తుకాలము దేశభాషాసేవలకోసము వినియుక్తమైనది. రాజులంతా తమ రాజ్యాలు వదలి పట్టణాలలో ఉంటూఉండటం అలవాటు. ఆవిధముగా చెన్నపట్టణములో ఈయనకుకూడా ఉనికి లభించినది. ఈయన ఆశయాలవంటి ఆశయాలు కలవారు అన్యోన్యము ఆకర్షింపబడినారు. ఒక మండలిగాచేరి, ఆంధ్రభాషలోనికి చరిత్రలు, శాస్త్రాలు, ఇంకా ఇతర విజ్ఞానము తెచ్చుకోవాలనీ, వీలైతే మహారాష్ట్ర విజ్ఞానకోశములాంటిది ఒకటి తయారు చెయ్యాలనీ సంకల్పించినారు. ఏనాడా సంకల్పము కలిగినదో భాషకూ జాతికీ గొప్ప ఉపకారమైనది. తాను స్వయముగా చారిత్రకుడౌటచేత తాను చరిత్రను గ్రహించినాడు. ఇతరులకు వారి రుచినిబట్టీ, యోగ్యతనుబట్టీ విషయాలను ఏరి ఇచ్చినాడు. "విజ్ఞాన చంద్రికాగ్రంధమండలి" అని ఒక సంస్థ స్థాపించినాడు.

ఈసంస్థ దేశభాషలకు చాలా ఉపకారము చేసినది. చరిత్రపుస్తకాలు ప్రకటించినది. నవలలను ప్రచురించినది. ఆంధ్రులచరిత్ర రచన చిలుకూరి వీరభద్రరావుగారికి* లభించినది. రసాయనశాస్త్రం వేమూరి విశ్వనాథ శర్మగారు, పదార్థ విజ్ఞానశాస్త్రం మంత్రిప్రగడ సాంబశివరావుగారు, ఆరోగ్యవిషయాలన్నీ డాక్టరు లక్ష్మీపతిగారు, ఈవిధంగా గ్రంధాలువ్రాశారు, కొన్నాళ్ళకు అర్థశాస్త్రము కట్టమంచి రామలింగారెడ్డిగారి పాలబడినది. ఇవిగాక చరిత్రాత్మకమైన నవలలు, రాయచూరు యుద్ధము, విమలాదేవి, విజయనగరసామ్రాజ్యము మొదలైనవి రచింపబడినవి. అనేక విజ్ఞానవిషయాలు ఈసంస్థ అవలోడన చేసినది. పుస్తకాలు కూడా మంచిఅచ్చు, మంచిబైండుతో ఉండేవి. లోపలి విషయానికి వంకలేదు, కాబట్టి చాలాప్రచారము చెయ్యగలిగినదీ సంస్థ. చందాదారులనుచేర్చి వారికి సంవత్సరానికి కొన్ని వందల పేజీలు లభించేటట్లు చేసి విజ్ఞాన ప్రచారం చేసినది.

లక్ష్మణరావుగారు (1877—1927)గొప్పవ్యక్తి.♦

---

* ఈయన 'ఆంధ్రకేసరి' ఆనేవారపత్రికను 1913లో స్థాపించి ప్రకటించినాడు కొన్నాళ్ళు.

♦ ఆయనను కనుక్కొని, అవసరమైన మెస్టేటుపనిని జాస్తీగా ఆయనకియ్యకుండా, దేశభాషా సేవకుసంపూర్ణావకాశం కలగజేసినందులకు మునగాల రాజాగారికి వందనాలు. అలాకాకపోతే లక్ష్మణరావుగారి మేధఅంతా బీటగాచిన వెన్నెల. అయ్యేది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయనబుద్ధి యెంత నిశితమో విజ్ఞానమంత విశాలం.* ఆయనకు రాని విషయం లేదు. వేదాల దగ్గరనుంచీ చీట్లాటదాకా సమస్త సంగతులు ఆయనకు జ్ఞాతాలే! అందులో ఎలా? ఆమూలాగ్రంగా! ఆయన మనిషినిచూస్తే ఇంత విజ్ఞానవంతుడని కనపడడు. సామాన్యంగా ఎప్పుడూ మహారాష్ట్రులనేపథ్యమే అవలంబించేవాడు. మెడమూసిన పొడుగుకోటూ, నెత్తినతలగుడ్డా, కుడిచంకకిందినించీ యెడమభుజం మీదికి ఉత్తరీయం అవసరమొస్తే లాగూ లేకపోతే పింజపెట్టి కట్టిన ధోవతీ, ఇది ఆయన దుస్తులవివరం. ముఖం ప్రశాంతంగా సత్వప్రధానంగా ఉండేది. తొందరనేది లేదు మనిషిస్వభావంలో! ప్రతివిషయము పూర్వాపరాలాలోచించేవాడు. విషయచర్చలో ఆయనతో సమానులు చాలమంది ఉండరు. కారణం లేకుండా మాటలాడేవాడుకాడు, వ్రాసేవాడుకాడు. ఇప్పటి పరిశోధకులు చాలామందివలె ఆయన గప్పాలెప్పుడూ కొట్టేవాడుకాడు. ఆయనకు సామాన్యంగా నిర్దుష్టమైన దోవే స్ఫురించేది. ఆయన వ్రాసిన హిందూమహాయుగం, మహమ్మదీయ మహాయుగం, సర్వకాలాలకూ పనికివచ్చే గ్రంథాలు. బ్రిటిషుమహాయుగం వ్రాయడానికి భగవంతుడు ఆయురారోగ్యం ఇయ్యలేదు. ఆయనకు మనుష్యులను కనిపెట్టి వారికి కర్తవ్యం పంచిపెట్టటంలోనూ, తగిన పనులకు తగిన వ్యక్తులనే నిర్ణయించడంలోనూ, చాలా సూక్ష్మదృష్టి ఉండేది. ఆయన నిరాడంబరజీవి! § ఆంధ్రుల చరిత్రను పరిశోధించి వ్రాసిన చిలుకూరి వీరభద్రరావుగారు కొవ్వూరుచేరి పల్లెటూరి జీవనము గడపి అత్యంత నిరాడంబరముగా చివరి దినాలు వెళ్ల

---

* "మహారాష్ట్రేతిహాసిక పరిశోధకమండలితో వాదించి పంచవటిని నాసికనుండి భద్రాచలమునకు సాధించినారు. తెలుగునుండి త్రిలింగము నోడ్చినారు."

—మున్నంగి లక్ష్మీనృసింహశాస్త్రి.

ఈమున్నంగి మహాపురుషులజీవితాలు కొన్నివ్రాసినాడు. భారతం కొంతపరిష్కరించినాడు. ఈయన అనేక వాక్చిత్రాలు రచించినాడు. 'యుగంధర' అనే వారపత్రిక 1927 లో స్థాపించి కొంత కృషిచేసినాడు. ఈపత్రికను తర్వాత యన్. తిరునారాయణస్వామిగారు నడిపినారు.

§ అందుచేత ఈయన సంపర్కంకల్గిన వారంతా చాలామట్టుకు నిరాడంబర జీవులే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

गुरुकुल कांगड़ी

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బుచ్చినాడు. అందరూ ఆయన్ను తలచుకునే దినాల్లో కూడా హాళ్యా హెళ్యా లేకుండా "ఈయనా వీరభద్రరావుగారూ!"* అనిపించుకున్నంత నిగర్వి! శాస్త్రవాఙ్మయం, రసాయనశాస్త్రం వ్రాసిన వేమూరి విశ్వనాథశర్మగారు ఉద్యోగంలోఉన్నా ఆడంబర మెంతమాత్రం లేకుండా విశ్రాంతికాలంలో విజ్ఞానార్జనం, దేశభాషాసేవా, చేస్తున్న వ్యక్తి.♦ పదార్థ విజ్ఞానశాస్త్రం వ్రాసిన మంత్రిప్రగడ సాంబశివరావుగారు గుంటూరు కాలేజీలో ఉపాధ్యాయ వృత్తిలో ఉంటిరి.

ఆరోగ్యశాస్త్రగ్రంథాలు రచించిన డాక్టరు లక్ష్మీపతిగారు‡ ఒక ఆదర్శజీవి. మత, సాంఘిక, రాజకీయ సంస్కారాలను జీర్ణింపచేసుకొని ఆచరించిన మహామహుడు. దక్షిణదేశంలో దేశీయ వైద్యానికి పండిత డి.గోపాలాచార్యులుగారితర్వాత ప్రవక్త. అలోపతిలోనించి ఆయుర్వేదానికి వచ్చిన వాడు. నిరాడంబరజీవి. ఈయనఅఖిలభారతవ్యక్తియై నాడు. దేశీయవైద్యవిషయంలో ప్రామాణికులలోని అగ్రగణ్యులలోఒకరు. అనేక ఆయుర్వేద గ్రంథాలు పరిచురించినాడు. ఈయనకు పూర్వం పండిత డి. గోపాలాచార్యులుగారు మాధవనిదాన, చరక, సుశ్రుతాది వైద్యగ్రంథాలను సటీకలుగాముద్రించి ఆంధ్రవిజ్ఞానానికి మహోపకారం చేసినాడు. మద్రాసులో ఆయుర్వేదకళాశాలను స్థాపించి దానికి అనుబంధంగా ఆసుపత్రిని నెలకొల్పినాడు. ఆ భార

ఆచంట లక్ష్మీపతి

---

* ఈయన తిమ్మరసు, తిక్కన, రామరాజు చరిత్రలు వ్రాసినాడు.

♦ ఈయన 'ఉపాధ్యాయ బోధిని' అనే పత్రిక 1918-27 లలో నడిపి విద్యావిషయకమైన చాల కృషి సలిపినాడు.

‡ 'శ్రీ ధన్వంతరి' అనే పక్ష పత్రికను 1915 లో స్థాపించి ఆరోగ్యానికి పాటుపడినాడు. రాజకీయరంగంలో ఉండి మద్రాసుమంత్రిణియైన ఆచంట రుక్మిణమ్మగారీయన భార్యయే. ఆల్ఇండియా రేడియోలో ఉన్న ఆచంట జానకిరాం, సవ్యసాచి పిపాసీ, సాధకుడూ లక్ష్మీపతి గారి కుమారుడే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంతా ఆయన తర్వాత లక్ష్మీపతిగారిమీద పడినది. నిర్వహించడంలో ఎట్టి పొరబాటూ లేకుండా ఔననిపించుకుంటున్నాడు! ఏ దేశ క్షేమకరోద్యమంలో కూడా మొదటి శ్రేణిలో ఉంటాడు.

రెడ్డిగారిని గూర్చి నేను చెప్ప సాహసించను. ఈయన గొప్ప విజ్ఞాని, చరిత్రవేత్త, బుద్ధికుశలుడు, వక్త. ఈయన వ్రాసిన గ్రంథాలలో అర్థశాస్త్రం (విజ్ఞానచంద్రికా ప్రచురణం) గొప్పగా రచించినాడు. వర్ణాశ్రమ వ్యవస్థపైన ఈయన కున్న అసహ్యత అర్థశాస్త్రం ప్రతి పుటలోనూ కనపడుతూ ఉంటుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి 12 సంవత్సరాలు వైస్ ఛాన్సలరుగా ఉన్నాడు. ఈయనకాలంలో చెప్పుకోతగ్గ మార్పేమీ జరగలేదు.* కాని మైసూరు, ఉస్మానియా విశ్వవిద్యాలయస్థాపనంలో ఈయన సలహాలను స్థాపకులు తీసుకొనినారు. పెరటి చెట్టు మందుకురాదనే సామెత ఈయనకు వర్తిస్తుంది. ఇంగ్లాండులో చదివిన భారతీయులకందరికీ పేరు తెచ్చినాడు. ప్రపంచమంతా సంచరించి విద్యాపద్ధతులన్నీ గమనించాడు. యువకుల కుద్బోధం కలిగిస్తూ స్నాతకోపన్యాసాల నిచ్చినాడు. జస్టిసుపక్షంతో శతీకరించి వారి పతనానికి హేతుభూతుడైనాడు. కాంగ్రెసుతో శతీకరించి తత్కార్యాలను విమర్శించినాడు.♦ ఒక కాలు రాజకీయంలోనూ, రెండో కాలు విద్యాశాఖలోను పెట్టుకొని నాట్యమాడుతున్నాడు! ఆంధ్రములో నిష్ణాతమైన ప్రజ్ఞ కలవాడు. ఆంధ్రాంగ్లాలలో రెంటిలోను చక్కగా హృదయంగమంగా మాట్లాడకలిగిన వక్త. ఇంగ్లీషులోకూడా ఈయనవలె మాటలాడగలవారు చాలామంది లేరు! గొప్ప ప్రతిభాశాలి.

---

* "విక్రమదేవ టెక్నికల్ కాలేజీ" సర్. రాధాకృష్ణన్‌గారి హయాంలోది. రెడ్డిగారిహయాంలో ఎర్క్సిన్ కాలేజీ అని 'నాచురల్ సైన్సుకు' భవననిర్మాణము జరిగినది.

"కాని 1926లో ఏర్పడిన ఆంధ్ర విశ్వకళాపరిషత్తు శ్రీ రెడ్డిగారి యాధ్వర్యమున చెప్పదగినంత ఉన్నస్థితికి రాలేదని చెప్పుట సాహసము కాదు." -విజయవాణి 17-3-48

♦ ఈయన రాజకీయోపన్యాసాలను ప్రకటించినది మద్రాసు ముస్లింలీగు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతర విషయాలలో ఎంతవాడైనా ఈయనపేరు శాశ్వతంగా నిలిపేది ఈయన సారస్వతసేవే. దాన్ని వేరే విపులముగా ముచ్చటించుకుందాము!

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు కూడా కొమఱ్ఱాజుతో సంపర్కముకల్గి పని చేసినవాడే! ఈకాలమునాటికే ఆయన "విస్మృతరాజ కవి" (Forgotten Emperor Poet) "అబ్రహాం లింకను" మొదలైన గ్రంథాలు రచించి ఉన్నాడు. హిందూదేశ చరిత్రతోపాటు ప్రజలకు ప్రపంచ చరిత్రకూడా చెబితే వారి దృష్టి విశాలమౌతుంది. ఆ ఉద్దేశముతో ఈయన "ప్రపంచ చరిత్ర" ను సంపుటాలుగా ప్రచురించ మొదలుపెట్టినాడు. కొన్ని సంపుటాలు ప్రకటించేటప్పటికే ప్రయత్నము కుంఠిభవించినది. దేశం తోడ్పడలేదు. ఇంతలోనే ఆంధ్రపత్రిక దినపత్రికఅయి దానికి సంపాదకుడుగా వెళ్ళినాడు. కొన్ని సంవత్సరాలక్కడ ఉన్నాడు.♦

గాడిచర్ల హరిసర్వోత్తమరావు

ఈయనకూడా ధోవతీ, ఉత్తరీయం, చొక్కా, తప్ప యితర దుస్తులు వేసుకోడు. బహుక్లిష్టజీవి. ఈయన వక్తృత్వాన్నిగూర్చి యిదివరకేచెప్పినాను. ఇప్పటికీ ఇంగ్లీషూ తెనుగూ సమానంగా మాటలాడగల వ్యక్తులలో ఒకడు. దేశసేవ చేస్తూనేఉన్నాడు. లక్ష్మి ఆయనదగ్గిరికి పోకుండా

♦ "మాతృసేవ" అనే వారపత్రిక (1923-27) నంద్యాలనుంచి నిర్వహించినాడు ఈయనా కైప సుబ్రహ్మణ్యశర్మ అనేఆయనా కలసి 'కామోదకి' అనేపక్షపత్రిక వైద్య విషయికమైన విషయాలను గురించి చర్చించేటందుకు 1929లో ప్రారంభించి నడిపినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలగిపోయినది. అయితే సరస్వతీసేవ చేస్తూ, చిరకీర్తిని సంపాదించుకున్నాడు. దేశభక్తుడు. కొన్నాళ్ళు రాజకీయంలో పూర్తిగాదిగి శాసనసభ్యుడుకూడా అయినాడు. గ్రంథాలయోద్యమానికి ఈయన చేసిన సేవ అమోఘమైనది. పవిత్రజీవి.

ఈవిజ్ఞానచంద్రికామండలివారు కొన్ని నవలలు వ్రాయించినారు. వానిలో భోగరాజు నారాయణమూర్తిగారు వ్రాసిన "విమలాదేవి" కేతవరపు వేంకటశాస్త్రిగారు వ్రాసిన "రాయచూరుయుద్ధం" మెన్నదగినవి. వీనిలో రెండవది ఆంధ్రులచరిత్రకు సంబంధించినది. "విజయనగర సామ్రాజ్య" మనే మరో నవలకు 500 రూపాయల బహుమతివచ్చినది.♦ పాత్రపోషణలోగాని, కథానిర్మాణంలోగాని, భావవిజృంభణంలోగాని, శైలీవర్ణనలలోగాని మెన్నదగిన విషయం ఇందులో లేదు. సంభాషణా, శైలీ, కుంటుతూఉంటవి. "విమలాదేవి" ఇప్పటికీ ఎప్పుడైనా కంటబడితే కొన్ని భాగాలు చదవ బుద్ధిపుట్టుతుంది. "రాయచూరుయుద్ధం" మళ్ళీ చదివితే బాగుండును, అనిపిస్తుంది. "విమలాదేవి"లో ఉన్న "నిన్ను గాదురా! నన్నే రమ్మనెను" అనే చిత్రమూ మాటలూ సర్వకాలము జ్ఞాపకం ఉండదగినవి! భోగరాజు నారాయణమూర్తిగారు ఒక వాఙ్మయచరిత్రకూడా వ్రాసినారు. 'ఆంధ్రరాష్ట్ర' మనేనవల వ్రాసినారు. వీరు దివంగతులై ఆంధ్రభారతికి కన్నీరు కల్పించినారు. కీర్తిశేషుడు! ఈసందర్భంలోనే ఏ. వి. నరసింహంపంతులుగారి "పాతాళభైరవి" అనే నవలకూడా మెన్నదగినది. ఇది "విజయనగర సామ్రాజ్యం" కంటె అన్నివిధాలా ప్రశస్తతరం. పేరుమాత్రం బాగుండలేదు. లోపలి విషయాన్ని ఇంతకంటె మెత్తగా తెలియజేసే పేరుంటే బాగుండేది! ఈవిధముగా నవలావాఙ్మయాన్ని పెంపొందించినది సంస్థ.

లక్ష్మణరావుగారు ఆంధ్రసాహిత్యానికి చేసిన సేవ అపారము. విజ్ఞానసర్వస్వ నిర్మాణానికి సంకల్పించినాడు. తాను ఒక్కడే నిర్వహించడానికి సమర్థుడేకాని, వయస్సు మీరుతున్నది. అందుచేత

♦ అది దు. రా. సచ్ఛాస్త్రిగారి అదృష్టమే కాని వేరే కాదని నాఅభిప్రాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమపనిలో సహాయముచేయగల యువకులను ఏరినాడు. మల్లంపల్లి సోమశేఖరశర్మ, రాయప్రోలు సుబ్బారావుగార్లాయనకు కనపడినారు. చూడండి ఆయన వివేచనాశక్తి! ఈ ఇద్దరుకూడా భావికాలములో ఆంధ్రాభ్యుదయానికి అత్యంతంగా తోడ్పడిన వ్యక్తులు! వీరిలో ఉన్న తేజస్సు ఆయనను ఆకర్షించినది. వీరి యిద్దరిచేత పని చేయిస్తూఉండే వాడు. విషయావలోడనం, విషయపరీక్ష, విషయవివేచనం, విషయానుకూలపదజాలనిర్మాణం మొదలైన పనులన్నీ తాను సలహాల నిస్తూ వీరిచేత చేయించినాడు. మెల్లగా మొదటి సంపుటము ప్రకటించినాడు. దేశముయావత్తు దిగ్భ్రమచెందినది. ఎంత విషయవివేచనం! ఎంత పరిశోధన!* అప్పట్లో ఈ సంపుటముమీదే అందరికండ్లు పడినవి. ఇంతలో పరమేశ్వరుడు తన సాన్నిధ్యానికి తీసుకొనిపోయినాడు ఆయనను. ఆంధ్రదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయినది! ధన్యజీవి!

ఈవిజ్ఞానసర్వస్వం విశ్వదాతచేతిలో పడినది. సోమశేఖరశర్మ గారు ఆపనిమీదనే ఉన్నారు కొన్నాళ్లు. సుబ్బారావుగారు 1918 సంవత్సరంలోనే తెలంగాణం దోహదంచెయ్యడానికి ఆంధ్రమాత పిల్చినది. వెళ్ళినాడు! శర్మగారు ఒక్కచేతిమీదనే తత్కార్యమంతా చేస్తూండే వాడు. మార్పులు కావించినాడు. ప్రచురించినంతవరకు నూతనవిషయాలను చేర్చినాడు. తరువాత రెండో సంపుటం కూడా ప్రచురించినాడు. ఇంతవరకు పూర్తిగా 'అ'కారం అయినది.

విశ్వదాతగారికి ఒక్కపనా! ఒక్కవిషయమా! భాష, దేశం, మతం, దగ్గిరనించీ తోలుబొమ్మలాటదాకా ఆయన కక్కరలేని విషయం లేదు. వాటిలో సర్వస్వకార్యం ఒకటి! పోనీ అలాగైనా కొంతవరకు సాగుతుందేమో అంటే! అదీ జరగలేదు.♦ విశ్వదాతకూడా శివైక్యం

---

* తుదకు "అలంకారము" అనే అంశంక్రింద యీ అల్పజ్ఞుడి పుస్తకంకూడా పేర్కొనినాడు.

* ఆంధ్రపత్రికా కార్యాలయమువారు మిగిలిన సంపుటములను (ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము) గూడ త్వరలో బ్రకటించినచో వీరి యాశయము సఫలము కాగలదు.

—ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక సం. 27, సం. 1,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెందినాడు. సర్వస్వకార్యం ఆగిపోయింది.

విజ్ఞానచంద్రికా గ్రంథమాలవల్ల సాహిత్యానికి అలవడిన క్రొత్త విషయాలేమీ అని అడగవచ్చు! అవి రెండుగా కనపడుతున్నవి. మొదటిది పరిశోధనా పద్ధతి నెలకొల్పబడటం. పరిశోధనమంటే యెలా ఉంటుందో దానికి సరియైన మార్గాలెవో వెనకటివారు సక్రమంగా వదిలిపోలేదు. చారిత్రకుడైన లక్ష్మణరావుగారు ఇంగ్లీషులో పరిశోధనాన్ని తెలిసిఉండటంచేతా, ఆపరిశోధనం మహారాష్ట్రంలోనూ, బెంగాలులోనూ యెలా సాగించారో బాగాచూచి ఉండటంచేతా, దాన్ని మనభాషలోకి తెచ్చినాడు. విషయాలను పౌర్వాపర్యప్రకారం నిర్ణయించటం, విషయాలలో దేనికెంత ప్రాముఖ్యమియ్యాలో తేల్చటం, తర్కం యేవిధంగా ఉపయోగించాలో చెప్పటం మొదలైనవన్నీ భాషలో సక్రమంగా నెలకొల్పినవాడు లక్ష్మణరావుగారు.♦ అదివరలో శల్యపుంజమై, పాశ్చాత్యులు తమ అవసరంకోసం వ్రాసిన చరిత్రను, పరిశోధనచేసి సత్యానికి దగ్గరగా తేవటమూ, సారస్వతంలో ఒక భాగంగాఉండడానికి తగినట్టు రచించటమూ ఈయన మనకిచ్చినధనం! 19 శతాబ్దంలో చరిత్రను సాహిత్యంలో చేర్చాలా వద్దాఅనే ఒక ప్రశ్న కల్గింది, యింగ్లీషుసారస్వతచరిత్రలో. కవులంతా వీలులేదన్నారు. చారిత్రకులంతా చేర్చవలెనన్నారు. తుదకు మెకాలే, ఫ్రూడు మొదలైనవారు వ్రాసినచరిత్రలను సారస్వతభాగంగా ఒప్పుకున్నారు. ఆవిధంగానే విజ్ఞానచంద్రికా మండలివారు రచించిన చరిత్రగ్రంథాలన్నీ సాహిత్యాంతర్భూతాలేనని నామనవి. ఆయన రచించిన "వ్యాసావళి", మొదలైనవానిలో వారి పద్ధతులు చూడవచ్చు. ఇట్టి నిర్దుష్టమై, పరిశోధనాఫలమైన చరిత్రరచనకు మూలపురుషుడు లక్ష్మణరావుగారు.

*ఇక రెండోది. శాస్త్రరచనకు పనికివచ్చే పరిభాషాపదజాల నిర్మాణం. మహారాష్ట్రంలో అప్పటికే వ్యవహారకోశం పుట్టి

♦ ఈపద్ధతులే యిప్పుడు ఆంధ్రచారిత్రక పరిశోధకమండలివారు అనుసరించేవి.

* మద్రాసుగవర్న మెంటువారు, రై. ఆ. శ్రీనివాసశాస్త్రిగారి ఆధిపత్యముకింద ఒక కమిటీని ఇందుకోసము ఏర్పాటుచేసినారు. వారు కొన్నిసలహాల నిచ్చినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదజాలం స్థిరపడుతున్నది. ఆపద్ధతినే మన సాహిత్యంలో నెలకొల్పినాడు లక్ష్మణరావుగారు. పదార్థవిజ్ఞానశాస్త్రం మొదలైన ఒక్కొక్క శాస్త్రానికీ, వేర్వేరు పారిభాషికపదాలు అవసరం. ఈ శాస్త్రాలు సంస్కృతభాషలో కొన్నిఉన్నవి! వానిలో కొన్ని పదాలున్నవి! కాని ఈ శాస్త్రాలు పాశ్చాత్యుల నూతన పరిశోధనలతో అపారముగా పెరిగిపోయినవి. అందుచేత వెనకటి పదజాలము చాలదు. అసలు ఏపదజాలము ఉన్నదో పరిశోధన చెయ్యటం మొదటి పని, ఆ పదజాలముగాక అవసరమైన మిగిలిన పదజాలము సృష్టించడం రెండవపని. ఈ రెండుపనులూ కూడా చక్కగా నిర్వహించినారు లక్ష్మణరావుగారు. ఇవిగాక వీరుచేసిన మరిఒక మార్పు చాలా గొప్పది. కొన్ని ఇంగ్లీషుపదాలు సామాన్యంగా ప్రజల వాడుకలో ఉన్నవి. అటువంటివాటికోసం మళ్ళీ సృష్టి ప్రారంభిస్తే కష్టమే కాకుండా వాడుకలో లేకపోవటంచేత అర్థంకూడా కావు. కాబట్టి అట్టిపదాలకు ఇంగ్లీషుపదాలనే వాడటం వీరు నిర్ధారణ చేసినారు. ఈవిధమైన పనిమూలంగా వారు భాషకు మహోపకారము చేసినవారిలో ఒకరు. వీరి పరిశోధనలవల్ల పూర్వపండితులూ, తెలిసీ తెలియనివారూ, అనుకునే కొన్ని భావాలు తప్పులని నిర్ధారణ అయినవి! ఒక ఉదాహరణం, త్రిలింగశబ్దభవం తెలుగు కాదని లక్షణరావుగారు సకారణముగా రుజువు చేసినారు. వీరు శివాజీచరిత్రనుకూడా రచించినారు.

లక్ష్మణరావుగారు చేసిన ఇంకొక గొప్పపనికూడా స్పృశించటం అవసరము. ఆయన నిజాంరాష్ట్రాంధ్రుడు. అందుచేత తెలంగాణాన్ని

"(1) ఇప్పుడు శాస్త్రీయపదాలకు సమానార్థకాలుగా దక్షిణదేశభాషల్లో ఉపయోగించేపదాలు స్థిరమైపోయినై కాబట్టి వాటినే ఉంచడం మంచిది.

(2) దక్షిణదేశభాషలన్నిటిలో అవే ఉపయోగించడానికి ఒకశాస్త్రీయ శబ్దాల పట్టీని తయారుచెయ్యవలె.

(3) వీలులేనిస్థలాల్లో ఇంగ్లీషుపదాలే ఉపయోగించటం మంచిది.

ఈసూత్రాల ననుసరించి ప్రతిభాష కొక ఉపసంఘం యేర్పరచి శబ్దజాలాన్ని తయారుచేయించవలెను. తెనుగులోని ఉపసంఘం పట్టికను ప్రచురిస్తున్నాను." చూచినారా? ఈ సలహాలు కొమర్రాజువారు 30 యేండ్ల క్రిందటనే ఆచరణలో పెట్టినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా విజ్ఞానవంతము చెయ్యడానికి సమకట్టినాడు. ఇప్పుడు "కృష్ణదేవరాయాంధ్రభాషానిలయు" మనే పేరుతో ఏసంస్థ హైదరాబాదులో స్థిరముగా పనిచేస్తున్నదో, అదికూడా లక్ష్మణరావుగారి ప్రోత్సాహములో 1-9-1901 లో* స్థాపింపబడినది! రావిచెట్టు రంగారావుగారనే దేశముఖు ఉండేవాడు. ఆయన గొప్ప సారస్వతప్రియుడు. ఆయన సతీమణి కూడా దేశసేవాపరాయణ. ఆయనా లక్ష్మణరావుగారూ మునగాల రాజాగారూ, సంప్రదించి యీ గ్రంథాలయాన్ని స్థాపించినారు. ఇదే నైజాం రాష్ట్రములో ప్రాచీనగ్రంథాలయం. తెలంగాణాంధ్రుల సేవ నిరంతరంగా చేస్తున్నది. ఈ సందర్భములో మాడపాటి హనుమంతరావుగారినికూడా పేర్కొనవలె. ఆయనకూడా లక్ష్మణరాయ సంపర్కము కల్గి పని చేస్తున్నవారే! ఆయనకూడా ఈ గ్రంథాలయము కొరకై పనిచేసినాడు. చేస్తున్నాడు. హైదరాబాదులో ఉన్న ఆంధ్ర సంస్థలలో ఇది అగ్రగణ్యము. తెలంగాణాంధ్రులకు ప్రాచ్యాంధ్రులకు సమ్మేళన స్థలము. శ్రీ లక్ష్మణరావుగారి దూరదర్శిత్వం దీనివల్ల తెలుస్తుంది.



ఆదిరాజు వీరభద్రరావు

తరువాత కొన్ని సంవత్సరాలు విజ్ఞానచంద్రికా గ్రంథమాలయొక్క స్థితిగతులు ప్రచ్ఛన్నం అయిపోయినవి. మరల కొన్ని దినాలకు

---

* ఈ విషయ ముల్లేఖిస్తూ ఆదిపూడి సోమనాథరావుగారు కృష్ణరాయల చరిత్రమును ప్రబంధముగా రచించి శ్రీ మునగాల రాజాగారికి అంకితము చేసినారు.

చూ: ఆదిరాజు వీరభద్రరావుగారి అధ్యక్షోపన్యాసము. లక్ష్మణరాయ వర్ధంతి హైదరాబాదు. 13-7-44.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈసంస్థ పునరుజ్జీవితమై బెజవాడకు వచ్చినది. వెనుకటి లక్ష్మణరాయ సంపర్కం ఉండి పనిచేయ సంకల్పించిన అయ్యదేవర కాళేశ్వరరావు గారు దీనికి నూతన జీవము కల్పించినారు. అప్పుడుకూడా మరికొన్ని చరిత్రగ్రంథాలు పరిశోధించి వ్రాయటమైనది. "అమెరికా సంయుక్త రాష్ట్రములు" "ఫ్రెంచి స్వాతంత్ర్యవిజయం" మొదలైన కాళేశ్వరరావు గారి గ్రంథాలూ, వేలూరు సత్యనారాయణగారి "పాహియాన్ భారత వర్ష యాత్ర" "బౌద్ధ మహాయుగం" మొదలైనవి ఎన్నదగినవి. ఇప్పటికి ఈసంస్థకార్యాలయం బెజవాడలోనే ఉన్నట్లు తెలుస్తుంది.

వేలూరి సత్యనారాయణ*గారు విజ్ఞానచంద్రికా మండలి చిత్త వృత్తి కలిగి స్థాపకుల నిరాడంబర జీవనం కలవాడు. కాబట్టే ఈసంస్థ ఆయనను ఆకర్షించినది. ఆయన చాలా విజ్ఞానవంతుడు. సహాయ నిరాకరణోద్యమంలో శ్రీకృష్ణజన్మస్థానానికి వెళ్ళివచ్చిన పవిత్రశీలి. చాలా ఉదారహృదయుడు. కాకినాడ కాంగ్రెసు సందర్భములో ఈయనతోనూ, కోలవెన్ను రామకోటీశ్వరరావుగారితోనూ కలిసి పనిచేసే ఆనందం కలిగింది నాకు. ఈయన గొప్పధనవంతుడు కాకపోయినా, నిరాశలేని తృప్తి జీవి! ఈవిధముగా ఈసంస్థ దేశభాషాసేవలు చేసి ధన్యమైనది. ఎల్లకాలమొక్కసంస్థయే చేయవలె ననటం న్యాయంకాదు. కాలము మారిన కొలదీ మనుష్యుల చిత్తవృత్తులు మారుతూ ఉంటవి! దానితో సేవా పద్ధతులు కూడా మారవలె! తత్కాలములో ఆంధ్రదేశములో విజ్ఞానం వెదజల్లినదీ సంస్థ. అనేక శాస్త్రాలను వాఙ్మయంలోనికి తెచ్చినది. చరిత్రకు నూతన జీవనము కల్పించినది. పరిశోధనకు త్రోవచూపినది. చిలుకూరి వీరభద్రరావుగారి "ఆంధ్రుల చరిత్ర" ఈసంస్థ చేసిన పనికంతకూ మకుటము. వీరభద్రరావుగారు♦ జీర్ణకర్ణాట సామ్రాజ్యము, తిమ్మరుసు, తిక్కన, శ్రీనాథుడు, శివాజీ, కర్ణసామ్రాజ్యము, నాయకురాలు మొదలైన రచనలనుచేసి పేరుపొందినారు. ఆంధ్రమహాసభవారు వీరిపరిశోధ

* బ్రిటిషిండియా చరిత్ర రచించినారు. ఇటీవలనే పరమపదించినారు.

♦ చూ: మల్లంపల్లివారి వ్యాసము— ఆంధ్రపత్రిక 17-5-1939.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నలకు మెచ్చి 'చరిత్ర చతురానన' అనే బిరుదము నిచ్చినారు. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో (28 సం, 1 సం.) వీరినిగూర్చి యీ క్రింది విధముగా వ్రాసినారు:

"ప్రథమము నుండియు వీరు సంస్కరణాభిలాషులు, ఆంధ్రభాషా, చరిత్రాభిమానులు, దేశోపకారి, ఆంధ్రకేసరి, పత్రికాసంపాదకులు. వివిధ గ్రంథ రచయితలు. వీరి లేఖిని వాదోపవాదముల ప్రళయ తాండవమును దల పించుననుట యతిశయోక్తి కాదు,... వీరి గ్రంథముల తోడను వ్యాసముల తోడను నాంధ్రులకొక నూతన యుగము ప్రారంభమైనది."



చిలుకూరి వీరభద్రరావు

అది ప్రథమ యత్నము కావటం చేత నిర్దుష్టముగా ఉండటానికి వీలులేదు. చారిత్రక పరిశోధకు లంతా దానిలో లోపాలను చూపించక, తమ పరిశోధనా ఫలముగా దానిని దిద్ది, కీర్తిశేషుడైన వీరభద్రరావుగారు శ్రమపడి చేసిన పనికి పరిణామాన్ని ఇచ్చి, దేశంవందనాలకు పాత్రులౌతారని ఆశిస్తున్నాను.

ఆంధ్ర చారిత్రక పరిశోధన మండలి :

కొన్నిసంవత్సరాల క్రిందట రాజమహేంద్రవరంలో "ఆంధ్ర చారిత్రక పరిశోధకమండలి" (Andhra Historical Reserch Society) అనే ఒక సంస్థ స్థాపించినారు. దానిపక్షమున ఒక త్రైమాసిక పత్రికకూడా ప్రచురిస్తున్నారు. ఆసంస్థ చేసేపనిఅంతా ఇంగ్లీషులో జరుగుతున్నది. రాళ్ళభండి సుబ్బారావు, భావరాజు వెంకటకృష్ణా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావు, *మారేమండ రామారావు, మొదలైన వారీసంస్థకు పట్టు కొమ్మలు. వీరిలో కృష్ణారావు రామారావుగార్లు సామాన్యంగా తెనుగులోకూడా వ్రాస్తూఉంటారు. వారు చాలా చరిత్రగ్రంథాలు పరిశోధించి వ్రాసినారుకూడాను. సుబ్బారావుగారు సామాన్యంగా ఇంగ్లీషులోనే వ్రాస్తూఉంటారు.

ఈ మండలివారు కొన్ని ఉత్సవాలుచేసి కొన్ని సంచికలు ప్రకటించి సాహిత్యచరిత్ర పరిశోధనలకు చాలా దోహదము చేసినారు. మొదట రాజరాజనరేంద్రుని పట్టాభిషేకోత్సవంచేసి "రాజరాజనరేంద్ర సంచిక" ప్రకటించినారు. ఈ ఉత్సవానికి కట్టమంచి వారధ్యక్షపదవి నధిష్ఠించినారు. తరువాత 'కళింగసంచికా, కాకతీయ సంచికా' కూడా ప్రకటించినారు. కాకతీయమహాసభ వరంగల్లులో జరిగినది. ఈసందర్భములో పరిశోధకులలో భిన్నత్వము వచ్చినది. పార్టీలైపోయినవి. ఈ సభావిషయములో ఈ మండలివారు చాలా శ్రమపడినారు. నిజాం కాలేజీ చరిత్రాచార్యులైన శిరుగూరు హనుమంతరావుగా రధ్యక్షత వహించినారు.

నవల:

వీరేశలింగం పంతులుగారు రచించిన "రాజశేఖర చరిత్ర" ప్రథమాంధ్ర నవల అని వెనుక మనవి చేసినాను. తరువాత చిలకమర్తి వారు వ్రాసిన నవలలను పరామర్శించినాను. నవల, నాటకము, ఈకాలపు సారస్వతవీథులలో ముఖ్యమైనవి. ఇవి యేసారస్వతములో ఎక్కువగా ఉంటవో అది గొప్పదని అంటారు. నాటకమెలా ఉన్నా నవల మాత్రము మనకు ఆంగ్లభాషాసంపర్కము వలన కలిగినదిగానే కనపడుతుంది. మనకూ కథలున్నవి. తల్లక్షణాలున్నవి. అగ్నిపురాణ లక్షణం చాలా పురాతనమైనది. సంస్కృతము మాట అలా ఉంచినా, మన ఆంధ్రులకు సహజప్రతిభగల కథావీథి ఉన్నది. కథాసరిత్సాగరం ఆంధ్రుల

---

* ఇటీవల మారేమండ రామారావు 'Journal of Andhra History & Culture' అనే ఆంగ్ల త్రైమాసిక పత్రిక పెట్టి సేవ చేస్తున్నాడు. ఇది గుంటూరులోని ఆంధ్ర ఇతిహాస సంశోధకమండలి పక్షాన ప్రకటిత మౌతున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాంప్రదాయానికి చెందినదే! ఆంధ్రదేశస్థుడై, అమరావతిలో ఉండి, పైశాచి భాషలో వ్రాసిన గుణాఢ్యపండితుని "బృహత్కథ" యొక్క ఉచ్ఛిష్టం కథాసరిత్సాగరం. నశించగా మిగిలిన భాగములో ఉన్న కథలకు సంస్కృతానువాదము దానిలో కథలు బృహత్కథలోనివి. కాబట్టి ఆకథలు ఆంధ్రులవి అనే చెప్పవచ్చు. కథాసరిత్సాగరమంతా ఒక్క కథ కాదు. కొన్ని కథల యొక్క సంపుటి. అనేకకథలు అందులో ఉన్నవి.

కాని ఏది నవల అనబడుతున్నదో దానికీ దీనిలోనికథలకూ భేదం కనపడుతున్నది. మనకథలలో కథాకథనమే ముఖ్యకార్యం. కాని నవలలో పాత్రోన్మీలనమూ, నాటకీయతా, మనస్తత్వమూ, సంభాషణ ప్రాముఖ్యమూ మొదలైన గుణాలు తక్కువ. ఈగుణాలు చేర్చి మొదట కథలో మార్పు కలగజేసినవాడు వీరేశలింగంపంతులు. తరువాత స్కాటును ఆదర్శముగా పెట్టుకుని నవలను రచించినాడు చిలకమర్తి. అప్పటినుంచి కొంచెము నవలావీధి తలయెత్తి దేశము నలుమూలలా నవలాకారులు వెలువడినారు. కాని సంపూర్ణపరిణామముకల నవల తెనుగులో అప్పటికికాదు ఇప్పటికీ వెలువడలేదనే చెప్పవలసివస్తుంది.

కొందరు ఇరువదవశతాబ్ద ప్రథమదశకాన్ని నవలాయుగారంభకాల మనినారు. అది కొంతవరకు నిజమే. 1910 సంవత్సరము నాటికి చిలకమర్తి వారి నవలలే గాక కొన్ని గ్రంథప్రచురణసంస్థలు వెలువడి నవలాప్రకటనానికి పూనుకున్నవి. విజ్ఞానచంద్రిక, ఆంధ్రప్రచారిణి, ఆంధ్రభాషాభివర్ధని, మొదలగుసంస్థలు పుట్టి నవలకు స్థానమును కల్పించినవి! పై మూడింటిలో ప్రచారిణి కేవలము ఒక్క నవలాప్రచురణమే ఆశయముగా పెట్టుకొని ఉన్నది. నవ్యసాహిత్యవ్యాసములో నవల ప్రథమసోపాన మనవచ్చును.

ఈ నవలలను వాని కథావస్తువునుబట్టి ముఖ్యమైన ఐదువిధములుగా భాగింపనగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(1) కేవల ప్రణయనవల
(2) చారిత్రక నవల
(3) సాంఘిక నవల
(4) అపరాధ పరిశోధకనవల
(5) శాస్త్రవిషయ ప్రబోధకనవల

ప్రతిదానిలోకూడా ఏదో ఒక ప్రణయగాథ అంతర్వాహినిగానే ఉంటుంది. కాని మొదటిదానిలో తప్ప మిగిలినవానిలో ఆగాథ కెక్కువగా ప్రాముఖ్యములేదు. పేరునుబట్టి యే విషయము ముఖ్యమో తెలియగలదు. వీనిలో అన్నిరకముల నవలలు మనభాషలో వెలసినవి. కుప్ప తిప్పలుగా నుండి తుదకు మురికినీటికాలువగా ప్రవహించు గతి పట్టిన దీసారస్వతవీధికి. ఆంగ్లములోనూ ఇతర ఫ్రెంచిరష్యన్ భాషలలోను గొప్పరచయితలు నవలాకారులుగా కనపడుదురు. ఆప్రకారమే మన భాషలో కూడా నవలాకారులలో గొప్పపేరులు గలవారున్నారు. ప్రథమదినములలో పంతులుగారి తరువాత చిలకమర్తి, వేంకటపార్వతీశ్వర, శివశంకరులు; వేలాల సుబ్బారావు, భోగరాజు నారాయణమూర్తి, కేతవరపు వేంకటశాస్త్రి, ఎ. వి. నరసింహంపంతులు, దుగ్గిరాల రాఘవచంద్రయ్య సచ్ఛాస్త్రి మొదలగువా రున్నారు. వీరి రచనలలో ప్రణయ, చారిత్రక నవలలే కనపడుతున్నవి. రాజశేఖరచరిత్రి తరువాత సాంఘిక నవలకు రచయిత లంతగా ప్రాముఖ్యాన్ని ఇయ్యలేదు.

ఈకాలములో బంగాళీ మహారాష్ట్రుల ప్రాముఖ్యము ఆంధ్రంపైన యెక్కువగా పడటము ప్రారంభించినది. అప్పటికే ఆంధ్రభాషలలో అన్నివిధాల నవలలూ ప్రచారములో ఉన్నవి. అపరాధపరిశోధకనవల కూడా తలయెత్తినది. ఆంధ్రప్రచారిణివారి "లక్షరూపాయలు" ఆరకానికి చేరినవానిలో ఒకటి. కాని ప్రతినవలలోను ప్రణయము హేతువుగానో మరోహేతువుగానో పాత్రలు ఎత్తుపైయెత్తులు వేయటము ఒకగుణము. ఈఅపరాధపరిశోధకతత్వం ఈ ఎత్తుపైయెత్తులలో నుంచేపుట్టినట్లు కనపడుతుంది. మన ప్రథమనవలలు ఇతర భాషాసంప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్యము కలవి కాబట్టి సన్నివేశాలు, కథాస్థలులు మన దేశానికి సంబంధించి ఉండవు. తుదకు పేర్లుకూడా పరాయివానిగానే కనపడుతూ ఉంటవి. వానిని చూస్తే ఎక్కడనో బెంగాలులోనో, మహారాష్ట్రంలోనో, ఆరావళీపర్వతాల్లోనో ఢిల్లీ పట్నంలోనో ఉన్న సన్నివేశాలతోనూ, పాత్రనామాలతోనూ, ఆచారవ్యవహారాలతోనూ నిండి ఉంటవి. అప్పటికికాదు కొన్ని ఇప్పటికీ ఆలాగే ఉన్నవి. చదువుతూ ఉంటే కొత్త స్థలంవెళ్ళి తోవతప్పి గ్రుడ్డు మిటకరించినట్లు ఉంటుంది. ఇటీవల కొన్ని సంవత్సరాలనించీ కొంచెము మారినట్లు కనపడుతుంది. ఉన్నవవారి "మాలపల్లి" వచ్చి దృష్టిని చాలా మరల్చినదని స్పష్టముగా చెప్పవచ్చు. కొంచెము మనవారి దృష్టి భూమికి దిగినది. ఈపరిస్థితులు నాటకానికి కూడా వర్తిస్తవి. చారిత్రికనాటకాలు కూడా మహారాష్ట్రులయొక్కా, రసపుత్రులయొక్కా, కథావస్తువులతోనే చాలా ఉన్నవి. ఆంధ్రుల చరిత్రను గ్రహించి నాటకాలు వ్రాసేవారు చాలా అల్పసంఖ్యాకులు.

నవలవిషయమై చర్చించేటప్పుడు ఒకవిషయాన్ని మనవిచేయవలెను. ఇంతకాలము స్వాతంత్ర్యప్రణయము వస్తువుగా గల వృథాప్రచారమెందుకు లేదు? ఈప్రశ్నకు సంస్కృతసాహిత్యము సమాధాన మిస్తున్నది. స్వాతంత్ర్యప్రేమ మన హిందూసంస్కృతికి సహజప్రకృతి కాదు. వర్ణాశ్రమధర్మాలు ముఖ్యసూత్రాలుగా గల హిందూసంఘములో స్వయంవరము ఒక్కక్షత్రియులకే చెప్పబడినది. వివాహాలు అనేకవిధాలుగా ధర్మశాస్త్రాలలో కనపడతవి. కాని అవి అన్నీ ఆచరణలోనే లేవు. రాక్షసవివాహము పురాణాలలో కూడా క్వాచిత్కముగా కనపడుతుంది. ఏరుక్మిణీపరిణయమో అటువంటిది. గాంధర్వవివాహము కూడా క్షత్రియకన్యలకే ఉన్నట్లు పురాణాలను చూస్తే తెలుస్తుంది. మన సంస్కృతకవులు నాటకరచన చేసినప్పుడు సామాన్యముగా క్షత్రియులనే నాయికానాయకులుగా చేసినారు.* భాసుడు, కాళిదాసు,

* మాలతీమాధవాదులు క్వాచిత్కంగా ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదలగు ఉత్తమనాటకకర్తల నాటకాలన్నింటిలో కూడా నాయికా నాయకులు క్షత్రియులే !

ధర్మశాస్త్రములు 8 విధముల వివాహములను నిర్ణయించినాయి. స్త్రీపురుషు లేవిధముగా కలిసినా కలవటం జరిగిన తరువాత దానిని గట్టిచెయ్యటమే హిందూసంప్రదాయము. వివాహము పవిత్రము. అందు చేత అట్టి పవిత్రసంస్థ తల్లిదండ్రులయొక్క సమ్మతిమీద ఆధారపడి ఉండటం ఉభయులకు శ్రేయస్కరము. అన్నివిధముల వివాహములలో పెద్దలు చేసేటువంటి దానికే యెక్కువ గౌరవము.‖ తుదకు వైశ్య శూద్రులలో కూడా పెద్దలు చేసే వివాహమే పరమావధి. కాబట్టి స్వచ్ఛందప్రేమ ప్రాచ్యసంప్రదాయానికి కొంచెము విరుద్ధము. కాబట్టే నవల— ప్రణయం వస్తువుగా కల్గినది— యెక్కువగా ప్రచారానికి రాలేదు. మిగిలిన చారిత్రక సాంఘిక, అపరాధపరిశోధక నవలకు కూడా ప్రణయగాథ అంతర్లీనముగా ఉండటంచేత వానికి యిదేమాట చెల్లుతుంది. తెనుగు ప్రబంధాలు కూడా యీసూత్రమునకు బద్ధములే! ఈకాలం అన్నిటిలోను స్వేచ్ఛకోరేకాలం కాబట్టి ప్రణయానికి కూడా ఆఅవస్థ పట్టటం న్యాయమే!

ఈవిషయములో మరిఒకమాట కద్దు. నవల సారస్వతభాగము కాబట్టి, నవలలో నీతి అవసరమా అనే ప్రశ్నకు పెద్దవిషయమే సమాధానమిస్తుంది. దాన్ని స్థలాంతరములో చర్చిస్తాను. కాని ఒక్కమాట చెప్పక తప్పదు. కవికర్మ మిక్కిలి గొప్పది. సంఘోద్ధరణం కవి కర్తవ్యాలలో ఒకటి. కాబట్టి సంఘములో అవినీతిని ప్రోత్సహించటం

‖ While marriages in which personal inclination is subordinated rank high, those by mutual choice (gandharva). force (Asura) come lower."

— Sir Radhakrishnan,(The Hindu view of life)

"Marriage is not the end of the struggle; but the begining of a strennous life where we attempt to realise a larger ideal by subordinating our private interests amd inclinations."

(Ibid P 85)

"ధర్మప్రజాసంపత్త్యర్థం స్త్రియముద్వహే"—(సంకల్పమ్)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్రము కవికి కూడనిపని. అవినీతి ఉండదని కాదు. ఉంటుంది. దాన్ని చిత్రించవలసినప్పుడు తద్వైముఖ్యం కలిగేటట్టు చిత్రించవలెనే కాని యువకహృదయాల్లో అవినీతిబీజాలు నాటడము న్యాయంకాదు. *

తుదకు నవలానాటకకారుల కొక సూచన. తమ గ్రంథాలలో మన జాతిచరిత్రనూ, మన సంఘాన్ని, జీవితాన్ని గ్రహించి కథావస్తువులుగా చేస్తే జాతికీ భాషకూ కూడా ఉపకారమౌతుంది. వెనకటి యుద్ధానంతరం కొందరు ఈవిషయాన్ని గ్రహించారు. ఈవీధీ సంచారం ముందు మనము మరల చెయ్యవలసి వస్తుంది. అప్పుడు మరల ముచ్చటించుకుందాము.

ఇతర గ్రంథమాలలు:

విజ్ఞానచంద్రికా గ్రంథమాలతోపాటు ఇంకా కొన్ని గ్రంథమాలలు లేచినవి, బందరులో "ఆంధ్రభాషాభివర్ధనీ గ్రంథమాల", 1908 ప్రాంతములో స్థాపింపబడినది. ఈ గ్రంథమాలలో కొన్ని గ్రంథాలు ప్రచురింపబడ్డవి. వివేకానందస్వామి జీవితం, మొదలైనవి

---

* "The perfectly ethical marriage is the monogomous one."
(The Hindu view of Life)

"ప్రేమధర్మానికి లొంగి ఉండాలని అంటారు. (పురాణ పంథావారు) నవ్యమార్గం వారు ధర్మమే ప్రేమకు లొంగి ఉండవలె నంటారు."

— పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి

కాని ప్రేమ వ్యక్తిగతం. ధర్మం సంఘగతం కూడాను. సంఘం వ్యక్తి అంతర్భావుకం. ధర్మం సంఘంకంటె కూడా విశాలం. కాబట్టి శతపంచాశన్న్యాయంచేత వ్యక్తి, సంఘం, కూడా ధర్మానికి లోబడక తప్పదు. ధర్మానికి లోబడని సంఘం ప్రపంచ శత్రువు, సంఘానికి లోబడని వ్యక్తి సంఘ శత్రువు.

"While the pursuit of wealth and happiness is a legitimate human aspiration, they should be gained in ways of righteousness (Dharma) if they are to lead ultimately to the spiritual freedom of man (Moksha). Each one of these ends (ధర్మార్థ కామమోక్షములు) requires ethical discipline".

(The Hindu view of Life P 81)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొప్ప గ్రంథాలే!♦ కాని ఈ గ్రంథమాల యెక్కువకాలము పని చెయ్యలేదు. బందరులో ఉండే రాజకీయవాతావరణమే దానికి కారణము. వ్రాసేవారూ చదివేవారూకూడా ఉద్రేకపూరితులై రాజకీయరంగంలో పనిచేయటం వచ్చేటప్పటికి గ్రంథమాల మూల పడినది. ఈమాదిరిగా స్థాపింపబడిన గ్రంథమాలలో "ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల" చెప్పదగినదిన్నీ, చాలా భాషాసేవ చేసినదిన్నీ అని చెప్పవలె.

కొవ్వూరు చంద్రారెడ్డిగారు సారస్వతప్రియుడు; ఉత్సాహవంతుడు. ఆయనకు వెంకటపార్వతీశ్వరకవులు (బాలంత్రపు వెంకటరావు, ఓలేటి పార్వతీశం) దొరికినారు. ఈ జంటకవులు మంచి కవితాపాటవం కలవారు. ఉదాత్తమైన కవిత్వం చెప్పగల సమర్థులు. ఈ గ్రంథమాల మొదట తణుకులో అయ్యగారి నారాయణమూర్తిగారి సంపాదకత్వములో స్థాపింపబడి తరువాత నిడదవోలు చంద్రారెడ్డిగారి ఆధిపత్యం క్రిందికి వచ్చినది. కవులుకూడా అప్పుడు మంచియౌవనంలో ఉన్నారు. మంచి ఓపికా, పట్టుదలా, కలిగిఉన్నారు. పోషకుడూ, వీరూకూడా రైలుబండివలె నడిపినారు గ్రంథమాలను. "వసుమతీ వసంతం" "దుర్గేశనందిని" "చతుర చంద్రహాసం" మొదలైన నవలలు * రైలుపట్టాల మీద బండితర్వాత బండి నడిచినట్లు ఒకదానివెంబడి ఒకటి చొప్పున నిరంతరంగా వచ్చినవి. పాఠకులు ఎప్పుడు వస్తుందా పోస్టు అని కనిపెట్టుకుని ఉండేవాళ్లు. "వసుమతీ వసంతం" మొదట చదివి మోహితుడనై పోయినాను నేను. ఏమి వర్ణనలు! ఏమి ప్రేమాలాపాలు! ఏమి భావశబ

♦ వివేకానందుని పవిత్రవాక్యాలని కంభంపాటి విశ్వనాథంగారొక గ్రంథం వ్రాసినారు: మైలాపూరు రామకృష్ణాశ్రమంవారు ఇటువంటి గ్రంథాలు కొన్ని తెనుగులో వ్రాయించి ప్రకటించినారు.

* "నవలారచన: తెలుగు, ఇతర భాషలు"—ఆంధ్రపత్రిక 26-1-41, 2-2-41 "శారద" లో నవలపై గర్భాయజ్ఞేశ్వర సోమయాజులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లతలు! ఏమి క్రియాప్రతిక్రియలు! నవల మిక్కిలి రసవంతంగా ఉన్నదని తోచినది.♦

ఈ గ్రంథమాలలో నవల లీ దేశములో వ్రాసినవారికందరికి ప్రేరకాలని నానమ్మకం! పెద్దవికాక అనుబంధాలని చిన్నవికూడా ప్రకటితాలైనవి. 'లక్షరూపాయలు' మొదలైనవికూడా రసవంతాలుగానే ఉండేవి. అపరాధ పరిశోధకనవలకు కూడా బీజమిక్కడనే పడినదని నా నమ్మకము. మొత్తంమీద యీ గ్రంథమాలవారు నవలా వాఙ్మయాన్ని చాలా అభివృద్ధిచేసినారనక తప్పదు. దీనిలో ప్రచురించినవన్నీ దాదాపు పరివర్తనాలే. ఆ పరివర్తనాలూం ఎక్కువగా బంగాళీ, కన్నడ భాషలనుంచే! కొన్ని "Les miserables", "Faust" వంటివి ఇంగ్లీషులోనుంచి కూడాను.* స్వతంత్రాలు చాలాతక్కువ. విజ్ఞానచంద్రిక వారు ప్రకటించిన 'విమలాదేవీ' త్యాదినవలలకూ, వీనికీ ఇదిముఖ్య భేదము. ఈ భేదము సామాన్యమైనదికాదు. దాదాపు వీనిలో ముప్పాతికపాలు, అక్కడక్కడా జాతీయభావాలూ ప్రకృతిచిత్రవర్ణనలూ ఉన్నా, శృంగారరసప్రధానాలై తద్రసనిర్వహణములో ఉపయోగించే సంభాషణలు ప్రేమపూరితాలౌటచేత ఈనవలలు ప్రజల నాకర్షించినవి. ఆడవాళ్ళకు అందులో ఉద్యోగస్థుల భార్యలకు కాలక్షేపానికి చాలా ఉప

♦ ఆ సమూనాలో ఒక నవల వ్రాసినాను కూడాను. నా అదృష్టంచేత ప్రచురించలేదు. దానికి ఒక కారణం ఉన్నది. నేను "లవంగి" అని పేరుపెట్టినాను. నేను చదువుకునిమురుస్తూ, నా స్నేహితులకు చదివి వినిపించి "బాగా ఉందా" అని వారిచేత ఉన్నదనిపించుకుంటూ, కొన్నిచోట్ల చిన్న మార్పులుచేసి, మళ్ళీ చదువుకుని, ఇక ప్రచురించుదామని అనుకుంటూ ఉండగా, "లవంగి" అనే పేరుతో ఎవరో ఒకపుస్తకం ప్రచురించినారు. దానితో నాకు నిరుత్సాహమైపోయింది. దానిలో రెండు అధ్యాయాలుమాత్రం ప్రత్యేకంగా ఒకచిన్నకథచేసి 1913-14 సంవత్సరంలో కృష్ణాపత్రికలో ఒక "చిన్నకథ" అనే శీర్షిక ప్రచురించినాను.

* "Though many of these books published in this series are either translations or adaptations of Bengali or Canarese novels there are a few that claim to be original and the present book is one of them."

—'మాల్యసుందరం' పీఠిక, కొమర్రాజు లక్ష్మణరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరించినవి. వీనిలో ఎక్కడనో కొన్ని "ప్రమదావనం" మొదలైనవి ఆంధ్రచరిత్రకు సంబంధించినవిఉన్నవి. మొదట మొదట ప్రేమ ప్రధానముగా ఉన్నవి తర్వాత తర్వాత అపరాధపరిశోధకాలుగా మారినవి. జిత్తులు! ఎత్తుపై ఎత్తులు! ఒక్కొక్కప్పుడు నమ్మటానికవీలులేని విషయాలు! హఠాత్సమావేశాలు! ఈవిధముగా ఈరెండురకాల నవలలూ, గతానుగతికాలై పోయినవి! వీనినిచూచి ఆంధ్రదేశములో అన్నిమూలలా నవలాకారులు బయలుదేరారు, హత్యలేకుండా‡ నవలే లేదనిపించినది, కొన్నినాళ్లు.*

చంద్రారెడ్డిగారు కొన్ని సంవత్సరాలకు కీర్తిశేషులైనారు. గ్రంథమాలకూడా విజ్ఞానచంద్రికవలె ప్రచ్ఛన్నముగా ఉన్నదని నాఊహ. కొన్నాళ్ళు రాజమహేంద్రవరములో లక్ష్మీపుత్రుడై, సారస్వతప్రియుడైన అద్దేపల్లి లక్ష్మణస్వామిగారిచేతులలో ఉన్నది.♦

కొంతకాలానికి ఈ గ్రంథమాల మళ్ళీ కొంచెము విజ్ఞానచంద్రికవలెనే తలెత్తినది. కాకినాడ కార్యస్థానమైనది. కొన్నిగ్రంథాలుకూడా ప్రచురణమైనవి. ఈ "గ్రంథమాల" వారు ఆంధ్రభాషకు నవలాప్రచురణముమూలముగా అమోఘమైన సేవ చేసినారు. తెనుగులో ఉన్న నవ

---

‡ రైళ్ళల్లో అమ్ముతూండేవారు! పైన "వెల ఎనిమిదణా"లుండటం, అణా కిచ్చిపోవటం! పిల్లలు-పెద్దలు, ఆడవారు-మొగవారు భేదం లేకుండా వీనిని కొనటం! ప్రతివారి యిళ్ళలో ఇవే! చిత్రవిచిత్రాలైన ఆకర్షించే పేర్లు! అవెంత ఆశ్చర్యకరంగా ఉంటే అంత ఖర్చు! తుదకీ నవలా వాఙ్మయం చెత్తకిందికి దిగినది.

* ఈ యుగానికి వీరే (వెంకటపార్వతీశ్వరకవులు) కవులనికూడా కొందరన్నారు (ఆంధ్ర వాఙ్మయ చరిత్ర సంగ్రహం). 1943 డిసెంబరు నెలలో వేంకటపార్వతీశ్వర కవులకు రాజమండ్రిలో అఖండసన్మానం చేసినారు. వారి కృతులన్నీ ప్రచురించవలెనని సంకల్పించి కొన్ని ప్రచురించినారు. ఆంధ్రదేశమంతా వారికి ప్రణతులు సల్పినవి. ఈ ఉత్సవసందర్భములో విస్సా అప్పారావుగారు, తల్లావఝులవారు చేసిన కృషికి వారు వందనీయులు. ఆంధ్రప్రచారిణీ సంఘం పునరుజ్జీవముతో గ్రంథ ప్రచురణాదికం జరుపుతున్నది.

♦ "We have to congratulate the organisers of this series and their noble patron M. R. Ry Addepalli Lakshmanaswamy Naidu Garu......" (Ibid)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లలో ముప్పాతికవంతు వీరి ప్రచురణాలే. వీరిద్దరు కవులు♦ కూడా ప్రతిభాశాలురు. ఈ జంటకవులు వెనుకటి సంపద్రిదాయములో భాష వ్రాసినప్పటికీ విసుగు లేకుండా నూతనభావాలతో గీతావళి వ్రాయటములో చాలా సమర్థులు. వీరి 'ఏకాంతసేవ' చాలా భావగుంభితముగా ఉంటుంది. వీరి కవిత్వములో ఉన్న ఒక విశేషమేమిటంటే పద్యపాదాలూ, భావమూ తీగెలవలె సాగుతవి. భావములో పౌనః పున్యము ఉంటుంది.* నవలలో వర్ణనలు కూడా చాలా పొడుగు. ఎంత వ్రాసినా తనివి లేదు. ప్రమదావనము చూడండి! కథ చాలా చిన్నది! ఎందుచేత? ముప్పాతికకుపైగా వర్ణనలే! కేవల దృశ్యాలవర్ణనలే కాదు. చిత్తవృత్తులయొక్క, మనస్తత్వముయొక్క, విషయాలయొక్క, విషయసాంకర్యముయొక్క సన్నివేశాలయొక్క వర్ణనలు హృదయంగమముగానే ఉంటవికాని తీపికూడా ఎంత తినగలము? భావవృత్తవైవిధ్యము పఠన ప్రేరకము! ఈలోపము ఇటీవల వ్రాసిన నవ్యకావ్యాలకన్నిటికీ ఉన్న లోపమే! కాని, అదే గేయమైతే కొంతవరకు ఆలోపము కనిపించదు. బాలనాగమ్మకథా, బొబ్బిలికథా ఇందుకు ఉదాహరణములు.



వేంకటరావు, పార్వతీశం

♦ బాలాంత్రపు వేంకటరావు (జననము 1881)
ఓలేటి పార్వతీశం (జననము 1882)

* ఒకే భావను అనేక విధాలుగా చెప్పడముంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామ విలాస గ్రంథమాల:

చెలికాని లచ్చారావు

ఆకాలములోనే పిఠాపురము దగ్గర చిత్రాడలో చెలికాని లచ్చారావుగారుండేవారు.♦ ఈయన దగ్గర ఆస్థానకవి‡ వంగూరు సుబ్బారావుగారు! ఈయన సామాన్యుడుకాడు! ఆంధ్ర సారస్వతోత్సాహము ఆయనకు ఉన్నంతనే నెవ్వరిదగ్గర చూడలేము. ఆయన ప్రేరణముచేత "రామవిలాస గ్రంథమాల" ఒకటి స్థాపితమైనది. అప్పటి యుగధర్మము నవలారచన. గ్రంథమాలలో కూడా కొన్ని యెన్నతగిన నవలలు ప్రచురింపబడినవి. వంగూరి "ప్రభాతము" ఆంధ్రుల చరిత్రకు సంబంధించిన నవల. ఈ సుబ్బారావుగారు కొన్ని చిన్నకథలే కాకుండా

♦ కొన్నాళ్ళు చిత్రాడ సారస్వత కేంద్రాలలో ఒకటిగా ఉండేది. లచ్చారావుగారు గొప్ప భాషాసేవకుడు, పోషకుడూను. కవులు, పండితులు అనేకమం దీయన పోషణలో ఉండేవారు. ప్రతిసంవత్సరము కవిసమ్మేళనాలను జరిపేవాడు. చాలా ఉత్సాహవంతుడు. 'ఆంధ్రభాషావిలాసిని' మాసపత్రికను 1923లో స్థాపించి సారస్వత సేవ చేసినాడు. చెలికాని సుబ్బారావు, లచ్చారావు తర్వాత కొన్నాళ్ళు నిర్వహించినాడు.

"కే. వి. లక్ష్మణరావుగారు, చెలికాని లచ్చారావుగార లారంభించిన పరిశోధనోద్యమములు పెంపొందించుట విద్యావంతుల విధ్యుక్త ధర్మమై యున్నది.

—కవిత్వవేది.

‡ ఇతను 'వసుంధర' అనే పక్షపత్రిక 1915లో పెట్టి విజ్ఞానానికి తోడ్పడినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంగూరి సుబ్బారావు

'ఆంధ్రవాఙ్మయచరిత్ర'* 'వేమన యోగి' 'శతకకవులచరిత్ర' అనే గ్రంథాలు రచించినాడు. ఈ ఆంధ్రవాఙ్మయ చరిత్రను ఆంధ్ర పరిశోధకమహామండలిఅనిఒకటి స్థాపించి తత్పక్షాన ప్రచురించినాడు. ఇది ఒక నూతనముగా నూతనపద్ధతులమీద రచించవలెనని ఉద్దేశించినాడు. కట్టమంచివాడు దీనికి పీఠిక రచించినాడు. ఆకాలములో నూతనత్వానికీ కట్టమంచివారికీ అవినాభావసంబంధము.

---

* ఈయనకు ఆంధ్రాభిమానము చాలా మెక్కువ. ఈయనా తెల్లాప్రగడ సూర్యనారాయణగారూ, భాగవతుల లక్ష్మీపతిశాస్త్రిగారూ, నేనూ, 1909 ప్రాంతములో పూనాలో జరిగిన "ప్రథమ ఓరియంటల్ కాన్ఫరెన్సుకు" పోయినాము. మాకు ఫెర్గూసన్ కాలేజీహాస్టలులో బస ఇచ్చినారు. డాక్టరు గుణేగారువచ్చి మాకు బస వగైరాలుచూపి సహాయముచేసినారు. ఆభవనములో కొంతభాగము "మద్రాసు ప్రతినిధులు"అనే శీర్షికతో మద్రాసువారికీ మాకూ కలిపి ప్రత్యేకించినారు. అది సుబ్బారావుగారికి కంటకమైనది. గుణేగారిని పిలచి సగంవచ్చిన యింగ్లీషులో "మాకు మద్రాసువారనిపించుకోటము సిగ్గు, మేము ఆంధ్రులము! ఆంధ్రప్రతినిధులని వేరే బల్లకట్టినదాకా మేము ఆగదులలో ప్రవేశించము"అని గట్టిగా చెప్పినాడు. ఆయన అప్పుడు మార్పించి తెప్పించి కట్టినతర్వాత మేమాభవనములో ప్రవేశించినాము. చూచినారా సుబ్బారావుగారికి ఎంత పట్టుదలో?

తెల్లాప్రగడ సూర్యనారాయణ "సువర్ణలేఖ" అనే వారపత్రికను తణుకునుంచి 1917 ప్రాంతాలలో సంపాదకుడుగా ఉండేవాడు.

భాగవతుల లక్ష్మీపతిశాస్త్రి, కొండా సుబ్బారాయుడు కలిసి 'యాజ్ఞవల్క్య' అనే మాసపత్రిక తెనాలినుంచి 1923లో ప్రారంభించి, యాజ్ఞవల్క్య సంఘోన్నతి కొరకు పాటుపడినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కవుల జీవితములుమాత్రము పరిశీలించినచో భాషాసమిష్టి యొక్క చరిత్రము చక్కగా వేద్యము కానేరదు. వ్యష్టికన్న మొత్తము మీద సమిష్టిప్రధానము. వాఙ్మయసర్వస్వము యేకసత్తుగాగాని చరిత్ర శోధనము చేసినవారిలో వంగూరు సుబ్బారావుగారు ప్రథములు. ఈ చరిత్రలోని విషయము లితరగ్రంథములలో గన్పట్టినప్పటికిని, కర్త గారిదృష్టియు నవికూర్చబడినతీరును వేరు. దీనికి మార్గదర్శకములైన గ్రంథములు పాశ్చాత్యభాషలలో వేనవేలున్నవి. మనభాషయందు నాకవి యగోచరములు." అన్నారు రెడ్డిగారు పీఠికలో!

రెడ్డిగారి సర్వదృక్పథమూ, సుబ్బారావుగారి గ్రంథగుణ దోషాలూ పైవాక్యాలలో ఉన్నవి. సుబ్బారావుగారి గ్రంథముమాత్రము నూతనదృక్పథముతో ఉన్నా, సంపూర్ణముగాగాని, చాలావరకుగాని మన అవసరాన్ని నిర్వర్తింపలేదనీ, పట్టిచూస్తే మరొకచోటికి వెళ్ళకుండా ఆధికారికముగా తీసుకోదగిన అభిప్రాయాలు లేవనీ, కాని ఆయన చేసిన పనికి మాత్రము మనము ఆయనకు కృతజ్ఞులమై ఉండవలసినదేననీ, నామనవి. ముఖ్యవిషయానికి అప్రస్తుతాలైన ప్రసంగా లనేకా లిందులో ఉన్నవి! ఆంధ్రవాఙ్మయముయొక్క విశిష్టగుణా లేమిటి అంటే దీనివల్ల తెలుసుకోటానికి వీలులేదు. అంతేగాక 1914 సంవత్సరములో ప్రచురించిన రెడ్డిగారి "కవిత్వతత్త్వ విచారము" లో చెప్పిన కొన్ని విషయాలయొక్కా పద్ధతియొక్కా ప్రతిధ్వను లిందులో విన్పిస్తూ ఉన్నవి!

ఆయనకు ఆంధ్రదేశసేవ చెయ్యటానికి భగవంతు డాయుర్భాగ్యమియ్యలేదు. పొడుగాటి కాయం, మంచి మీసం, హస్తభ్రమణాలతో కూడిన మాటలు, గోదావరిజిల్లా ఉచ్చారణా, శరపరంపరగా వచ్చే సంభాషణా, నాకు ఇప్పటికీ హృదయములో చిత్రితాలై పోయినవి!*

/* "వేగుచుక్క గ్రంథమాల" ఒకటి బరంపురములో స్థాపితమైనది. తాపీ ధర్మారావుగారు సంపాదకుడు. ఈమాలవారుకూడా కొన్ని నవలలు ప్రచురించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సరస్వతీ గ్రంథ మండలి :

కొన్ని సంవత్సరాల తర్వాత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు రాజమహేంద్రవరములో 'సరస్వతీ పవర్ ప్రెస్' అనే ఒక ముద్రశాలపెట్టి ఒక గ్రంథమండలిని స్థాపించినారు. దానిపేరు "సరస్వతీ గ్రంథమండలి". దాని ఉద్దేశ్యముకూడా నవలాప్రచురణమే! దాని పక్షానకూడా కొన్ని నవలలు ప్రచురింపబడినవి. తల్లావజ్ఝలవంటి మహామహులు ఈమండలిలో నవలలు వ్రాసినారు. ఈయన ఈమాలకు కొన్నాళ్ళు సంపాదకుడుగా ఉన్నారు. వీటిలోనివికూడా చాలాభాగము పరివర్తనాలే అనవలసి వస్తున్నది. ఈ గ్రంథమండలికూడా ప్రచారిణీగమనాన్నే అనుకరించినది. ఈవిధముగా ఆకాలములో అనేక గ్రంథమాలలు స్థాపితాలైనవి. నవలా ప్రచురణములో ఈ గ్రంథమాలలు చాలా కృషిచేసి మొత్తముమీద సారస్వతసేవ చేసినవనే చెప్పవలె!

ఆంధ్ర గ్రంథ మాల :

కొన్ని సంవత్సరాలనించీ విశ్వదాతగారు "ఆంధ్రగ్రంథమాల" అని స్థాపించి కొన్ని గొప్ప గ్రంథాలు ప్రచురించినారు. దీనికీ వెనకటి గ్రంథమాలలకూ చాలా భేదము ఉన్నది. ఇది వర్తకపద్ధతిమీద స్థాపితమైనది. వెనకటివి జనాదరణముమీద ఆధారపడి స్థాపించినవి. ఈ గ్రంథమాలలోకూడా "పండితారాధ్య చరిత్ర", "బసవపురాణము" వంటి ప్రాచీన గ్రంథాలు ప్రచురితాలైనవి. వేటూరి ప్రభాకరశాస్త్రి, చిలుకూరి నారాయణరావుగారలు వీటికి వ్రాసిన పీఠికలు విశిష్టమైనవి!

ఆంధ్ర పత్రికా స్థాపనము :

ఈ గ్రంథమాలవారు ఆంధ్ర వాఙ్మయ సూచిక (ముద్రితాముద్రిత గ్రంథ పట్టిక) యొకటి ప్రచురించినారు. ఈ గ్రంథకర్త వ్రాసిన 'తంజాపురాంధ్ర నాయకరాజ చరిత్ర' వంటి పరిశోధక గ్రంథాలను అచ్చువేసినారు. వేలూరివారు అనువదించిన 'గాంధీగారి ఆత్మకథ' ఈ గ్రంథమాలలోనే ప్రచురితమైనది. విశ్వదాతగారు 'భగవద్గీతా వ్యాఖ్య' వ్రాసి ఈ గ్రంథమాలలో చేర్చినారు. అంతకు పూర్వమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బెల్లంకొండ రామారావుగారి భగవద్గీతవ్యాఖ్య ప్రచురించినారు. యోగశాస్త్ర గ్రంథములు, నాటకములు, నవలలు, చరిత్రలు అనేకము ప్రకటించినదీ గ్రంథమాల!

కాశీనాథుని నాగేశ్వరరావుగారు (1867_1938) మొదట బొంబాయిలో వైద్యక్రియలను తయారుచేస్తూ "విలియం కంపెనీ" అనే పేరుతో మందుల వర్తకము మొదలుపెట్టినారు.* క్రమముగా ద్రవ్యవంతుడైనాడు. మొదటినించీ లేనిదినాల్లోకూడా యీయన హృదయము చాలా ఉదారమైనది. ఈయన బొంబాయిలో ఉన్నకాలములో మనవారెవ్వరు బొంబాయిపోయినా వీరి ఇల్లే బస. ఒక సత్రంలాగుండేది. "త్యాగాయభోగాయచ" అన్నట్లు రెండూ కూడా చేసినాడు మహానుభావుడు! ఆ "విలియం కంపెనీ" ప్రచారము కోసము "ఆంధ్ర పత్రిక " పుట్టినది. మొదటమొదట ప్రకటనలూ, మందులను గురించిన పాటలూ ఉండేవి! క్రమముగా అది వారపత్రిక అయినది. * కాని అంత యెక్కువగా ప్రచారములోనికి రాలేదు. చందాదారులుమాత్రము కొంతమంది ఉండేవారు. ఈ పత్రికకయ్యే ఖర్చంతా మందులదుకాణము భరించేది. ఇలా వర్తకమూ పత్రికా ఆస్తిగా బొంబాయిలో చక్కగా కాలక్షేపము చేస్తూ ఉండేవాడు విశ్వదాత.

---

* ఈవిలియం కంపెనీవారి "తామరమందు" చాలా ప్రసిద్ధికెక్కినది. ఆమందు ద్వారా విశ్వదాతేగారికి "లక్ష్మితామర" వ్యాపించటము మొదలుపెట్టినది.

పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసు సువర్ణోత్సవానికి వ్రాసిన (ఆంగ్ల) కాంగ్రెసు గ్రంథానికి అనువాదము కొడాలి ఆంజనేయులు చేసినాడు. ఈగ్రంథమాలవారు దీనిని ప్రచురించినారు.

. 1945 ఏప్రిల్ 11 తేదీన నాగేశ్వరాయ వర్ధంత్యుత్సవాలు ఆంధ్రదేశమంతటా జరిగినవి.

* ఆంధ్ర వారపత్రికకు కోపల్లె వెంకటరమణరావుగారు సహాయసంపాదకుడుగా ఉండేవాడు. ఈయన ఒంగోలునుంచి 1890 లో 'కల్పవల్లి' అనే మాసపత్రికను పెట్టి కొన్నాళ్ళు నడిపినాడు. ఈయన మనుచరిత్ర ప్రథమ టీకాకారుడు. ఇది చాల చక్కగా ఉన్నది. ఇతను న్యాయబోధిని అనే మాసపత్రిక 1899లో పెట్టి నిర్వహించినాడు. దీని తర్వాత ఆంధ్రపత్రికకు సహాయసంపాదకుడుగా వెళ్ళినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ దినాల్లో ఆంధ్రోద్యమము వచ్చినది. ఉద్యమ ప్రచారము కోసము ఒక తెనుగు దినపత్రికా, ఒక ఆంగ్ల దినపత్రికా ఉండవలెనని మద్రాసులోని ఆంధ్రమహామహులు అంతా నిశ్చయించినారు. ♦

అప్పుడే నాగేశ్వరరావుగారి బసకూడా చెన్నపట్నానికి మార్చి ఇక్కడ యెక్కువగ ఉంటూ అప్పుడప్పుడూ వర్తకరీత్యా బొంబాయి వెళ్ళటము మొదలుపెట్టినాడు. మద్రాసే వారికి స్థావరమైపోయినది. పట్టాభిగారంటే విశ్వదాతగారికి మొదటినించీ చాలా ఆదరము. పట్టాభి గారితో సలహాచేసినారు; ఇద్దరూ కృష్ణాజిల్లావారే! పట్టాభిగారు సలహా ఇయ్యడములో చాలాసమర్థుడు. నాగేశ్వరరావుగారిని ప్రోత్సహించినాడు. ఇప్పటి పరిస్థితులు ఒక్కమారు గమనిస్తే అప్పటి ఈ సలహా ఆంధ్ర దేశానికి ఎంత ఉపకారమైనదో ఆశ్చర్యము అవుతుంది! వెంటనే పట్టాభి

♦ ద్రవ్యమెలా అనే చర్చ వచ్చినది. లిమిటెడ్ కంపెనీ పెడదామని తేల్చుకున్నారు. షేరు నూరురూపాయలన్నారు. నేను కొన్ని షేర్లు తీసుకుంటానని గంభీరంగా పలికినారు, బయ్యా నరిసింహేశ్వరశర్మగారు ప్రథమాంధ్ర మహాసభాధ్యక్షుడు! అక్కడినుంచి వాసిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, కవుతా సూర్యనారాయణగారు, గంటి వెంకటాద్రినయ్యగారు, పేరి నారాయణమూర్తిగారు, న్యాపతి సుబ్బారావుగారు, భూపతిరాజు వెంకటపతిరాజుగారు, ముట్నూరు ఆదినారాయణయ్యగారు, టంగుటూరి ప్రకాశంగారు మొదలైనవారూ యింకా చెన్నపట్నంలో ఉండే ఆంధ్రవైశ్యులూ కలిసి షేర్లు వేయించడానికీ బయలుదేరినారు. అధమం రెండులక్షల రూపాయ లుంటేనే గాని దినపత్రిక సాగుతుందా! ఈసంగతినంతా కనిపెడుతూ కూర్చున్నాడు నాగేశ్వర రావుగారు.

అప్పటికే అమృతాంజన ప్రకరణము ఎలా ఎవరి దగ్గరినించి తెలుసుకున్నాడో తయారుచేసి అమ్మటం మొదలుపెట్టినాడు. దాని ప్రచారం ఆంధ్రపత్రిక వారసంచిక ద్వారా జరుగుతూ ఉన్నది. అమృతాంజనం డిపో వెలిసినది. దానికి ఒక బ్రాంచి మద్రాసులో స్థాపించినాడు. క్రమక్రమముగా ఈ అమృతాంజనము అమ్మకం యెక్కువైనది. అది ఒక గొప్ప ఆదాయవిషయమైనది. ఈ సందర్భములో మద్రాసుకు తరుచు రావలసి వస్తూఉండేది నాగేశ్వరరావుగారు. బొంబాయిలో ఒకకాలూ మద్రాసులో ఒకకాలూ అయినది. తెనుగుపత్రిక బొంబాయిలో ఉండటంకంటె మద్రాసులో ఉంటే తెలుగుదేశ ప్రచారము బాగా జరుగుతుందని నిశ్చయించి బొంబాయినుంచి పత్రికను మద్రాసుకు మార్చినాడు. అప్పటినుంచి ఆంధ్రపత్రిక వారసంచిక మద్రాసునుంచీ వస్తూఉండేది. ఈ స్థితిలో మనవారంతా దినపత్రికకోసం ప్రయత్నిస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారి సలహాను విన్నాడు. ఇప్పు డేభవనములో "ఆంధ్రపత్రిక" ఉన్నదో ఆభవనాన్ని పట్టాభిగారివద్ద అప్పుతీసుకుని కొన్నాడంటారు! అదే ఐశ్వర్యము ఎక్కువకావడానికి పునాది. "స్థలభోగము" సాగినది. విశ్వదాత పట్టినదల్లా బంగారమైనది. ఆయన జీవితమంతా ఆంధ్రసంస్కృతి యొక్క సర్వతోముఖ సేవతో ధన్యమైనది. ఆంధ్రజాతికి మితిలేని ఉపకారమైనది. ఆంధ్రచరిత్రలో శాశ్వతమైనా, ఉన్నతమైనా, స్థానమేర్పరుచుకున్నాడు విశ్వదాత!

దినపత్రిక* ప్రచురణమైనది. ఆంధ్రప్రముఖులంతా కలిసి యెన్ని దినాలనించో ఆలోచించి, చేయలేనిపని ఒక్కవ్యక్తి చేసినాడు! పెద్దలంతా పాపము విశ్వదాత యెడల సానుభూతిని కనపరచినారు. ఆయన యెంతమాత్రము వినలేదు. ఆయనదోవే ఆయనది. పట్టాభిగారి వాక్యము వేదవాక్యమై పోయినది. విశ్వదాతగారి కీర్తి వ్యాపించటము ప్రారంభించినది. దేవుడుకూడా సహాయంచేసినాడు. 1914 సంవత్సరములో యుద్ధం వచ్చినది. దేశమంతటా వార్తలయం దభిలాష హెచ్చినది. ఆంధ్రపత్రిక దేశము మూలమూలకూ వ్యాపించినది. పత్రికాపాఠకుల సంఖ్య హెచ్చినది. భోజనముతోపాటు పత్రిక అవసరమైపోయినది. విశ్వదాతగారి అదృష్టము పండినది. అమృతాంజనముకూడ విరివిగా ఖర్చుకావటము తటస్థించినది. అమృతాంజనాదాయము ఎక్కువైనకొద్దీ ఆంధ్రపత్రిక సైజు పెరగటము మొదలుపెట్టినది. వారపత్రిక వదలిపెట్టలేదు. అదికూడా కొందరికి అవసరము తీరుస్తూనే ఉన్నది; వారానికొకమారు సారస్వతానుబంధము వచ్చేది. కొన్నినాళ్ళీ సారస్వతానుబంధములో 'సాక్షి' ఉపన్యాసాలు వస్తూఉండేవి. ఇదీ అదీ అన్నీ కలిసి ఆంధ్రపత్రికను స్థాయిగా చేసినవి. కొన్నినాళ్ళు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు సంపాదకుడుగా ఉన్నాడు. చాలా సమర్థతతో నిర్వహించినాడు. తర్వాత చల్లా

* "శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు 1914వ సం. చెన్నపురికి ఆరుదెంచి ఆంధ్ర దైనిక పత్రికను స్థాపించినారు..."

ఆంధ్రమహాసభ - స్వాగతోపన్యాసము — గద్దె రంగయ్య నాయుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేషగిరిరావు వచ్చినాడు. సంపాదకీయవర్గములో కొడాలి శివరామకృష్ణ రావు, వెంపరాల శేషగిరిరావు * వగైరాలు ఉండేవారు.

కాశీనాథుని నాగేశ్వరరావు

విశ్వదాతగారికి‡ ధనార్జనతోపాటు, వదాన్యతా, దానితో కీర్తీ పలుకుబడీ హెచ్చిపోయినది. ప్రచురణలోనూ, వార్తలలోనూ, అచ్చులోనూ, పనితనములోనూ చాలా అభివృద్ధికలగజేసినాడు. అమృతాంజనము డిపో, పత్రికాకూడా ఒక్క స్థలానికే వచ్చినవి! ఎప్పుడూ ఈగలు ముసిరేటట్టు పని! విశ్వదాతగారి ఇల్లూ, ఆంధ్రపత్రికాకార్యాలయమూ కూడా చెన్నపట్నములో ఆంధ్రులకు కేంద్రాలైపోయినవి. ఈఉద్యమానికీ విశ్వదాత మూలపురుషుడైనాడు. కాంగ్రెసు క్రిమముగా బలవంతమైనకొలదీ విశ్వదాతగారికీర్తీ, ఆంధ్రపత్రిక ప్రచారమూ, మిన్నుముట్టిపోవటము ప్రారంభించినది. ఈవిధముగా ఆంధ్రపత్రిక తన విధిని నిర్వర్తించినది. భాష, సారస్వతము, రాష్ట్రము, అన్నీకూడా ఆంధ్రపత్రిక

---

* యుద్ధము ఒక్కాతి సహాయనిరాకరణోద్యమము వచ్చి ఇంకా పత్రికకార్యాలను విస్తృతాలను చేసినది.

‡ చూ: కాశీనాథుని వారిపై సముద్రాల వేంకటరాఘవాచార్యుల నవోదయలో 24-3-1946 నుంచి కొన్ని వ్యాసములు.

వేటూరివారి వ్యాసము, జనవరి 1946 నవోదయ లోను;

మల్లంపల్లివారు వ్రాసిన వ్యాసము, ఏప్రిల్ 1947 భారతి లోను;

ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక, 27 సం, 1 సం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రచారానికి విషయాలైనవి! ఎంతకాలమునించో కలవరిస్తున్న కార్యము ఒక్క వ్యక్తి తన స్వశక్తి మీద మోసినాడు. విశ్వదాతయొక్క శాశ్వత కీర్తికి ఇంకేమి కావలె? ♦ క్రిమముగా దుర్గావిలాస్, దుర్గాకళామందిరము, గ్రామాలుకొనటము, కుమార్తెపెండ్లి దేవేంద్ర వైభవముతో చెయ్యడము, అన్నీ తటస్థించినవి. కాని ఆయన ఆరోగ్యము, ఆహారము చాలా సున్నితాలైపోయినవి. పండూ, మజ్జిగా తప్ప ఆహారము ఇతరములేదు. దానానికి అంతులేదు. చేతికి నరములేదు! పోషణకు మితిలేదు! రెండులక్షలరూపాయలు ఖరీదుచేసే శ్రీబాగ్ నివాసిఅయినాడు. ఆంధ్రదేశము భాగ్యము పండినది. ఆయన ఐశ్వర్యము పెరిగినకొద్దీ దేశసేవయే ఫలము. ఆయన సహాయము కాస్తో కూస్తో పొందని సంస్థలేదు. ఆయన దానానికి విచక్షణలేదు. మంచిశైలి వ్రాయగల వ్రాయసకాడు.* దైవభక్తి పాపభీతి మెండు. ఔదార్యానికి అవధిలేదు. ప్రశాంతమైన ముఖము, తేజోవంతాలైన దృష్టులు, మెత్తని జిహ్వ, మరపునకురావు.

భారతి స్థాపించకపూర్వము ఆంధ్రపత్రిక సమస్త సారస్వతసేవ చేస్తూఉండేది. పద్యాలు, వ్యాసాలు, కథలు, ఇతరవిషయాలు, అన్నిటికీ అదే స్థానము. ఆంధ్రదేశములోకల్లా అప్పటికీ ఇప్పటికీకూడా రెండే పేరుగాంచిన పత్రికలు— ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక. ఆంధ్రదేశము, దానిలో మధ్య కృష్ణానది! ఈ రెండుపేర్లు రెండు పత్రికలతో శాశ్వతమైపోయినవి! ఏమి విశ్వదాత! కీర్తికాయుడైనాడు! వారసులకు దేశసేవ చెయ్యడానికీ తా మనుభవించడానికీ సంపూర్ణావకాశాలు కలుగజేసి పోయినాడు. స్వర్గమునుంచి తమ కార్యాలు నిర్విఘ్నముగా జరగడము చూస్తూఉన్నాడు.

♦ ఈయన మీజాన్ పత్రికలో కొద్దికాలము పనిచేసి 1944 లో గతించినాడు.

* నేను రచించిన "తంజాపు రాంధ్రనాయక రాజ చరిత్రను" తమరు ప్రకటించి దానికి తాము స్వహస్తాలతో తొలిపలుకు రచించి నన్ను గౌరవించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంగ్లీషులోకూడా దినపత్రిక అవసరమే! అందరూ ఆందోళన పడుతూనే ఉన్నారు. ప్రకాశంగారు స్వరాజ్యపత్రిక స్థాపించి తాను మునిగినాడు. విజ్ఞానము, దేశభక్తి, వదాన్యత, సేవాచికీర్ష ఉండి గొప్పత్యాగిఅయినా అదృష్టముకూడా కలిస్తేనేగాని ఉద్దేశితకార్యము సఫలముకాదు. అదివరలో వ్యాపిస్తున్న పత్రికావాఙ్మయానికి దోహదము ఇచ్చిన దాంధ్రపత్రిక. ఏతత్స్థాపనతో దేశీయప్రజలలో విజ్ఞానము పెరిగినది. పఠనేచ్ఛ హెచ్చినది. వివేచనా జ్ఞానముకలిగినది. అన్నిటికంటె యెక్కువగా భాషలో ఒకవిధమైన సౌలభ్యము కలిగినది. శైలిలో మార్పు కలిగినది. వార్తావాఙ్మయభాష ఒకటి స్థిరమైపోయినది. అది సర్వజనాదరణీయమైనది. కొన్ని మాటలు అసలు అర్థాలు వేరే అయినా, కొన్ని అర్థాలలో రూఢమైపోయినవి. ఇప్పుడు అవి తప్పు అనడానికి ఎంతమాత్రము వీలులేదు. "పరిస్థితులు" "వాతావరణం" "విశాలవిశ్వమానవజాతి" మొదలైన చాలామాటలు అక్షరాస్యులు కానివారికికూడా అర్థమయ్యేటంత సులభాలైనవి!

ఇంగ్లీషు వాఙ్మయ చరిత్ర చదివితే 18 శతాబ్దమునుంచీ పత్రికలు వాఙ్మయాభివృద్ధిలో చాలాపాల్గొన్నట్టు కనపడుతుంది. ఒక్కొక్క పత్రిక కృతులను విమర్శిస్తూ ఉంటే కవులు గజగజ వణికేవారు. తాను వ్రాసిన కావ్యాన్నిగూర్చి "యెడింబరో రివ్యూ" అనే పత్రికలో చేసిన విమర్శనాన్ని చూచి గుండెలు పగిలి చచ్చినాడు కీట్సు మహాకవి! చూచినారా పత్రికల పలుకుబడి! మనదేశములో కూడా వాఙ్మయ ప్రచారానికి పత్రికలు చాలా తోడ్పడుతున్నవి. ఆవిధముగా వాఙ్మయము చాలా అభివృద్ధి అయినది. అవుతున్నది. ఆంధ్ర, భారతీ, కృష్ణాపత్రికలు మొదలైనవి నవ్యసాహిత్యానికి ప్రోత్సాహ మియ్యకపోతే అది ఇంత అభివృద్ధికి వచ్చేదికాదు. నవ్యసాహిత్యవిశారదులు ప్రచారముకోసము పెట్టిన పత్రికలన్ని మఖలో పుట్టి పుబ్బలో ఆరిపోయినవి. వెనుకటి సారస్వతాన్ని కలుపుకొని పోతూఉండవలెనుగాని దానిని బొత్తుగా విడువకూడదు. అలా విడవకుండా ప్రోత్సాహ మిచ్చినవి కాబట్టి యీపత్రికలు నిలచి ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలా చెయ్యలేదు కాబట్టి కొన్ని అంతరించినవి. మిగిలినవి యెలా గున్నా "సాహితి" అంతరించటము చాలా విచారకరము. సంప్రదాయము మరవకుండా, పుట్టుక మరచిపోకుండా గౌరవముచేస్తూ ముందుకు వెళ్లేవారిదే నిజమైన అభివృద్ధి. అలాగాక పుటకను మరిచిపోయే నడక అభివృద్ధివలె కనబడుతుందే కాని నిజమైన అభివృద్ధికాదు. కొంత కాలానికి పతనహేతువు అవుతుంది. ఈ విషయము మరవరాదు !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీథులు

7

సాహిత్య మూల సూత్రములు

సాహిత్యము - సారస్వతము - వాఙ్మయము :*

సాహిత్యవిమర్శనమునుగూర్చి ముచ్చటించడానికి పూర్వము కొన్ని పదాలనుగూర్చి, విషయాలనుగూర్చి ముచ్చటించటము అవసరము. వాఙ్మయము, సారస్వతము, సాహిత్యము అనే మూడుపదాలు దాదాపు సమానార్థకాలుగా వాడుతున్నారు. కాని అది సమంజసము కాదు. శబ్దములే భేదాన్ని సూచిస్తూ ఉన్నవి. వాగ్రూపమైన—అనగా వ్రాయబడే, పఠింపబడే, మాటలాడబడే సమస్త వాగ్జాలమునకు వర్తిస్తుంది వాఙ్మయపదము. ఇక్కడ విద్వదవిద్వ ద్భేదమేమీలేదు. అనగా ప్రపంచములో వ్యవహారములోఉన్న వాగ్లిఖిత రూపపదవాక్యజాలమంతా వానిక్రిందికి వస్తుంది. ఇక సారస్వతపదము శాస్త్రకళారూపమైన సమస్త గ్రంథజాలానికి వర్తిస్తుంది. సాహిత్యము రసాత్మకమై, గద్యపద్యరూపమైన కావ్యజాలానికి వర్తింస్తుంది. దీనివలన వాఙ్మయము చాలా విశాలమైన పదమనీ, సారస్వతపదమంతకంటె తక్కువ విశాలమనీ, సాహిత్యము దానికంటె పరిమితమని తేల్తున్నది. సారస్వతము వాఙ్మయాంతర్భూతము. సాహిత్యము సారస్వతాంతర్భూతము. విద్యానాథ మహాకవి యీభేదాన్ని ప్రతాపరుద్రీయ ప్రథమ శ్లోకములో వ్యక్తము చేసినాడు.

---

* పిల్లలమర్రివారి రేడియో ఉపన్యాసము. (చూ: సాహిత్య సమాలోచనము) 1947 అక్టోబరు భారతిలో, పి. వేం. హ. వ్రాసిన వ్యాసము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సారస్వత ప్రక్రియా బీజన్యాస భు
వో భవంతి కవితా నాట్యైక జీవాతవః"

దీనివలన సారస్వతప్రక్రియలో కవితానాట్య మంతర్భూతమని స్ఫురిస్తున్నది. కాబట్టి ఈమూడుపదములు ఇంత భిన్నార్థకాలుగా ఉన్నప్పుడు సమానార్థకాలుగా వాడటము సమంజసముకాదు.

ఇక అధికారినిగూర్చి చెప్పవలసివచ్చినప్పుడు వాఙ్మయానికి సమస్త ప్రజలు అనగా ఒకభాష మాటలాడే వారంతా అధికారులే. దీనికి విశిష్టత చాలాతక్కువ. వైశాల్యములో విశిష్టత కోల్పోయినది వాఙ్మయము. సాహిత్య సారస్వతాలు వాఙ్మయములో అంతర్భూతాలన్నప్పుడు, దీనిలో కొంతభాగము సారస్వత లక్షణాలు కలదిగానూ, మరికొంత సాహిత్యలక్షణాలు కలదిగానూ ఉండవచ్చు. అంతమాత్రము చేత రెండుపదాలచేత నిర్వచింపబడేది ఒకటి అని చెప్పవచ్చునా? ప్రాణులలో మానవుడంతర్భూతుడు. మానవులలో హిందువులంతర్భూతులు. ఈవిధముగానే పైమూడుపదాలు పూర్వాపూర్వ వైశాల్యము కల పదాలు. ప్రాణులన్నీ మానవులెలాగాకారో, మానవులందరు హిందువులెలాగాకారో, ఆవిధముగానే వాఙ్మయమంతా సారస్వతమూ కాదు. సారస్వతమంతా సాహిత్యమూకాదు. హిందువులు మానవులూ, ప్రాణులూ కూడాను. అలాగే సాహిత్యము, సారస్వతమూ వాఙ్మయమూ కూడా అవుతుంది. కాబట్టి సాహిత్యాధికారులూ, సారస్వతాధికారులూ కూడా వాఙ్మయాధికారులు అవుతారు.

ఇక సారస్వతాధికారి పండితుడూ కళాభిజ్ఞుడూను. "కవి సారస్వతాధికారి అవుతాడు కాని ప్రతికళాభిజ్ఞుడు కవి కానేరడు. ప్రతిపండితుడు కవికానేరడు. ఒక్కొక్కప్పుడు పాండిత్యమూ, కవిత్వమూ ఒక వ్యక్తిలో ఉండవచ్చును. అట్టివాడు పండితకవి. శిల్పి, చిత్రకారుడు మొదలైనవారు కవులనునిర్వచనము సాక్షాత్తుగా చేయతగినవారుకారు. లలితకళలన్నీకూడా రసప్రవణాలే కాబట్టి అట్టి రసవన్నిర్మాణకుశలులైన శిల్పి చిత్రకారులు కూడా కవులేనని లాక్షణికముగా చెప్పవచ్చును. కాని అట్టి నిర్వచనము పరీక్షకు ఆగదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవది అయిన సాహిత్యానికి అధికారులు కవి, సహృదయుడు. కవి కర్త; సహృదయుడు వ్యాఖ్యాత. కవిలక్షణాలు, సహృదయ లక్షణాలు కొన్ని ఏకీభవిస్తవి.

"శక్తిర్నిపుణతాలోకశాస్త్ర కావ్యాద్యవేక్షణం
కావ్యజ్ఞశిక్షయాభ్యాసః ఇతిహేతుస్తదుద్భవే."

కవికి ఎలాగా శక్తి మొదలైనవి అవసరమో అలాగే శక్తి, సహృదయునికి కూడా అవసరమే. దీనిలో చాలా గుణాలు సహృదయునికి కూడా కావలె. కాబట్టి సాహిత్యరసాస్వాదనానికి కవి సహృదయు లిద్దరు సమాన భాగస్తులు.

వాఙ్మయమంతా సాహిత్యము అని కాని సారస్వతమంతా సాహిత్యము అని కాని అనుకోవటము భ్రమ. ఇంగ్లీషులో "పొయిట్రీ" అనే పదానికెట్టి నిర్వచనమున్నదో మనభాషలో సాహిత్యానికట్టి నిర్వచనమే ఉన్నదని దాదాపు చెప్పవచ్చును. "లిటరేచర్" అనే పదము "పొయిట్రి" అనే పదముకంటె విశాలము. అలాగే సారస్వతమనే పదము సాహిత్యపదముకంటే విశాలము. "పొయిట్రి" అనటంతోనే ఛందోబద్ధత జ్ఞాపకానికి రావచ్చు. కాని "పొయిట్రి" ఛందోబద్ధంగానే ఉండనవసరము లేదని ఆనిర్వచనమే చెప్పగలదు.

"Poetry is the expression in melodious words, of thoughts which are the creations of feelings and imagination"

"A poem is a composition of high beauty of thought or language although not inverse."

పాశ్చాత్య విమర్శకులందరు ఈ అభిప్రాయమే కలిగి ఉన్నారు. దీనివల్ల కవిత్వానికీ సాహిత్యానికీ సన్నిహితసంబంధము ఉన్నట్లు స్పష్ట మవుతున్నది. మనలాక్షణికులు కూడా కావ్యనిర్వచనముచెప్పి అట్టికావ్యము గద్యపద్యఉభయాత్మకముగా ఉండవచ్చునని చెప్పినారు.

ఇంగ్లీషుభాషలో "లిటరేచర్" పదమూ మనసారస్వతపదమూ దాదాపు సమానార్థకాలని ఈ నిర్వచనమువల్ల తెలుస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Literary=Belonging to letters or learning"

"Literature is the whole body of literary compositions in any language".

కాని ఇంగ్లీషు నిర్వచనానికీ మనదానికీ ఒకభేదము ఉన్నది. వారి "లిటరేచర్"లో ప్రకృతి శాస్త్రాలకూ, కళలకూ స్థానము ఉండ కూడదని కొందరి వాదము. ఉండవచ్చునని మరికొందరు. కాని మన సారస్వతములో సమస్త కళలకూ శాస్త్రాలకూ స్థానమున్నది.

పైదాన్నిబట్టి సాహిత్య సారస్వత వాఙ్మయాలు ఉత్తరోత్తర వైశాల్యము కలిగి ఏకకేంద్రముగాకల మూడు గోళాలవలె ఉన్నవని స్పష్టమవుతున్నది. ఇప్పుడు పత్రికలలో కనపడే, వాఙ్మయము అని పిలవబడే సమస్తమూ సారస్వత మవునేమోకాని సాహిత్యము కాదని స్పష్టము. సాహిత్యాస్వాదనానికి సహృదయుడు ఉండవలెను. ప్రజ లందరు (అక్షరాస్యులూ, నిరక్షరాస్యులూకూడా) సహృదయులనటానికి వీలు లేదు. ప్రతిప్రాయసకాడు కవిఅయి ప్రతిపఠిత సహృదయుడు అయితే మనప్రజచెప్ప శక్యముకాని సంస్కృతి కలదనటంలో ఎట్టి అభ్యంతరమూలేదు. కవి ఎట్టివాడో సహృదయుడు ఎట్టివాడో విచా రింతాము.

కవి : సహృదయుడు :

కవికి ప్రాచ్యలాక్షణికులేగాక పాశ్చాత్య లాక్షణికులుకూడా చాలా గౌరవాన్ని ఇచ్చినారు. తుదకు మనవాళ్ళు "నానృషిఃకురుతే కావ్యం" అన్నారు.* కవికి ఋషికి ఇచ్చినంత గౌరవాన్ని యిచ్చినారు. ఆయన సృష్టికర్త. ఆయన సృష్టి బ్రహ్మసృష్టికంటె విలక్షణము. లాక్షణి కుడీ విధముగా అన్నాడు:

> "నియతికృత నియతిరహితాం
> హ్లాదైకమయీం మనన్యపరతంత్రాం

---

* "To the Anceint Hindus and the Greeks the poetic exercise is a religious act and the poet invokes the nurse and begins with prayer."

—An Idealistic view of Life, p 186

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ రస రుచిరాం నిర్మితి
మాదధతీ భారతీ కవే ర్జయతి"

(మమ్మటుడు)

పై శ్లోకములో కవి సృష్టివైలక్షణ్యము చెప్పబడినది. బ్రహ్మ సృష్టి సుఖదుఃఖ ఉభయాత్మకము. కాని కవిసృష్టి "హ్లాదైకమయి" ఈ ఒక్క వైలక్షణ్యము చాలదా? సమస్తకాలాలలో సహృదయునికి ఆనందమే కలుగచేసేవాడు కవి. కొందరు "నిరంకుశాఃకవయః" అన్నారు. కవి స్వతంత్రుడు. నిగ్రహానుగ్రహ సమర్థుడు. సాధారణ వస్తువును అసాధారణముగా చూపుతాడు. అసాధారణ వస్తువును మనకండ్లముందు తెచ్చిపెట్టుతాడు. మనము ఎన్నడైనా హంసల నెరుగుదుమా? కొంగల నెరుగుదుము. కాని కాళిదాసు మేఘదూతలో "ఆకైలాసాద్బిసకిసలయ చ్ఛేదపాథేయవంతః" అనినప్పుడు ముక్కులలో బిసకాండములను పెట్టుకున్న హంసలు పాఠకుని మనశ్చక్షువులకు గోచరము కావటము లేదా? మనము ఎన్నడైనా వైకుంఠోద్యాన మెరుగుదుమా? కాని పోతన్నగారు "మందారవనాంతరామృతసరః ప్రాంతేందుకాంతోపలోత్పల పర్యంక రమావినోది" అని ఒక్కతృటిలో వైకుంఠముచుట్టూ ఉన్న మందారవనాన్ని, దానిలోఉండే అమృతసరస్సునూ, దానిఒడ్డునూ, అక్కడ ఉన్న ఇందుకాంతోపలాన్ని, దానిపైన ఉన్న ఉత్పలపర్యంకాన్ని మన మనశ్చక్షువులకు గోచరించేటట్టు చేసినాడు. కాబట్టి ఎన్నడూ మనుష్యుడు ఎరుగని వస్తువులనూ, సన్నివేశాలనూ సహృదయునికి చూపి దాసుని చేసుకుంటాడు కవి. ఇట్టిపని ప్రతివాడూ చెయ్యగలడా? * మనవారిప్పుడు కవి పదాన్ని చాలా నిరర్థకంగానూ, ఒక్కొక్కప్పుడు అనర్థకంగానూ కూడా వాడుతున్నారు. ఇప్పుడు కవి

---

* కేవలము మనకు సామాన్యానందము కలుగచేసేవాడు ఉత్తమకవి కాడు. తనచిత్తవృత్తితోపాటు మనదాన్ని కూడా స్పందింపచేసేవాడు నిజమైనకవి.

'The great poet is he whose nature it is to represent his experience through words winged with magic, capable of evoking the experience".

(Idealistic view of Life P 188)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావటానికి "కందం" కూడా వ్రాయనవసరములేదు. కార్లైలు మహాకవి కవిని "Prophet" అనినాడు. అంటే ద్రష్టఅన్నమాట. ఇది మన ఋషి శబ్దము వంటిది. అందరకున్నదానికంటె చిత్తసంస్కారము కవికి సహజముగా ఉంటుంది. దానికితోడుగా ప్రతిభ ఉంటుంది. భావనాశక్తి ఉంటుంది. ఇన్నిశక్తులు ఉండబట్టే అతడు నూతనసృష్టి చేయకలుగుతాడు. ఆయన చేసేపని "ఉన్నది ఉన్నట్లు" వర్ణించటమూకాదు. "కన్నది కన్నట్లు" వర్ణించటమూకాదు.* "భావించినది భావించినట్లు చెప్పుతాడు" పై రెండువిధముల వర్ణనమూ చాలాకేలవమూ, సామాన్యమూను. అది కోర్టులో అబద్ధము కాకుండా నిజము చెప్పడము వంటిది. కాని కవి సాక్ష్యము చెప్పుతున్నాడా? ఆయన సాక్షికాడు. ద్రష్ట. అవేక్షిస్తాడు, తన్మయుడౌతాడు. పలుకుతాడు. చిత్తస్పందనము కవికి విలక్షణ శక్తినిస్తుంది. ఈస్పందనమువల్ల ఉద్రేకపూరితుడై ఆపుకోలేక గానము చేస్తాడు. ♦

కవిత ఉద్భవించటానికి కావలసిన సామగ్రిని వెనుక నిర్వచించినాను. వానిలో మొదటిది "శక్తి". ఇదే సంస్కారమనికూడా పిలవబడుతున్నది. ఒక్క కవితకేగాక యీ "శక్తి" సమస్త లలితకళలకూ అవసరమైన సంస్కారము. ఇది లేకపోతే ఎంత యత్నమువల్లకూడా

---

* "సదాతద్భావ భావితః"

"When all is said and done art is an accident, which depends upon what we make of conditions and not of what they make of us. The genius of the artist is the determining factor.

(An Idealistic view of life P 183)

"కనటం" బాహ్యదృష్టితో కాక అంతర్దృష్టితో అయితే "కన్నది కనట్టే" అని కొంతవరకు అనవచ్చు.

♦ "In poetic experience we have knowledge as distinct from knowledge by knowing.

(Ibid P 184)

"So long as we are lost in the details of sense and intellect our soul is inactive. It is then (when we see into the life of things) that one passes into the object, flings one's self on it, lives in its rhythm and sees into it"

(Ibid P 185)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిగాని, చిత్రకారుడుగాని, శిల్పిగాని కానేరడు. తిర్యగ్జంతువులకు సహజముగావచ్చే ఈత వంటిదీ శక్తి. నేర్పిస్తే వచ్చే విద్యవంటిదికాదు. ఒకవేళ నేర్చుకున్నా ఆశక్తి "పద్యనిర్మాణశక్తే" అవుతుంది కాని కవితాశక్తి ఎంతమాత్రము కాజాలదు. కాబట్టి కవితాశక్తి ఒకవిలక్షణమైనశక్తి.*

శక్తి ఉన్నంతమాత్రాన ఉత్తమకవి కానేరడు. అట్టివాని కవితయందు సార్వకాలీనతా సార్వజనీనత లుండవు. వాల్మీకి రామాయణము సార్వకాలీన సార్వజనీన కావ్యము. దానికి క్షతి ఎప్పటికీ కలగదు. ఇన్నివేల సంవత్సరాలు కాలాన్ని గెలిచి నిలిచి ఉన్నది అంటే దాని సార్వకాలీనత కది ఒక తార్కాణము. సమస్త ప్రపంచముచేత కొనియాడబడుతూ ఉన్నది అంటే దాని సార్వజనీనత కది ఉదాహరణము. ప్రపంచములో ఉన్న అన్ని ఉత్తమ కావ్యాలు అట్టివే!♦ కాళిదాసు, భవభూతి, తిక్కన, పోతన, షేక్స్పియరు, మిల్టను, హోమరు, డాంటె, మొదలగు మహాకవుల కావ్యాలలో ఉన్న ఈ రెండుగుణాలే వాని ప్రాశస్త్యానికి కారణాలు. అవి దేనిలో కొరవడుతవో అది మహాకావ్యముకాదు. ఇట్టి సార్వజనీనతా సార్వకాలీనతలు సమస్త లలితకళలకూ సామాన్య గుణాలు. ఎల్లోరా అజంతా చిత్రములు, లియొనార్డో డవిన్సి మొదలగు చిత్రకారుల చిత్రములూకూడా ఇట్టిగుణాలు కలవే! ఇవి అన్నీకూడా మానవుని మనస్సుకు ఆనందమును చేకూర్చే విషయాలు. వానిలోఉండే ఆగుణాలవల్ల కలిగే ఆనంద సంధాయకత్వమే వానికి శాశ్వతత్వాన్ని ఇచ్చేది. ఈగుణమే మమ్మటుని "హ్లాదైక

---

* ఈశక్తి రెండుమెట్లుగా ఉండవచ్చు. క్రిందిమెట్టు ప్రతిభ. "నవనవోన్మేషశాలి అయిన ప్రజ్ఞ" ప్రతిభ. ఎప్పటికప్పుడు నూతన వికాసాన్ని పొందే ప్రజ్ఞ. దీనికంటె పైమెట్టు "ఊహాప్రతిభ". సహజంగా, అకారణంగా నిజమే స్ఫురించేశక్తి ఇది. ఈశక్తి ఉన్నవాడికి అది ఉన్నట్టు తెలియకపోవచ్చు, ఇది ఉత్తమశక్తి. ద్రష్టల కందరికీ ఉండే శక్తి ఇదే! దీనినే 'ఇన్ట్యూషన్' 'Intution' అని ఆంగ్లంలో అంటారు.

♦ "Poetry then is a form of life a realisation of the meaning of common life by living it more intensely.

"Deepest poetry has the widest appeal"

—Sir S. Radhakrishna

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మయిాం" అనే వాక్యములో అంతర్భూతమైనది. కీట్సు మహాకవి అట్టి భావాన్నే "A thing of beauty is a joy for ever" అనే వాక్యములో చెప్పినాడు.

ఈ గుణాలు కవి కర్మకు ఎలా వస్తవి? "నిపుణత, లోకశాస్త్ర కావ్యాద్యవేక్షణాము కావ్యజ్ఞశిక్షయాభ్యాసః" అనే వాటివలన కలుగుతవి. ఇవిఅన్నీ కూడా శక్తిఉన్న కవికి ఆయన జ్ఞానాన్ని విశాలముచేసి, ఆయన కావ్యాలలో సార్వకాలీనతా సార్వజనీనతలు కలుగచేస్తవి. అవి ఉన్న కవికర్మ ఉత్తమమైన దంటిమే కాని అవి లేకపోతే కవికర్మ కాదనలేదు. అగును. కాని అట్టికర్మ శాశ్వతముకాక తాత్కాలికమే అవుతుంది. ఇద్దరికీఉండే భేదమిది. అప్పుడు కవికర్మకు సంకుచితత్వము కలగటమువల్ల విలువ తగ్గుతుంది.

సహృదయుడిని* గూర్చి చెప్పుకుందాము. సామాన్యార్థము హృదయముకలవాడు. ప్రతివానికి హృదయము ఉన్నది కాబట్టి ప్రతివాడు కూడా సోదరులకు కలిగే సుఖదుఃఖాలలో కూడా పాల్గొని, సానుభూతి కనపర్చటానికీ అర్హత కలిగి ఉంటాడు. ఇది సామాన్య సహృదయత్వము. వాఙ్మయాస్వాదనానికి కావలసిన సామాన్య సహృదయత్వము ఇది. ప్రజా సారస్వతానికి అధికారి ఇట్టి సహృదయుడే. కాని సాహిత్య రసాస్వాదనానికి ఈసహృదయత్వము చాలదు. ఇక్కడనే అనేకులు మనవారుచేసే పొరబాటు. సోదరుని ఇంటిలో ఎవరైనా మరణిస్తే దుఃఖములో పాల్గొనే సహృదయత్వము మనకందరికీ ఉన్నది. కాని "ఎండినకొమ్మ చెట్టుమీాదినించి పడినప్పుడు చూస్తూ" ఉన్న కవి

---

* ఇది చాలా విచిత్రమైన శబ్దము. దీనికి సరిఅయిన శబ్దము ఆంగ్లసారస్వతంలో లేదు. "క్రిటిక్" అనేపదము "విమర్శకుడు" అనే అర్థము వస్తుంది. విమర్శించేవాడు సహృదయుడై ఉండవలెనేగాని విమర్శకుడే సహృదయుడనటానికీ వీలులేదు. మరిన్నీ మన భాషలో విమర్శకుడంటే లోపాలను చూసేవాడని సామాన్యంగా గ్రహింపబడుతున్నది. సరిపెట్టుకోవలెనంటే "క్రిటిక్" అనే పదంతో తృప్తిపొందవలె. రససామగ్రికి సంబంధించిన పరిభాషాపదాలన్నీ భాషాంతరీకరణానికి అందనివే అని కూడా చెప్పవచ్చు. రసశబ్దం కూడా అట్టిదే. ఒక భాషలో ఉండే పారిభాషిక పదాలు మరిఒక భాషలోకి తీసుకురావలెనంటే ఉండే చిక్కు ఇదే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాసిన వాక్యాలలో, భావాలలోఉండే రసాన్నిగ్రోలి ఆనందించవలెనంటే సామాన్య సహృదయత్వము చాలుతుందా? కవికర్మ అయిన కావ్యము చదివితే ఆనందింపగల సహృదయత్వము కావాలె దానికి. ఇది సాహిత్యానికి సంబంధించిన సహృదయత్వముయొక్క విశిష్టత. అసలు సామాన్యుడికి ఇట్టి విషయమే అచుంబితము. ఆహారము నిద్ర లేకుండటము, శరీర పరిశ్రమచేసి కష్టించటము, రోగమువస్తే బాధపడటము, ఆప్తుల మరణమువల్ల దుఃఖించటము మొదలైనవి పశుపక్ష్యాదుల కన్నిటికీ సహజములు. ఇట్టివానిలో సానుభూతిచూపే సహృదయత్వమే సామాన్యుల కుండునది. కాని సాహిత్య రసాస్వాదనానికి వలసిన సహృదయత్వము కలవాడు వెనక చెప్పిన విషయాలలో సానుభూతి చూపటమే కాకుండా కవి హృదయప్రవేశముచేసి కవిచెప్పే విషయాన్ని విమర్శించి కవికర్మ అయిన కావ్యములోఉండే రసాన్ని ఆస్వాదించి కవితో సానుభూతిని పొందుతాడు.* రెండుశక్తులను ఒకటె అనుకోటము చాలా పొరబాటు. మొదటి సహృదయత్వము సహజము. మానవునిలో ఉండే పశుత్వమే ఆధారముగాకలది. రెండవది సహజమే కాకుండా శ్రమచేసి తెచ్చుకున్న చిత్తసంస్కారమేకాక చిత్తపరిణామము. నిరంతర పఠనముచేత సంస్కృతిచేత క్రమవైశాల్యము పొందుతూ ఉంటున్నది. మొదటిదే దీనికి బీజం కూడా అని చెప్పవచ్చు. మొదటిదానివలె సహజమేకాక ఇది శ్రమసాధ్యము కూడాను. లాక్షణికు డంటున్నాడు,

"బుద్ధిర్యేషాం పరిణతా
కావ్యాభ్యాసాన్నిరంతరం
వాచ్యాస్సహృదయ శబ్దేన
రసాస్వాదన తత్పరాః"

మరియొక లాక్షణికు డిలాగ అంటూ ఉన్నాడు:

---

* "By means of the work of art, the experience is released afresh, in the spectator or the auditor. The enjoyer becomes the secret sharer of the creator's mind".

Sir S. Radhakrishna.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నిరంతర కావ్యానుశీలనాభ్యాస వశాద్విశదీభూతే మనోముకురే వర్ణనీయ తన్మయీభవన యోగ్యతా సహృదయత్వం"

—అభినవగుప్తపాదుడు

ఇప్పుడు ఆలోచించండి ఇది ఎట్టి శక్తో? ఇది అవధి లేనిది. ఇంత అని చెప్పటానికి వీలులేనిది. ఇట్టి సహృదయత్వము కలవాడే కావ్యాస్వాదనము చేయటాని కర్హుడు. కవిలో అధికారి భేదము ఉన్నట్లే సహృదయత్వములో అధికారి భేదము ఉంటుంది. "నేను సహృదయుడిని. నేను ఆనందించలేకపోతే ఇది నిజమైన కావ్యము కాదు" అని ఎవ్వడూ అనుకోటానికి వీలులేదు.

ఒక్కొక కవి కర్మలోఉండే రసాన్ని ఆపాతతః ఆస్వాదించటానికి సులభసాధ్యముకాదు. నారికేళపాక మున్నదనుకోండి. దానిలో కాఠిన్యాన్ని భేదించి ఆస్వాదించవలసి వస్తుంది. ఆ శక్తి లేనివాడు తనకు శక్తి లేదనుకోక అక్కడ రసము లేదనుకోటము పొరబాటు. సముద్రము చాలా గొప్పది. కాని ముంచేచెంబు ఎంతో అంతేనీరు లభిస్తుంది. అలాగే సహృదయత్వముకూడా! షేక్స్పియరు నాటకములో ఉండే రసము ప్రతి సామాన్య పాఠకుడూ ఆస్వాదించగలడా? లేకపోయినంతమాత్రాన షేక్స్పియరును కవి కాదనటము న్యాయమా? ప్రతివాడు రసాస్వాదన కార్యము చేసేటప్పుడు తన అధికారాన్ని స్మరించుకొనుటము అవసరము. కవులు అనేకవిధాలు. ఒకొ్కకప్పుడు కవి పండితుడైతే అదికూడా కవికర్మలోకి సంక్రమిస్తుంది. అంతమాత్రముచేత ఆయనను కవి కాదనీ, కావ్యాన్ని అనవసరముగా క్లిష్టము చేసినాడనీ మనము దూషించవద్దు. ఈ విధముగా వ్రాయమని కవిని శాసించే అధికారము మనకు లేదు. కాని అట్టిదానినికూడా పరీక్షించి ఆస్వాదించి ఆనంద జుగుప్సలు వెల్లడించే శక్తి, అధికారంగల సహృదయునికి ఉంటుంది.

"శబ్దార్థౌ మూర్తి రాఖ్యాతౌ
జీవితం వ్యంగ్య వైభవం
హారాదివ దలంకారా
స్తత్ర స్యు రుపమాదయః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొందరు కవులకు శబ్దమునందు, మరి కొందరికి అర్థమునందూ, ఇంక కొందరికి ఉభయమందుకూడా అభినివేశము ఉంటుంది. ఈరెండు కాకుండా భావముమీదనే దృష్టిగల కవి ఉండవచ్చును. ఆయన ఉత్తముడు.

భావము - వస్తువు - రచన :‡

కావ్య పఠనము ఆనందజనకము. ఈ ఆనందాన్ని పొందే సామగ్రి మూడువిధాలు. కావ్యానికి శబ్దార్థాలు మూర్తివంటివి. కావ్య చమత్కారమూ, రసోత్పత్తీ మూర్తివంటి శబ్దార్థాలమీదనేగాక భావముపైనకూడా ఆధారపడి ఉంటవి. సందర్భాన్నిబట్టి వీటికి ప్రాముఖ్యము వస్తుంది. కవి ఆ సందర్భాన్ని ఆలోచించి ఏది ఉపయోగించవలసివస్తే దాన్ని ఉపయోగిస్తాడు. ఒక్కొకచో శబ్దము కావలసివస్తుంది. ఆచోట వలసిన ధ్వనిని (సామాన్యార్థము) సమయానుకూలముగా తెచ్చుటకుగాను శబ్దజాలాన్నే ఉపయోగించవలసి వస్తుంది. మరియొకప్పుడు శబ్దానికిగాక వస్తువునకు ప్రాముఖ్యము ఇయ్యవలసి వస్తుంది. అట్లాకాక పాత్రల చిత్తవృత్తులను చిత్రింపవలసి వచ్చినప్పుడు, కవి స్వానుభవము చెప్పవలసి వచ్చినపుడు, భావానికి ప్రాముఖ్య మియ్యవలసి వస్తుంది. ఈ మూటికీకూడా మనను ఆనందింపజేయగల శక్తి ఉన్నది.* పైన యిచ్చినవి దిఙ్మాత్రపు సూచనలు. శబ్దము అర్థాన్ని ఉత్పత్తిచేసి తద్వారా రమణీయతను సంపాదించి రసాన్ని చేకూర్చి సహృదయుడి హృదయాన్ని ఆనందింప చేస్తుంది. శబ్దము–అర్థము–రమణీయత–రసము–ఆనందము– ఇది పరంపర. కాబట్టే లాక్షణికుడు "రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం" అనినాడు. శబ్దార్థాలకు రమణీయతను పుట్టించే శక్తి ఉన్నది. అట్టి గుణాన్ని కొందరు "రసన" అనినారు.

---

‡ చూ: సారస్వతోపన్యాసములు.—రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ.

* It is often asked whether the Power of Poetry is due to the music of words, or the images they suggest or the ideas they express. Each view counts powerful support.

—An Idealistic view of life P 190.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"రసన" అనగా రసించుగుణము. ఈ రసన ఎచ్చట ఉన్నది? కావ్యమునందా? ఆస్వాదించే సహృదయుని యందా? ఉభయులయందు ఉన్నదని సిద్ధాంతము. భావ వస్తు రచనలద్వారా కావ్యమందూ, సహృదయత్వముద్వారా పాఠక సామాజికులయందూ ఆశ్రయించి ఉన్నది. రసాన్ని ఆస్వాదించువాడు సహృదయుడు. అస్వాదింపజేసేది కావ్యము: ఇద్దరి మధ్యను జరుగు కార్య మాస్వాదనము. ఈ త్రిపుటివలన కలిగే పరిణామము రసము. అనగా కావ్యమున రసాన్ని ఉత్పత్తిచేసే గుణము భావ వస్తు రచనలయం దున్నది. ఇవియే శబ్దార్థాలు. రచన అనగా శబ్దము. అర్థ మనగా భావవస్తువులు. అర్థములో ఒకప్పుడు వస్తువు ప్రముఖముగా ఉండవచ్చు, మరి ఒకప్పుడు భావానికి ప్రాముఖ్య ముండవచ్చు.♦

శబ్దార్థాలలోఉండే యీ గుణాన్ని పురస్కరించుకొని ఉదాహరణాలిస్తాను. పెద్దనగారి క్రింది పద్య మందరెరిగినదే:—

"అట జని కాంచె భూమిసురు డంబర చుంబి శిర స్సరి ఝ్ఝరీ
పటల ముహు ర్ముహు ర్లుఠ దభంగ తరంగ మృదంగ నిస్వన
స్ఫుట నటనానురూప పరిఫుల్ల కలాప కలాపి జాలముం
కటక చర త్కరేణు కర కంపిత సాలము శీత శైలమున్."

ఈ పద్యములో చాలామంది ఆధునికులకు ఎట్టి రసము కనుపించక పోగా కొందరు సంస్కృత శబ్దాలనువేసి పెద్దన సందర్భాన్ని పాడుచేసినాడనీ, శబ్దాడంబరముతప్ప ఏమిలేదనీ, కావ్యము దీనివలన పాడైనదనికూడా అన్నారు. కాని చాలా రసవంతమైనదని నా ఆశయము. "అభంగ తరంగ మృదంగ నిస్వన" అనేచోట మృదంగ నిస్వన స్వారస్యాన్ని స్ఫురింపచేసే బిందుపూర్వక "గ" కారపౌనఃపున్యములోనూ, "స్ఫుటనటన" అనేచోట నాట్య సాదృశ్యద్యోతకము చేసే "ట" కారద్విరావృత్తిలోనూ, శబ్దగతరసన ఉన్నది. "పరిఫుల్ల కలాపకలాపిజాలము" యొక్క నాట్యానికి గంగాతరంగ నిస్వనము మృదంగ నిస్వనముగా పరిణమించినది. నాట్యసాదృశ్యము, మృదంగ

♦ చూ: 'మాటలలో భావార్థములు'—పిల్లలమర్రి ఇచ్చిన రేడియో ఉపన్యాసము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation-Chennai and eGangotri

నిస్వనసాదృశ్యము, ఉపయోగించిన శబ్దాలచేత సాధ్యాలవుతున్నవి. హిమవత్పర్వతము దానిపైనుంచి గంగ తరంగపరంపరతో డమరుకటము ఆశబ్దానికి పింఛాలెత్తి నాట్యమాడే నెమళ్లు, ప్రక్కనున్న సాలవృక్షాలు, వాటిని తొండాలతో ఊపే ఏనుగలు కండ్లకు గట్టినట్లు కనపడుతున్నవి. ఏనుగులను సాలాలనూ వదిలితే మిగిలిన పద్యమంతా శబ్దరసనకు ఉత్తమోదాహరణ మాతుందనటములో ఎట్టి అభ్యంతరము లేదు.

ఇంకొకసంగతి : శబ్దము ఆపాతతః శ్రవణసుఖాన్ని ఇస్తుంది. అర్థము తెలియకపోయినప్పటికి సరళాక్షర సమ్మేళనము శ్రవణసుఖాన్ని ఇచ్చి తద్వారా ఆనందము కలుగజేస్తుంది. *

"ఏలా లతా జాల డోలా కలిత కీర బాలా స్ఫుటాలాప లాలితంబు
మందార మాకంద బృందా మిళిత మరంద సందోహ నందితేందిందిరంబు
ఝిల్లీ కుచో ల్లీఢ సద్గుచ్ఛ మల్లీ లసల్లీ మతల్లీ ప్రవేల్లితంబు
పారావత నటన్మయూరా తత కిశోర వారామితోద్గీరణంబు"

పైపద్యములో ఉండే శబ్దాలంకారము చక్కని నడకతో శ్రవణసుఖాన్నిస్తూ, పద్యానికి ఒక విధమైన సంగీతత్వం కల్పించి, ఆపాతతః ఆనందింపచేస్తున్నది. శబ్దాలంకారాలకుండే ఒక విధమైన శక్తి ఇది.

వృత్తులు, రీతులు అని ఒక విభాగముచేసినారు లాక్షణికులు. ఇవి కూడా రసచర్చలో చాలాముఖ్యమైనవి. ఇవికూడా శబ్దరసనలో సహకారులు. "సముచితార్థ పదన్యాస సౌష్టవములు" వృత్తులు. "సందర్భ మాత్ర సంగతములు" రీతులు. వృత్తులయందు అర్థమప్రసక్తము. రీతులు రచనామాత్రి సంబద్ధాలు. అర్థానుగుణమైన రచన వృత్తిసందర్భానికి అనుగుణమైన పదజాలాన్ని ఉపయోగించటము రీతి. కాబట్టి రెండిటికిని రచనతో సంబంధమున్నది. కాని వృత్తికి అర్థంతో కూడా సంబంధము కలదు. పరుష సరళాలనే వర్ణవిభాగము చాలా అర్థవంతమైనది. పరుష

* There is no doubt that rhythmical words exert an enchanting influence on the mind. we restored to music even when we fail to seize the sense. —Sir S. Radhakrishna.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావకథనములో పరుషాక్షరప్రయోగము యుక్తము; సరళభావకథనములో సరళాక్షర సమ్మేళనము యుక్తము. ఈవిధముగా ఇవికూడా రసనకు ఉపకారకాలు అవుతున్నవి.

తరువాత అర్థము దగ్గరకు వస్తాను. శబ్దానికి మూడుశక్తులున్నవి. అభిదా లక్షణా వ్యంజనలని వానిపేర్లు. ఈశక్తులవల్ల కలిగేఅర్థముకూడా త్రివిధము. శబ్ద ముచ్చరించిన వెంటనే స్ఫురించే అర్థము అభిధార్థము. "గోడ" అన్నామనుకొండి. మట్టితో కట్టినా, ఇటుకసున్నముతో కట్టినా, రెండు భూభాగాలను ఒక దానికొకటి భిన్నముచేయడానికి కట్టబడ్డ కట్టడము "గోడ" అనిఅర్థము స్ఫురిస్తుంది. కాని "నీవు చెప్పినఅబద్ధము, గోడ కట్టినట్లున్నది." అన్నామనుకొండి. ఇక్కడ గోడకు వెనకచెప్పిన అర్థము సాక్షాత్తుగా వర్తింపదు. కాబట్టి "వలె"ను ఆధారముచేసుకుని "అబద్ధా" నికి "గోడ" యొక్కగుణాలను అన్వయింప చేసుకొని "తెలియకుండా" అని అర్థము చేసుకోవలెను. ఇలా ముఖ్యార్థము సందర్భానికి సరిపోనప్పుడు దానిమీద ఆధారపడే మరియొక అర్థము లక్ష్యార్థము. ఇతర దార్శనికులు పై రెండర్థాలనే ఒప్పుకున్నారు. లాక్షణికులు ఇంకొక "వ్యంగ్యా" ర్థాన్ని ఒప్పుకోటమేకాకుండా దానికి ఎక్కడలేని గౌరవాన్ని ఇచ్చినారు. ఈ వ్యంగ్యార్థాన్నే ధ్వన్యర్థమన్నారు. అట్టిఅర్థము ప్రధానముగా ఉండే కావ్యము ఉత్తమమని అనినారు. ఈ ధ్వని అనగా ఏమిటో ముందు మనవిచేస్తాను. లక్ష్యవ్యంగ్యార్థాలు రసనలో చాలా ఉపకారకాలు. ఈ ధ్వని కూడా పదగతముగానూ, వాక్యగతముగానూ ఉండవచ్చు. పదగతరసన వెనకచెప్పిన శబ్దరసన కంటె భిన్నము. వెనకటిదానిలో ధ్వనిలేదు. శబ్దము శబ్దముగానే రసించే శక్తి అది. ఇది ధ్వనిమూలముగా రసించేది. అర్థరసన అనగా వస్తుభావ రసనకు ఒక ఉదాహరణమిస్తాను:

"అరవిందంబులకంటె కోమలములై యందంబులై యొప్పు నీ
చరణంబుల్ కఠినంబులై మొనయు మా చన్నుంగవల్ మోపగా
నెరియం బోలు నటంచు పాక్కెదము నీయీ కర్కశారణ్యభూ
పరిసంచారము కృష్ణ! నీ ప్రియులకున్ ప్రాణవ్యధం జేయదే"

(భాగవతము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పద్యములో ఉన్న "చన్నుంగవల్" అనే పదముచేత ఇది శృంగార రసప్రధానమని భ్రమపడకూడదు. గోపికలు భక్తులు. కృష్ణుడు పరమేశ్వరుడు. మానవ శరీరములో పరమాత్మస్థానాలు మూడు. మొదటిది బ్రహ్మరంధ్రము. రెండవది కనీనిక (నల్లగుడ్డు). మూడవది హృదయము. భక్తులగు గోపికలు పరమేశ్వరుడి పాదద్వయము చేతులలో తీసుకొని ఈ మూడు స్థలములకు గ్రహించినపుడు స్తనపాద సంబంధము కలుగుతుంది ఆ భక్తసేవ ఈ పద్యములో ఉల్లేఖింపబడినది. అట్టిసమయములో ఆ సేవ భక్తి ప్రవణమేగాని శృంగార ప్రవణమెంతమాత్రము కాదు. ఈ సందర్భములో శంకరభగవత్పాదుల ఈ క్రింది శ్లోకమును గమనింప వలెను:

"కదా వా త్వాం దృష్ట్వా గిరిశ తవ భవ్యాంఘ్రి యుగళం
గృహీత్వా హస్తాభ్యాం శిరసి నయనే వక్షసి వహన్,
సమాశ్లిష్యాఘ్రాయ స్ఫుట జలజ గంధాన్ పరిమళాన్
అలభ్యాన్ బ్రహ్మాద్యై ర్ముద మనుభవిష్యామి హృదయే *

పై శ్లోకములో చెప్పబడిన పరమేశ్వర పాదాలయొక్క వక్షోవహనము భాగవత పద్యములో ఉల్లేఖింపబడినది. అశ్లీలము గల పద్యమనువదించినానని పాఠకులనుకోన కుందురుగాక.

పద్మము "కోమలత్వానికీ" "సౌందర్యానికీ ఉపలక్షకము. అట్టి పద్మముకంటె కూడా కోమలాలు సుందరాలు శ్రీకృష్ణుని పాదాలు. స్త్రీ శరీరములో కల్లా కోమలమూ సుందరమూ వక్షః ప్రదేశము. అట్టి ప్రదేశ స్పర్శచేత శ్రీకృష్ణుని పాదాలు కంది నొప్పిపుట్టునని భక్తులు చింతింతురట! ఎంత మధురభావము. అట్టిపాదాలు కఠినమైన అరణ్యప్రదేశములో సంచరించటమువల్ల వారికి కలిగే దుఃఖముచెప్ప శక్యముకానిదికదా! ఆ దుఃఖాన్ని "ప్రాణవ్యథగా" చిత్రించినాడు కవి. మరణబాధ దుస్సహము. అట్టిబాధతో సమానమైనబాధ భక్తులకు కలుగుతున్నది. ఇప్పుడు ఒక్కమారు వారి బాధ మనసుకు తెచ్చుకుంటే కవి చెప్పినదానిలో రసము మనకు స్ఫురించగలదు. వక్షః

* శివానందలహరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్పర్శకు దుఃఖించే భక్తులు "కర్కశారణ్యాభూస్పర్శ" భరించగలరా! ఆయన బాధకంటే భక్తుల బాధ చెప్ప శక్యముకాకుండా ఉన్నది. మూర్తికికలిగిన ఎంతచిన్న బాధ అయినను భరింపలేరు భక్తులు. సపత్ని సంగమముచేత కలిగిన నఖక్షతాలను భరింపలేదు రాధ. ఇది భక్తికి పరమావధి. ఈవిధముగా శబ్దార్థాలు రసోత్పత్తికి కారణభూతాలవుతవి. కావ్యప్రయోజనాలలో ముఖ్యమైనవానిని గూర్చి ముందు మరిఒకచోట ముచ్చటిస్తాను.

సామాన్యముగా కవి స్వానుభవానికి ఆకారాన్ని ఇచ్చేటప్పుడు తా నాభావాన్ని అనుభవిస్తేనేగాని తదనురూప భావాన్ని సహృదయుని హృదయములో ఉత్పత్తి చేయలేడు. కాని శబ్దార్థ సంబంధము వల్ల కవికి వ్రాతకాలములో స్ఫురింపని భావాలు కూడా సహృదయ విమర్శకునకు స్ఫురింపవచ్చును. ఈ విషయము పరీక్షకు ఆగునది కాదు. అందును కవి మృతుడైతే సహృదయుడే ప్రమాణము. కాళిదాసు ఎన్నడో మరణించినాడు. ఆయన కావ్యాలకు వ్యాఖ్యానాలు వ్రాసి మల్లినాథుడు సహృదయుడై వానిని విమర్శించినాడు. పాశ్చాత్య సాహిత్య సంపర్కమువల్ల యిప్పటికీ కాళిదాస గ్రంథాలపైన విమర్శనానికి తుదిమాటరాలేదు. ఇప్పటికీ విమర్శకులు క్రొత్త ఊహాలను కల్పిస్తూనే ఉన్నారు. మన లాక్షణికులును మన స్వత్వాన్ని బొత్తుగా మరవలేదు. కాని దానికి ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇయ్యలేదు. శృంగార రసానికి ఎక్కువగా స్థలమిచ్చినమాట నిజమే! శృంగారము సర్వరస బీజభూతమని కూడా లాక్షణికు లన్నారు: అది నిజమే! ప్రపంచ మూలభూతమైన రసము ప్రధానరసము కావటములో తప్పేమి? దాన్ని నాయికానాయకులలో పరస్పర ప్రవణముగా వర్ణించినారు. మన స్వత్వ మనేది వ్యక్తియొక్క సంస్కృతికొద్దీ మారుతూ ఉంటుంది. జానపదుడి మన స్వత్వానికీ, పౌరుని మన స్వత్వానికీ భేద ముంటుంది. కాబట్టి వాఙ్మయములో మన స్వత్వానికీ సాహిత్యములో మన స్వత్వానికీ భేద ముంటుంది. కామాతురులైన స్త్రీ పురుషుల చిత్తవృత్తులు అన్నికాలాలలో, అన్నిస్థలాలలో ఒక్కవిధముగా ఉంటవని చెప్పటకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎంతమాత్రము వీలులేదు. కవి హృదయాన్ని ప్రవేశించటము సహృదయుడైన విమర్శకునకు చాలా అవసరము. అటువంటివానికి సానుభూతి లేకపోతే విమర్శనము సహృదయ ప్రేరితముగాక దుర్హృదయప్రేరిత మవుతుంది. ఇతర విషయాలు విమర్శనము దగ్గర ముచ్చటించుకుందాము.

కవి మానవుడు కాబట్టి భౌతికుడు, ప్రాపంచికుడు. అతడుచూచే అనేక సన్నివేశాలు వినే అనేక ధ్వనులు భౌతికాలై ఉంటవి. కాని అతనికి అంతర్దర్శన ముంటుంది. ఇది ఆధ్యాత్మికము ఋషుల మంత్రదర్శనానికీ, తాపసుల ఆత్మదర్శనానికీ, కవియొక్క అంతర్దర్శనానికీ ఎక్కువగా భేదములేదు.* నిజమైన కవియొక్క ఆంతరనుభవము తత్వదర్శనమువంటిదే. దానియొక్క ఆకారము ఆయన దర్శించి దానిని వాక్యములలో ఇమిడ్చి చెప్పడానికి యత్నిస్తాడు. ఆదర్శనము స్ఫుటమై దాని అంగాంగీభావము నిర్దిష్టముగా ఉంటేనేగాని దానిని ఇతరుల మనస్సులకు గోచరింప చేయలేడు. ఇది ఉత్తమ కవి లక్షణము. ఒక్కొకప్పుడు తన దర్శనముతో తాదాత్మ్యముపొంది అనుభవించి, లీనుడై, కొంతకాలానికి వెలికివచ్చి తన అనుభవాన్ని ప్రపంచానికి ఇస్తాడు. ఇది ఒక మార్గము. దీనిలోనుంచి వెలికిరావటము కనపడుతుంది. ఒక్కొకప్పుడు బయటి సన్నివేశాన్ని చూచి చిత్తము స్పందించి దానిపైన భావన ఉద్భవించి అప్పటి తన అనుభవాలను చెప్పవచ్చు.♦ ఇది రెండో మార్గము. మొదటిది అంతర్మార్గము. రెండోది బహిర్మార్గము. ఉత్తమ కవి ఈ రెండుమార్గాలలో చక్కని నిష్ణాతమైన ప్రజ్ఞకలవాడుగా ఉంటాడు. ఈ రెండు మార్గాలు కూడా 'ఐడియలిజము' క్రిందికే వస్తవి. రియలిజము అనేది ఇంతకంటె క్రిందిమెట్టు. మనచుట్టు ఉండే ప్రపంచాన్ని ఉన్నదాని నున్నట్టు దర్శించి చెప్పటము 'రియలిజము'

---

* ఇట్టిదే దివ్యచక్షుస్సు. ఇది ఉన్నకవి ఉత్తమ కక్ష్యకు చెందినవాడు. "రవి గానిచో కవి గాంచునే కదా" అనే వచనము ఇట్టి అంతశ్చక్షువుకు సంబంధించినదే!

♦ "Poetry"—Idealistic view of life.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రిందికి వస్తుంది. ఈ శక్తి చాలామంది కవులకు ఉంటుంది. కాని మొదటి రెండు శక్తులు చాలా తక్కువమందికి ఉంటవి.

రియలిజము, ఐడియలిజము :

"బ్రహ్మాండమునందాక అంశామాత్రమో, ఒక దిక్కో, కేవలము ఉపరిభాగమో యనదగు నీ వాస్తవలోకమే స్థూలదృష్టికి పూర్ణసత్యముగ గన్పట్టును. కవులెప్పుడును దాని నతిక్రమించుటకే చూచుచుందురు. దాని కావలనున్న వెలుగులు వారి నాహ్వానించుచుండును. వాస్తవలోకాతిక్రమణము భావకోబలతకు ముఖ్యలక్షణము. దీనినే పాశ్చాత్యులు "Idealism" అందురు. రసభావస్ఫూర్తిచే బుద్ధియం దంకురించు వ్యక్తిగతసంస్కారవిశేషమునే పాశ్చాత్యులు "ఐడియలిజ" మందురు. అంతియే కాని వారి కది ప్రత్యక్షానుభవవిషయము కాదు. వారి భావనాశక్తి వాస్తవలోకమును విడిచి ఎక్కువదూరము పోజాలదు. చాలవరకు దాని పొలిమేరలందే విహరించుచుండును. ప్రవృత్తి ప్రధానమగువారి సభ్యతకూడ వ్యావహారిక ప్రపంచమును విడనాడు సాహసమును వారికొసగజాలదు. వారిసభ్యతయందు, సంస్కారమునందు, కొరవడిన యీ "ఐడియలిజం" వారి కవితయందు కొంత గోచరించు ననుటకు సందియము లేకున్నను, అది (Subjective) వ్యక్తిగతమైన చిత్తసంస్కార విశేషమే కాని అందపరోక్షానుభూతి లేదు.

భారతకావ్యజగత్తు దీనికంటె భిన్నమైనది. భారతధర్మము నివృత్తిపూర్వకము గావున, ఆధ్యాత్మిక జ్ఞానసంపద, భారత జాతీయ జీవనమును లోపలను బయటనుగూడ తరతరములనుండియు, నావరించి ప్రకృతిగతమై పాదుకొనిపోయినది. భారతకవిత అట్టి జాతీయ సంస్కృతియందు పుట్టిపెరిగినదగుటచే భారతకవుల "ఐడియలిజం" ప్రత్యక్షవిషయము. పాశ్చాత్యుల "ఐడిలిజం" వలెనది ఊహాకల్పితమైనది కాదు. భారతకవి రసభావవివశుడగుటతోడనే, వాస్తవ జగత్తు నతిక్రమించి ఆనందరససింధువున నిమగ్నుడగును. అప్పుడూర్ధ్వలోకములన్నియు వివృతద్వారములై కవికి అమృతాభిషేచనము చేయును. ఇయ్యది అప్రయత్నోపపన్నము. ఉపాసనాబలముచే సిద్ధించిన ఆత్మప్రతిష్ఠ. ఆర్యఋషుల కృపాకటాక్షముచే జేకూరిన నిస్తులభాగ్యము.

భరతవర్షములోగూడ ఆర్యధర్మచ్యుతులైన కుకవులు లేకపోలేదు. జుగుప్సాకరములైన నీచకావ్యము లెన్నియో యిచటకూడా వెలసినవి. ముద్రణా సౌకర్యములేని యెడల నవి యేనాడో మక్షికములకు భక్ష్యము లయ్యెడివి. అంతియే కాని భారతప్రకృతి వానిని జీర్ణము చేసికొనజాలదు,..........ఆ నీచకావ్యములయందుగూడ భారతీయుల కాణాచియగు రసానుభవము అచ్చటచ్చట కన్పట్టుచుండుటచేతనే వానికి కావ్యశబ్దవాచ్యత కలిగినది. రసవిచారము ఈ దేశములోవలె నెచ్చటను పరిణతిపొందలేదు. ఇటీవల నీశాస్త్రము బిరుసెక్కి ఘనీభవించినను రసజ్ఞత్వముయొక్క విస్తీర్ణతను గభీరతను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలిసికొనవలెనన్న భారతీయుల రసశాస్త్రమువలె నుపకరించకలిగినది మరియొకటి లేదు. *

(సమీక్ష — ముట్నూరి కృష్ణరావు)

దీన్నిబట్టిచూస్తే మూడుమెట్లు కనిపిస్తున్నవి! వాటి నీ క్రింది విధముగా చూపుతాను.

1. వాస్తవానుభవము = రియలిజం

◆ 2. భావసంచారము = వ్యక్తిగత సంస్కారము
(పాశ్చాత్యుల — ఐడియలిజం)

3. రసానుభవము = అపరోక్షానుభూతి
— (మన భారతీయకవుల రసజగత్తు.

---

* ఈ రసాన్ని యీ విమర్శకుడే క్రింది విధముగా మరొకచోట నిర్వచించినాడు. "రసము ఇంద్రియరాజ్యమునందు జన్మించి, అతీంద్రియరాజ్యమున లీలను చూపుచున్నది." కాబట్టే యీ రసమనునది విలక్షణము. సామాన్యమైన యింద్రియానందము వంటిది కాదు. కవిసృష్టిని విలక్షణమన్నాడు లాక్షణికుడు. బ్రహ్మసృష్టికంటె విలక్షణమైనదీ కవిసృష్టి. ఈ విషయము వేరొక కొంచెముగా మనవిచేశాను.

◆ ఈ 2, 3 రకాలనే కలిపి వేరొక నేను "కవిహృదయ ప్రవేశముచేస్తే"నని ఉల్లేఖించినది.

చూ: 'సాహిత్యంలో ఆదర్శకత' పిల్లలమర్రి వ్రాసిన వ్యాసము.
— మాతృసేవ జన్మదిన సంచిక 10-1-1948.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీథులు

8

నవ్యాంధ్ర సాహిత్యము

నవ్య సాహిత్య మంటే యెట్టిది ?:

నవ్యసాహిత్యాన్ని గురించి విశ్వనాథ సత్యనారాయణగారి మాటల్ని గమనించండి.

“సాహిత్యమంటే ఒకజాతిసంస్కారం. మనజాతి పూర్వం వక గొప్ప సంస్కారదశను పొందింది. సృష్టిక్రమంలో, సృష్ట్యాది నుండి కాలనిర్ణయంలో, భిన్నరాజ చరిత్రనిర్ణయంలో, సంఘ ధర్మ నీతులలో, ఆర్థిక రాజకీయాలలో సారస్వతపథాలలో వక విశిష్టమైన సంస్కారంతో గూడిన సిద్ధాంతాలమీద మనజాతినడిచింది. ఇవ్వాళ ఆంగిలేయులు మన్ని ఆక్రమించడంచేత ఆమహాసంస్కారం మీద అభిమానం పోయింది. పాశ్చాత్యదేశీయుల సంస్కారముమీద అభిమానం ప్రబలింది. ఏతదభిమాన పురస్కృతమైన భాషా తత్వం, చరిత్రనిర్మాణం, సృష్ట్యాది కాలనిర్ణయం, సంఘధర్మాలు, విశ్వాసాలు, వీటిని యేయే గ్రంథం పరామర్శిస్తుందో అదంతా నవ్యసాహిత్యం.”

ఆదినారాయణ శాస్త్రిగారి మాటలు చూడండి: “ఆంగ్లపాలన ఫలితంగా, మనకు ఆంగ్లవిద్యాపరిశ్రమమూ, ఆంగ్లుల ఆచార వ్యవహారాల వాసనలూ, వారి రాజకీయ సాంఘిక పరిజ్ఞానమూ తప్పోఒప్పో కొంత స్వదేశ విదేశాలకు సంబంధించిన చరిత్రజ్ఞానమూ, స్వదేశ స్వభాషాభిమానము, తన్మూలాన మన పరాశ్రయస్థితీ, జనసంఘంలో ఉన్న లోపాలూ, వాటిని సవరించుకోడానికిన్నీ విదేశాలతో సాటిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వుండామనేదానికిన్నీ తగిన యత్నమూ, ఇత్యాదులు మనలో అంకురించినవి. ఇంతవరకూ అన్నీసుగుణాలే అని చెప్పవచ్చు. కాని సుఖదుఃఖాలూ శీతోష్ణాలు మొదలైన ద్వంద్వాలలాగునే, యీ సుగుణాలతో పాటు కొన్ని దుర్గుణాలుకూడా మనకు అంటుకున్నవి. ఇచ్ఛికంగానో నిర్బంధంగానో అబ్బిన విదేశీయ ఆచారవ్యవహార భాషాసంప్రదాయాలు మంచివనే వక వ్యామోహం, స్వజాతి దూషణం, పరజాతి కీర్తనం ఆత్మవిశ్వాసశూన్యతా, నిత్యశంకితావస్థా, వీటినన్నిటినీ మించిన దారిద్ర్యం, ఆదారిద్ర్యంలో మునిగి పరస్పరావిశ్వాసాలతో నిండిన అప్రయోజకములైన కులద్వేషాలు, స్వార్థపరత, అందుకై తన్నుగాని, తన దేశాన్నిగాని, జాతినికానీ బలిపెట్టే అసభ్యమైన త్యాగం, యిత్యాదులు ఆగుణాలతో అంటుకున్న శాశ్వతదోషాలు. వీటినన్నిటిని ప్రతిబింబింప చేసేది నవ్యసాహిత్యం". శాస్త్రిగారి వివరణముదాదాపు సమగ్రము.

ఈ నిర్వచనాలలో సూచించిన మార్పులు ఉన్నవిఅనుకోండి. వాన్నిపైన అభిమానాన్ని అనుసరించి వ్రాసేవానికీ విమర్శిస్తూ వ్రాసే వానికీకూడా ఈనిర్వచనము వర్తిస్తున్నది. కాబట్టి తదభిమానముతో వ్రాసే వీరేశలింగము పంతులు మొదలైనవారి వ్రాతలూ, మన సాంప్రదాయాన్ని విమర్శించి దానిలోఉన్న నిగ్గును చూపే వ్రాతలూ కూడా నవ్యసాహిత్యములో చేరునని నామనవి. వ్యావహారిక భాషా వాదములో, ఆనిరసనమూ, దానికి సమాధానము కూడా భాగాలు కదా! సంప్రదాయవిమర్శకుల వ్రాతలవలెనే, పూర్వప్రత్యయ రక్షకులైన వ్రాతలూకూడా తదంతర్భాగాలే! మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి వ్యాకరణము నవ్యాంధ్రసారస్వత భాగమైనప్పుడు ఆకాలములో వ్రాయబడిన ఉదాత్తరచన లేలకావు? వజ్ఝల చిన సీతారామస్వామిశాస్త్రిగారి 'వైయాకరణ పారిజాతము' కూడా నవ్య సారస్వతాంతర్భూతమే నని నాఆశయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యువకులు - భావపరివర్తనము:

ఆంధ్రుల చరిత్ర చూస్తే మొదటినించీ ఆంధ్రులు స్వతంత్రులూ, శృంగారకళాప్రియులుగా కనిపిస్తారు. ఈ స్వతంత్ర చిత్తవృత్తి అన్ని శాఖల్లో కనిపిస్తుంది. స్వాతంత్ర్యము కోసము తల్లిదండ్రులను కూడా విడవటానికి వెనక్కుతీయరు. అట్లాగే తమ సోదరులైన ఆర్యులలోనించీ విడిపోయివచ్చినారు. తర్వాత ఆర్యులమతము వదలి దక్షిణ హిందూ దేశమతాలను స్వీకరించినారు. బౌద్ధము అత్యంత వ్యాప్తి పొందినది వీరిలో. మొదటినుంచీ పాడిపంటలు కలవారౌటచేత నదీతీరాలనే నివాసముగా చూచుకున్నారు. అజంతా, ఎల్లోరా, అమరావత్యాదుల్లో తమ కళాభిజ్ఞతను చూపినారు. ఆస్వాతంత్ర్యమూ, కళాదృష్టి ఇప్పుడు మళ్ళీ తలయెత్తినవి. నవ్యత అంటే ఉప్పొంగిపోయే గుణమాంధ్రులకు సహజము. ఈనవ్యత ఇప్పుడూ ప్రతివిషయములోనూ వ్యక్తమవుతున్నది. ఎక్కడైనా ఒక నవ్యత కనపడ్డదీ అంటే చటుక్కున పట్టుకుంటారు ఆంధ్రులు.

ఈ క్రింది వాక్యాలను పరిశీలించండి:

"ఆంగ్లభాషద్వారా మనవారి (కులపతులూ, తల్లిదండ్రులూ) అనుమతితో మనం అనుభవానికి తెచ్చుకున్న స్వదేశీయ విదేశీయ చరిత్రజ్ఞానమూ, మన విద్యాలయాల్లో మన అధ్యాపకులు బోధించి మన మనస్సున కెక్కించిన విదేశీయ సారస్వతాలూ, అందలి కళాసంపదా, కవిత్వశోభా, సాంఘికవ్యవస్థలూ, ఉన్నతసాధనాలూ, ఆత్మజాత్యభిమానమూ, మాతృభాషాప్రీతి, ఇత్యాదులన్నీ కలిసి మనవేషంలో భాషలో, మాటలో మంతిలో, ఆచారంలో వ్యవహారంలో, ఒకటేమిటి, అన్ని విషయాల్లోనూ, ఇంతవీ అంతవీ అనికూడా చెప్పడానికి సాధ్యంకాని మార్పులు తెచ్చిపెట్టినవి. ఈ మార్పులు మాత్రమేగాక, ఇంకా ఖండఖండాంతరాల్లోనివి, క్షణానికి వేలకొద్దీ మైళ్ళ వేగముతో అభివృద్ధిపొందిన విజ్ఞానాన్ని గురించిన వార్తలు, మన కెప్పటికప్పుడు తెచ్చి గుమ్మములో వినిపించే దినపత్రికలూ, వారపత్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలూ మాసపత్రికలూ మొదలైనవన్నీ వెలిసినవి. ఇంకా మెన్నో వెలుస్తున్నాయి. ఏపాటి దృష్టి కలవారికైనా అవి కనిపిస్తవి.

ఇంతటి విశ్వవిజ్ఞానాన్ని గురించి నిరంతరము వింటూ, కండ్లతో కంటూ ఉన్న నేటి యువకజీవితం; తత్రాపి స్వజాతీ, స్వభాషా, స్వీయ విజ్ఞానం, ఏ పరిమితిలో, యేపాటి సుస్థితిలో ఉందో, స్వానుభూతాంగ్ల విజ్ఞానంతో పోల్చి చూచుకొన్న యువకజీవితం; అఖిల ప్రపంచంలోనూ తమ స్థానం యేదో తేల్చుకోవాలనే ఉత్సాహవ్యగ్రత గల యువక జీవితం; ఔదాసీన్యం వహించి ఉండగలదా? ఉండజాలదుకదా? పెద్దలు అనుమతించినా, అనుమతింపకున్నా, తమ ప్రయత్నం నెగ్గినా, నెగ్గకున్నా, మనుష్యులై పుట్టినందుకు, అందులో ప్రపంచజ్ఞానాన్ని రుచి చూచినప్పుడు తమ భాషలోకూడా అట్టి విభవాన్ని ఏల నెలకొల్ప కూడదు ? ఇది యీ యిరవైయవ శతాబ్దిలో పడ్డ ప్రధానబీజం." ఈవిధముగా నాటబడిన బీజాలు అప్పటి ఆంధ్రయువకులలో కూడా పొటమరించినవి.

1912 సంవత్సరము నాటికి పూర్వమే మెట్రిక్యులేషన్ పోయి స్కూలుఫైనల్ పరీక్ష వచ్చినది. ఎఫ్. ఏ. పోయి ఇంటర్మీడియేట్ వచ్చినది. ఇదే ప్రకారము యువకుల చిత్తవృత్తులలోకూడా మార్పువచ్చినది. ప్రతివిషయములోనూ సౌలభ్యము కొరకు యత్నించటము కనపడుతున్నది.

మద్రాసులో విక్టోరియా హాస్టలులో ఉండే విద్యార్థులలో ఒక బృందముఉండేది. వారు అప్పుడప్పుడూ కలిసి నూతన సారస్వత మార్గాలనుగూర్చి చర్చించుకుంటూ ఉండేవారు. ముఖ్యముగా వీరికి రెండు విషయాలలో మార్పుకావలెనని తోచినది. (1) సలక్షణమైన విమర్శనము తెలుగులో రావడము. (2) భావప్రధానముగా ఖండకావ్య నిర్మాణము; విమర్శనము పెరిగితేనేగాని వాఙ్మయవికాసము పెంపొందదనుకునే వారు. ఎప్పుడూ గతానుగతికముగా పద్యాలూ, కావ్యాలూ వ్రాయటమువల్ల సారస్వతమంటే అభిరుచి తగ్గినదనీ అందుచేత చిన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యము, దానిలో భావప్రాధాన్యము, కవి స్వానుభవ ప్రదర్శనము, ఈ రెండు మిళితముచేస్తే బాగుండుననీ వీరు వాదోపవాదాలు చేసుకుంటూ ఉండేవారు. ఈ విధమైన చర్చలకు విక్టోరియా హాస్టలులో వింజమూరి రంగాచార్యులుగారి గది కేంద్రముగా ఉండేది. అక్కడ ప్రమాగ రాఘవయ్య, రంగాచార్యులు, నేను, స్వయంపాకుల సీతారామమూర్తి చర్చించుకుంటూ ఉండేవారము. బసవరాజు అప్పారావు, పాటిబండ అప్పారావు, కోలవెన్ను రామకోటేశ్వరరావు మేమంతా కలుస్తూ ఉండేవారము.‡ వీరంతాయథాశక్తిగా సారస్వతసేవ చేసినవారే! చేస్తూఉన్నవారే!

వింజమూరి రంగాచార్యులుగారు ఆనాటి చెన్నపట్నములో చదువుకునేవారికి కొంతవరకు గురుపీఠము. 'ఆంధ్రిభారతి'లో అచ్చు అవుతూ అప్పుడే వచ్చిన గురజాడ అప్పారావుగారి పాటలూ ముత్యాల సరాలూ చూస్తే ముగ్ధుడైపోయి వానివలె ఆయన కొన్ని పాటలు రచించినాడు.* ఈయన చాలా వ్రాసినాడు గాని ప్రకటించలేదు. మేము కలిసి విమర్శన విషయమై చేసిన కృషినిగూర్చి తర్వాతవ్రాస్తాను.

అప్పటికే రాయప్రోలు సుబ్బారావుగారు "లలిత" వ్రాసినాడు. దీనిలో చాలామందికి నూతనమార్గము పొడకట్టినది. కవిగారి భావ్యాభివృద్ధియొక్క, భావ్యాదర్శాలయొక్క బీజాలిందులో ఉన్నవి! ఈ గ్రంథాన్ని యువకులంతా పఠించినారు. మామండలిలో స్వయంపాకుల సీతారామమూర్తి కొంచెము కవితాశక్తి కూడా కలవాడు. సుబ్బారావుగారంటే చాలా అభిమానమూ, ఆదరమూను. తాను కూడా ఆయనవలె వ్రాయవలెనని ఎన్నిమారులో యత్నించినాడు. ఆంజనేయులే కదా లంకదాటగలడు!

ఇల్లాగు యువకులలో నూత్న చైతన్యము ఆదినములలో అంకురించినది. తరువాత కాలములో రాబోయే నవ్యసాహిత్యానికి బీజమిలా ఆనాటి యువకుల రచనలలో నాటుకున్నట్లు తెలుసుకున్నాము.

---

‡ వేలూరు చంద్రశేఖరంగారు కూడా మాతో సంపర్కము ఉన్నవాడే!

* కాని నాకప్పటికి నూతనమార్గముమీద ప్రత్యయము కలగలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కురుగంటి వారి కృతులు

అలంకార తత్త్వ విచారము
తంజావు రాంధ్ర నాయక రాజచరిత్రము
ఆదర్శ ప్రభువు
నవ్యాంధ్ర సాహిత్య వీధులు
కథాత్రయి
కొందరు తంజావూరు కవులు - పండితులు
వ్యాసలహరి - నాల్గు భాగములు
షడ్దర్శనములు
దాక్షిణాత్య దార్శనికులు
A Hand Book of Telugu Literature
Satavahanas - Sanskritic Studies
ఆంధ్ర సంస్కృతి చరిత్ర

శ్రీ పిల్లలమఱ్ఱి వారి కృతులు

మధుకణములు
రాగరేఖలు
వెలుగు నీడలు
ప్రతిరూపాలు
చిత్ర
పత్సెల
దీపకళిక
సాహిత్యోపన్యాసములు
సాహిత్య సంపద
ఆంధ్ర ప్రతిభ
పంచవటి పర్యాలోకనము
సాహిత్య సమాలోచనము

WELCOME PRESS, GUNTUR

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కురుగంటి వారి కృతులు

అలంకార తత్త్వ విచారము
తంజావు రాంధ్ర నాయక రాజచరిత్రము
ఆదర్శ ప్రభువు
నవ్యాంధ్ర సాహిత్య వీధులు
కథాత్రయి
కొందరు తంజావూరు కవులు - పండితులు
వ్యాసలహరి - నాల్గు భాగములు
షడ్దర్శనములు
దాక్షిణాత్య దార్శనికులు
A Hand Book of Telugu Literature
Satavahanas - Sanskritic Studies
ఆంధ్ర సంస్కృతి చరిత్ర

శ్రీ పిల్లలమఱ్ఱి వారి కృతులు

మధుకణములు
రాగరేఖలు
వెలుగు నీడలు
ప్రతిరూపాలు
చిత్ర
పత్సల
దీపకలిక
సాహిత్యోపన్యాసములు
సాహిత్య సంపద
ఆంధ్ర ప్రతిభ
పంచవటి పర్యాలోకనము
సాహిత్య సమాలోచనము

WELCOME PRESS, GUNTUR.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar